బైబిలు ఆధారిత సలహాలు

దైవిక సలహా మరియు సూచన ఇవ్వడం

"యెహోవాయే జ్ఞానమిచ్చువాడు తెలివియు వివేచనము ఆయన నోటనుండి వచ్చును"

- సామెతలు 2:6

రచయిత :

రెవ. డా|| జెర్రీ స్మోయర్

2007, 2020

అనువాదం :

రెవ. డా|| దేవకుమార్ సర్వేపల్లి

బైబిలు ఆధారిత సలహాలు

దైవిక సలహా మరియు సూచన ఇవ్వడం

1st Edition - 2023

Copies - 5000

రచయిత :

రెవ. డా|| జెర్రీ స్మోయర్

అనువాదం :

రెవ. డా|| దేవ కుమార్ సర్వేపల్లి

బేతేలు ప్రార్థనా సహవాసం

రోడ్ నెం. 14, బంజారాహిల్స్

హైదరాబాద్ - 500 034

సెల్ : 9866543468

Printed at

Gamaliel Printers

36, HMDA Complex, Tarnaka

Hyderabad - 500 007, TS.

బైబిలు ఆధారిత సలహాలు
విషయ సూచిక

పరిచయము

I. బైబిలు ఆధారిత సలహాలు ప్రాథమిక సూత్రాలు – సలహాదారుడు

ఎ. బైబిలు ఆధారిత సలహాలు అనగానేమి? 02

బి. బైబిలు ఆధారిత సలహాల అవసరతేమిటి? 02

సి. బైబిలు ఆధారిత సలహాలను ఎవరిస్తారు? 03

డి. బైబిలు ఆధారిత సలహాలను ఏ విధంగా ఇవ్వాలి? 04

II. బైబిలు ఆధారిత సలహాలు సాధారణ సూత్రాలు – సలహాదారుడు

ఎ. తప్పుడు సలహాల ద్వారా అపాయాలు 06

బి. సలహాలు దేవుని వాక్యంమీద ఆధారపడి వస్తాయి 06

సి. సలహాలు పరిశుద్ధాత్మ నుండి వస్తాయి 07

డి. దైవిక సలహాలను ఎలాగు ఇవ్వాలి

1. వినుటకు నేర్చుకోవాలి 07
2. ప్రోత్సహించాలి 11
3. సమస్య వెనకాలనున్న సమస్య కోసం చూడుము 11
4. సత్యాన్ని తెలియజేయుము 13
5. బాధ్యులను చేయాలి 14
6. అవసరమైనప్పుడు వేరేచోటకు పంపించాలి 15
7. చిన్న పిల్లలకు సలహాలు ఇవ్వడం 16
8. యుక్త వయస్సు వారికి ఇవ్వడం 16
9. ఫాలో అప్ – పర్యవేక్షించడం 17

ఈ. క్రైస్తవ సలహాలిచ్చే విధాన క్రమం 18

యఫ్. పొరపాట్లను దరిచేరనివ్వొద్దు 19

జి. సలహాదారులకు అపాయాలు 20

హెచ్. ఆధాత్మిక ఆరోగ్య లక్ష్యం 21

ఐ. సలహాలు పనిచేయనప్పుడు 22

ముగింపు

III. బైబిలు ఆధారిత సలహాలివ్వడంలో నిర్ధిష్టమైన అంశాలు 24

ఎ. ప్రజలను అర్థం చేసుకొనుట 25

1. గుణగణాలు 25
2. ఇతరులతో కలిసిపోయేవారు – దూరంగా ఉండేవారు 25
3. టెంపర్‌మెంట్స్– పతి స్పందించే గుణం 26
4. పుట్టుక క్రమము 28

బి. వ్యక్తిగత సమస్యలను అర్థంచేసుకొనుట (నీతో నీవు సమాధానంగా ఉండుట)

1. ఉద్వేగాలు 31
2. భయాలు, చింతలు 34
3. అభద్రతా భావం 37
4. ఆత్మ న్యూనతా భావం 39
5. నీకు నీవు తక్కువ అంచనా వేసుకోవడం 41
6. అన్ని చక్కగా చేయాలను కోవడం 43
7. దోషము, అవమానము 44
8. గర్వము 46
9. అసూయ 47
10. కృంగుదల 49
11. నిరాశ 51
12. ఆత్మహత్య 53
13. స్వీయ గాయాలు 54
14. ఆందోళన 55
15. వత్తిడి 57
16. కోపము, చేదుతనం 61
17. విమర్శించడం, తీర్పుతీర్చడం 65

18. క్షమించలేకపోవుట 67
19. పురుషుల సమస్యలు 69
20. అన్ని రకాల వ్యసనాలు 70
21. లైంగిక వ్యసనాలు, నీలి చిత్రాలు 74
22. హస్త ప్రయోగం 79
23. వ్యభిచారము, జారత్వం,వ్యభిచారి, జారుడు 80
24 మాదకద్రవ్యాల దుర్వినియోగం, సారాయి, మందులు 82
25. స్వలింగ సంపర్కం 84
26. తిండిబోతు తనం 86
27. తిండికి సంబంధించిన వ్యాధులు 87
28. దొంగతనం 88
29. అబద్దమాడుట, మోసము 89
30. పనిలో మునిగిపోవుట 90
31. ప్రాధాన్యతలు 93
32. బహుముఖ వ్యక్తిత్వాలు 96

సి. సంబంధాలలో సమస్యలను అర్థం చేసికొనుట 98

1. వివాహానికి ముందు సలహాలు
2. వివాహ సమస్యలు, వివాహం పట్ల దేవుని ప్రణాళిక, 103
భర్త ప్రేమించే నాయకునిగా,భార్య లోబడే సేవకురాలుగా ఉండాలి
3. వివాహంలో లైంగిక సమస్యలు 127
4. పిల్ల పెంపకంలో సమస్యలు : 131
పిల్లలను ప్రేమించాలి
తల్లిదండ్రులకు లోబడని పిల్లలు
తోబుట్టువుల మధ్య సమస్యలు
విఛిన్నమైన కుటుంబాలు
చిన్న పిల్లలు, యువకులు మధ్య విచ్ఛిన్నత
యుక్త వయస్సు గల వారిని అర్థం చేసుకొనుట
ప్రేమను వ్యక్త పరచుట(ప్రేమ భాషలు)
5. విభిన్నమైన సంబంధాలు 154
6.లైంగిక దుర్వినియోగం 155
7. దుర్వినియోగం: 157
భాగస్వామిచే దుర్వినియోగం,
తల్లిదండ్రులచే దుర్వినియోగం
తనకుతానే దుర్వినియోగం

డి. పరిస్థితుల వల్ల ఎదురైయ్యే సమస్యలు 150

1. శోధనలు, శ్రమలు 160
2. విచారము, దుఃఖము, నష్టము 161
3.ఆర్థిక ఇబ్బందులు 163
4. వయస్సు మీద పడడం,వృద్దాప్యం 165
5. రోగాలు, వ్యాధులు 167
6. చనిపోయే స్థితికి రావడం. 174

ముడింపు: 177

పరిచయం

రెవ డా. జెర్రీ స్మోయర్‌గారి నిరంతర అధ్యయనం, తపన, సేవా భారం ఆయన రచనా పటిమకు అద్దం పడుతుంది. వారు ఎంతో దైవభక్తి గలవారు, వారి పిలుపును,సేవా ప్రతిష్ఠను కలలో కూడా మరచిపోకుండా దైవ సేవకు తన జీవితాన్ని అంకితంచేసుకొని సేవకులకు తర్ఫీదునిస్తూ, సంఘ నాయకులను బలపరుస్తూ, విశ్వాసుల జీవితాలను నిరంతరం కదుతూ ఉన్నారు.

బైబిలు ఆధారిత సలహాలు –దైవిక సలహా మరియు సూచనలివ్వడం అనే ఈ గ్రంథంలో మానవ జీవితంలో ఎదుర్కొనే అనేక సంక్లిష్ట సమస్యలకు మానవ మేధస్సుల్లోంచి వచ్చిన పరిష్కారాలు కాకా దైవ ప్రత్యక్షతయైన బైబిలులో పొందుపరచబడిన దైవజ్ఞాన పరిష్కారాలు శాశ్వత పరిష్కారాన్ని ఇస్తాయని విశ్వసించి, అనుభవపూర్వకంగా గ్రహించి వాటిని సామాన్యులకు సహితం అర్థమైయ్యేల వివరించాడు రెవ డా. జెర్రీ స్మోయంగారు. అన్నీ సమస్యలకు మూల కారణం ఆజ్ఞాతిక్రమం ద్వారా వనకూడిన పాప ఫలితమే, దాని అపరాధము నుండి విడుదల పొందకుండా మరే విధంగానైనా జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు సరైన విరుగుడు దొరకదు –అది రోగమైనా, పేదరికమైనా, కుటుంబ విచ్ఛిన్నమైనా, సంబంధాలలో విఘాతమైనా, శాంతి భద్రతల సమస్య అయినా.

యేసుక్రీస్తులో దేవుడు మానవాళికి ఉచితంగా అందించే పాపక్షమాపణను పొంది నిత్య రాజ్యవారసులగుట ద్వారా జీవితంలో విజేతలుగా జీవించడం దేవుని చిత్తం. ఇలాంటి కృపను ఈ గ్రంథాన్ని పఠించే పాఠకులందరు పొందుదురు గాక!

రెవ.డా. పోలిసెట్టి మోజెస్ కరుణాకర్
సీనియర్ సంఘకాపరి, బేతేల్ ప్రార్థన సహవాసం, హైదరాబాద్.

పీఠిక

జీవితం అస్తవ్యస్తంగా ఉందంటే దాన్నర్థం క్రమశిక్షణా రాయిత్యం, అజ్ఞానం, దురహంకారం. భయంకరమైన విషయం ఏమిటంటే, తానున్న దుస్థిని ఎరుగక పోవడం, ఒకవేళ తెలుసుకున్నా దానికి సరైనా పరిష్కారాన్ని వెదకి పొందుకొని అన్వయించుకొనక పోవడం. ఇలాంటి దృక్పథాన్ని కలిగివున్నవారు తమ జీవితాలను తామే చేతులారా నాశనం చేసుకుంటున్నారు. అలాంటి వారిపట్ల జాలి చూపించి, వారికి సమస్య లోతును, దానివలన కలిగే పర్యవసానాలను వివరించి దానికి శాశ్వతమైన దేవుడు చూపించే పరిష్కారాన్ని చూపించే ప్రయత్నాన్ని రెవ డా. జెర్రీ స్మోయంగారు ఈ గ్రంథంలో చేశారు.

సూట్ కేసులో అస్తవ్యస్తంగా ఉన్న బట్టలను బయటికి తీసి చక్కగా సర్థుకొని పెట్టుకొనుట వలన ఎంత అందంగా, సౌఖర్యవంతంగా బట్టలను ఉంచుకోగలమో అలాగే జీవితాన్ని అందంగా సర్థుకోవడం ద్వారా మనం ఆనందంగా, మన తోటి వారు ఆనందంగా జీవించగలరనే విషయాన్ని రచయిత ఈ గ్రంథంలో వివరించారు.

బైబిలు ఆధారిత సలహాలు – దైవిక సలహా మరియు సూచనలివ్వడం అనే ఈ గ్రంథం శాస్త్రీయంగా మానవ సంబంధాల సంక్లిష్టతను వివరిస్తుంది. జన్యు ప్రభావాలు, టెంపర్‌మెంటల్ స్వభావాలు, భార్యాభర్తల మధ్య ఉండే సంబంధంయొక్క సన్నితత్వాలు,పిల్లల ప్రవర్తన మీద ప్రభావం చూపే పరిసరాలు, వాటిని పరిదిద్దుకునే విధానాలు, సర్థుకొని పోవలసిన ఆవస్యకతను ఎంతో వివరంగా సాక్ష్యాధారాలతో, వివరించారు రచయిత. సలహాలివ్వడం దానికదే ఒక విశిష్ఠమైన ప్రక్రియ దానికి శిక్షణ అవసరం అంతే కాదు, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి, మర్యాదగాను, దీర్ఘశాంతంతోను, వారు చెప్పేది ఓపికగా వినాలి, తరువాత బైబిలు ఆధారిత సలహాలను సూచనలను చేయాలి అని ఈ గ్రంథంలో వివరింపబడింది. దేవుడు రచయిత కృషిని ఫలింపజేయును గాక!

రెవ.డా. దేవకుమార్ సర్వేపల్లి
వైస్ చైర్మేన్, ఎమ్మాస్ మినిస్ట్రీస్, హైదరాబాద్.

బైబిలు ఆధాత సలహాలు

దైవిక సలహా మరియు సూచన ఎలాగు ఇవ్వడం

పరిచయం:

ఒక వ్యక్తి సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకున్న దృశ్యాన్ని చూడండి. అ సూట్‌కేసులో బట్టలు చిందర వందరగా కుక్కేసి వుంటే అతని ప్రయాణం ఏ విధంగా సుఖవంత మౌతుంది. అలాంటి పరిస్థితిలో ఆ వ్యక్తి ఒక చోట ఆగి ఆ సూట్‌కేస్‌ను తెరచి అందులో వున్న బట్టలను బయటికి తీసి చక్కగా మడత పెట్టి జాగ్రత్తగా సర్దుకోవాల్సి ఉంటుంది. సలహాలివ్వడం అంటె ఇలాంటిదే. ఒక వ్యక్తి జీవితంలోని అంశాలను ఒక్కొక్కటిగా వేరుచేసి దేనివలన సమస్యలొస్తున్నాయో, ఎందుకు వస్తున్నాయో తెలుసుకొని పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం. సూటికేస్ యజమాని మాత్రమే సర్దుకోగలడు. అయితే సలహదారుడు సహాయపడగలడు.

కాపరి పరిచర్యలో ముఖ్యమైన విషయం బైబిలు ఆధారిత సలహాలను ఇవ్వడం. పాస్టర్ చేసే పనులలో ఇది ప్రాముఖ్యమైనది (1పేతురు 5: 1-4; ఎఫెసీ 4:11-12). బైబిల్ ఆధారిత సలహాలు, బోధలు దీనికి సహాయపడ గలవు (ఎఫెసీ 4:11-12). అయితే ముఖాముఖిగా జరిగించాలి. ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించి చేయవచ్చును లేదా మాటల మధ్యలో కూడా సలహాలివ్వ వచ్చును.

ఇతరుల మీద కాపరిగా వున్న వారెవరైనా, ఒకరకంగా చెప్పాలంటే విశ్వాసులందరు సలహాదారులే. కాపరులుగా యేసు మనలను కాచినట్లే దేవుడు మనకిచ్చుచున్నవారిని కాయాలి. యేసుకు ఇవ్వబడిన పేరులలో ఒకటి- 'ఆలోచనకర్త' (యెష 9:6). యేసు బహిరంగ బోధలకంటే ఎక్కువగా వ్యక్తిగత సలహాలను ఇచ్చాడు (నికోదేము, బావి దగ్గర స్త్రీ, ఆయన శిష్యులు, గ్రుడ్డివాడు మొదలగునవి).

మనం దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి అన్వయిస్తాము గనుక పాస్టర్లు దైవిక సూచనలు ప్రజలకు ఇవ్వగలరు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగి ప్రతి లేఖనము ఉపదేశించుటకు, ఖడించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17).

బైబిలు సత్యానికి మూలము – "బోధించుటకు"; తప్పును ఎత్తిచూపుతోంది – "ఖండిస్తుంది"; ఏమి చేయాలో చెబుతుంది – "తప్పుదిద్దుతుంది"; భవిష్యత్‌లో సమస్యలను ఎలా నివారించాలో తెలుపుతుంది –"నీతి యందు శిక్ష చేస్తుంది"

ఆరోగ్యంగా ఉండునట్లు కాపరులు తమ మందను పోషించాలి. ఆధ్యాత్మికంగా రోగ గ్రస్తమైనవి బాగుపడి ఆరోగ్యంగా ఎదిగేలా సహాయపడాలి. కాపరుల విధి ఇదే. మన ప్రజలను సన్నద్ధులను చేయాలని ఆజ్ఞాపించబడ్డాము. సన్నద్ధపరుచుట అనగా 'కటర్‌టిజ్' గ్రీకు పదం, అర్థం 'ప్రయోజనకరంగా మార్చడం' ఒక వస్తువు దేని నిమిత్తం తయారు చేయబడిందో ఆ విధి నిర్వర్తించే విధంగా చేయడం. వలలను బాగు చేయుటకు కూడా ఈ పదాన్నే వాడతారు (మత్త 4:21, మార్కు 1:19) విచ్చిన్నమైన జీవితాలు, కుటుంబాలు, ఉండాల్సిన విధంగా లేక పోయిన వాటిని తిరిగి పని చేసేలా చేయుట (గలతి 6:1). దేవుని స్వస్తపరచే ప్రేమ, సత్యము ద్వారా ప్రజలు తమ జీవితాలను బాగు చేసుకునేలా సహాయపడుట పాస్టర్ విధి. ఈ గ్రంథం ఆ పనిలో నీకు సహాయపడు నిమిత్తం వ్రాయబడింది.

I. బైబిలు ఆధారిత సలహాల మూలసూత్రాలు - సలహాదారుడు

ఎ. బైబిలు ఆధారిత సలహాలంటే ఏమిటి? సలహా అనగా నేమి?

నిర్వచనం : తమ జీవితాలకు బైబిలు సూత్రాలను అన్వయించుకునేలా ప్రజలకు సహాయపడడం జీవితంలో వారు ఎదురుకొనే సవాళ్లను అధిగమించడానికి సహాయపడు నిమిత్తం సలహాల సూత్రాలను దేవుని వాక్యంతో కలిపి అందించడం. దేవుని బోధకు విరుద్ధంగా ఉన్న తమ ప్రవర్తను గుర్తించి, ఆ సమస్యలకు దేవుని సత్యాన్ని అన్వయించుకునేలా నేర్చుకొనుటకు సహాయపడుట.

బి. బైబిలు ఆధారిత సలహాలివ్వడం ఎందుకు అవసరము

అసలు ప్రజలకు కౌన్సిలింగ్ ఎందుకు అవసరం? : ప్రజలు తెలివైన నిర్ణయాలు చేసుకొనుటకు సహాయం అవసరమై ఉంటుంది. నూతన పరిస్థితులు ఎదురైనప్పుడెల్లా వారికి కౌన్సిలింగ్ అవసరమౌతుంది. జీవితంలో తగినంత అనుభవము, శిక్షణ లేకపోతే అనుభవం గలవారిని సలహా అడుగుతారు. బహుశా వారు జీవితంలో తప్పుడు ఎంపిక చేసికొని ఉంటారు. ఎలా సరిదిద్దుకోవాలో తెలుపమని సలహా కోరవచ్చును. మరికొన్నిసార్లు ప్రజలు పాప కోరికలు చేత ఎంపిక చేసుకొని పర్యవసానాలతో ఇబ్బంది పడుతుంటారు. సరైన నడిపింపును ఇస్తే వారు తిరిగి దేవుడు ఉద్దేశించిన మార్గంలోకి రాగలరు. పాపము ఎంతో మోసకరమైనది, కుయుక్తితో కూడినది. సలహాదారుడు విశ్వాసంలో పరిపక్వత చెందిన వాడై యుండి వారి విశ్వాసంలో ముందుకు కొనసాగేలా, పాపాన్ని జయించేలా సహాయ పడగలడు. జీవితంలో ఏ విధంగా విజయం సాధించాలో బైబిల్ ఆధారిత సలహా ప్రజలకు బోధించగలదు (యిర్మీ 23:22; 2 తిమో 4:2-4).

బైబిలు ఆధారిత కౌన్సిలింగ్, బైబిలు ఆధారితం కాని కౌన్సిలింగ్ : ఎవరైతే బైబిలు ఆధారిత దృష్టికోణాన్ని కలిగి ఉందరో వారు జీవితం ఆనందంగా కొనసాగించుటకు చుట్టువున్న పరిస్థితులు మార్చుకుంటె సరిపోతుంది అని చెబుతారు. మానవునిలోనే తనకు కావలసిన వన్నీ ఉన్నాయి, దేవుని క్షమాపణ, రక్షణ, నిత్యజీవం అవసరం లేదు. అసలు పాపమే లేదు. దేవుని అవసరంలేదు. అసలు దేవుడే లేకుంటే, బైబిలు వారి మార్గదర్శి గ్రంథం కాదు. వారికి, చరిత్రకు, అభిప్రాయాలకు సంబంధించిన ఒక పురాతన గ్రంథం అది అని చెబుతారు. తన భార్యతో సరిగ్గా నడుచుకోలేక పోయిన ఒక క్రైస్తవుడు, తన భార్య తనను నిరంతరం తిడుతూ ఉంటుందని వాపోతాడు. సలహాదారుడు తనకిచ్చిన సలహా - ఫర్వాలేదు నీ భార్యను విడిచిపెట్టి వేరొకరిని చేసుకో. లోకరిత్యా ఇచ్చే ఇలాంటి సలహా దేవుని వాక్యాధారము కాదు, బైబిలు ఏమిచెబుతుందంటే, నీ భార్యను క్షమించి నీ వివాహ సమస్యను పరిష్కరించుకునేందుకు సరైన సహాయాన్ని, సలహాలను పొందుకొనుమని.

బైబిలు ఆధారిత కౌన్సిలింగ్ దేవుని వాక్యం మీద ఆధారపడి ఉంటుంది. సమస్యను బైబిలు దృష్టికోణంలో చూస్తుంది. సరైన సలహాను, మార్గ దర్శకాన్ని ఇచ్చేది ఇదే. కీర్తన 119:9- "యౌవనస్థులు దేని చేత తమ నడత శుద్ధిపరచుకొందురు నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనేగదా!" 24వ- "నీ శాసనములు నాకు సంతోషకరములు అవి నాకు ఆలోచనకర్తలై యున్నవి". 98-100వ - నీ ఆజ్ఞలు నిత్యము నాకు తోడుగావున్నవి. నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగజేయుచున్నవి. నీ శాసనములు నేను ధ్యానించుచున్నాను కావున నా బోధకులందరికంటె నాకు విశేష జ్ఞానము కలదు, నీ ఉపదేశమును నేను లక్ష్యము చేయుచున్నాను, కావున వృద్ధులకంటె నాకు విశేషజ్ఞానము కలదు. ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనముగా ఉన్నది (1 కొరింథీ 3: 19-20; 1:17-30; 2:4-7,13)

సి. ఎవరికి బైబిలు ఆధారిత కౌన్సిలింగ్ అవసరమైఉన్నది

సమస్యలలో వున్న వారెవరైన, దైవిక సలహాలను, సూచనలను పొందవచ్చును. అయితే చాలా మట్టుకు ఓటమిని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండరు. ఆదాము, హవ్వలు పాపం చేసినప్పుదు ఇతరుల మీదికి నిందను నెట్టి వేశారు అక్కడే మొదలైనది సమస్య (ఆది 3:1-13). అప్పటి నుండి అందరు సమస్యలను, కష్టాలను ఎదుర్కొంటూనే ఉన్నారు (యోబు 14:1).

మనము పాప స్వభావంతోనే పుట్టాము, పాపపు లోకంలో పెరుగుతున్నాము. సాతాను, అతని దయ్యాలు మోసపూరితమైనవి. దైవభక్తితో జీవించిన మాదిరి జీవితాలు

తరచుగా మనకు కనబడవు, అందుకు భిన్నంగా భక్తిహీనమైన **మాదిరులు** కనబడతాయి. జీవితంలో పోరాడుతున్న తికమకపడుతున్న వారెవరైనా బాగు పడాలంటే అనుభవజ్ఞుని సలహాలను పొంది పాటించాలి.

ఇతరుల నుండి పొందే సలహాలు, సూచనలు ఎంతో ప్రయోజన కరంగా ఉంటాయి, దేవుని సత్య వాక్కు మీద ఆధారపడినవి. ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమయంలో దైవిక నడిపింపు, ఇతరుల సలహాలు సూచనలు అవసరమై ఉంటాయి, సలహా పొందడం తెలివైన, మంచి పని (సామె 1:5; 10:14; 13:18: 15:31-32;19:20).

డి. బైబిల్ ఆధారిత సలహా ఎవరు ఇస్తారు

ప్రతి క్రైస్తవుడు ఇవ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఒకరినొకరు, అవసరాన్ని బట్టి మార్గం చూపించాలి, సలహాలివ్వాలి (గలతీ 6:1;1కొరింథీ 6:5). ప్రతి విశ్వాసిలో దేవుని పరిశుద్ధాత్మ ఉన్నాడు. తెలివిని, జ్ఞానాన్ని ఇచ్చుటకు. కాబట్టి ప్రతి విశ్వాసి దైవిక ఆలోచనను ఇచ్చుటకు సమర్థుడు (రోమా 15:14). ఒక దేవుని బిడ్డ చెప్పేది, చేసిది దేవుని ప్రత్యక్షత ద్వారా బైబిలులో పొందుపరచిన విధంగా బోధించి, ప్రేమపూర్వకంగా వారిని సన్మార్గంలో నడిపించాలి (గలతీ 6:1,1థెస్స 5:14; హెబ్రీ 12:12-15; యాకోబు 5:19-20). ఒక వ్యక్తి జీవితంలో పాపం లేకపోయినా ఒకరి నొకరు ప్రోత్సహించుకోవాలి, సహాయపడాలి (హెబ్రీ 3:12-14; 10:24; తీతు 2:3-5). నా భార్య సహాయ కరమైన సలహాలు, భార్యలుగా ఎలాగుండాలో నాకు కూడా దైవిక సలహాలిచ్చి ప్రోత్సాహిస్తుంది.

పాస్టర్లు, సంఘ నాయకులు గొఱ్ఱెలకు : (యోహా 21:17; 1 పేతురు 5:2; అ.కా 20:28). దీనిలో సరైన దానిని అన్వయించడం కూడా ఇమిడి ఉంది కౌన్సిలింగ్ అంటే దేవుని సత్యాలను జీవితంలోని వివిధ పరిస్థితులకు అన్వయించడం. ఈ విధంగా కాపరి వ్యక్తిగత గొఱ్ఱెలకు పోషణ అందించి, శ్రద్ధ చూపిస్తాడు. కాపరులు గొప్ప కౌన్సిలర్స్‌గా పని కొస్తారు ఎందుకంటే వారి ప్రజలకు స్నేహితులుగా శ్రద్ధ చూపిస్తారు, వారికి నమ్మకం కుదురు తుంది, గౌరవింపబడతారు గనుక. అంతే కాదు ప్రజలను వారి పరిస్థితులను ఎరిగిన వారు కాపరులు. అంతేగాక వారు బైబిలును అధ్యయనంచేసి బోధిస్తారు, అన్వయిస్తారు, వారంలో అనేక మారులు వ్యక్తికి బోధించి అన్వయించుటకు కాపరులు అందుబాటులో ఉంటారు, ప్రజలకు వారు తెలుసు, వారిని నమ్ముతారు మరియు సలహా ఇవ్వడం ఉచితంగా చేస్తారు గనుక ఎవరైనా రావచ్చును.

ఒక మంచి కౌన్సిలర్‌గా ఉండాలంటే, ఆ వ్యక్తికి కొన్ని **గుణ లక్షణాలు**

ఉండాలి. వారు చేప్పేది చక్కగా వినగల శ్రోతయై ఉండాలి, చెప్పె వ్యక్తి జాలిని శ్రద్ధను చూపించ గల్గాలి. దేవుని ప్రేమ, కనికరము గల హృదయాన్ని కలిగి ఉండాలి (కీర్తన 78: 36-39; విలాపవాక్యములు 3:22-23; మత్తయి 9:36; లూకా 15:20, హెబ్రీ 5:1-2, మీకా 7:18-19). విమర్శించేవారిగాను, తీర్పు తీర్చు వారిగా ఉండకూడదు ఆధ్యాత్మికంగా ఎదిగిన వారై ఉండాలి.

ఈ. బైబిలు ఆధారిత కౌన్సిలింగ్ ఎలాగు ఇవ్వాలి

కాపరి ముఖ్య విధులలో ఒకటి, గొఱ్ఱెలను నడిపించడం. కాపరి బోధిస్తూ, ప్రకటిస్తూ తన గొఱ్ఱెలను నడిపిస్తాడు. కొన్ని సార్లు కాపరి నుండి అదనపు నడిపింపు అవసరమౌతుంది లేదా తప్పు మార్గం మారాల్సి ఉంటుంది. ఈ మార్పును కాపరి తన గొఱ్ఱెలకు సలహాలివ్వడం ద్వారా తీసుకొని వస్తాడు. బోధించుట ద్వారా సత్యం నేర్పించబడితే, సలహా సంప్రదింపుల ద్వారా సత్యం నిర్ధిష్టమైన పరిస్థితులకు అన్వయించబడుతుంది. బోధ తప్పును నిరోధిస్తుంది, కౌన్సిలింగ్ తప్పును సరిదిద్దుతుంది. ఆయా సమయాలలో ప్రతి ఒక్కరికి సలహాలు అవసరమౌతాయి. సరైన నడిపింపును ఇవ్వ గల్గిన వాడు కాపరి మాత్రమే అని వారికి తెలుసు (ఎఫెసీ 4:11-12, 1 పేతురు 5:1-4). యేసు తన కాపరుల దార్వా సలహాలిస్తాడు. ఎందుకంటే ఆయన ఆలోచన కర్తగా పిలువ బడ్డాడు (యెషయా 9:6). దేవుని వాక్యం సత్యాన్ని బోధిస్తుంది, తప్పును చూపెడుతుంది, తప్పుడు నమ్మకాలను సరి చేస్తుంది, తప్పుడు ప్రవర్తనను సంస్కరిస్తుంది. దైవభక్తిలో శిక్షణ ఇస్తుంది (2 తిమో 3:16). కాపరి దేవుని వాక్యాన్ని వాడి మార్గాన్ని నిర్దేశిస్తాడు, అవసరాన్ని బట్టి సలహాలిస్తాడు.

మన మందరం తప్పు చేస్తాము, సత్యము నుండి తొలిగిపోతాము (యాకోబు 1:14-15; 1యోహాను 2:15-17). కాబట్టి మనకు సలహాలివ్వడానికి, ఎవరో ఒకరు కావాల్సి ఉంటుంది (సామె 1:5;11:14;13:18; 15:31-32;19-20). సలహాలిచ్చే వారికి దేవుడే జ్ఞానాన్ని అనుగ్రహిస్తాడు (యాకోబు 3:17,ఎఫెసీ 6:11-17). మనమిచ్చే సలహాలు దేవుని వాక్యం మీద ఆధారపడి ఉండాలి (సామె 19:21; 3:56). ఇతరుల అవసరాలను గుర్తించి తీర్చుటకు దేవుని ఆత్మ సహాయం మనకవసరము (ఎఫెస్సీ 1:17; యెష 11:12, 1కొరింథీ 12:8).

లోక జ్ఞానం మీద ఆధారపడకూడదు. ఇతరులు చేప్పే దాని మీద లేదా తేలిక పద్ధతి మీద, అందుబాటులో వున్న పరిష్కారాల మీద ఆధారపడకుము. నీవు చెప్పే ప్రతిది బైబిలు ఆధారంగా ఉండాలి. నీలో వున్న దేవుని ఆత్మచే నడిపింపబడవలెను.

నీవు ఇతరులకు సలహాలిచ్చేటప్పుడు, సహాయం కోసం , దయ చూపించుటకు,

అర్థం చేసుకొనుటకు జ్ఞానం కోసం ప్రార్థించుము. ఎప్పుడు అసహనంగా ఉండకూడదు, విమర్శనాత్మకంగా సమస్యను చూడకుము. యేసు నీతో వ్యవహరించిన విధంగా నీవును వ్యవహారించుము, ఎలాగు సలహాలివ్వాలో ముందు వివరించబడింది, ఇతరులకు సలహాలివ్వడం అద్భుతమైన ఆధిక్యత, గొప్ప అవకాశము. ఇతరులకు బోధించుటకు, శిష్యత్వం శిక్షణ ఇచ్చుటకు, ఇతరుల జీవితాల మీద గొప్ప ప్రభావం చూపుటకు కౌన్సిలింగ్ ముఖాముఖిగా బోధించే గొప్ప అవకాశం.

II. బైబిలు ఆధారిత కౌన్సిలింగ్ సాధారణ సూత్రాలు

ఎ. సరైన నడింపు ఇవ్వకపోతే అపాయం: అవసరంలో ఉన్నప్పుడు అనేకులు స్నేహితులనో, కుటుంబ సభ్యులనో సలహాలు అడుగుతూ ఉంటారు. అనుభవజ్ఞుడైతే మంచి సలహాను ఇవ్వగలడు కాని దురదృష్ట వశాత్తు, చాలా సార్లు ఎలాంటి అనుభవం, పరిజ్ఞానం లేకుండానే కొంత మంది కౌన్సిలింగ్ చేస్తూ ఉంటారు. ఒక వ్యక్తి విశ్వాసియై, దేవుని వాక్యాన్ని ఎరిగిన వాడైతే, దైవిక సలహాను ఇవ్వగలడు లేనిచో లోక జ్ఞానంతో కూడిన సలహాలు ఇవ్వగలడు, దాని వలన సమస్య పరిష్కరించబడదు, దానికి భిన్నంగా సమస్య జఠిలమైపోతుంది.

బైబిలులో తప్పుడు సలహాలివ్వడం వలన జరిగిన నష్టానికి సంబంధించిన అనేక వృత్తాంతాలు గలవు. హవ్వ తప్పుడు సలహాను వినడం వలన మొదటి పాపం జరిగింది, హవ్వ ఆదామునకు తప్పుడు సలహా ఇచ్చింది (ఆది 3:1-6). దేవుని ప్రవక్తయైన బిలాము యూదులు పాపం చేసి దేవుని ఉగ్రతను పొందే విధంగా సలహా ఇచ్చాడు (సంఖ్య 31:16). రెహబాము సొలొమోను కుమారుడు, అనుభవంగల వారి నుండి కాక తన చుట్టూ చేరిన భజన పరుల నుండి సలహా పొంది రాజ్యాన్ని రెండుగా చీల్చుకున్నాడు (1రాజు 12:1-21). కీర్తన 1:1- దుష్టుల ఆలోచనల చొప్పున నడవక.. ఉండువాడు ధన్యుడు. మరిన్ని ఉదాహరణలకు- 1దిన 10:13; 2రాజులు 21:6; 23:24; 2 సమూ 13:3-5; 16:20-23; 1రాజులు 12:28; 2 దిన 22:3-5; యెష 5:20, నెహెమ్యా 6:7; యోబు 26:3; 38:2 కీర్త 2:2; 71:10; యెష 9:11; 30:1; 47:13; యెహె 11:2; హోషేయా 4:12; హబ 2:10; మార్కు 15:1).

బి. సలహా దేవుని వాక్యం నుండి వస్తుంది : మనకు నడిపింపు నిచ్చుటకే దేవుడు తన వాక్యాన్ని మనకిచ్చాడు (2తిమో 3:16) మార్పు తీసుకొని వచ్చే శక్తి ఆయన మాటలో ఉంది (హెబ్రీ 4:12;1 కొరింథీ 10:11). ఆయన వాక్యామే మన కౌన్సిలర్ (కీర్తన 119:24; యెష 28:29). దేవుడు లేకుండా మనిషి ఇచ్చే సలహాలన్నింటి

కంటే దేవుని వాక్యమే శ్రేష్ఠము (సామె 19:21). దేవుని వాక్యానికి విరుద్ధమైన ఏ సలహాను ఎప్పుడు ఇవ్వొద్దు. ఒక విషయంలో బైబిలు ఏమి చెబుతుందో నీకు తెలియనప్పుడు ఆ పరిస్థితులలో యేసు ఏమి చేయగలడో ఆలోచించుము. ఆయన స్పందించే విధంగా స్పందించమని ప్రజలకు సలహాలిమ్ము. దేవుని వాక్యానికి విరుద్ధంగా ఆయన ఎన్నడు స్పందించలేదు. వివిధ అంశాల మీద దేవుడు ఏమి చెబుతున్నాడో తెలుసుకొనుటకు సహాయపడు నిమిత్తం- నేను ఏర్పాటు చేసిన Topical index of bible passages వాడుకొనుము.

సి. సలహా ఆత్మ నుండి వస్తుంది: జ్ఞానము దేవుని వెలుగు నుండి వస్తుంది (సామె 2:6-8; యోబు 28:23). మనలో నివాసంచేసే పరిశుద్ధాత్మ ద్వారా (అపో. కా 6:9-10; 1కొరింథీ 2:12-14). సమస్య కారణం, దాని పరిష్కారాన్ని గురించిన జ్ఞానాన్ని దేవుడే ఇస్తాడు (యాకోబు 1:5). ఒక వ్యక్తికి సలహాలిచ్చేటప్పుడు దేవుని జ్ఞానాన్ని ఏ విధంగా పంచుకోవచ్చునో నేర్చుకోవాలి. అందుకోసమే ఈ గ్రంథం వ్రాయబడి ఉంది.

క్రైస్తవ సలహాదారులు క్రీస్తు మనస్సును కలిగి ఉండాలి, యేసు ఇచ్చే విధంగా సలహాలివ్వాలి (ఫిలి 2:5). ఈ పరిస్థితిలో యేసు ఎలాంటి సలహా ఇచ్చేవాడు అని నీవు ప్రశ్నించుకొనుట అవసరం. యేసు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త (యెష 9:6) నీవు సలహాలిచ్చేటప్పుడు యేసు నీతోనే ఉన్నట్లుగా భావించుము. నీవు ఆయన ప్రతి నిధిగా ఆయన నీ ద్వారా మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ ద్వారా దేవుని నడిపింపుకు సున్నితంగా ఉండుము. నీ స్వంత జ్ఞానం మీద ఆధారపడకుము గాని అన్ని విషయాలలో దేవుని నడిపింపును సాత్వీకంగా వెదకుము.

డి. దైవిక సలహాను ఏ విధంగా ఇవ్వాలి: 1. వినుటకు నేర్చుకొనుము: దైవిక సలహా **వినుట ద్వారా** ఆరంభమౌతుంది. ఒక మంచి కౌన్సిలర్ మంచిగా వినేవాడై ఉండాలి. ఎదుటి వ్యక్తి ఏమి చెబుతున్నాడో దాని మీద దృష్టిపెట్టి కండ్లలో కండ్లు కలిపి వినాలి ఇలా చేయుట ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించడమే కాకుండా తగిన పరిష్కారాన్ని చూపించుటకు కావలసిన జ్ఞానం దేవుని ఆత్మ ద్వారా పొందగలము. అంతేగాక సలహా కోరిన వ్యక్తి తన మీద శ్రద్ధ చూపించి తగిన పరిష్కారం ఇచ్చుటకు నాకో వ్యక్తి ఉన్నాడనే భావన కలుగుతుంది. కొన్నిసార్లు సలహాలిచ్చుటకు తగిన వ్యక్తి కాదని భావించడం సహజమే అలాంటప్పుడు నీ కంటే సమర్థుడైన వారి యొద్దకు పంపించగలవు. సమస్యలో విసిగి పోయిన వ్యక్తి తనలోని భావనను మాటల రూపంలో వ్యక్తపరిచే అవకాశం దొరికింది సమస్య నుండి బయట పడేందుకు శ్రద్ధగా వినడం దోహద పడుతుంది.

నీవు వింటున్నప్పుడు మరింత సమాచారం కోసం **ప్రశ్నలను అడుగుము**. మాట్లాడుతున్నప్పుడు చర్చ ప్రక్క దారిన పోయినప్పుడు **ప్రశ్నలను అడుగుము**. కొందరు మాట్లాడుతూనే ఉంటారు. అలాంటప్పుడు నిర్దిష్టమైన ప్రశ్నలతో కావలసిన సమాచారాన్ని సేకరించవచ్చును.

వారు మాట్లాడునప్పుడు వారి స్థానంలో నీవుండి అర్థం చేసుకోవాలి. నీ మనస్సు అటు ఇటు తిరుగులాడ కుండా స్థిరంగా ఉండుము. నీవే ఆ వ్యక్తివైతే నీవు ఏ విధంగా ఎదుటి వ్యక్తి వింటే బాగుంటుందనుకుంటావో అలాగే నీవు ఆ వ్యక్తి చెబుతుండగా వినుము. యేసు నీవు చెప్పగా ఎలాగు వింటాడో, నీవు కూడా వారు చెబుతుండగా వినుము.

సమస్యలో మరో వ్యక్తి కూడా నిమగ్నమై ఉంటే ఒక వ్యక్తి చెప్పే దానిని బట్టి ఒక నిర్ణయానికి రావొద్దు, స్పష్టంగా ఆ వ్యక్తి పాపంలో ఉన్నాడని తెలిసినప్పటికీ, **ఒకే వ్యక్తి చెప్పే దానిని బట్టి ఒక అభిప్రాయానికి రావొద్దు** సాధ్యమైతే మరో వ్యక్తితో కూడా మాట్లాడుచు అది సాధ్యం కాకపోతే ముగింపు తీర్పును ఇచ్చుటకు తొందరపడవచ్చు. తొందరపడి సలహా ఇవ్వకూడదు, పరిస్థితి మరింత విషమించే అపాయం ఉంది. సమర్థిస్తూ, ప్రోత్సాహిస్తుండుము, కాని ఏక పక్ష నిర్ణయం చేయకూడదు. నీ ఉద్దేశం పరిస్థితికి తగిన జ్ఞానంతో గాయం మాన్పాలి. అది మంచి, చెడు అని కాదు. నీ జీవితంలో వాస్తవాలు తెలుసుకోకుండా సలహాలిచ్చిన సంఘటనలను జ్ఞాపకం చేసుకొనుము.

ఒక భర్త తన భార్య మీద ఫిర్యాదు చేయుటకు వచ్చాడు. భార్య నన్ను తన దగ్గరగా రానివ్వడం లేదని చెప్పాడు. భార్య,భర్తను ఎంత మాత్రం ప్రేమించడం లేదని విడిపోవుటకే సిద్ధంగా ఉందని నమ్మించడానికి ప్రయత్నించాడు. ఇద్దరి వాదనలను విన్నాకే తీర్పు చెప్పుటనే విషయం ముఖ్యం గనుక నేను భార్యతో కూడా మాట్లాడాను. ఆమె తన భర్త త్రాగివచ్చి నన్ను కొడుతూ ఉంటాడని, కౄరంగా వ్యవహరిస్తాడని చెప్పింది. తరువాత రోజు అదంతా మరచిపోతాడు గాని నేను మాత్రం మరచి పోలేక భయాందోళనతో ఉన్నాను. వాస్తవానికి భార్య ప్రేమను దూరం చేసుకుంటుంది భర్తే, తన వింత చేష్టల ద్వారా. కాబట్టి **వాస్తవాలను ఇరువైపుల నుండి సేకరించాకే ఒక నిర్ణయానికి రావాలి.**

గిబియోనీయులు యెహోషువ దగ్గరకు వచ్చినప్పుడు వారు ఎంతో దూరం నుండి వచ్చారనిపించింది. వెంటనే యెహోషువ వారికి సహాయం చేస్తానని ఒప్పుకున్నాడు. తరువాత తెలిసిందేమిటంటే, యెహోషువా పొరపడ్డాడు, తీవ్రమైన

నిర్ణయము చేశాడు. దేవుని మీద ఆధారపడి, ప్రార్థన పూర్వకంగా నిర్ణయం చేయాల్సింది గాని పొరపడ్డాడు.

నీవు వినుట వలన **సమస్యను గుర్తించ గల్గాలి.** స్పష్టంగా, కచ్చితంగా నీ స్వంత పదాలలో సమస్యను వ్రాయగల్గాలి. అప్పటి వరకు ఎలాంటి సూచనలను గాని, ముగింపును గాని చేయకూడదు నీకు అర్థం కాకపోయినా అర్థం అయ్యిందని అనుకోవడం అపాయకరం, వినడం అంటే వాస్తవాలను సేకరించడం. ఎంత ఎక్కువ సమాచారం నీకు దొరికితే అంత బాగా ముగింపుకు రాగలవు. జీవితంలో ఏ విషయంలోనైనా ఇది వాస్తవం.

అత్యవసర సమాచారం మీదే నీ దృష్టిని నిలుపుము. అవసరమైతే ప్రశ్నలు అడగాలి గాని అనవసరపు ఆసక్తిని కనబరచకూడదు. గప్పాలు కొట్టడానికో, తెలిసి తెలియక మాట్లాడుటకో అధిక సమాచారాన్ని కోరకూడదు. అది కూడా శోధనే, శోధింపబడుట పాపం కాదు గాని శోధనకు లొంగిపోతే పాపం. అది హాని చేస్తుంది.

వారు సమస్యను చెబుతూ ఉండగా **కనికరంతో సానుభూతితో వినుము**. నీవు వారు చెప్పేది అర్థం చేసుకుంటున్నావు అని వారు తెలుసుకోవాలి. వ్యక్తి గతంగా నీ జీవితంలో అలాంటి సంఘటన జరిగితే దానిని పంచుకోవచ్చును. అలాంటిది ఎదుటి వ్యక్తికి మేలు చేయాలి. వివరాలకు వెళ్లాక అలా అర్థం అయితే చాలును అన్నట్లుగా పంచుకొనుము. వారి సమస్యను నీతో చెప్పు కొనుటకు వారు వచ్చారు. అంతే గాని నీ విషయాలను వినుటకు రాలేదు.

ఒక వేళ ఆ వ్యక్తి పాపాన్ని బయలు పరిస్తే **తప్పును ఒప్పుకుంటే, నిర్ఘాంత పోవద్దు, తిరస్కరించవద్దు** లేదా విమర్శించ వద్దు, కేవలం ప్రేమపూర్వక కనికరాన్ని చూపాలి. వారికి నీవు యేసు ప్రతినిధివి ఆయన ఎల్లప్పుడు కృపా కనికరాలను చూపిస్తాడు, ఓపికతో ప్రేమతో వ్యవహరిస్తాడో పరిస్థితులను అంచనా వేయాలి గాని వ్యక్తిని తీర్పు తీర్చకూడదు (లూకా 6:37), యాకోబు 4:11–12), తీర్పు తీర్చడం అంటే వారి కారణాలు, ప్రేరణలను బట్టి నీవు నిర్ణయం చేస్తున్నావు గాని వాస్తవానికి నీకు తెలియదు.

చక్కగా వినగలగడం చాలా ప్రాముఖ్యం:– సరిగ్గా వింటే 90% పరిష్కారం దొరికినట్లే వెంటనే తేలికపాటి పరిష్కారాన్ని ప్రజలు నీ నుండి కోరరు, సమస్యను పూర్తిగా చెప్పనీయ కుండానే నీవు పరిష్కారాన్ని చెబితే వారు నొచ్చుకునే అపాయం కూడా ఉంది. వారి సమస్య తీవ్రతను నీవు గుర్తించావని వారికి నమ్మకం కుదరాలి.“ ఈ విషయమై ప్రార్థించడం”, దేవుని మీద భారం పెట్టండి, మీరేమి బాధపడకండి –

అలాంటి మాటలను వాడవద్దు. ఇవి సత్యాలే గాని ఎదుటి వ్యక్తి వాటి అన్వయించుకునేలా చేయాలి.

నీవు సలహా ఇచ్చినప్పుడు వాస్తవాల మీద ఆధారపడి ప్రార్థనపూర్వకంగా ఇమ్ము. దీర్ఘ కాలంలో వారికి ప్రయోజనకరంగా ఉండే విధంగా సలహాలిమ్ము. వారు వినుటకు ఇష్టపడని పరిష్కారాన్ని నీవు చెబుతున్నావేమో. అయితే సత్యము వారిని స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:31–32). కౌన్సిలింగ్ చేయడం ప్రఖ్యాతిగాంచిన పోటీ కాదు. కౌన్సిలింగ్ లక్ష్యం ప్రజలను సంతోష పెట్టడం కాదు, వారు నిన్ను ఇష్టపడుటకు కాదు. నీ గర్వం మధ్యలోకి రాకుండా చూసుకొనుము. నీవు వారికి సేవ చేయుటకే ఉన్నావు, వారు నీకు సేవ చేయుటకు కాదు (1కొరింథీ 9:19). ఒక డాక్టర్ రోగికి సత్యం చెబుతాడు వారు వినుటకు ఇష్టపడక పోయినసరే, పాస్టర్/ కౌన్సిలర్ విషయంలో కూడా ఇది సత్యము నీవు ఇచ్చే సలహాను పాటించాలా, వద్దా అనే నిర్ణయం చేసుకొనుటకు ప్రజలు సత్యం తెలుసుకోవలసిన అవసరం ఉంది.

అదే మాదిరి, పిల్లలకు ఏది శ్రేష్ఠమో దానినే పిల్లలకు చేయాలి అంతేగాని ఏది తేలికో ఏది తక్షణం చేయగలమో దానిని కాదు. అలాగే, దైవిక కౌన్సిలర్లు వారి యొద్దకు వచ్చే వారికి ఏది మేలు కరమో దానినే సూచించాలి, వారు ఏ విధంగా స్పందిస్తారని కాదు. శ్రేష్టమైనది చేయాలనే నిజమైన ప్రేమ కోరుతుంది, దేవుడు మన పట్ల చేసే విధంగా, సమస్యలో నుండి ఎల్లప్పుడు ప్రజలను బయటికి తేకుము. కొన్ని సార్లు కఠినంగా పాఠాలు నేర్చుకోవాలి, వారి చర్యలకు వారే బాధ్యులు అన్న విషయాన్ని వారు తెలుసుకోవాలి. వారు నిన్ను మభ్యపెట్టనీయవద్దు, అలాగైతే నీవు వారికి సహాయం చేయలేవు. వారినే బాధ్యులను చేయుము. వారు సూచనలను వ్రాసిపెట్టుకోనీయుము, బైబిలు వచనాలను కంఠస్థం చేయనీయుము, సలహాలను పాటించేలా చూడుము. దేవుని ఆత్మ ఎలా చేయమని చెప్పమని నడిపిస్తుందో దానికి సున్నితంగా ఉండుము. తరువాత నమ్మకంగా విధేయత చూపుము. ఏది జరిగినా కొన్నిసార్లు ప్రజలకు శ్రద్ధ చూపితేచాలనుకుంటారు, వినేవారుంటే చాలనుకుంటారు, ప్రోత్సాహిస్తూ, మద్దతు పలుకుతూ వారిపట్ల దయతోను, మృదువుగా వ్యవహరించుము అయితే ఎక్కువ సమయం మంచి గృహనిర్వాహకుడవై యుండుము. ఎంతో విలువైన వనరు అది. వారిమీద అధికారం చెలాయించకుండా ఓపికతోను, ప్రేమతోను వ్యవహరించుము.

మంచి శ్రోతగా ఉండుట అంటే నీవు మాట్లాడేటప్పుడు ఒక **ప్రణాళికను** కల్గి ఉండుట. జ్ఞానము, నడిపింపుకై దేవుని అడుగుము (యాకో 1:5). నీవు ఏమి సాధించాలనుకుంటున్నావో ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించుము. ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుము (కొరింథీ 9:24).

ప్రతి పరిస్థితిని ఒక్క సిట్టింగ్‌లోనే సరిదిద్దలేవు. బయటికి కనిపించే సమస్యల వెనుక మూలాల్లో సమస్యలుంటాయి వాటిని మెల్లి మెల్లిగా వెదకి బయటికి తీయాలి. ప్రవర్తనలో మార్పు వస్తేనే సాధ్యం – నీవు ఒక వ్యక్తిని సరైన మార్గంలో నడిపించగలవు, మొదటి అడుగును వేయించగలవు అన్వయించుకునేలా కఠినమైన పనిని చేయాలి. కొన్నిసార్లు అనేక మారులు కౌన్సిలింగ్ చేయాల్సి ఉంటుంది. బహుశా వారికి వారే అన్వయించు కోలేక పోవచ్చును. ఏది ఏమైనా, వారికోసం మానక ప్రార్థించుము, సమయాన్ని బట్టి వారు ఏ విధంగా నడుచుకుంటున్నారో, గమనిస్తూ ప్రోత్సాహిస్తూ, వారిని బాధ్యులను చేయుము.

2. ప్రోత్సాహించుము : ఒక మంచి భర్తగా, మంచి తండ్రిగా ఉండుటకు ప్రయత్నించే ఒక నూతన క్రైస్తవుని నేనెరుగుదును. అతని తండ్రి ఎప్పుడు విమర్శిస్తూ ఎన్నడు ప్రోత్సాహించలేదు. తండ్రిని సంతోష పెట్ట లేక పోతున్నందుకు కుమారుడు ఎప్పుడు బాధపడేవాడు. ఇప్పుడు తండ్రిగా, భర్తగా విఫలమైనప్పుడు ఎంతగానో నిరుత్సాహపడుచున్నాడు. తన చిన్నప్పుడు ఏ విధంగా ఉండేవాడో ఆ విధంగా భావించడం మొదలు పెట్టాడు. నేను ఆ వ్యక్తితో ఒక స్నేహితునిగా మారి, సాధ్యమైన రీతిలో అతన్ని ప్రోత్సాహించడం మొదలు పెట్టాడు. అతడు ఒక స్పాంజీలా నేను చెప్పే ప్రతి మాటను అంగీకరించాడు. అతని లోపాలను ఎత్తి చూపడమే కాదు గాని అతనికి ఎంతో సహాయకారంగా ఉండడం. ఈ విషయాలలో అతనికి సలహాలివ్వడం ముఖ్యం కాదు. అతనికి కావలసింది ప్రోత్సాహం. అతడు చేస్తూన్నదేమో అతనికి తెలుసు, అయితే నిస్సాహాయ స్థితిలో ఉన్నాడు.

వినడంతోపాటు, ప్రోత్సాహించడం కూడా కౌన్సిలింగ్‌కు ప్రాముఖ్యమే. **యేసు మాదిరిని ననుసరించి విమర్శ చేయకుండా, ప్రేమ చూపుతూ కనికరం చూపడం** ముఖ్యం. వారికి సహాయపడుటకు నీవు చేసేపనిలో ఇది ముఖ్యం. సత్యాన్ని మాట్లాడాలి, ఏది ఏమైనా గాని ప్రేమతో చేయాలి (ఎఫె 4:15). జీవితంలో ముందుకు సాగుటకు వారికి నిరీక్షణను, ప్రోత్సాహాన్నిమ్ము. సమస్య తీవ్రతను తక్కువ చూపవద్దు, అది నీకు స్వల్పమైనదిగా కనబడినా, అది వారికి చిన్న విషయం కాదు కాబట్టే వారు నీయొద్దకు వచ్చారు. వారి స్థానంలో నిన్ను ఉంచుకొనుము (కొరింథీ 9:22). గుర్తుంచుకొనుము, దేవుని కృప లేకుంటే, వారు జీవితంలో ఎదుర్కొంటున్నది నీవు నీ జీవితంలో ఎదుర్కొ కలిగే వాడివి కావు.

3. సమస్య వెనుకాల వున్న సమస్యను చూడుము : ఒక నావికుడు తమ గమ్యాన్ని చేరుటకు మొద్దులను నీటిలో వేసినప్పుడు, అవి ఒకసారి ఇరుక్కొని పోతాయి తిరిగి వాటిని కదిలించడం అంటే వాటిని అడ్డగించే మొద్దు ఏదో దానిని గుర్తించి అడ్డు

తొలిగించాలి. అదే మాదిరి వ్యక్తి జీవితంలో సమస్యలను తొలగించాలంటే అడ్డంకులు ఏవో గుర్తించాలి. మూలకారణాన్ని కనుగొని దానిని తొలగిస్తే సమస్యకు పరిష్కారం దొరికినట్లే.

సమస్య వెనుకాల వున్న సమస్యను చూడాలంటే **ఆ వ్యక్తి చెప్పే దాని వెనుకాల ఏముందో చూడాలి**. అడ్డగించే దూలమేదో దానిని గుర్తించాలి. వారు ఏమి చెప్పడంలేదో దానిని నుండి నేర్చుకొనుము, అలాగే వారు చెప్పే దానిలో నుండి నేర్చుకొనుము. చాలాసార్లు ప్రజలు మాట్లాడుటకు వస్తారు, వారు పైపై సమస్యలను గురించి మాట్లాడుతారు, సమస్య లక్షణాలను బట్టి చికిత్స చేయరు గాని రోగ లక్షణాలకు కారణాలను కనుగొని చికిత్స చేస్తారు. కౌన్సిలింగ్‌లో కూడా ఇది సత్యం. తరచుగా మనం భయం, గర్వం, లోభం, కామం, కోపం, తిరస్కరించబడ్డామనే భావన, క్షమించ లేకపోవడం, మనసు గాయపరచబడడం నియంత్రణ కోల్పోడం లాంటి వాటిని గురించే మాట్లాడుతాం. ఆ వ్యక్తి జీవితంలో ఈ విషయాల మీద శ్రద్ధ చూపించాలి, కేవలం పరిస్థితుల మీద కాదు. పైన కనబడే సమస్యకు వెంట వెంటనే పరిష్కారాన్ని సూచించకూడదు. దాని వెనకాల ఏముందో దానిని గురించి ఆలోచించాలి. భయం, గర్వం, లోభం,కామం,కోపం లాంటి అంశాలను బోధలో చేర్చి ప్రసంగించాలి. దేవుని వాక్యాన్ని వివిధ అంశాల మీద బోధించుట ద్వారా శ్రోతలకందరికి కౌన్సిలింగ్ ఇవ్వచ్చును. సరిదిద్దడం కంటే నిరోధించడమే శ్రేష్టము. తరువాత చాలా మట్టుకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం లేకుండా బైబిలు అధ్యయనంలో, సందేశాలలో వీటిని గురించి దేవుడేమి చెబుతున్నాడో వివరించాలి.

ఒకసారి ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధ క్రైస్తవురాలిని కలిశాను. ఆమె తరచుగా ప్రార్థన, సలహా కోసం అడుగు చుండేది. జీవితంలో చిన్న విషయాన్ని కూడా క్షుణ్ణంగా తెలుసుకోవాలనే తాపత్రయం ఆవిడది. ఆమె నన్నే కాదు ఇతర కౌన్సిలర్‌లను కూడా ఇదే విధంగా అడుగుచుండేది. ఆమె మధ్య మధ్యలో కల్పించుకొన్నప్పటికీ, సహనాన్ని కోల్పోకుండా ఆమె చెప్పేది వినుటకు దేవుడు సహాయం చేశాడు, ఆమె ఒంటరిగా ఉంటుంది కనుక, అందరు తనను మరచిపోతారేమో అనుకొని తరుచుగా ఆమెకు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి ప్రార్థన సహాయాన్ని, సలహాలను ఇమ్మని కోరేది. ఆమె తన **"అవసరాన్ని"** చెప్పి ఆమెపట్ల శ్రద్ధను చూపించేలా చేసుకుంటుంది. ఆమె ప్రయత్నం బెడిసికొట్టింది ఆమె నుండి అందరూ తప్పించుకునేలా చేసింది. ఇది తెలుసుకున్న ఆమె నివ్వెరపోయింది. ఆమె తన ఒంటరి తనాన్ని పొగొట్టుకొనుటకు యేసువైపు తిరగాలి, భయాన్ని అధిగమించేలా నేర్చుకోవాలి. అంతే గాక ఆమె పట్ల దయచూపించే మరోతోడు అవసరం. ఆమెకు మూల అవసరం ఏముందో కనుగొనేలా సహాయపడితే విశ్వాసంలో ఆమె ఎదుగ గల్గుతుంది.

అనేక విధాలుగా కౌన్సిలింగ్ బోధ చేయడం లాంటిదే, శ్రోతలు గ్రూపు కాకుండ ఒక వ్యక్తియై ఉంటాడు. నీవు మూల సమస్యను తెలుసుకుంటే దేవుడు ఆ విషయమై ఏమిచెబుతున్నాడో ఆ వ్యక్తికి బోధించాలి. వారికి నీవు ఒక చిన్న వ్యక్తిగత సందేశాన్ని లేదా బైబిలు అధ్యయనాన్ని ఇవ్వవచ్చును. బైబిలు భాగాలను వీరికిచ్చి చదువమని చెప్పండి. నీవు చేసేదంతా దేవుని వాక్యాను సారంగా చేయుము.

4. సత్యాన్ని తెలియజేయుము : నీ ఉద్దేశం సత్యాన్ని ఆ వ్యక్తికి తెలియజేయడమే (యోహా 8:31-32) అయితే **ప్రేమలో సత్యాన్ని తెలియజేయాలి** (ఎఫె 4:15). లేఖనాలనే అధికారంగా వాడుకోవాలి. నీ స్వంత తలంపులను సూచనలుగా ఇవ్వద్దు. బైబిలు వచనాలను ఆధారం చేసుకొని మాట్లాడాలి. బైబిలు నీవిచ్చే సూచన ఎక్కడ ఉందో వారికి చూపించుము. ఒక సారి ఒక దాని మీదే దృష్టిని నిలుపుము.

ఒక రోజు నేను నా భార్య పార్కు దగ్గర కలిసిన ఒక తల్లిని కలుసుకోవడం జరిగింది. తన కుమారునితో ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కొంటుందో ఆమె మాతో పంచుకుంది. ఆమె చెప్పేది మేము వినకుండా, మరిన్ని వివరాలను సేకరించ కుండానే మాకు తోచిన సలహాలను ఇవ్వడం మొదలుపెట్టాం. సమస్యను ఎలాగు పరిష్కరించుకోవాలో అనేక ఆలోచనలు చెప్పాం. అయితే తరువాత సంభాషణ నన్ను ఇబ్బంది పెట్టింది. అసలు మేము సమస్య మూలాలను చూడలేకపోయామని సమస్య పరిష్కారానికి అవసరమైన ఒకటి, రెండు పరిష్కార మార్గాలను విడిచి ఎన్నోన్నో ఉత్తుత్తి సలహాలను ఇచ్చాము. మా సలహాలు ఆమెకు ఏ విధంగాను ఉపయోగపడలేదు. దేవుడు ఆమె మనస్సులోని వివిధ భావాలను ప్రక్కన పెట్టి నిజంగా అవసరమైన వాటి మీదే మనసు పెట్టేలా ప్రేరేపించాడు. అనేక మారులు, దేవుడు మన ప్రయత్నాలనే ప్రయోజనకరమైనవిగా మార్చి వాడుకుంటాడు. ప్రతి కౌన్సిలింగ్ తరువాత ప్రార్థించి దేవుని ఆ విధంగా వాడుకునేలా అడిగాము.

సలహాను ఇచ్చేటప్పుడు, **చిన్న మోతాదులో** ఇచ్చుటకు ఆరంభించాలి. ఒక సమయంలో ఒక అడుగు ముందుకు వేసేలా చూడాలి. అన్నింటిని ఒకే సారి వారి మీద కుమ్మరించవద్దు. వారు చేయాల్సిన మొట్టమొదటి పనిని వారికి చూపించాలి. క్షమాపణ, నమ్మకం, దేవుని జ్ఞానము కోసం అడగాలి. సత్యాన్ని గ్రహించేలా సహాయం చేయమని కోరాలి. ఒక వ్యక్తి ఒక్కొక్క అడుగు ముందుకేస్తేనే నడక నేర్చుకోగలడు. ఒక పాఠంలో సమస్తాన్ని నేర్చుకోలేరు. జీవితంలో సమస్యలను అధిగమించాలంటే ఇదే ప్రక్రియను వాడాలి.

కౌన్సిలింగ్ ముగింపులో నీవు ఏమి చెప్పావో వాటన్నింటిని **సారాంశంగా చెప్పుము**. వారికోసం వ్రాసి పెట్టుకుంటే తదుపరి కౌన్సిలింగ్‌లో ఇవి ఉపయోగపడగలవు. ముగింపు విషయాలను వారి స్వంత మాటల్లో పలికించండి.

ఎల్లప్పుడు వారిని దేవుని వైపు మళ్లించాలి, వారి ఆశ, దృష్టి, నిశ్చయత నీ మీద లేదా వారిమీద కాక దేవుని మీద ఉండేలా చూడుము. ఆ కౌన్సిలింగ్ చేసేటప్పుడు సరైన నడిపింపు కోసం ప్రార్థించుము. తన గురించి, ఆయన సత్యాన్ని విడుదల **చేయమని ప్రార్థించుము**. ఒక వ్యక్తితో మాట్లాడుటకు మొదలు పెట్టక ముందు గట్టిగా ప్రార్థించుము. దేవుని నడిపింపు కోసం ప్రార్థనతో ముగించుము.

బైబిల్ సూత్రాలను పాటించినంత మాత్రాన కొన్ని సమస్యలు వెంటనే తొలగిపోవు. ఈ సమయాలలో ఆధ్యాత్మక పోరాటం అవసరం ఉంటుంది. **'ఆధ్యాత్మిక పోరాటం"** అనే గ్రంథంలో నేను అనేక విషయాలను వివరించాను. ఆధ్యాత్మిక పోరాటంలో నిష్ణాతులైన వారు నీకు తెలిస్తే వారిని కౌన్సిలింగ్‌లో వినియోగించుకొనుము. నీకు సహాయపడమని కోరుము.

5. వారిని బాధ్యులనుగా చేయుము : వారి ప్రవర్తనకు ఇతరులను నిందించనీయకుము. ఒక వ్యక్తి ఎదగాలన్న స్వస్థ పరచబడాలన్న ముందు వారి సమస్యను అంగీకరించి, అవసరాన్ని గుర్తించాలి. క్రైస్తవులముగా మన పాపాలను మనం ఒప్పుకోవాలి. ఇతరులను నిందించకూడదు (1యోహా 1:9). కౌన్సిలింగ్ విషయంలో కూడా ఇది నిజం. సమస్య పాపం గురించినదై ఉండనక్కర్లేదు. గాని ఏదైనా ఒప్పుకోవాలి, గుర్తించాలి.

వారికి కాల పరిమితిలో కూడిన **పనిని అప్పగించుము,** దానికి వారిని బాధ్యులనుగా చేయుము. చదవలసిన లేఖన భాగం కావచ్చును లేదా కంఠత వాక్యాలు కావచ్చును. క్షమించాల్సి వస్తే క్షమించమని చెప్పాలి. ఏదైన దురలవాటు ఉంటే దానిని మానకొమ్మని చెప్పాలి. వారి జీవితంలో మార్చుకోవలసింది ఏమైన ఉంటే దానిని మార్చుకొమ్మని చెప్పాలి. నీవు చెప్పినట్లు చేయక తిరిగి నీ యొద్దకు వస్తే, ఆ పనిని పూర్తి చేసేదాక వారితో మాట్లాడకుము. ప్రేమ, కనికరాన్ని చూపుతూనే వారిని బాధ్యులను చేయుము వారి జీవితాన్ని నీవు మార్చలేవు వారికి వారే మారగలరు. నీవు సూచించినట్లు చేసి వారు తిరిగి వస్తే, వారిని ప్రోత్సహించుము ప్రశంసించుము, అది ప్రతి ఒక్కరికి అవసరమే.

వాస్తవానికి, ఎవరితో వారు సంఘర్షణ పడుతున్నారో ఆ వ్యక్తి ప్రతి రోజు ఏదో ఒక విధంగా ప్రశంసిస్తూ ఉండాలని కౌన్సిలింగ్ నిమిత్తం వచ్చే వారికి నేను సూచిస్తూంటాను. మనం చేయాల్సిన మంచి పని ఇది. పోత్సాహిస్తూ, మద్దతు పలుకుతూ అతనిలో వున్న మంచి గుణాలనుబట్టి ఏదో ఒక రూపంలో సమస్యలో వున్న వ్యక్తిని ప్రోత్సహించాలి, ప్రతిరోజు మెచ్చుకోవాలి. ఇలాగు చేయుట వలన ఆ వ్యక్తి విలువ పెరుగుతుంది. అతడు మారుటకు ప్రేరేపించబడతాడు.

ఒక వ్యక్తిలో నీవు మాట్లాడునప్పుడు రెండు విషయాలతో ముగించుము; వారితో కలిసి **ప్రార్థించుము మరియు కంఠస్థం చేయుటకు లేఖనాలను ఇవ్వుము.** దేవుని సత్యం మీద దృష్టిని నిలుపుటకు, జీవితం మీద విజయాన్ని సాధించుటకు ఇది శ్రేష్ఠమైన విధానము. యేసు శోధింపబడినప్పుడు సాతాను శోధనల మీద విజయం సాధించుటకు లేఖనాలను ఉల్లేకించెను. ఆత్మ ఖడ్గం, దేవుని వాక్యమే మనం వాడే ఆయుధం అని పౌలు వ్రాసెను (ఎఫెసీ 6:17). దేవుని వాక్యం వలననే మనకు విజయం చేకూరును (కీర్త 119:9,11). దాడి జరుగుచున్నప్పుడు కంఠతవాక్యాలను వల్లిస్తూ ఉండాలి. విజయానికి ఇదొక్కటే మార్గం - ఈ గ్రంథం చివరి అధ్యాయంలో కొన్ని లేఖన భాగాలను పొందుపరిచాను. వాటిని మీరు వాడుకోవచ్చును. అవసరమైనప్పుడు– బైబిలు వచనలు శీర్షికాధారిత పట్టికలో కూడా వివిధ పరిస్థితులకు తగిన లేఖన భాగాలను మనం కనుగొన గలము. కౌన్సిలింగ్ సమయంలో వారితో పంచుకున్న లేఖన భాగాలను అప్పజెప్పమనండి. కంఠస్థం చేసి వాడుకునే బాధ్యత వారిదే. నీ మాటల కంటే దేవుని వాక్యమే ఎంతో ప్రభావభరితంగా ఉంటుంది.

ఒక రోజున ఒక వృద్ధుడు, నిరాశ్రయుడు మా సంఘానికి వచ్చిన సంఘటనను నేను మరచిపోలేను. అతనికి భోజనం పెట్టి, బట్టలు ఇచ్చి తమ ఇండ్లలో ఉండేందుకు ప్రజలు సహృదయంతో ముందుకు వచ్చారు. అతనికి ఉద్యోగం కోసం వెదికితే ఫలితం లేకపోయింది. తరువాత తెలిసిందేమిటంటే అతనికి బాధ్యతలు పట్టవని. దాని గురించి గట్టిగా మందలించే సరికి కంటికి కనబడకుండా వెళ్ళిపోయాడు. సహాయం కావాలి గాని తన సమస్యను మార్చుకునేందుకు ముందుకు రావడంలేదు. ఎవరు ఏ సహాయం చేయకుండా ఉండాలని తీర్మానించుకున్నాము. అతడు తనంత తాను సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ఎవరికైనా ఏదైనా సహాయం చేస్తే, అది ఆ వ్యక్తికి సహాయపడే విధంగా ఉండాలి. ఆధారపడే విధంగా చేయకూడదు తల్లిదండ్రులకు ఈ విషయం తెలుసు, కౌన్సిలర్‌కు కూడా తెలిసి ఉండాలి.

6. అవసరమైనప్పుడు వేరే చోటుకి పంపించుము: అన్ని విషయాలు తెలియాలనే నియమం లేదు. క్రీస్తు శరీరంలో అనేక మంది కృపావరాలు పొందిన వారు ఉన్నారు. నీ వలన కాని పనిని నైపుణ్యం గల వారి ద్వారా జరిగించుము. అందుకు నీ యొద్దకు వచ్చిన వారిని వారి యొద్దకు పంపించుము. వైద్యులు తమ వలన తగ్గని రోగులను స్పెషలిష్టుల దగ్గరకు పంపిస్తుంటారు. కాబట్టి కౌన్సిలింగ్ కూడా కేసు జఠిలంగా ఉంటే అనుభవంగల వారి యొద్దకు పంపించాలి. తగిన సమాచారాన్ని చదివి గ్రహించాలి. సలహాలను తీసుకోవాలి. ఊహలతో కూడిన సలహాలు ఇవ్వకూడదు. కచ్చితంగా తెలిస్తేనే సలహాలిమ్ము.

7. చిన్న పిల్లలకు కౌన్సిలింగ్ చేయడం: చిన్న పిల్లలకు కౌన్సిలింగ్ చేసేటప్పుడు మరింత **జాగ్రత్తగా వినాలి, ఓపికతోను, ప్రేమతోను వ్యవహరించాలి**. వారు మాట్లాడు చున్నప్పుడు వారి వంక చూడుము. నీవు వారి వయస్సులో ఉన్నప్పుడు ఎలాగుంటివో జ్ఞాపకం చేసుకొనుము. వారు చెప్పే విషయము తెలుసునని అనుకోవద్దు. "దీని గురించి ప్రార్థించుము" అనే తేలికైన పరిష్కార మార్గాలను సూచించవద్దు. "అలా చేయడం మానుము" "అది అంత పెద్ద సమస్యకాదు" లాంటి మాటలు పలుక కూడదు. నీకు నీ సమస్య ఎంత జఠిలమో వారికి వారి సమస్య కూడా అంతే. మూల సమస్యను వెదుకుము. వారి బాహ్య ప్రవర్తనను మార్చుటకు ప్రయత్నించ వద్దు. ఉదా: ఒక బాలుడు కోపంతో ఇతరులపట్ల దురుసుగా ప్రవర్తిస్తుంటే, ఆ విధంగా ప్రవర్తించుటకు కారణం అతని జీవితంలో ఎదురైన గాయం లేదా భయం. ప్రవర్తన మారినంత మాత్రాన మూల సమస్య పరిష్కరించబడదు.

ఒక బాలుని ప్రవర్తన **పాపభూయిష్టమైనదా** లేదా **చిన్నతనం** వలన, అపరిపక్వత వలన కలుగుతుందా అని తెలుసుకోవాలి. చిన్న పిల్లలలో కూడా పాప స్వభావం ఉంటుంది అది వారి ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. మరికొన్నిసార్లు అజ్ఞానం లేదా అమాయకత్వం వలనను కూడా ఆ విధంగా ప్రవర్తింపవచ్చును. దానిని తెలుసుకొనుటకు వివేచన ఇమ్మని దేవుని అడుగుము. ఈ విషయాన్ని స్పష్టంగా తెలుసుకుంటేనే సమస్యకు మూలం అర్థమౌతుంది. వారు చేస్తున్నది పాపంతో కూడిన తిరుగుబాటు అని నిర్ధారణకు రాకూడదు అది పసితనము అపరిపక్వత కావొచ్చును లేదా దాని వెనుక మూలం వేరై ఉండవచ్చును.

నీ సమస్య, పరిష్కారం తేలికగా అర్థమయ్యేలా చూసుకొనుము. **స్పష్టమైన సూచనలు ఇవ్వండి.** వారు అర్థం చేసుకున్నారని నిర్ధారించుటకు నీవు చెప్పిన విషయాలను తిరిగి పలకమని చెప్పండి. తరువాత ప్రార్థించుము. వారిని ప్రోత్సాహించుటకు వారిని తరచుగా కలుసుకొని వారి బాగోగులను విచారించుము. నీవు చెప్పినట్లు చేయుటకు వారినే బాధ్యులను చేయుము.

8. యుక్త వయస్సు గల వారికి సలహాలిచ్చుట: యుక్త వయస్సు గలవారు పెద్దలవలె మాట్లాడ వచ్చును. అయితే వారు ఎదుగుచున్న పిల్లలే వారికి పరిపక్వత లేదా అనుభవజ్ఞానం లేదు అనేక విధాలుగా, **చిన్న పిల్లలే గాని పెద్దలవలే** ప్రవర్తిస్తారు. వారు ఒక దశ నుండి మరో దశకు చేరుకునే స్థితిలో ఉన్నారు. వారు ఇక ఏ మాత్రం పసిపిల్లలు కాదు అయినా వారు ఇంకా పెద్దవారు కారు. వారు జీవితాలు ఏ విధంగా మారుతాయో తెలియని సందిగ్ధావస్థ. వారు వారి సామర్థ్యాలేమిటో వారి బలహీనతలేవో

తెలుసుకున్న వారు. వారికి ధైర్యం చాలక పోవచ్చును వారి ఆలోచలను ఉద్దేశాలను వ్యక్తం చేయడం కష్టమే.

వారికి కౌన్సిలింగ్ ఇచ్చే ముందు **వారి నమ్మకాన్ని గెలుచుకోవాలి**. వారు చెప్పేది శ్రద్ధగా వినుట ద్వారా వారి గౌరవాన్ని చూరగొనాలి. వారి అవసరాన్ని తీవ్రంగా పరిగణించాలి. వ్యక్తిగతంగా వారిని ఎరగాలి వారిపట్ల నీవు శ్రద్ధ కలిగి ఉన్నావని ఋజువు పరచుకోవాలి. వారు మాట్లాడేటప్పుడు కన్నుల్లో కన్నుపెట్టి చూడాలి. వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే సలహా ఇవ్వాలి. సహనంతో వ్యవహరించాలి వారిని ప్రోత్సాహించాలి వారు చేసిన మంచి నిర్ణయాలను మెచ్చుకోవాలి. మరోసారి, వారి ప్రవర్తనను మాత్రమే మార్చాలని ప్రయత్నించకుము, **వారు ఎందుకు అలాగు ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవాలి**. కొన్ని సార్లు పాపపూరిత తిరుగుబాటు కావొచ్చును గాని వారి మూల సమస్యను వెదకి పట్టుకొని దానికి పరిష్కారాన్ని చూపాలి.

యువతి పురుషుని చూపును ఆకర్షించేందుకు వస్త్రధారణ చేస్తుందంటే, తండ్రి ప్రశంసను నోచుకోలేదు గనుక ఇప్పుడు పురుషునిచే ప్రశంసించబడాలని కోరుతుంది. ఇంట్లో తండ్రి ఆ అమ్మాయిని ఆమె ఆడతనాన్ని గౌరవించి మెచ్చుకుంటూ ఉంటే ఆ అమ్మాయి ఆ విధంగా ప్రవర్తించదు.

వారితో నమ్మకంగా యథార్థంగా ఉండుము దానిని బట్టి వారు నిన్ను గౌరవిస్తారు. జ్ఞాపకం పెట్టుకొనుము, మూల సమస్యను గుర్తుంచుటకు ప్రయత్నం చేయాలి. బహుశా వారు తల్లిదండ్రులచే, స్నేహితులచే గాయపరచబడి ఉండవచ్చును. అలాగైతే క్షమాపణ అంటే ఏమిటో ఏ విధంగా క్షమించాలో నేర్పించుము. వారి జీవితంలో పాపంచే పోరాడుతున్నారేమో, లేదు అట్టి వారితో దేవుడు ఏ విధంగా వ్యవహరించేవాడో ఆ విధంగా వ్యవహారించుము. కృపతో వ్యవహరించి క్షమాపణ దొరుకునని వివరించుము. పాపానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడేలా చూడుము. పాపం పై ఏ విధంగా విజయం సాధించాలో సహాయపడుము. ఏది చేయాలో, ఏది చేయకూడదో నిర్దిష్టమైన సూచనలను చేయుము. తరువాత వారికోసం ప్రార్థించి, వారు ఏ విధంగా నడుచు కుంటున్నారో తరుచుగా గమనించుము. ప్రొత్సాహించి వారిని బాధ్యులను చేయుము.

9. ఫాలోఅప్ : నీవు ఇచ్చిన సలహాను వారు పాటిస్తున్నారో లేదో ఆ వ్యక్తిని గమనించుము వారు ముందుకు సాగిపోవుటకు వారికి ప్రొత్సాహం అవసరం నీవు వారిని బాధ్యులను చేయాలి. నీవు వారి పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నావని వారు తెలుసుకుంటే ఇంకా వారికి ఉపయోగం జరుగుతుంది. మరిన్ని సలహాలు ఇవ్వక ముందు ఇంతకు ముందు ఇచ్చిన సలహాను పాటిస్తున్నారో లేదో తెలుసుకొనుము.

ఈ. క్రైస్తవ కౌన్సిలింగ్ విధానం : దేవుడు చక్కటి **వ్యవస్థను** ఏర్పాటు చేశాడు. మన చుట్టూ వున్న విశ్వంలో కూడా మనం చూస్తాం. వ్యవస్థలు మన జీవితాలకు మేలు చేస్తాయి. పరిచర్య, కౌన్సిలింగ్‌లో కూడా ఇవి ఉపయోగపడుతుంది. మన అనుదిన జీవితాలకు కూడా వ్యవస్థ అవసరం, సంఘాలకు కూడా. మన కౌన్సిలింగ్ కూడా ఒక విధానం ఉండాలి.

నీ కౌన్సిలింగ్‌ను **ప్రార్థనతో** ఆరంభించుము. నీ యొద్దకు కౌన్సిలింగ్ కోసం వచ్చిన వ్యక్తితో **మామూలుగా** మాట్లాడి ఇద్దరి మధ్య అవగాహన పెరిగేలా చూచుకొనుము. నీ గురించిన పరిచయం చేసుకొనుము. క్రొత్త వారితో సంగతులను పంచుకొనుటకు చాలా మంది ఇబ్బంది పడతారు. నీవు మాట్లాడుతూ ఉంటే ఎదుటి వ్యక్తికి నీ మీద నమ్మకం కుదురుతుంది. ఇందుకోసం ఎక్కువ సమయాన్ని వాడుకోవద్దు. వారికి నీవు ఏ విధంగా సహాయపడగలవో అడిగి తెలుసుకొనుము.

వారు మాట్లాడుతుండగా **వినుము.** వారి కండ్లలోనికి చూస్తు, ప్రోత్సాహిస్తూ, వారికి మద్దుతు తెలుపుతూ. సంభాషణ కొనసాగేలా మధ్యలో ప్రశ్నలు వేయుము, నీకు కావలసిన సమాచారాన్ని రాబట్టుకొనుము. నీవు ఎక్కువగా సమాచారాన్ని సేకరిస్తూ ఉండగా మౌనంగా ప్రార్థించుము. జ్ఞానము, నడిపింపు కోసం దేవుని అడుగుము సమస్య మూలాన్ని కనుగొనేందుకు, సమస్య వెనుకాలవున్న సమస్యను గుర్తించుటకు ప్రయత్నించుము.

తరువాత వారి జీవితాల్లో వున్న ముఖ్య అవసరము మరియు పరిస్థితి ఏమిటో నిర్ధారించుటకు **వారితో మాట్లాడుము.** ఈ విషయంలో దేవుడేమి చెబుతున్నాడో వారికి వివరించుము. దేవుని వాక్య సత్యాన్ని వారి జీవితానికి అన్వయించుము వారి కష్టాన్ని అధిగమించి ముందుకు సాగుటకు ఏమి చేయాలో వారికి వివరించుము. నిర్దిష్టమైన సూచనలు చేసి వాటిని ఆచరించమని సూచించుము.

ఉపన్యాసమియ్యకుము, ప్రశ్నలు వేసి వారి నుండి అధిక సమాచారాన్ని సేకరించుము వారంతట వారే ఒక ముగింపుకు వస్తే వారు ఎక్కువగా నేర్చుకో గల్గుతారు. నీవు చెప్పేదాని కంటే వారు గ్రహించిన విషయాలనే ఎక్కువగా నమ్మి గుర్తు పెట్టుకుంటారు.

వారికి అర్థం అయ్యిందో లేదో ప్రశ్నించుము. ప్రశ్నలు ఉంటే అడగమని చెప్పుము. వారు ఏమి చేయాలని చెప్పాలో వాటిని తిరిగి వారి నోటితో చెప్పమని చెప్పుము ఎక్కువ విషయాలు ఉంటే వాటిని పేపరు మీద వ్రాసి పెట్టుకోమని చెప్పుము. మరచిపోయే

వీలుంది. ప్రోత్సాహిస్తూ కౌన్సిలింగ్‌ను ముగించుము. మరోసారి కూర్చోని మాట్లాడాల్సిన అవసరత ఉంటే ఒకతేదీని ఖరారు చేసిరమ్మని చెప్పుము. వారి కోసం **ప్రార్థించుము.**

వారు వెళ్లిపోయాక కూడా ఆ వ్యక్తి గురించి **ప్రార్థిస్తూనే ఉండుము.** వారితో సంబంధం కలిగి ఉండి. వారే విధంగా ఉన్నారో కనుగొనుము. నేర్చుకున్న సంగతులను జీవితానికి అన్వయించుకునేలా వారినే బాధ్యులనుగా చేయుము.

బైబిలు అధ్యయనం అనే నా గ్రంథంలో బైబిలు అధ్యయనంలో మూడు దశలను గురించి వివరించాను: **1. పరిశీలన** – కావలసిన సమాచారాన్ని సేకరించడం. **2. వివరణ** – సేకరించిన సమాచారాన్ని అంచనా వేసి అర్థాన్ని వివరించడం. **3. అన్వయము** – సేకరించిన సత్యాన్ని అనుదిన జీవితానికి అన్వయించడం. డాక్టర్లు చికిత్స చేసేటప్పుడు ఇదే విధానాన్ని వాడుతారు. వారు రోగి రోగలక్షణాలను సేకరించి, సమస్య మూలాలను కనుగొని, వ్యాధి నిర్ధారణ చేశాక దానికి తగిన మందును వాడతారు. డాక్టర్లు శారీరక రుగ్మతలకు వాడినట్టే కౌన్సిలర్లు ఉద్వేగపరమైన రుగ్మతలకు వాడతారు.

యఫ్. చేయకూడని పొరపాట్లు : వీటిలో చాలామట్టుకు ఇంతకు ముందే పేర్కొనబడినవి, అవి ప్రాముఖ్యమైనవి గనుక మరోసారి చెప్పనివ్వండి. మొదటిగా, **వినకుండానే సలహాలు ఇవ్వకూడదు** (యాకోబు 1:19; సామె 18:13) అధికంగా మాట్లడవద్దు వారినే మాట్లడనీయ్యండి. వారు చెప్పే దాన్ని ఉన్నదున్నట్లుగా వినండి, తీర్పు తీర్చకూడదు, విస్మరించకూడదు (హెబ్రీ 2:18; 4:15). దీనికి బదులుగా ఆ వ్యక్తిని ప్రోత్సాహించుటకు చేయవలసినదంతా చేయుము. **లోక సంబంధిత సలహాలను ఇవ్వవద్దు, దేవుని వాక్యాధారంగా సలహాల నివ్వాలి** (కొల 2:8;2 తిమో 3:16–17; హెబ్రీ 4:12). ఒక పరిస్థితిలో యేసు ఏ విధంగా స్పందించి, ఏ సలహా ఇస్తాడో అని ఆలోచించుము. మరో చేయకూడని పొరపాటు ఏదనగా, చెప్పిన దానిని సారాంశీకరించి అన్వయించవద్దు. విజయం సాధించడానికి మొదటి అడుగును వేయునట్లు జాగ్రత్తపడుము.

నీవు పూర్తికాలం కౌన్సిలర్‌గా ఉండి, నీ కుటుంబ పోషణకు నీ ఆదాయమే మూలం అయితే తప్ప కౌన్సిలింగ్ చేసి ఫీజు తీసుకోవద్దు, ఇది నా వ్యక్తిగత అభిప్రాయము పాస్టర్‌గా, కాపరిపనిలో కౌన్సిలింగ్ కూడా ఒక భాగమే. చాలా మంది పాస్టర్లు జీతం తీసుకుంటారు గనుక కౌన్సిలింగ్ కూడా ఫీజు తీసుకోకూడదు. డబ్బును వసూలు చేస్తే మొత్తం సీను మారిపోతుంది. యేసు దేనికి రుసుము తీసుకొకుండా ఉచితంగా ఇస్తాడు. మన పరిచర్య కూడా ఇలాగే ఉండాలి.

ఒక క్రైస్తవుడు నీకు గాని, నీ పరిచర్యకు గాని బహుమతిని ఇవ్వాలను కుంటే

దానిని స్వీకరించవచ్చును. అయితే అలా చేయడం అంత అవసరం కాదని చెప్పాలి. ఒక వేళ నీ సలహా తీసుకుంటే తప్పక ఏదో ఒక రూపంలో మూల్యం చెల్లించాల్సి ఉంటుందని వారు భావిస్తే మరోసారి నీ యొద్దకు రాకపోవచ్చును. ఎందుకంటే వారి యొద్ద డబ్బు లేక పోవచ్చును.

జి. కౌన్సిలర్లు ఎదుర్కోనే అపాయాలు : కష్ట సమయాల్లో ఇతరులకు దైవ జ్ఞానంతో కూడిన సలహాలు ఇచ్చి ఆదుకోవడం సంఘనాయకుల ముఖ్య విధి. అలా చేయుట కౌన్సిలర్లుకు ఆనందాన్ని, ఆశీర్వాదాన్ని ఇస్తుంది. అయితే అపాయలను కూడా ఎదుర్కోవలసి వస్తుంది అప్రమత్తంగా ఉండాలి.

గర్వపడకూడదు – వృధాతిశయము కూడదు. సహాయాన్ని కోరి ఎవరైనా వస్తే బాగానే అనిపిస్తుంది అయితే అంత మాత్రానా నీవేదో గొప్పవాడవని భావించవద్దు. కొన్నిసార్లు గర్వంతో ఉప్పొంగే ప్రమాదం ఉంది. విశేషంగా దేవుడు మనలను వాడుకొని సత్యంతో ఒక వ్యక్తి జీవితాన్ని మార్చినప్పుడు. మనం ఎవరికైనా సలహా ఇవ్వవచ్చును ఏ సమస్యకైనా పరిష్కారాన్ని చూపించవచ్చునని భావించవచ్చును. అవసరమైనప్పుడు మరొకరి సహాయం తీసుకోవలసిన పనిలేదనిపించవచ్చును.

సాతానుడు దేవుని మీద కాక మన మీదే దృష్టిని నిలిపేలా చేస్తాడు. గర్వము సాతాను చేతిలో గొప్ప ఆయుధం, అనేక మంది క్రైస్తవులను పతన స్థితిలోకి గర్వం అనే బలహీనతను వాడి పడవేశాడు. ఆయన వాక్యమును నేర్చుకొనుటకు, నీ జీవితంలో ఆయన నడిపింపును సాత్వీకంతో కనుగొనుటకు దేవునితో అనుదినము గడుపుము. నీ వలన ఇతరులకు ఏదైన మేలు జరిగితే దేవునికే మహిమను చెల్లించాలి. ఎందుకంటె ఆయన లేకపోతే నీ వెక్కడ ఉండేవాడివి?

సమయాన్ని సద్వినియోగపరచుకొనుము: నీ సమయాన్ని సద్వినియోగపరచు కొనుటకు ప్రయాసపడుము. నీ డబ్బును దోచు కొనుటకు గాని, దుర్వినియోగపరచుటకు గాని నీవు ఒప్పుకొవు గదా! అలాగే నీ సమయాన్ని కూడా దుర్వినియోగపరచుటకు గాని, వృథా చేయుటకు గాని ఒప్పుకోవద్దు. నీ ప్రాధాన్యతలకు భంగం వాటిల్లే పరిస్థితే వస్తే కాదు అని నిర్మొహమాటంగా చెప్పుము. నీ వలన కాక పోతే దేవుడు ఇతరుల ద్వారా కార్యం చేయగల సమర్థుడు. కొందరు నిన్న అపార్థం చేసుకోవచ్చును, వారు కోరిన విధంగా నీవు నడుచుకోక పోవడం వలన. అయినా నీవేమి నిరాశపడకూడదు. దోష భారంతో పనికి ఉపక్రమించడం సమస్యకు పరిష్కారం కాదు, అది ఎదుటి వారిలో కూడా దోషభావాన్ని పుట్టిస్తుంది.

గుర్తుంచుకొనుము, నీ ఉద్దేశం ప్రజలు యేసు మీద ఆధారపడాలని, నీ మీద

కాక, బోధించడమే నీ ఉద్దేశమై ఉండాలి ఒక వేళ నీ మీదే ఎక్కువగా ఆధారపడడానికి అలవాటుపడితే వారిపట్ల అంత శ్రద్ధను కనబరచడం తగ్గించాలి, దేవుడే నిన్ను వాడుకో నిమ్ము, ప్రార్థనా పూర్వకంగా..

నీ శరీరం, మనస్సు ఆరోగ్యం పట్ల శ్రద్ధను కనబరచుము. వ్యాయామం చేయుము ఆరోగ్యకరమైన ఆహారాన్ని భుజించుము తగినంత విశ్రాంతిని తీసుకొనుము, ఫిట్‌గా ఉండుము. నీ శరీరము పరిశుద్ధాత్మకు ఆలయం (1కొరింథీ 6:19). క్రమశిక్షణ, సమయం అవసరం (1కొరింథీ 9:26-27).

నిరుత్సాహ పడవద్దు: నీవు తప్పుడు సలహా ఇచ్చినప్పుడు లేదా ఇచ్చిన మంచి సలహాను వారు స్వీకరించనప్పుడు నిరుత్సాహపడవద్దు. మారుటకు ఇష్టపడని వానిని నీవు మార్చజాలవు లేదా మారుటకు తగిన మూల్యం చెల్లించుటకు ఇష్టపడని వాడిని మార్చజాలవు. ఇతరుల పాపాలను, అపజయాలను వ్యక్తిగతంగా తీసుకోకూడదు. నీకు చేతనైన మట్టుకు ప్రయాసపడుము. ఆ తరువాత వారికి, దేవునికి మధ్యలో ఉంటుంది. అది నీ మీద ప్రతిబింబించనీయవద్దు. నీవు ఎవరినీ మార్చలేవు, దేవుడే మార్చగలడు ఆయన ఎవరిని బలవంత పెట్టడు మార్పును కోరు వారికి సహాయం చేస్తాడు.

శోధనలో పడిపోవద్దు: వారు ఎవరితో మాట్లాడుతున్నారో ఉద్వేగ పూర్వక సంబంధంలో పడిపోయే అపాయం ఉంది. వారి మధ్య భౌతికంగా ఎలాంటి పాపం జరుగకపోయినా ఉద్వేగభరిత వ్యభిచారం జరుగ వచ్చును. నీ భర్త లేదా భార్యతో తప్ప ఎవరితోను కూడా ఉద్వేగపూర్వక సంబంధంలో పడిపోకూడదు. జీవిత భాగస్వామియే అన్నింటిలో ప్రాముఖ్యం అయిఉండాలి.

హెచ్. క్రైస్తవ కౌన్సిలింగ్ లక్ష్యం :

ఆధ్యాత్మిక ఆరోగ్యం, పరిపక్వతను సాధించడమే క్రైస్తవ కౌన్సిలింగ్ యొక్క లక్ష్యం అనగా దేవుడు వారిని సృష్టించిన విధంగా ఆ వ్యక్తి అంగీకరించాలి, వారి బలంలోను, బలహీనతలలోను (మార్కు 12:31). ఇందులో ఇతరులను ప్రేమించే ఇతరుల ప్రేమను స్వీకరించే సామర్థ్యము కూడా ఇమిడి ఉన్నవి. అంతేగాక మనలను, ఇతరులను క్షమించుటకు ఆధారం కూడా ఇదే. సేవక భావన స్వార్థాన్ని, అహంభావాన్ని హరించి వేస్తుంది.

ఆధ్యాత్మికంగా పరిపక్వత చెందిన వ్యక్తి ఇతరులపట్ల కారుణ్యాన్ని దయను కనబరుస్తారు. వారు ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోగల్గుతారు. సంతోషం, ఆనందాన్ని ఆస్వాదిస్తూ ఇతరులతో పంచుకోగలరు. వారు వారి నిత్య అవసరాలను

అర్థం చేసుకొని ఆరోగ్యకరమైన రీతిలో వాటిని తీర్చుకుంటారు. వారి బలాలను గుర్తించి ఎలాగు వాడుకోవాలో తెలుసుకుంటారు. వారి బలహీనతలలో వాటిని ఏ విధంగా జయించాలో తెలుసుకుంటారు. సారాంశంగా క్రైస్తవ కౌన్సిలింగ్ యొక్క ఉద్దేశం, లక్ష్యం ఒక వ్యక్తి యేసులా మారుటకు సహాయపడుట (1యోహా 2:6; గలతీ 2:20; ఇదే మనందరి విషయంలో దేవుని ఉద్దేశం (ఎఫె 5:1-2).

ఐ. కౌన్సిలింగ్ పనిచేయనప్పుడు :

నీవు కౌన్సిలింగ్ ఇచ్చిన ప్రతి వారు ఆరోగ్య వంతులు కాలేరు. కొందరు నీ కంటే వారికే బాగా తెలుసుననుకొని నీ సలహాను తిరస్కరిస్తారు. మరికొందరు వారున్న స్థితిలోనే ఉండి ఇతరుల దయను పొందాలను కుంటారు. సానుభూతి మీద ఆధారపడి బ్రతకాలనుకునేవారు కొందరుంటారు. తమంత తాము మెరుగుపడగల సామర్థ్యాలు ఉన్న వారికి నీవేమి సహాయం గాని, సలహానుగాని ఇవ్వవద్దు. ఎదిగి వారిమీద వారు ఆధారపడాల్సింది పోయి నీ మీద ఆధారపడుటకే ఇష్టపడేవారు కొందరుంటారు. పిల్లలు చేయగల్గిన పనిని పిల్లలే చేసుకొను విధంగా నేర్పించాలి అంతే గాని వారి పనిని తల్లిదండ్రులే చేసుకుంటూపోతే పిల్లలు ఎదుగలేరు. అలాగే పాస్టర్ కూడా నిగ్రహం పాటించాలి. జీవితాలను సుఖమయం చేయుటకు ప్రయత్నించకూడదు, వారంతట వారే పరిస్థితులను అధిగమించేలా తోడ్పడాలి అంతే.

మారుటకు చెల్లించాల్సిన మూల్యాన్ని చెల్లించుటకు జనాలు ఇష్టపడరు. పాపాన్ని జయించుటకు ప్రయత్నం చేయుట కష్టమైన పనే అందుకే పాపంలోనే కొనసాగుటకు ఇష్టపడతారు. పాపం వలన కలిగే పర్యవసానాలు భరించలేనివి అయినప్పుడే వాటి నుండి బయటపడుటకు ప్రయత్నిస్తారు. అవసరమైనప్పుడు నీ యొద్దకు వచ్చేలా ద్వారాన్ని తెరచే ఉంచుము.

ఒక యువతి నూతనంగా క్రీస్తును అంగీకరించింది, తాను ప్రేమిస్తున్న వ్యక్తిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. వారు వివాహం ముందు జరిపే కౌన్సిలింగ్ తరగతులకు హాజరుకమ్మని ఆహ్వానించాను. ఈ యువకుడు కూడా యేసు నందు విశ్వాసముంచి ఆయన కోసమే జీవించాలని తీర్మానం చేసుకున్నాడు (ఇద్దరు విశ్వాసులైతేనే నేను వివాహం చేస్తాను 2 కొరింథీ 6:14 ప్రకారం) అయితే ఆ యువకునికి త్రాగుడు, మాదక ద్రవ్యాలను వాడే అలవాటు ఉంది. వాటి ప్రభావం క్రింద ఉన్నప్పుడు ఎంతో ఉగ్రుడైపోయేవాడు. మరోసారి త్రాగనని ప్రతి సారి ఒట్టు పెట్టుకునే వాడు. ఆ యువతి క్షమించేది. మరో అవకాశం ఇచ్చేది. వివాహం జరిగే రోజుకు ముందు బాగా త్రాగి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ యువతి ఎంతో ఉగ్రురాలైంది ఎందుకంటే ఎంతో ఆడబంరంగా వివాహం జరుపుకొనుటకు ఏర్పాటు

చేసుకుంది. నేను ఈ పెండ్లి చేయను గాక చేయను అని చెప్పాను. అయితే వేరే పాస్టరుచే వివాహం జరిగించుకుంది. అయితే తన భద్రత నిమిత్తం కొద్ది దినాలకే ఆ వ్యక్తి నుండి దూరం కావలసి వచ్చింది. ఎంతో విచారకరమైన ముగింపు. సలహాను పాటించుటకు, కొద్ది రోజులు కనిపెట్టుటకు ఇష్టపడలేదు ఆ యువతి.

వ్యక్తులకు స్వేచ్ఛ చిత్తం ఉంది వారు మార్పు చెందుటకు ఇష్టపడరు. అలాంటి వారితో దేవుడు ఎంతో మృధువుగా, గట్టిగా వ్యవహరించాల్సి ఉంది. దేవుడు పాపంలో ఉన్న తన బిడ్డను శిక్షస్తాడు (హెబ్రీ 12:4-11).

మరికొన్ని సార్లు ఒక వ్యక్తి మారుటకు అనేక సార్లు ప్రయత్నిస్తాడు గాని మారలేడు. ఆధ్మాత్మిక పోరాటం ఆ వ్యక్తికి అవసరము. కొన్ని సార్లు పరిస్థితి అలాగే ఉండాలని దేవుడు కోర వచ్చును, ఎందుకనగా, తన మహిమార్థం, వారి ఎదుగుదల నిమిత్తం వాడుటకు, ఎలాగంటే పౌలు శరీరంలో ముల్లును ఉంచినట్లు (2కొరి 12:67). అలాంటి పరిస్థితిలో తగిన కృపను ఇస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (2 కొరి 12:8-9).

ముగింపు : ఆరంభంలో ఒక వ్యక్తి తన సూట్ కేస్‌ను తన వస్తువులతోఎలాగు నింపుకున్నాడో మాట్లాడుకున్నాము. ప్రయాణం ఎంతో కఠినంగా సాగింది, వస్తువులు చిందర వందరగా సర్ది వున్నాయి. అలాంటప్పుడు ఆ వ్యక్తి ఆగి, నిదానంగా వస్తువులను క్రమంగా సర్దుకోవలసిన అవసరం ఉంది. అప్పుడు ఏ వస్తువుకావాలన్న అందుబాటులో ఉంటుంది. అలాగే కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా. ఒకని జీవితంలో ఉన్న గందరగోళ పరిస్థితులను ఒక్కొక్క దానిని విడమరచి, వివరించి, సర్దుకుబోయేలా సహాయపడడమే కౌన్సిలింగ్. ఆ సూట్‌కేసు ఎవరిదో ఆ వ్యక్తి తిరిగి వస్తువులను సర్దుకోవలసి ఉంటుంది. కౌన్సిలర్ వాటిని క్రమ పద్దతిలో పేర్చుకొనుటకు సహాయపడతాడు.

ఈ గ్రంథం, సమస్యలో వున్న వ్యక్తి జీవితాన్ని సరి చేసుకునే విధంగా సహాయ పడుటకు ఉపయోగపడుతుందని నేను ఆశిస్తున్నాను. ఆ వ్యక్తి సూట్‌కేసు(జీవితాన్ని) చక్కగా సర్దుకొనే ఆధ్యాత్మికంగా ఎదుగుటకు ఉపయోగపడాలనే నా కోరిక. ఒకరు ఎదుగుటకు సహాయపడుటకు వారికి దేవుని సత్యాన్ని వివరించి అందించడం గొప్ప ఆధిక్యత. ఈ విధంగా కౌన్సిలింగ్ చేయుట ద్వారా దేవుడు నిన్ను కూడా దీవిస్తాడు. నేను గతంలో కౌన్సిలింగ్ ఇచ్చిన వారి జీవితాలలో మార్పును చూసి నేను దీవించబడ్డాను, వారు నేను చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పారు. దేవుడు వారి జీవితంలో చేసిన గొప్ప కార్యాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాము. వారి జీవితాన్ని మార్చిన లేఖన భాగాన్ని వారు తిరిగి జ్ఞాపకం చేసినప్పుడు ఎంతో సంతోషం కలుగుతుంది.

ముఖ్యమైన విషయమేమిటంటే, ఆ లేఖన భాగాన్ని నేను మరచిపోయాను. నేను చెప్పిన వాక్యాన్ని దేవుడు వాడుకొని వ్యక్తుల జీవితాలను మార్చాడు. ప్రధాన కాపరి ఆయన మహిమార్థం నీ పనిని వాడుకో నిమ్ము!

మీకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు, ఉన్న నాకు వ్రాయండి. మీకు జవాబు ఇచ్చుటకు నేనెంతో సంతోషంగా ఎదురుచూస్తున్నాను,

Jerry@christiantrainingorganization.org

III. బైబిలు కౌన్సిలింగ్‌లో నిర్దిష్టమైన విషయాలు: సలహా పొందేవారు

పరిచయం : కౌన్సిలింగ్ ఇచ్చుటప్పుడు సమస్య మూలాల్లోకి వెళ్లి విషయాన్ని కనుగొనాలి. కేవలం పైపై లక్షణాల మీదే దృష్టిని నిల్పవద్దు. నీకు పంటి నొప్పివస్తే దంతవైద్యుని దగ్గరకు వెళ్తావు, అతడు కేవలం నొప్పి తగ్గే మందే ఇస్తే, సరిపోదు గదా, ఒక మంచి దంతవైద్యుడైతే అసలు నొప్పి ఎందుకు వస్తుందో కనుగొని దానికి చికిత్స చేస్తాడు. నీ ఎముక విరిగితే డాక్టర్ దగ్గరకు వెళ్తావు, ఆ డాక్టర్ నీకు కర్రనిచ్చి దాని సహాయంతో నడువమని చెప్పడు గదా! విరిగిన ఎముకకు కట్టుకట్టి అది అతుక్కొనేలా చేస్తాడు. కాబట్టి ఏదైనా నొప్పి కలిగితే దానికి మూల కారణం ఏమిటో కనుగొని దానికి చికిత్స చేయాలి. కౌన్సిలింగ్ విషయంలో కూడా ఇది నిజము.

వ్యక్తిత్వాన్ని నిర్ణయించే కారకాలు

పుట్టినప్పుడు :

పుట్టుక ముందు దేవుడు నిర్ణయించే విషయాలు తరువాత మారవు (మూల పరికరాలు వాటితోనే పనిచేయాలి).

భౌతిక పరికరాలు – ఎత్తు, రూపు,లింగము, వర్ణము మున్నగునవి.

మానసిక పరికరాలు – మేధస్సు, తెలివి తేటలు, తలాంతులు, నైపుణ్యాలు.

ఉద్వేగ పరికరాలు – టెంపర్ మెంట్స్ (స్వభావ లక్షణాలు) ఒక వ్యక్తి స్వభావం ఎలాగు తయారౌతుంది? గుణము అనగా – నీ అంతరంగం, నీ మనస్సు భావాలు, ఇష్టాయిష్టాలు.

పుట్టుక అనంతరం:

పుట్టుకలో వచ్చే గుణలక్షణాలను కొంత వరకు మార్చు కోవచ్చును గాని పూర్తిగా మార్చలేము, ఎత్తు, రూపు, రంగు,

తల్లిదండ్రులు: (క్రమ శిక్షణ, స్వీకరణ, శిక్షణ, ప్రేమ)

కుటుంబం : పుట్టుక క్రమము, తోబుట్టువులతో సంబంధాలు.

ఆరోగ్యం : ఆహారం, వ్యాయామం, రోగాలు

పరిసరాలు: పరికరాలు, స్నేహితులు, ఇతరులు వారి అనుభవాలు.

స్వేచ్ఛ చిత్తము ఎంపికలు: శరీరాశలను వెంబడించుట లేదా దేవుని వెంబడించుట.

కేవలం పైపై రోగ లక్షణాలకు మాత్రమే చికిత్స చేయవద్దు. దాని వెనకాల వున్న మూలకారణాన్ని కనుగొని దానికి పరిష్కారాన్ని వెదకాలి. ఈ విభాగంలో సామాన్య సమస్యలకు మూలకారణాలు ఏవై ఉంటావో అర్థం చేసుకొనుటకు , కౌన్సిలింగ్‌కు సహాయపడే సమాచారాన్ని చూద్దాం. మొదటిగా, **గుణలక్షణాలను నిర్ణయించే అంశాలు:** దేవుడు మనలందరిని కొన్ని విశిష్ఠ గుణలక్షణాలతో సృష్టించాడు.

ఎ. ప్రజలను అర్థం చేసుకొనుట:

1. గుణలక్షణం : దేవుడు మనలను విశిష్టమైన గుణలక్షణాలతో సృష్టించాడు. "మౌలిక పరికరం" శారీరకంగా ఎత్తు,లింగము, జాతీయతలను నిర్ణయించాడు. ఆయన మన మానసిక పరికరం మేథాసక్తి, తలాంతులను, మన ఉద్వేగ పరికరం, సహజ స్వభావాన్ని, నలుగురితో కలుసుకునే గుణం, ఏకాంతంగా ఉండే గుణం, ఇవన్నియు మనలను విశిష్టమైన వారిగా చేస్తాయి. అయితే ఈ మౌలిక లక్షణాలు ఇతర విషయాల వలన ప్రభావితం అవుతాయి. తల్లిదండ్రుల ప్రభావం క్రమశిక్షణ, శిక్షణ, ప్రేమ, కుటుంబం (పుట్టిన క్రమం, తోబుట్టువుతో సంబంధం) ఆరోగ్యం (ఆహారం, వ్యాయామం, రుగ్మతలు) పరిసరాలు (స్నేహితులు, అనుభావాలు) అలాగే మనం చేసే స్వేచ్ఛా ఎంపికలు.

2. కలుపుకు పోవుట – ఏకాంతంగా ఉండుట : మనలో ప్రతి ఒక్కరం ఏదో ఒక వర్గానికి చెంది ఉంటాము. మిశ్రితమైన వర్గం ఉండవచ్చును. గాని ఏదో ఒక గుణం ఆధిపత్యాన్ని కల్గి ఉంటుంది. వారు ఎలాంటి వారో తెలుసుకుంటే వారి ప్రవర్తనను అంచనా వేయవచ్చును. కలుపు కొనిపోయే స్వభావం గలవారు. ఆశావాదులు, తేలికగా స్నేహితులను చేసుకుంటారు, బాగా మాట్లాడుతారు, ప్రజల నాలుకలా ఉంటారు. ఏకాంతంగా ఉండే వారు బిడియస్థులు, ఎక్కువ మంది స్నేహితులు ఉండరు, మాటల ద్వారా గాక రచనల ద్వారా ఎక్కువగా తమ భావాలను వ్యక్తం చేస్తారు, నిరాశావాదులు, ఒంటరిగా ఉండుటకు ఇష్టపడతారు.

ఒక వ్యక్తి ఇతరులతో కలిసి ఉండుటకు ఇష్టపడితే, క్రొత్త వారిని కలుసుకొనుటకు ఇష్టపడితే, జీవితంలో వైవిధ్యాన్ని కోరుకుంటే, క్రియాశీలంగాఉంటే, నిరంతరం మాట్లాడుతూ ఉంటే వగరుబోతులు ఇలాంటి వారు ఎక్స్‌ట్రోవర్ట్. సంక్షోభ సమయంలో, ఇలాంటి వారు చర్యకు పూనుకుంటారు అనాలోచితంగా, ఇన్‌ట్రోవర్ట్ అయితే కృంగిపోయి, స్పందించకుండా ఉంటాడు. ఇన్‌ట్రోవర్ట్ ఆత్మన్యూనతా భావంతో, భయం భయంగా ఇతరులు ఏమనుకుంటారో అని బాధపడుతూ బ్రతుకుతారు. ఎక్స్‌ట్రావర్ట్ వారు ధైర్యంతోను ఇతరులను పట్టించుకోకుండా వ్యవహరిస్తూ ఉంటారు. ఇంట్రోవర్ట్స్ విశ్లేషణాత్మకంగాను, సున్నితంగాను ఉంటూ ధైర్యంగా వ్యవహరిస్తారు. లోతుగా ఆలోచిస్తారు గాని వారి ఆలోచనలను అంత తేలికగా బయటికి చెప్పరు. వీరు

నిలకడగా ఉంటారు, ఆధారపడదగిన వారు. ఉద్వేగపరంగా విస్ఫోటనం చెందరు. ఎక్స్‌ట్రోవర్ట్స్ త్వరగా కృంగిపోరు.

ఆడ, మగ అనేది శరీరానికి సంబంధించినది,ఎక్స్‌ట్రోవర్ట్, ఇంట్రోవర్ట్ అనేది వ్యక్తిత్వానికి సంబంధించినది. దేవుడు నిన్ను సృష్టించినది ఇలానే ఇది ఒప్పు / ఇది తప్పు అనికాదు, ఒకరు ఇంకోకరి కంటె శ్రేష్టమైనవారు కారు. భిన్నంగా ఉంటారు గాని ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువని కాదు చాలా మంది ఈ రెండింటి సమ్మేళనంతో ఉంటారు, ఒక స్వభావం మాత్రం ఆధిపత్యం కల్గి ఉంటుంది. కౌన్సిలర్ ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే సమస్యను అర్థం చేసుకోవడం తేలికవుతుంది. ఒక వ్యక్తి బలాన్ని బలహీనతలను అర్థం చేసుకోవచ్చును.

ఈ విషయంలో మరింత సమాచారం కోసం వివాహానికి ముందు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చూడుము.

3. టెంపర్‌మెంట్ : వైద్య పితామహుడు హిప్పోక్రేట్స్ (క్రీ.పూ 460–37) చే ప్రతిపాదించబడిన నాలుగు మౌలిక టెంపర్‌మెంట్స్‌లను ఈ మధ్యకాలంలో టిమ్ లాహేమే (కొంత వరకు గేరీ స్మాల్లీ) ప్రసిద్ధిలోకి తెచ్చారు. వీరిచే వ్రాయబడిన గ్రంథాన్ని చదవాలని మీ అందరిని గట్టిగా కోరుచున్నాను. టెంపర్‌మెంట్ అనగా మన ప్రవర్తనను ప్రభావితం చేసే పుట్టకతో వచ్చే గుణలక్షణాలు, అచేతన వ్యవస్థలో నమోదు చేయబడి ప్రవర్తన విధానం. టెంపర్‌మెంట్ వేరు, గుణలక్షణం వేరు (తెలివితేటలు, చిత్తము, ఉద్వేగాలు) ఈ నాలుగు టెంపర్ మెంట్స్‌లో రెండు ఎక్స్‌ట్రావర్ట్, రెండు ఇంట్రోవర్ట్స్– ఎక్స్‌ట్రోవర్ట్ టెంపర్‌మెంట్స్– సాన్‌గ్విన్, కొలెరిక్ ; ఇంట్రోవర్ట్ టెంపర్‌మెంట్స్– మెలన్‌కోలీ, ఫ్లెగ్‌మీటిక్. ప్రతి ఒక్కరు ఏదో ఒక మౌలిక టెంపర్‌మెంట్‌లో పాటు ఉప టెంపర్‌మెంట్‌ను కూడా కలిగి ఉంటారు. ఇది ప్రతి ఒక్కరిని విశిష్ట వ్యక్తులుగా చేస్తుంది. అనేక రకాల రంగులను సృష్టించడానికి దేవుడు మూడు రంగాలను వాడుతాడు (ఎరుపు, నీలి,పసుపు) అలాగే దేవుడు నాలుగు టెంపర్ మెంట్స్‌ను వాడి వివిధ రకాలైన వ్యక్తిత్వాలను సృష్టించాడు.

సాంగ్విన్ – (ఆశావాద స్వభావం) పరసరాలను బట్టి స్పందిస్తారు పేరుగాంచిన వారు, ఆశావాదులు, స్నేహపూర్వకంగా ఉంటారు. మాటకారులు, అయితే బలహీనత గలవారు, మారుతూ ఉంటారు, స్థిరంగా ఉండరు. వారు ఎందుకు పేరుగాంచినవారు అంటే వారికి ఇతరుల మెప్పు అవసరం, అయితే ఇతరుల అవసరాలను పట్టించుకోరు, తేలికగా దారితప్పే అవకాశం ఉంది. పేతురుది ఇలాంటి టెంపర్‌మెంట్ (సాంగ్విన్).

కొలెరిక్ – దృఢ సంకల్పంగలవారు, ఆత్మస్థైర్యం గలవారు, సాధికారత గలవారు గాని నియంత్రించేవారు. వీరు గొప్ప నాయకులు, ఎంతో సాధిస్తారు గాని వీరితో కలిసి ఉండడం కష్టం. ఉదా: పౌలు.

మెలన్‌కోలీ – సున్నిత మనస్తత్వం గలవారు, పనిని చక్కగా చేయువారు. వరాలు, తలాంతులు గలవారు, విశ్లేషిస్తారు, వ్యవస్థీకరిస్తారు, అంతర్ దృష్టి గలవారు సృజనాత్మకత గలవారు, త్యాగ ధనులు, నమ్మకంగా ఉంటారు. అయితే అభద్రతా భావం గలవారు “కీడెంచి మేలేంచే వారు” మనో వికాసం గలవారు ప్రత్యేకమైన వరాలు కలిగి ఉండికూడా ఆత్మ న్యూనతా భావంలో బాధపడతారు. ఉదా:– మోషే

ఫ్లెగ్మీటిక్ : దేనిని పట్టించుకోరు, అన్నింటికి సరేనంటారు, సాంప్రదాయ బద్ధులు గాని మంద బుద్ధి గలవారు, భయస్తులు. అందరితో కలసి పోతారు, ఎవరికి ఎలాంటి ఇబ్బందిని కలిగించరు గాని మార్పు చెందుటకు ఇష్టపడరు. ఉదా: అబ్రాహాము.

మౌలిక టెంపర్‌మెంట్స్

సాంగ్విన్	కోలెరిక్		మెలన్‌కోలిక్	ఫ్లెగ్మీటిక్
ఎక్సోవర్ట్	ఎక్స్‌ట్రో వర్ట్స్		ఇంట్రో వర్ట్స్	
సారాంశం	పరిసరాలకు స్పందిస్తారు	దృఢ చిత్తులు	సున్నితతత్త్వం, పనిని చక్కగా చేస్తారు	ఏదీ పట్టించుకోరు
వృత్తులు	వ్యాపారస్తులు నటులు	వ్యాపరుస్తులు పోలీస్	సంగీతం, కంప్యూటర్	అకౌంటెంట్, రాయబారులు
బలాలు	స్నేహితులు మాటకారులు	ధైర్యం, దృఢ చిత్తులు	వరాలు, తలాంతులు గల వారు, త్యాగ ధనులు నమ్మకస్తులు, మేధా వులు	సాంప్రదాయ, విదులు,అన్నింటికి ఒకే చెబుతారు.
బలహీనతలు	బలహీనులు మారుతూ ఉంటారు, క్రమ శిక్షణహీనులు	సాధికారితం నియంత్రిస్తారు.	అభద్రతా భావం, మూడీ, నిరాశ వాదులు	భయస్థులు మార్పు వద్దంటారు
బైబిలు ఉదాహరణ	పేతురు	పౌలు	మోషే	అబ్రాహాము
రంగు	పచ్చ(సూర్యుడు)	ఎరుపు (అగ్ని)	నీలము(సముద్రం)	ఆకుపచ్చ (గడ్డి)
జంతువు	కోడిపుంజు	సింహము	నీటికుక్క	తాబేలు

కౌన్సిలింగ్‌లో టెంపర్‌మెంట్స్ గురించి తెలుసు కోవడం చాలా ప్రాముఖ్యం, అనుదిన జీవితం, పరిచర్యలో కూడా ఈ జ్ఞానము ఉపయోగ పడుతుంది. ఎవరితో పనిచేస్తాడో వారిని అర్థం చేసుకున్నవాడే మంచి కాపరి. వారికి మంచి సేవ చేయగలడు.

ఒక వ్యక్తి ఏఏ విషయాలలో బలవంతుడో ఏఏ విషయాలలో బలహీనుడో తెలుసుకుంటే సమస్యకు పరిష్కారం తేలికగా దొరుకుతుంది. వారి నుండి ఏమి ఆశించగలమో ఏమి ఆశించలేమో తెలుసుకుంటాం. దంపతుల టెంపర్‌మెంట్స్‌ను తెలుసుకోవడం ద్వారా వారి సంఘర్షణ ఏఏ విషయాలలో వస్తుందో తెలుసుకొని వారికి సహాయపడతాము. అలాగే తల్లిదండ్రులు, బిడ్డల మధ్య ఉన్న ఇబ్బందులను కూడా తేలికగా పరిష్కరించ వచ్చును (సామె 22:6) ఇంట్రోవర్ట్స్‌లు ఏ విధంగా వారి బలాన్ని వాడుకోవచ్చును. ఎక్స్‌ట్రావర్ట్‌లు వారి బలహీనతలను ఏ విధంగా అధిగమించ వచ్చునో చెప్పగలము.

4 టెంపర్‌మెంట్స్‌ను అర్థం చేసుకుంటే కౌన్సిలింగ్ ప్రక్రియ తేలికౌతుంది. వారి నుండి ఏది ఆశించవచ్చునో ముందే మనకు తెలిసిపోతుంది. టిమ్ లా హామే టెంపర్‌మెంట్స్ గురించి ఏమి వ్రాశాడో చదువుము.

వివాహము ముందు కౌన్సిలింగ్ గురించి కూడా చూడుము.

4. పుట్టుక క్రమము : ప్రజలను బాగా అర్థం చేసికొనుటకు పని కొచ్చె మరో ముఖ్య అంశం వారి పుట్టుక క్రమము.

జ్యేష్ఠుడు – తల్లిదండ్రుల తరువాత అంతటివాడు ఆధిపత్యం గలవాడు. అహరోను, మోషేల అక్కయగు మిరియాము విశిష్టమైన జ్యేష్ఠురాలు – బాధ్యతగల, సహకారం చేసే, తల్లిదండ్రుల నిమిత్తం ఇష్టము లేకున్న పనిచేసేతత్త్వం, కష్టపడేతత్త్వం, ఏ విషయాన్నైనా తీవ్రంగా తీసుకునే తత్త్వం గలది.

రూబేను – యాకోబు కుటుంబంలో జ్యేష్ఠుడు అలాంటివాడే. స్పృహ గలవాడు (యోసేపును మరణం నుండి తప్పించాడు), ఇంటిలో పెద్ద, అందరూ ఎదిగాక కూడా ఆధిపత్యం చెలాయించేవాడు. ఎందుకంటే తల్లిదండ్రులు మొదటి సంతానాన్ని ఎదిగిన వానిలా చూసి ఎక్కువ బాధ్యతను అప్పజెప్పుతారు. వారు చిన్నతనంలోనే కుటుంబ బాధ్యతను భరించే స్థాయికి ఎదుగుతారు. జ్యేష్ఠులకు ఆమోదించబడాలనే అవసరం ఉంటుంది. ముఖ్యంగా తల్లిదండ్రుల నుండి జ్యేష్ఠత్వంగా పుట్టుక కయీను, ఏశావు, అబ్షాలోము వారిని చూస్తే స్పష్టంగా ఈ విషయం అర్థమౌతుంది వారు శ్రేష్టమైన వారిగా పిలువబడుటకు శతవిధాల కష్టపడతారు. నెంబర్‌వన్‌గా నిలువాలని పట్టుబడతారు (యాకోబు, పేతురు). జ్యేష్టవు తల్లిదండ్రుల్లా వారి విలువలను పునికి పుచ్చుకొని గుర్తింపబడతారు. మగ పిల్లవాడుగా మధ్యలో పుట్టినా జ్యేష్ఠ్య లక్షణాలు అబ్బుతాయి. అంతేగాక మొదటి సంతానం తరువాత చాలా కాలానికి మళ్లి సంతానం అందితే వాడు కూడా జ్యేష్ఠ లక్షణాలను కలిగి ఉంటాడు. జ్యేష్ఠుల బాల్యం చాలా సమస్యగా జరుగుతుంది.

ఎందుకంటే జ్యేష్ఠ కుమారుడు దేవునికి చెందిన వాడు, సాతాను కూడా కోరుకుంటాడు అందుకే జ్యేష్ఠ కుమారుల మీద ఎక్కువగా దాఢి జరుగుతుంది. వారి ద్వారా కుటుంబానికి కూడా హాని తలపెడతాడు సాతానుడు.

పుట్టుక క్రమం

జ్యేష్ఠుడు	**మధ్యవారు**	**అందరి కంటె చిన్నవారు**
తల్లిదండ్రుల తరువాత అంతటివాడు బాస్ బాధ్యతగా ఉంటాడు. స్పృహా గల్గి ఉంటాడు. సహకారిగా ఉంటాడు. చిన్నతనంలోనే భారం మోస్తాడు తల్లిదండ్రుల విలువలను అనుసరిస్తాడు తీవ్రంగా సాధించాలని ప్రయాస పడుతాడు. మిర్యాము అబ్షాలోము కయీను	నేను గెలవలేను తొలిచూరు వారితో పోటీ భిన్నంగా ఉంటారు అధికార నిరాకరణ స్వతంత్రంగా ఉంటాడు స్నేహితులతో ఎక్కువగా కాలం గడుపుతాడు. కాలం గడుపుతాడు, మధ్యవర్తి, సమాధానకర్త. కయీను, యోహాను, ఏశావు అహరోను, ఆంద్రేయ	ఎప్పటికి చంటోడే ఆశావాది గారాబంలో చెడిపోతాడు వెలుగు వెలగాలను కుంటాడు ఏదీ కచ్చితంగా చేయడు, చెప్పడు, ప్రజల మెప్పును కోరుతాడు. యోసేపు, సాలోమోను, దావీదు, మోషే
ఏకసంతానం ఇస్సాకు సమూయేలు సమ్సోను తిమోతి	గారాబం ఎక్కువ ఒంటరిగా ఉంటాడు. కుటుంబీకులతో పడదు పెద్ద వారితో కలిసిపోతారు వీరిమీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారు.	

ఏక సంతానం – 'ఒంటరితనం, ఏకచక్రాధిపత్యం, ఇస్సాకు,సామ్యేలు, తిమోతి, వీరు జ్యేష్ఠ కుమారులు పోలిక కల్గి ఉంటారు. వారు విశ్వానికే కేంద్రం అన్నట్లుగా భావించబడతారు, ఆ విధంగా వారికి సాగిపోతుంది. ఎక్కువగా గారాబం చేయబడుతూ అదుపు ఆజ్ఞలకు ఒప్పుకోరు, స్వేచ్ఛగా ఉండాలని, ఏదీ చేసినా సంపూర్ణంగా చేయాలని

కోరుతారు. చాలా రోజుల తరువాత పుట్టిన రెండవ సంతానం కూడా ఏక సంతానపు లక్షణాలను కల్గి ఉంటుంది.

మధ్యవారు – "నేను గెలవలేను " రెండవ సంతానం మరి విశేషంగా, మొదటి వానికి భిన్నంగా వ్యవహరిస్తారు. హేబేలు, కయీనులవలె, పూర్తిగా భిన్నమైనవారు. పెద్దవాడిని రెండవ వాడు ఎట్లాగైనా గెలవలేడు. సిగ్గుపడతూనే బయట రాణిస్తారు, అసహనంగానే ఉంటారు గాని ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేరు, పోటీ పడాలను కుంటారు గాని పోటీలో పాల్గొనరు. తిరుగబాటుతోను ఉండి కూడా సమాధాన కర్తలుగా వ్యవహరిస్తారు. ముందుకు దూసుకుపోయే తత్వం గాని ఘర్షణ వద్దంటారు. వారు తాము అనుకున్నట్లు ఎదగడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు, పెద్ద వారిగా ఎదగడానికి, ఆమోదించబడడానికి కష్టపడరు. తక్కువగా ఆశిస్తారు, పరిస్థితులు అన్ని సార్లు అనుకూలించవని ఎరిగి ప్రవర్తిసారు. అయితే తరువాత కాలంలో అధికారాన్ని విశేషంగా తల్లిదండ్రులను ధిక్కరించే వారిగా మారుతారు. వారికి కుటుంబీకుల కంటే బయటి వారంటేనే ఇష్టం వారి ద్వారానే పనులు జరుగుతాయి. ఇలాంటి లక్షణాలను ఆంద్రేయ, యోహను, అహరోనులలో చూస్తాము. వారు కష్టపడరు గాని మంచి మధ్యవర్తిగా, సమాధానకర్తలుగా పనికొస్తారు. మధ్యవారు, అందరికంటే చిన్నవారు చంటి పిల్లాడి చేష్టలను కల్గి ఉంటారు. ఉద్వేగభరితమైన ప్రభావాన్ని ఒకరిమీద ఒకరు (ఆ వయస్సు పిల్లలు ఒకే చోట కలిసి పెరుగుతున్నప్పుడు) కలిగి ఉంటారు.

చంటివాడు – (చిన్నవాడు) కనిష్ఠుడు. ఎక్కువగా వీరి నుండి ఆశించము గనుక గారాభం ఎక్కువగా పోనిలే చిన్నవాడు అంటారు. అందు వలన ఏది కచ్చితంగా చెప్పలేడు, చేయలేడు, ఆత్మాభిమానం ఉండదు. చివరివాడైన యోసేపు ఐగుప్తు చెరశాలలో సర్వం కోల్పోయాడు (దేవుడు అనుమతించుటకు కారణాలలో ఇదొకటి) వారేమైన సాధిస్తే తల్లిదండ్రులు సంతోషించలేరు (ఎందుకంటే వారికది కొత్తేమి కాదు). అతనిని అలాగా పట్టించుకుంటే కూడా సమస్యే. ప్రజల మనిషిగా ఉంటాడు. ప్రజలకు పనికొచ్చే వృత్తినే ఎంచుకుంటాడు. దావీదు, మోషే, సాలోమోను వీరు కనిష్ఠులు. చాలా కాలం తరువాత పుట్టిన వారు కూడా ఇలాంటి లక్షణాలనే కలిగి ఉంటారు. మరింత సమాచారం కోసం,వివాహము ముందు కౌన్సిలింగ్‌ను చూడండి.

ఔ. వ్యక్తిగత సమస్యలను అర్థం చేసికొనుట (నీతో నీవు సమాధానపడుట):

ఈ విభాగంలో వ్యక్తిగత సమస్యలను గుర్తించి ఏ విధంగా మీ ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవాలో తెలుసుకోగలం. వీటిలో మనం ఏ విధంగా నడుచుకుంటామో దానిని ప్రభావితం చేస్తుంది. ఈ క్రింద ఇవ్వబడిన విషయాలకు సంబంధించి ఇతరులకు

కౌన్సిలింగ్ చేసేటప్పుడు, సమస్య గురించి, పరిష్కారాన్ని గురించిన సమాచారాన్ని ముందుగా చదవాలి. అప్పుడు నీవు కౌన్సిలింగ్ ఇస్తున్న వ్యక్తికి పంచబడిన లేఖన భాగాలను వాడుకొనుము. మన మాటలకంటే దేవుని మాటలు శక్తివంతమైనవి మరియు అధికారంతో కూడినది. లేఖనాలను ఉల్లేఖించడంలో శక్తి ఉంది (కీర్తన 119:11). అరణ్యంలో యేసు శోధనలను జయించింది లేఖనాలను ఉల్లేఖించడం ద్వారానే (మత్త 4:1-11) వాడుకొనుటకు మరిన్ని లేఖనభాగాలకై "అంశాల బైబిలు పట్టిక " అనే పుస్తకాన్ని చదవండి.

1. ఉద్వేగాలు: మొదట, ఉద్వేగాల ఉద్దేశం ఏమిటో చూద్దాం. దేవుడు జీవితంలో ఉత్తేజాన్ని ఆనందాన్ని అందించుటకు ఉద్వేగాలను సృష్టించాడు. అయితే అదే ఉద్వేగాలు మన జీవితంలో ఇబ్బందులను కష్టాలను తెచ్చిపెడతాయి. ఉద్వేగ పూరిత పరిపక్వతకు ఉద్వేగాలను నియంత్రించుకోవడం అత్యవసరం (2 తిమో 1:1-7). ఉద్వేగాలు వాస్తవాన్ని మన మనస్సుకు వివరించనీయాలి. అంతేగాని ఉద్వేగాలు మనకు మార్గదర్శకం కాకూడదు (1పేతు 5:8). దేవుడు మనం ఉద్వేగాలను నియంత్రించాలని కోరుతున్నాడు. ఉద్వేగాలు మనలను నియంత్రించుటకు కాదు.

దేవుడే మన ఉద్వేగాలకు మూలం (2 తిమో 1:7). అయితే సాతాను మరియు మన పాప స్వభావం దుర్వినియోగపరుస్తాయి. పరిశుద్ధాత్మ ఫలం వాస్తవానికి ఉద్వేగాలు (గలతీ 5:22-23). యేసు అప్పుడప్పుడు భావోద్వేగాలకు గురైయాడు, లాజర్ కొరకు ఏడ్చాడు, కొన్ని సార్లు నవ్వాడు, గెత్సెమనే తోటలో దుఃఖించాడు, కోపంతో దేవాలయంలో రూకలు మార్చేవారిపై కొరడా ఝులిపించాడు (రెండు సార్లు). మన ఉద్వేగాలను అణచి వేయలేము, బుకాయింపలేము. ఎందుకంటే దేవుడే వాటిని మనకిచ్చాడు గనుక వాటిని సక్రమంగా వాడుకోవాలి లేకపోతే వాటి వలన శారీరక రుగ్మతలతో పాటు ఇతర సమస్యలు వస్తాయి. కొందరు తమ ఉద్వేగాలను వ్యక్తంచేయడం బలహీనత అనుకుంటారు. ఎప్పుడైతే ఉద్వేగాలకు గురౌతారో వారు పారిపోతారు. మరికొందరు అతిగా భావోద్వేగాలకు గురౌతారు. ఇతరులను ప్రభావితం చేయుటకు, నియంత్రించుటకు వాటిని వాడుతారు. వారు ఏ విధంగా భావిస్తున్నారో దానిని బట్టి నిర్వాహకులు చేస్తారు, వాస్తవాలను ప్రక్కన పెట్టి. ఈ రెండు విపరీతంగా వాడితే అనారోగ్యకారకాలే.

మన ఉద్వేగాలు దేవుని చిత్తంలో భాగాలు మన జీవితంలో ఆనందాన్ని, వైవిద్యాన్ని అందించుటకు దేవుడు ఉద్వేగాలను సృష్టించాడు, ఇతరులతో మనలను

సంధానం చేయుటకు, మనలను చర్యకు పురికొల్పుటకు. ఉద్వేగాలు ఆరోగ్యాన్ని చేకూర్చేవి కావొచ్చును లేదా పాపభూయిష్టమైనవి కావొచ్చును. ఒకే రకమైన ఉద్వేగం ఈ రెండింటిలో ఏదో ఒక కోవకు చెందినది కావొచ్చును. ఉదా: భయం ఒక మంచి ఉద్దేశం గలది, నిజమైన అపాయం నుండి అది మనలను కాపాడుతుంది. కోపం మంచి, చెడులను తెలుసుకొనుటకు ప్రేరేపిస్తుంది. తప్పు జరిగినప్పుడు వెంటనే మనలో పశ్చాత్తాపానికి నడిపిస్తాయి. సంబంధాలు తప్పుగా ఉన్నప్పుడు అసూయ మనలను సరిదిద్దుటకు ప్రేరేపిస్తుంది. ఆందోళన, వత్తిడి మనలను చర్యకు పూనుకునేలా చేస్తాయి. దేవుడు రోషము గలవాడు, కోపపడతాడని బైబిలు చెబుతుంది. అయితే మనం తరుచుగా ఈ ఉద్వేగాలను దుర్వినియోగ పరచుకుంటాము. దేవుడిచ్చిన ఉద్వేగాలు భోజనం తరువాత తినే ఫలాహారాల్లాంటివి. ఆస్వాదించగల అనుభవం గాని అదే ముఖ్య ఆహారం కావు. మన జీవిత ప్రమాణాన్ని సాఫీగా చేయగలవు గాని వాటిచే మనం నడిపింపబడకూడదు.

ప్రజలు ఉద్వేగాలను గురించి, భావనలను గురించి సరైన అవగాహనను కలిగి ఉండాలి. అందుకు వారికి భయం, కోపం, అసూయ, అభద్రతల్లాంటి మాటలను దానిని సరిగా మనం గుర్తించలేము. నీవు గుర్తించలేక పోతే నీవు దానిని నియంత్రణలో ఉంచలేవు. అప్పుడు నీవు దానిచే నియంత్రించబడతావు. చిన్నప్పటి నుండే ఉద్వేగాలను గురించి, పేరు పెట్టి పిలువడం నేర్చుకోవాలి - భయం,కోపం,అసూయ, అభద్రత మున్నగున్నవి. వాటిని సరిగ్గా పేరుపెట్టి పిలువకపోతే, నీవు వాటిని జయించలేవు, అవి నిన్ను జయిస్తాయి. చిన్నతనంనుండి ఉద్వేగాలను నియంత్రించడం నేర్చుకోవాలి.

ఉద్వేగపరంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఏ విధంగా కనిపిస్తాడు? **నీ ఉద్వేగాలు దేవునిచే అనుగ్రహింప బడినవని అంగీకరించాలి**. పరిపక్వతగల వ్యక్తి ఉద్వేగాలచే కాక ఉద్వేగాలను నియంత్రణలో పెట్టుకుంటారు లేదని బుకాయించడం లేదా అతిగా గురికాడు. తన మనసు వాస్తవాలను ఉద్వేగాలకు వివరించేలా చూస్తాడు. ఉద్వేగాలు మనకు పరిపుష్ఠిని కలిగిస్తాయని గ్రహిస్తాడు అంతే గాని మనలను నియంత్రించుటకు కాదు. ఉద్వేగాల మీద ఆధారపడి నిర్ణయాలు చేయడు. దేవుడు మనలో పని చేయుట ద్వారా ఉద్వేగాలను స్వస్థపరుస్తాడు. అంతే గాని మన పరిస్థితులను మార్చుట ద్వారా కాదు.

రెండవది- ఉద్వేగపరంగా పరిపక్వత నొందినవాడు **ఋణాత్మకమైన ఉద్వేగాలను ఏ విధంగా అధిగమించాలో తెలుసుకొని ఉంటాడు.** వాటిని నిజమైన ఉద్వేగాలు గానే గుర్తిస్తాడు గాని అణచివేయడు, వ్యక్తంచేయడు. ఒకవేళ పాపం వలన కలిగితే,

దానిని ఒప్పుకుంటాడు, దానిని ప్రార్థనచే దేవుని గుణాత్మకమైన వైరుధ్య ఉద్వేగంగా మార్చుకుంటాడు. చింతను నమ్మకంతో, కోపాన్ని ప్రేమతో, భయాన్ని విశ్వాసంతో, గర్వాన్ని సాత్వికతతో, దోషం, అవమానాన్ని క్షమాపణతో పూడ్చుకొని వాటి మీద విజయాన్ని సాధిస్తాడు. సాధించ లేకపోతే మరో పరిపక్వత గల వ్యక్తి దగ్గరకు వెళ్లి సలహా తీసుకొని అధిగమిస్తాడు మరియు ప్రార్థన చేయించుకుంటాడు.

మూడవది – నీవు చేసే దానికి, నీవు ఏమై ఉన్నావో అని దానిని వేరుగా చూడగల్గడం మనలను, ఇతరులను అర్థం చేసుకునేటప్పుడు మనమేమై ఉన్నామో అదే ముఖ్యం. వాస్తవిక దృష్టి కోణంలో మనలను, ఇతరులను చూడాలి ఉన్నతమైన లేదా అధికమైన ఆశను కల్గి ఉండవద్దు, దీర్ఘకాలిక లక్ష్యాలను కలిగి ఉండాలి, మనం మేలు చేస్తున్నా మనేకాదు గాని మనం క్రైస్తవులంగా, ప్రజలముగా ఏల కాబోతున్నమనే దాని మీద దృష్టిని నిలపాలి.

ఉద్వేగపరంగా ఎదగడానికి ఒక వ్యక్తి ఏమిచేయాలి? మొదట, గతాన్ని దేవుడు క్షమిస్తాడు, దాని ప్రభావం నుండి నీవు విడుదల పొందాలి లేక పోతే అది ఒక రబ్బర్ బ్యాండ్ వలె మనలను వెనక్కి లాగుతూ ఉంటుంది. రెండవదిగా, ఉద్వేగపరమైన గాయాలు, అపరిపక్వతలను సిలువచే సమసింపజేయవచ్చును. బాహ్య పరిస్థితులను మార్చుటద్వారా అంతరంగంలో మార్పు జరుగదు. కేవలం రోగ లక్షణాలకు చికిత్స చేయవద్దు, మూలాలకు వెళ్లుము, ఆరోగ్యకరమైన స్వీయ అవగాహన కలిగి ఉండాలి, దేవుడు మనలను ఏ విధంగా చూస్తున్నాడో ఆ విధంగా చూడగలగాలి, దేవుడు మనలను స్వీకరించిన విధంగా మనలను మనం స్వీకరించాలి. దీనిలో భాగంగా మన సాహసం చేయాలి. ఇతర క్రైస్తవులతో మనస్సు విప్పి మాట్లాడాలి. వారు మనలను స్వీకరించడం అనుభవిస్తూ ఉండగా, మనం మరింత ఎక్కువగా మనలను మనం అంగీకరిస్తాము. గుర్తుంచుకొనుము, ఆనందం విధేయతయొక్క ఉత్పాదకము. ఏ విధంగా నీకనిపించిన మొదట దేవునికి విధేయత చూపుము.

జీవించే కళ మరియు స్వీయ నియంత్రణలో ఎలాంటి ఉద్వేగాలకు విద్వేగాలు చూపాలో నేర్చుకోవాలి. ఉద్వేగపరమైన పరిపక్వత ప్రక్రియ ఒక రోజులో జరిగేది కాదు, జీవిత కాలంలో ముగించజాలము. అయినప్పటికీ, మనం ఎదుగుతూ ఉండగా ఆ దిశలో ముందుకు సాగిపోవాలి. ఆ విధంగా మనం క్రీస్తులా మారగలం. అది మన లక్ష్యం. యేసు మాత్రమే మనకు సహాయపడగలడు. మనం అనుమతిస్తే, ఆయన తన ఆత్మతో మనలను నింపి తన స్వరూపంలోనికి మార్చగలడు. మన దృష్టిని ఉత్పాదిత మీద అనగా క్రీస్తు స్వారూప్యత మీదే పెట్టాలి.

2. భయము, చింత

మూలం – భయము

అవసరమైనది ఆత్మ ఫలం : ఆనందం, సమాధానం (గలతీ 5:22–23)

ప్రతి ఒక్కరు భయాన్ని ఎదుర్కొవలసి ఉంటుంది. పాపం మొదటి ప్రతిస్పందన భయం. వారు భయపడ్డారు గనుక ఆదాము హవ్వలు దేవుని నుండి దాగున్నారు (ఆది 3:10). భయం మనిషిని సామాజికంగాను, ఉద్వేగపరంగాను కుంటుపరచవచ్చును. ఎన్నో శారీరకరుగ్మతలకు కారణం కావచ్చును. విశ్వాసానికి భయం విరుద్ధం. భయం వివిధ నామాల్లో దాగి ఉంటుంది గాని మూలం మాత్రం భయం; కృంగుదల, సంకోచం, పిరికితనం, ఆత్మన్యూనతా భావం, విరమించుకోవడం, దూకుడు, సిగ్గు, బిడియం, తాత్సారం ,అనుమానం, చింత, వత్తిడి, అందోళన.

భయం పాపంతోను, పాపరహితంగాను ఉండవచ్చును పాపభూయిష్టమైన భయం దేవుని యొద్ద నుండి రాదు (2తిమోతి 1:7). అందుకు బదులుగా ఇలాంటి భయం మనలను దేవుని నుండి వేరుచేస్తుంది. సమాధానం ఉండదు. ఎందుకంటే సమాధానం ఆత్మ ఫలము (గలతీ 5:22–23). మరోవైపు పాపరహిత భయం మనలను గుణాత్మకంగా ప్రేరేపిస్తుంది (అగ్ని నుండి, విషసర్పాలు నుండి ఎత్తు నుండి, అధికారాలకు లోబడి ఉండేల కాపాడుతుంది). భయం నిన్ను ఏ విధంగా ప్రతి చర్యకు ప్రేరేపిస్తుందో దానిని బట్టి అది పాపభూయిష్టమైనదా లేదా పాపరహిత భయమా అని గుర్తించగలము. దేవునికి దగ్గరగా రాబడుతుంది, అపాయాన్ని గురించి హెచ్చరిస్తుంది. లేదా దేవుని యందు నీ విశ్వాసాన్ని సమాధానాన్ని పోగొడుతుంది.

భయం జీవితాన్ని చిందరవందర చేయగలదు అయితే దేవుడు సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడని మనం గుర్తిస్తే, ఆయన మేలుకొరకే సమస్తాన్ని చేస్తాడని నమ్మితే మనం భయం పడాల్సిందేమి లేదు (రోమా 8:28). మనం ఏ భయాన్నైతే నియంత్రించలేమో ఆ భయమే మనలను బాధిస్తుంది. దేవుడు సార్వభౌముడు సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడని మనకు తెలుసు ఆయన మనలను ప్రేమిస్తున్నాడు గనుక సమస్తాన్ని చేయగలడు. ఈ విషయం మనం ఆయన ముందు అధికంగా నమ్మకం ఉంచేలా చేయగలదు. మనం భయాన్ని లేదా విశ్వాసాన్ని కలిగి ఉండగలము రెండింటిని ఒకేసారి కలిగి ఉండలేము. ఒకటి ఇంకో దానిని తరిమి వేస్తుంది.

పాపభూయిష్టమైన భయానికి విరుగుడు దేవునియందు విశ్వాసముంచడం. పేతురు భయపడినప్పుడు పడవ మునిగిపోతుందని భావించాడు, యేసు మీద దృష్టిని

నిలిపి విశ్వాసంతో నీటిమీద నడవడం మొదలుపెట్టాడు (మత్త 14:22-23). ఎప్పుడైతే దృష్టిని యేసు మీద నుండి తన చుట్టూవున్న పరిసరాల మీదికి మళ్లించాడో మునిగి పోవడం ఆరంభించాడు. ఎందుకనగా భయం అతని విశ్వాసాన్ని పారద్రోలింది. ఎప్పుడైతే యేసు మీదికి దృష్టిని నిలిపాడో యేసు అతని పడవలోకి చేర్చారు. ఇదే మనకు కూడా వర్తిస్తుంది. భయంతో ఉన్నప్పుడు లేఖన భాగాలను ఉల్లేఖిస్తే యేసు మీదే మన దృష్టిని నిలిపిన వారమౌతాం.

భయం మీద విజయం సాధించుటకు శ్రేష్ఠమైన విధానం లేఖనాలను ఉల్లేఖించడమే. కంఠస్థం చేయదగిన వచనాలు:- కీర్తనలు 34:8; 91:5; 27:1; 56:3-4,11; యెహొషువ 1:9; 10:8;23:9-11; లేవీ26:8; నిర్గమ 14:13; 1సమూ17:45-47; 2సమూ22:33-35; 40-41; రోమా 8:28-31; సామెతలు1:32-33;3:25;యిర్మీయా 17:7-8; యోహా14:27; 1యోహా4:18; ఫిలి4:6-7,13; యెష 12:2;14:3;41:10, 54:17; 2 తిమో1:7; ప్రకటన1:17:18.

చింత: భయంలో సాధారణ రకం చింత. ప్రస్తుతం లేద భవిష్యత్ సంఘటనలను బట్టి ఆందోళన చెందడం చింతించడం. దీనిని శ్రద్ధ, భారం, బాధ్యత అనుకోవచ్చును గాని అది అయినా చింతే. పేర్లు మార్చడం వలన విషయం మారదు. భయం పరిస్థితులను నియంత్రించేలా అనుమతించడమే- విశ్వాసం కాకుండా చింత మన ఆరోగ్యాన్ని పాడు చేయగలదు. చింత వలన అనారోగ్యం కలుగవచ్చును. ఎప్పుడు ఏదో ఒక దాని నిమిత్తం చింతించే వాని చుట్టు ఎవరూ ఉండుటకు ఇష్టపడరు. చింత ఎలాంటి మంచి చేయకుండా ఎంతో విలువైన ఉద్వేగ శక్తిని వాడుతుంది. చింత అనగా గొంతు నులిమివేయడం అని అర్థం. చింత ఆనందాన్ని, ఉత్సాహాన్ని కబళించివేస్తుంది.

చింత పాపం, ఎందుకనగా దేవుని యందు విశ్వాసం లేకుండా చేస్తుంది. దేవుడు మన జీవితంలో పనిచేయకుండా చింత అడ్డుకుంటుంది. ఇతరులకు ఇది భయంకరమైన ఆధ్యాత్మిక సాక్ష్యం. చింత మార్పును తెస్తుందన్నట్లుగా, చింతించే వారిని ఇతరుల గురించి శ్రద్ధ చూపించే వారిని తరచుగా మనం అనుకుంటాం. చింతించకూడదని బైబిలు మనకు బోధిస్తుంది (ఎఫెసీ 5:1; మత్త 6:25-34). చింత విషయంలో గుణాత్మకమైన విషయం ఏమిలేదు. పాపరహిత చింత అనేది లేదు.

చింతకు కారణం విశ్వాసం లేక పోవడమే. సమస్య పెద్దదని కాదుగాని మన విశ్వాసం తగ్గడం వలననే భయం ఎక్కువవౌతుంది. "మనం చింతిస్తే, నమ్మకం కల్గి ఉండలేము." నా సమస్య దేవుడు కూడా తీర్చలేడని చెప్పడమే చింత, దేవుడు అనుమతించే

దానిని నేను నమ్మలేను అని చెప్పడమే చింత. చింతకు విరుగుడు మత్తయి 6 లో ఉంది. యేసు ఒక్కో విషయాన్ని విపులంగా వివరించాడు ఆ అధ్యాయంలో:

1. ఆధ్యాత్మిక విషయాల పట్ల శ్రద్ధ కల్గి ఉండు భూ విషయాలను పట్టించుకోవద్దు (19-21) ఈ లోక సంబంధమైన విషయాలు తాత్కాలికం పరలోక సంబంధమైన విషయాలు శాశ్వతం. జిమ్ ఎలీయంట్ ఒక సారి ఇలా చెప్పెను - "*తాను పోగొట్టుకొనజాలని వాటిని పొందుటకు తన దగ్గర వున్న వాటిని పోగొట్టుకొనువాడు తెలివిమాలిన వాడు కాదు.*"

2. భూ సంబధమైన విషయాలకంటే పర సంబంధమైన విషయాలకు ప్రాధాన్యత ఇస్తే అప్పుడు సరిగ్గా జీవించగలం (22-23వ).

3. భౌతిక విషయాలకంటే దేవునికి ప్రాధాన్యత ఇమ్ము (24వ) మనం భౌతిక సుఖాలకు, భద్రతకు ప్రాధాన్యతనిస్తే మనం దేవుని నమ్మకమైన సేవకులుగా ఉండలేము.

4. చింతించకూడదు (25వ). ఇది ఆజ్ఞ. సూచన కాదు. ఆయన మన కోరికలను కాదు అవసరాలను తీర్చుతాడు - ఆకాశ పక్ష్యులకు, అడవి పువ్వులకు సమకూర్చినట్లు.

5. చింతించకూడదంటే కారణం -దేవుడే మన ప్రతి అవసరాన్ని తీర్చుతాడు.

6. రెండవ కారణం- 2 చింత మనకెలాంటి మేలు చేయదు (27వ). చింతించడం అంటే కీడు జరుగుతుందని ఊహించడం, అలా జరుగుతుందేమో అని భయపడడం, దేవుడు ఎలాంటి సహాయం చేయడు అని భావించడం.

7. మూడవ కారణం - దేవునికి మన అవసరాలు తెలుసు వాటిని ఆయన సమకూర్చుతాడు (28-32). గతంలో నాకు కావలసిన వాటిని సమకూర్చడంలో విఫలమైయ్యాడా? భవిష్యత్‌లో గాని, ప్రస్తుతంలో గాని అలా చేయడు.

8. దేవుని సేవించుటే నీ ప్రథమ ప్రాధాన్యతగా మార్చుకొనుము (33వ) నీవే ఆయనను సేవించుము దేవుడు నీకు సేవ చేయడం కాదు.

9. ఏ రోజుకారోజు జీవించుము. రేపటి అవసరాలు రేపటికి తీర్చబడును (లేవీ 19:17,18; 2కొరింథీ 4:16; 12:9; ద్వితియో 33:25). పెద్ద పెద్ద పాపాలకు దూరంగా ఉంటూనే చిన్న చిన్న చింతలు మన జీవితాలను చిందరవందర చేసేలా అనుమతిస్తాం. ఇలాంటివే మనలను దేవుని శక్తి నుండి వేరు చేస్తాయి. ఇలాంటివాటిని జాగ్రత్తగా కనిపెట్టుము. బైబిల్లోని దేవుని వాగ్దానాల మీద దృష్టిని నిలుపుట ద్వారా

చింత మొదలైనప్పుడు వాటిని చదువుము. కంఠత వాక్యాల నుండి వల్లించుము. కీర్తన 46:1; 55:22; 37:7,62:1-2; సామెతలు 12:35; 3:5-6; యిర్మీయా 17:7-8; యోహాను 14:1, 27; రోమా 8:28; 15:13; 2థెస్స 3:16; ఫిలి 4:6-7; 1పేతురు 5: 6-7.

3. అభద్రతా, 4. ఆత్మన్యూనత భావం, 5. స్వీయతగ్గింపు, 14. ఆందోళన, 15. వత్తిడిలను కూడా చూడుము.

3. అభద్రతా భావం
మూలం - భయం
అవసరమైన ఆత్మఫలము (గలతీ 5:22-23) -ఆనందం, సమాధానం, ప్రేమ

భద్రత అందరికి కావాలి. మనమేమై ఉన్నామో దానిని బట్టి మనం భేషరత్తుగా ప్రేమించబడి, అంగీకరించబడే కుటుంబంలో దేవుడు మనలను ఉంచాడు. అలాంటిది దొరకకపోతే మనం అభద్రతకు గురౌతాం. ఆదాము హవ్వలు ఏదేను విడిచి, దేవుని సన్నిధికి దూరమైనప్పటి నుండి, మానవుడు అభద్రతకు గురౌతానే ఉన్నాడు, ఉంటాడు కూడాను. భద్రత కోసం ప్రజలు ఏమైనా చేయుటకు సిద్ధంగా ఉన్నారు. డబ్బును, హెూదాను, భీమాను ఉద్యోగ గౌరవాన్ని, ఉద్యోగాన్ని, వ్యక్తిగత విజయాలను, సంబంధాలను, మతాన్ని కూడా భద్రతకు ప్రత్యామ్నాయంగా వాడతాం. అయితే ఇవేవియు నిజమైన భద్రతను ఇవ్వజాలవు.

అభద్రతకు గురైయ్యేవారు ఇతరులతో పోల్చుకొని న్యూనతకు గురౌతారు. వారు ధైర్యంగా వ్యవహరించలేరు, ఇతరులను విమర్శిస్తూ ఉంటారు, వారి వెంట ఎవరు ఉ ఒడుటకు ఇష్టపడరు. వారు చేసే ప్రయత్నాలు విఫలం చెందుతూ ఉంటాయి. సమస్తానికి వారిని వారే నిందించుకుంటారు.

ప్రతి ఒక్కరికి జీవితంలోని మూడు విషయాలలో భద్రత అవసరం ఉంటుంది. దేవునితో, తమతోతాము, ఇతరులతో. రక్షణ ద్వారానే మనం దేవునితో భద్రత కల్గి ఉండగలం, ఆయన ప్రేమను పొందుటకు లేదా ఆయనను ప్రసన్నం చేసుకొనుటకు మనము చేసే మరి వేటితోను కాదు (ఎఫె 2:8-9). అప్పుడే మనం సంపూర్ణమైన, భేషరతు భద్రతను కల్గి ఉండగలం. కొందరు దానిని త్రోసి వేయుటకు ప్రయత్నించడం ఎంత దురదృష్టకరము (బైబిలకు వ్యతిరేకం కూడాను) మరియు మన రక్షణను పోగొట్టుకోగలము అని (అసలు రక్షణ పొందలేదు కావచ్చును) చెబుతారు.

రెండవ భద్రత- మనతో మనం భద్రత కల్గి ఉండడం. మనతో మనం రోజుకు

24 గంటలు జీవిస్తాము గనుక మనకు మనం సౌకర్యంగా ఉండాలి. సరైన ఆత్మ చిత్రాన్ని కల్గి ఉండాలి, బలాలను, బలహీనతలను దేవుడిచ్చిన విధంగా అంగీకరించాలి. మనం మన గురించిన సమతుల్యమైన దృష్టిని కల్గి ఉండాలి. ఇతరుల కంటే మెరుగైన వారమనో లేదా తక్కువ వారమనో అనుకోకూడదు.

ఆఖరుగా, ఇతరులతో భద్రత కలిగి ఉండాలి. మన మేలా ఉన్నా మనలను ప్రేమించి అంగీకరించే వ్యక్తులను మనం కల్గి ఉండాలి. అనారోగ్యంతో ఉన్నా, కష్టాలలో ఉన్నా, ఇతరుల అంగీకారము పొంది, భద్రతను కల్గివుంటే దేవునియందు నమ్మకం ఉంచగల్గుతాయి. అభద్రతా భావం వలననే ఉద్వేగపూరిత సమస్యలు ఉత్పన్నమౌతాయి. అప్పుడు ఇతరులను చేరుకొనుటకు గట్టి పునాదిని కలిగి ఉంటాము. సహనంతో అడ్డుగోడలను కూల్చాల్సి వస్తుంది. ఇతరులు మనకు సమీపంగా వచ్చేలా చేయాలి. ఇది ఎంతో అవసరమైనది, చక్కని ఫలితాలనిస్తుంది.

కొల్స 1:19-23, అభద్రత నుండి బయట పడుటకు ఉపయోగపడే లేఖన భాగం ఇది. దేవుని ప్రేమలో మనం భద్రంగా దాచబడుచున్నాము అని చెబుతుంది (19వ), ఆయన తన ప్రేమను సిలువలో నిరూపించాడు. ఆయన ప్రేమను పొందుటకు అర్హులంకాక ముందే ఆయన పరలోకాన్ని విడిచి, మన పాపాలను ఆయన శరీరం మీద మోశాడు. దేవుడు మనం అడిగిన ప్రతి సారి భేషరుతుగా ప్రేమిస్తాడు (20వ). ఆయనలో మనకున్న భద్రత విషయంలో మనం ఎన్నడు సందేహించము (22వ). ఇదే మన నిరీక్షణ (23వ). క్రీస్తులో ఉన్న వారికి ఎలాంటి అభద్రతా ఉండదు. అలాగే ఆయన లేకుంటే నిలకడ భద్రతా ఎక్కడ దొరకదు. ఆయనను నీ రక్షకునిగా, ప్రభువుగా అంగీకరించుము. నిన్ను ఆయన ఏ విధంగా సృష్టించాడో ఆ విధంగా నిన్ను అంగీకరించ నిమ్ము (కీర్త 103:1-14). ప్రతి అవసరం కొరకు ఆయన మీద ఆధారపడుము. ఆయన నిన్ను అంగీకరించాడు గనుక నీవు భద్రంగా ఉన్నావు ఇతరులు అంగీకరించినా, అంగీకరించక పోయినా, ఈ సత్యాన్ని తెలుసుకుంటే ఇతరుల అభిప్రాయాలచే నీవు నియంత్రంచబడవు.

అభద్రతా భావాన్ని ఎదురించే లేఖన భాగాలు : 1సమూ 2:9; కీర్తనలు 37:23-24; 94:18; 121:3-8; సామెతలు 3:26; 14:26; యెష 26:4; రోమా 8:37;ఎఫెసీ 1:3-6; 2:10;3:20; ఫిలి 1:6;4:6,7; 13,19, 2తిమోతి 1:7; 1పేతురు 1:3-5; 1యోహాను 5:14-15

14- ఆందోళన, 15- వత్తిడిలను చూడుము.

4. ఆత్మన్యూనతా భావం
మూలం - భయం
కావలసిన ఆత్మ ఫలం (గలతి 5:22-23)ఆనందం, సమాధానం

ఈ మధ్యకాలంలో నిర్వహించిన సర్వే ప్రకారం సుమారు 90 శాతం మంది ఆత్మన్యూనతా భావంతో బాధపడుచున్నట్లు తేలింది. ఈ భావం తమ జీవితాన్నీ నియంత్రంచేటంతగా కొందరు అనుమతించారు. దీనినే ఆత్మన్యూనతా అంటారు. ఈ భావన గల వ్యక్తి తాను ఆ సమస్యను కలిగి ఉన్నానని కూడా గుర్తించలేని స్థితిలో ఉంటాడు. ఈ భావన ఆతని ఆత్మ చిత్రాన్ని పాడు చేస్తుంది. అందరికంటే తక్కువవాడనని పనికిరానివాడనని, భయంతో ఇతరులతో కలువకుండా తప్పించుకుంటూ, బాధ్యతలకు సవాళ్లకు దూరంగా పారిపోతాడు. కొన్ని సమయాలలో ఆత్మన్యూనతా భావం కలిగి ఉండడం సహజమే గాని అన్ని వేళలా కాదు ఈ భావన చిన్నతనంలో మొదలౌతుంది. తల్లిదండ్రుల తిరస్కారానికి గురైనవారిలో, అతిగా గారాబం చేయబడిన వారిలో తల్లిదండ్రుల ప్రభావం అధికంగా ఉన్న పిల్లలలో ఇది ఎక్కువ.

ఆత్మన్యూనతా భావంతో ఆరోగ్యకరమైన సాధారణ జీవితాన్ని జీవించలేము. దీనికి విరుగుడుకోసం అనేక విధానాలను అనుసరిస్తారు. కొందరు పంతం నెగ్గించుకుంటారు. తనదే గెలవాలని కోరుకుంటారు, మరికొందరు విరమించుకుంటారు, అతి సున్నితంగా మారుతారు మరికొందరు తాము దేనిలో రాణించగలరో దానియందే, ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు మరి కొందరు ఊహాలోకంలో విహరిస్తూ ఉంటారు. ఇవేవియు పూర్తిగా నయం చేయలేవు కేవలం రోగలక్షణాలకు మాత్రమే చికిత్స చేస్తారు.

నిజమైన మందు యేసునందే కలదు. ఆయన భేషరతు ప్రేమను అంగీకరించుము నీవు ఎలాగుండాలో ఆ విధంగా ఆయనే సృజించాడు (కీర్త 139:1-24) ఆయన నీ నుండి నీవు ఎంత ఆశిస్తున్నావో అంతకంటె ఎక్కువగా నీ నుండి ఆశించుట లేదు (కీర్త 103:1-14). మనందరి పట్ల దేవుడు ఒక సంకల్పాన్ని కలిగి ఉన్నాడు (2కొరింథీ 17:17; ఎఫెసీ 1:11; ఫిలి 2:13; కీర్తనలు 32:8;37:5; 1పేతురు 2:9; 2తిమో1:9). ఆత్మన్యూనతా భావంతో బాధపడు వారికి సలహా ఇచ్చుటలో పై లేఖన భాగాలు బాగా ఉపయోగపడతాయి. ఆ వ్యక్తి మారుటకు సాహసం చేసేలా ప్రేరేపించాలి. వారు తాము కష్టాలు అనుభవించుట కొరకే ఉన్నామనే భావన నుండి బయటపడాలి. అలాంటి భావన ఉన్నంత వరకు మార్పు సాధ్యం కాదు.

ఆత్మన్యూనతా భావం తెచ్చె సంకెళ్లను తెంచుకునే మార్గం ఉంది అది యేసులోనే లభ్యమగును (1కొరింథీ 10:13). జయం పొందాలంటే యేసునందు విశ్వాసముంచాలి.

ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడని, నీ పట్ల శ్రద్ధ కలిగి ఉన్నాడని నమ్ముము. అయితే దీనిని అర్థం చేసుకోవాలంటే ఆ వ్యక్తి భేషరతుగా ప్రేమించి అంగీకరించాల్సి ఉంటుంది. దీనిని రుచి మరిగిన తరువాత క్రీస్తు ప్రేమను గుర్తించగల్గుతారు. సంఘర్షణలో ఉన్న వ్యక్తికి క్రీస్తు ప్రేమను ప్రదర్శించి చూపించే కౌన్సిలర్ కావాలి. ఇది కఠినమైనదే గాని అత్యవసరమైన చర్య.

లేఖన భాగాలు : కీర్తనలు 37:5;55:22; సామెతలు 16:3; 2 కొరింథీ 12:9-10; ఎఫెసీ 2:10; ఫిలి 2:13;1థెస్స2:4;5-24; యెష 26:4; ఫిలి 4: 6-7; 13

5. పేలవరమైన ఆత్మ చిత్రం
మూలం - భయం
అవసరమైన ఆత్మ ఫలము (గలతీ 5:22-23) ఆనందం,సమాధానం

దేవునితోను, ఇతరులతోను మనం వ్యవహరించే తీరు మన గురించి మనం ఎలాంటి అభిప్రాయాన్ని కల్గి ఉన్నామో అనే దాని మీద ఆధారపడి ఉంటుంది, ఒక వేళ నీ గురించి నీకు సరైన అవగాహన లేక పోతే ఎవరైన విమర్శించినా, తిట్టినా నీవు భయంకరంగా గాయపడతావు. క్రొత్త వారితో మాట్లాడడం కష్టం అవుతుంది క్రొత్త వారితో మాట్లాడేటప్పుడు పోటీ అంటె పడదు. నూతనమైన విషయాలను ప్రయత్నించేటప్పుడు భయపడతావు. నీ దృష్టంత నీ మీద, ప్రజలు నీ గురించి ఏమనుకుంటారో అనే దాని మీద ఉంటుంది. పాపం లోకంలో ప్రవేశించినప్పుడు ప్రతి ఒక్కరిలో పేలవరమైన ఆత్మ చిత్రం ఏర్పడింది. అది చూపించి దానితో కొందరు అన్ని నియంత్రణలో ఉన్నాయన్నట్లు ముసుగువేసుకుంటారు. అలాంటి వారు గర్విష్టులు, మోసగాళ్లు వారు అభద్రత భావంలో కుమిలిపోతా ఉంటారు. అవమాన భారంలో కృంగిపోతూ ఉంటారు. వీటన్నింటికి కారణం పేలవరమైన ఆత్మ చిత్రం, వారిమీదే దృష్టి నిలుపుకుంటారు. దేవుని మీద కాక ఇతరుల మీద కాక. దేవుడు వారిని సృష్టించిన విధంగా చూడరు. పేలవరమైన ఆత్మ చిత్రం దీనత్వం అని భ్రమపడకూడదు. మనలను దేవునితో పోల్చి చూసుకొన్నప్పుడు దీనత్వం కలుగుతుంది. మనం ఇతరులతో పోల్చి చూసుకున్నప్పుడు పేలవరమైన ఆత్మ చిత్రం పుడుతుంది, ఇలాంటివి మనమెన్నటికి చేయకూడదు!

పేలవరమైన ఆత్మ చిత్రం ఎందుకు ఏర్పడుతుంది; తమలో తాము కుమిలిపోయే వారు ఎక్కువగా మధనపడుతూ ఉంటారు ఎందుకంటే వారు అతి సున్నితంగా ఉంటారు. అంతే గాక ప్రతి పనిని చక్కగా చేయాలని, విశ్లేషణాత్మకంగా ఉంటారు. చిన్న వారిగా ఉన్నప్పుడు వారు తల్లిదండ్రుల నుండి ఎలాంటి తిరస్కారాన్ని పొందినా లేదా ఇతరులచే తృణీకరింప బడిన వారిలో లోపం ఉందని భావిస్తారు. తల్లిదండ్రులు

వీడు దేనికి పనికిరాడని భావిస్తే వారు జీవితంలో ఆ ముద్రనే మోస్తూ ఉంటారు. అదొక భయంకరమైన బంధకముగా మారుతుంది.

దీనికి విరుగుడేమి? మొదటిగా, మన బలాలు, బలహీనతలను గురించిన సమతుల్యమైన అవగాహన కలిగి ఉండాలి. మిమ్మువలె మీ పొరుగు వారిని ప్రేమించుడి అని యేసు చెప్పినప్పుడు ఇదే ఉద్దేశంతో చెప్పెను (మత్త 22:36,39). మనలో వున్న బలాలను బలహీనతలను అంగీకరించకపోతే ఇతరులలో వున్న బలాలను బలహీనతలను అంగీకరించజాలము. గుర్తుంచుకొనుము. మనము దేవుని స్వరూపంలో సృష్టింపబడ్డాము, దేవుడు మనలను చెత్తగా తయారు చేయలేదు.

లోకం సృష్టించబడక ముందే దేవుడు నిన్ను ఒక వ్యక్తిగా ప్రణాళిక వేశాడు (కీర్త 139: 13-16) ఆయన మనలను తయారు చేసే విధానంలో తప్పు జరుగదు. ఇతరులతో మనం పోల్చుకోవడం, అవాస్తవికతను ఆశించడం, మన అపజయాలను అంగీకరించలేక పోవడంల్లాంటి లోపాలే ఈ సమస్యను సృష్టిస్తాయి. దేవుడు మన నుండి ఆశించే దాని కంటే మనం మన నుండి ఎక్కువ ఆశిస్తాము (కీర్త 103:14) కీర్తన 103:1-14 కంఠ స్థంచేస్తే మంచిది. ఒక స్నేహితునికి నిన్ను యేసు పరిచయం చేస్తే ఎలాగు చేస్తాడో నిన్ను నీవే అడుగుము. నిన్ను బట్టి నీవు నిరుత్సాహ పడితే, తల్లిగా, తండ్రిగా, స్నేహితునిగా, క్రైస్తవునిగా దేవుడు కోరిన విధంగా సంస్కరించబడాలి. అలా జరుగక పోతే నీ సంబంధాలన్నింటిని విచ్ఛిన్నం చేస్తుంది, ఆనందాన్ని ఆవిరి చేస్తుంది. అది పాపం అని ఒప్పుకొనుము. క్షమించమని దేవుని అడుగుము, పునరుద్ధరించమని ప్రాధేయపడుము, నీ బలాలను, బలహీనతలను స్పష్టంగా చూడుము. నీకు నమ్మకం గల వాని ఎదుట వాటిని ఒప్పుకొనుము. ఇది సాహసం కావొచ్చును. తిరస్కార భయం ఉండవచ్చును. అయితే నిన్ను నిన్నుగా అంగీకరించి ప్రేమించే అవకాశాన్ని ఇతరులకు ఇవ్వాలి (నీ తల్లి దండ్రుల నుండి పొందనిది). అప్పుడు నిన్ను నీవు అంగీకరించుకో గల్గుతావు, దేవుడు నిన్ను అంగీకరించేలా అనుమతించ గలవు.

లేఖన భాగాలు: సామెతలు 3:5,7; లూకా 9:23; రోమా 12:3; 1కొరింథీ 1:26-31; 4:6-7;ఫిలి 2:3;1పేతురు 2:9.

6. అంతా సవ్యంగా చేయుట

మూలం- అభద్రతలు, అపజయపు భయం,

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) ఆనందం, సమాధానం, ప్రేమ

మనమందరం సాధ్యమైనంత వరకు చక్కగా ఏ పనినై నా చేయాలనుకుంటాం. పొరపాట్లు చేయడం లేదా అపజయం పొందడం మనకెవ్వరికి ఇష్టం ఉండదు.

మనందరికి మనకు సహజమే కొందరు చాలా దూరం వెళ్లారు. చక్కగా చేయాలనే తపన వారిలో ఉండి ముందుకు నడిపిస్తుంది. అంతకు ఏ మాత్రం తగ్గొద్దనే ఆలోచన వారికుంటుంది. మానవులుగా వారికున్న విలువ ఇతరుల ఆలోచన నిర్ణయిస్తుందని వారు భావిస్తారు. కాబట్టి అందరు తాము చేసే పనిని శ్రేష్టమైనదని, లోపం లేనిదని అంతకంటె ఏ మాత్రం తక్కువైన అంగీకరించేది లేదు. అభద్రతా, ఆత్మన్యూనతా విపరీత స్థితికి చేరిన దశ ఇది. మన అభద్రతలను, ఆత్మన్యూనతను అధిగమించుటకు చేసే ప్రయత్నం ఇది. అయితే ఇది సాధ్యం కాదు.

నేడు మన పరిపూర్ణత కోసం అనేక విషయాలు సమకూర్చుతాయి. మనం పోటీ సంస్కృతిలో జీవిస్తున్నాము. బిడ్డలు చక్కగా కనబడాలని స్కూల్‌లో రాణించాలని, స్కూలంతటిలో టాప్ రావాలను కోరిక ఉంటుంది. బైబిలు కూడా పాపరహితులంగా, పరిపూర్ణంగా ఉండాలి అని క్రైస్తవులకు బోధిస్తుంది. బిడియస్థులకు ఇది మరి ఎక్కువగా ప్రభావం చూపుతుంది. అయితే అందరి మీద ప్రభావం చూపుతుంది. అయితే పరిపూర్ణంగా ఉండాలి అని మనమెంత తపిస్తామో, ప్రయత్నిస్తామో అంత అసంపూర్ణంగా మనం మారుతాము,

దైవభక్తిలో పరిపూర్ణంగా ఉండుటకు కృషి చేయడంలో, పరిశుద్ధంగా ఉండడానికి తపనపడడంలో తప్పులేదు. అయితే దేవునిచే అంగీకరింపబడాలంటే పరిపూర్ణంగా ఉండాలను కోవడం తప్పు. ఇలాంటి భావం అభద్రతా భావం నుండి పుడుతుంది, పరిపూర్ణలమైతేనే ఇతరులు మనలను అంగీకరిస్తారనుకోవడం తప్పు. మనం ఎప్పుడు, ఎన్నటికి పరిపూర్ణులం కాలేము అని గ్రహించాలి (1యోహాను 1:8-10). మన బలాలను, బలహీనతలను సమతుల్యంగా ఉంచుకోవడం అవసరం.

పౌలు పరిపూర్ణంగా లోపరహితంగా ఉండాలని ఎంతో ప్రయత్నించాడు. దీనిని గురించి ఫిలిప్పీ పత్రిక 3:10-14 లో వ్రాశాడు. ధర్మశాస్త్రాన్ని తూచతప్పకుండా పాటించి నిందారహితునిగా జీవించాడు (గలతీ 1:14). పరిపూర్ణంగా ఉండాలనే తపనలు అధిగమించుటకు ఏమి చేయాలో 13వ వచనంలో పేర్కొన్నాడు. వెనుకనున్నది మరచి ముందున్న వాటికై వేగిరపడాలి - తన కున్న బలాలు,బలహీనతలు దేవుడిచ్చినవే అని అంగీకరించుటకు ఒప్పుకొని, దేవుని ప్రేమలో నీకున్న భద్రతను గ్రహించి జీవించాలి నీ, లేక ఇతరుల ప్రమాణాల ప్రకారం జీవించడం కాదు నీ ఆలోచనలను యేసు మీద నిలపాలి గాని నీ మీద కాదు.

పరిపూర్ణులై యుండుడి అని బైబిలు చెబుతున్నప్పుడు దాని అర్థం, పరిపక్వత చెందుట స్థిరులై యుండుట అని అర్థం. మనం పాపం లేకుండా ఉండలేము అని

దేవునికి తెలుసు 1 (యోహా 1:8-10). ఆయన ఆ విధంగా మన నుండి ఆశించుట లేదు. మనం పరిపూర్ణులమై ఉండాలను కోవడం లేదు (కీర్త 103:14-16). ఆయన మాత్రమే పరిపూర్ణుడు. అయితే మనం క్రీస్తు వలె పరిపక్వతలో ఎదగాలని మాత్రమే ఆశిస్తున్నాడు. పరిపూర్ణంగా ఉండాలనే మన ప్రయత్నం విపరీతమైన ఫలితాలకు నడిపిస్తుంది.

సహాయపడగల లేఖన భాగాలు : కీర్తనలు 27:3; సామెతలు 3:26; 14:26;యెష 30:15; గలతీ 6:9;ఎఫెసీ 3:11,12,ఫిలిప్పీ 1:6; 4:13; హెబ్రీ 10:35; 1పేతురు 2:9; మత్త 10:26-42.

7. దోషభావం, అవమానం

మూలం: అభద్రతా, భయం

కావలసిన ఆత్మ ఫలము ఆనందం, సమాధానం (గలతీ 5:22-23) ప్రేమ

దోష భావం, మాట వింటేనే కష్టం, కృంగదీసే ఉద్వేగం దోష భారం. అనేక ఉద్వేగపూరిత సమస్యలకు ఇదే మూలం. మనం ఎదగాలంటే ప్రతి ఒక్కరంగా ఈ దోషభారాన్ని అధిగమించాలి. దేవుని లేదా మానవ నియమాలను ఉల్లంఘించామనే అవగాహన, జవాబు దారి తనమే దోషభావన. కొన్ని సార్లు పాపాన్ని ఒప్పింప చేయుటకు దేవుడు మనలో దోషభావనను పుట్టిస్తాడు. మరి కొన్ని సార్లు తప్పుడు దోషభావం మనలను అనవసరంగా ఇబ్బంది పెడుతుంది.

నిజమైన దోషభావం: దోషభావన చెడ్డదికాదు. దేవుడు మనలో పాపాన్ని ఒప్పుకునేలా మనస్సాక్షిని ప్రేరేపించి దోషభావనను పుట్టిస్తాడు. ఇలాంటి దోషభావనను నిర్లక్ష్యం చేయకూడదు, దానిని నిర్లక్ష్యం చేస్తే భయంకరమైన పర్యవసానాలను ఎదుర్కొవలసి వస్తుంది. దోషభావం దేవుడిచ్చిన వరం. పుట్టుకతో మనకొచ్చిన పాప స్వభావాన్ని బట్టి మన మందరం దేవుని ఎదుట దోషులమే (ఆదాము పాప ఫలితం - కీర్త 51:5,ఎఫెసీ 2:3,4:18) ఆపాదించబడిన వంశపారంపర్యం- రోమా 5:12). మనం చేసే పాపపు పనుల వలన కలిగే దోష భావం (1యోహాను 1:8-10; రోమా 3:23) మన పాపాన్ని, అపజయాన్ని గుర్తు చేస్తూ, ఆ విధంగా దోష భావం మనలో ఎల్లప్పుడు ఉంటుంది,

దేవుడు కలిగించిన దోష భారాన్ని తొలగించుకొనుటకు ప్రజలు శత విధాల ప్రయత్నిస్తుంటారు కొందరు. సిగ్మండ్ ఫ్రాయిడ్‌ల్లాంటి వారు అసలు దోష భావమనేదే లేదు అని వాదించాడు, మరికొందరు వారి దోషభావాన్ని హేతుబద్ధంగా ఉందని చెబుతాడు కారణాలు చెప్పి కొట్టి వేస్తారు (1సమూ 15 అధ్యా), లేదా వేరొకరి తప్పు

ఫలితం అని భావిస్తారు (ఆది 3- ఆదాము, హవ్వ మీదికి దోషాన్ని నెట్టివేశాడు హవ్వ సర్పాన్ని నిందించింది). అదనంగా, కొందరు గతంలో చేసిన తప్పులకు ప్రస్తుతం మంచి కార్యాలు చేస్తూ మూల్యం చెల్లిస్తారు (యాకోబు ఏశావుకు బహుమతులను ఇవ్వడం) అయితే దేవుడు మన జవాబు దారి తనాన్ని మరచి పోడు (కీర్త. 32:51) మరో విషయం దోషభావం ఎవరు తప్పించు కోలేరు, మనం అతీతులం కాము అని శ్రద్ధ చూపించక ఉండడం. అందుకే ఆత్మ హత్యలు, నిరాశనిస్పృహాలకు గురౌతున్నారు (యూదా ఇస్కారియోతు, మత్తయి 27:35).

నిజమైన దోషభావానికి, అవమానానికి సరైన చికిత్స ఏమిటి? నీ దోషభారాన్ని అంగీకరించి దానికి కారణమైన పాపాన్ని ఒప్పుకుంటే లేదా ఒప్పు కొనుటకు పాపం లేకపోతే అప్పుడు దోషిగా నిన్ను నీవు భావించాల్సిన అవసరం లేదు. యేసు క్షమాపణను అంగీకరించుము (2కొరింథీ 5:21; రోమా 5:1;8:15;ఎఫీ1:6). గుర్తుంచుకొనుము, దేవుని దృష్టిలో అన్ని పాపాలు ఒక్కటే (కీర్త 85:2;103:3; యెష 55:7). దేవుడు గత పాపాల నమోదును ఉంచడు (కీర్త 130:3). నీవు పాపాన్ని ఒప్పుకున్నప్పుడు, దేవుడు పూర్తిగా మరచిపోయి, దాన్ని శాశ్వతంగా తొలగిస్తాడు (మీకా 7:19, యిర్మీయా 31:34; కొలొ 2:13-14). నీ ఉద్వేగాలను బట్టి నడుచుకోలేవు గాని నీవు దేవుని వాగ్దానాన్ని నమ్మాలి. క్షమాపణ విషయంలో గుర్తుంచుకొనుము. నీ ఉద్వేగాలకు నీ మనస్సు వివరణ ఇచ్చుకోనిమ్ము దేవుడు మాట ఇచ్చాడు. క్షమించబడినవని, ఇంకా నీ ఉద్వేగాలు నిన్ను దోషిగా భావిస్తే వాస్తవాన్ని నమ్మాలి (రోమా 12:1-2), మన భావాలు మనలను నడిపించకూడదు వాస్తవాలు నడిపించాలి. దేవుని లిఖిత వాక్యం మీద మనం ఆధారపడాలి నీవు ఒప్పుకున్నట్లు దాని నమ్మాలి నీ దోషం క్షమించబడిందని దేవుడు చెప్పాడు గనుక.

అబద్ధపు దోష భావాన్ని అధిగమించుటకు ఉపయోగపడే లేఖన భాగాలు, .. 1:8,43:25;38:17; మీకా 7:18-19, యెషయా 8:36; లేవీ 5:5; రోమా 7:18,25,ఫిలి 13-14;1 యోహాను 1:9; కీర్తనలు 32, 103:2;51.

తప్పుడు దోష భావం : నిజమైన దోష భావం దేవుని లేదా మానవుల నియమాలను ఉల్లంఘించినప్పుడు మనలో కలుగును. నీ మనసాక్షి నీ మీద అనవసరం ఆపాదించి నప్పుడు, నిన్ను నిందించినప్పుడు కలిగేది తప్పుడు దోష భావం (రోమా 14:14,23) నిజమైన దోషభావం ఆధ్యాత్మికమైనది దేవుని ధర్మశాస్త్రాన్ని లేదా మానవ కట్టడలను అతిక్రమించుట వలన కలుగుతుంది. అబద్ధపు దోషభావం ఉద్వేగ పూరితమైనది, గతానుభావాన్ని బట్టి మనలో పుడుతుంది. నిజమైన దోషభావం నిర్థిష్టమైన పాపం మీద దృష్టిని పెడితే అన్ని విషయాలలో దోషభావాన్ని అబద్ధపు దోషభావం

పుట్టిస్తుంది. మనం నిజమైన దోష భావాన్ని అనుభవిస్తున్నప్పుడు మనం పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి ఒప్పుకొని దేవుని క్షమాపణ పొంది పునరుద్ధరించబడతాం. తప్పుడు దోషభావం స్వీయశిక్షణకు మనలను నడిపిస్తుంది.

నిజమైన దోషభావం, అవమానము	తప్పుడు దోషభావం, అవమానం
ఆధ్యాత్మకమైనది	ఉద్వేగపూరితమైనది
దేవుని/లేదా మానవ నిజమైన నియమా లను ఉల్లంఘించు నపుడు పుడుతుంది	గతంలో ఉద్వేగపూరిత శిక్షణ వలన పుడుతుంది
ఒక నిర్థిష్టమైన పాపం మీదే దృష్టిని నిలుపుతుంది	అన్ని విషయాలలో దోష భావన కల్గిస్తుంది.
పరిశుద్ధాత్మ ఒప్పింపువలన కలిగేది	ఉద్వేగాలను సరైన రీతిలో అదుపు చేసుకో లేకపోవడం వలన కలుగును.
దైవకేంద్రికం	– స్వీయ కేంద్రికం
ఒప్పుకొని, పున:రుద్ధరించబడుటకు నడిపిస్తుంది.	స్వీయ శిక్షణకు దారి తీస్తుంది.
పాపం నుండి పుడుతుంది.	బాల్యంలో సరైన శిక్షణ లోపం వలన కలుగును.
పరిశుద్ధాత్మడు మనసాక్షి ద్వారా పని చేస్తాడు	విమర్శనాత్మక మనసాక్షి నుండి పుడుతుంది.
దేవుని క్షమాపణద్వారా నివారణ	సత్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా కౌన్సిలింగ్ ద్వారా నయమవుతుంది.

నిజమైన దోషభావం మనలను దేవుని యొద్దకు నడిపించి క్షమించబడేలా చేస్తుంది గనుక అది మంచిది, మేలు చేసేది. అదే తప్పుడు దోషభావం మనలో అనేక శారీరక, సామాజిక, ఆధ్యాత్మిక మరియు ఉద్వేగపూరిత సమస్యలకు కారణమౌతుంది. నీ ఉద్వేగ బ్యాటరీని నిరంతరం నీరసించిపోయేలా మరియు నీరుకారేలా చేసి జీవితాన్ని నిస్సారం చేస్తుంది.

ఇది తప్పు, అదొప్పు అని బాల్యంలో మనలో తప్పుగా నాటిన భావాల వలన పెద్దవారమైయ్యాక దోష భావం కలుగుతుంది. యేసులో మనం మన మనస్సును రూపాంతరంపరచుకునేంత వరకు అది అలాగే ఉండిపోతుంది. నిరంతరం తప్పుడు

దోషభావంతో బాధపడుతూ ఉంటాము. మనలను మనం క్షమించుకోలేము. సరిదిద్దుకోలేము. ఉదా:- వంటగదిని ప్రతి వారం శుభ్రం చేసుకోలేక పోవుట, చేయాల్సిన పని ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవడం, మన స్వంత వినోదం కొరకు డబ్బును ఖర్చు చేయడం, సమస్యలుండి ఇతరుల సహాయం అవసరమైనప్పుడు, లైంగిక కోరికలు కల్గి ఉండుట. పాపం/దోషం అంటే విచక్షణ అని నమ్ముతారు (తిను పదార్థాన్ని దొంగిలిస్తే దెబ్బలు తినాల్సి వస్తుంది). ఆ విధంగా పెద్దవారమైనప్పుడు దోష భావంతో కుమిలిపోతాం. మనలను మనమే శిక్షించుకుంటాం – శారీరకంగా లేదా ఉద్వేగపూరితంగా. ఆ దోషాన్ని తొలగించుకొనుటకు (మాసోకిజం). సాతానుడు మనలను ప్రేరేపించే ఆఖరు శిక్ష – ఆత్మహత్య చేసుకొనుట. యూదా ఇస్కరియోతు దీనికి మంచి ఉదాహరణ.

విరుగుడు ఏమిటి? దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయుట ద్వారా, దైవిక కౌన్సిలింగ్ తీసుకోవడం ద్వారా, ప్రార్థన ద్వారా మనస్సాక్షిని తర్ఫీదు చేసుకోవాలి. దేవుని చిత్త ప్రకారం నీ మనసాక్షి పనిచేసేలా శిక్షణ ఇవ్వాలి, గతంలో నీలో నిర్మితమైన తప్పుడు దోషాభావాన్ని తొలగించుకోవాలి, కృపచేత జీవించాలి. దేవుని కృపను అంగీకరించుము, క్షమాపణను పొందుము. నీ మనస్సులో నిన్ను ఓడించుటకు సాతాను తప్పుడు దోషభావాన్ని పెట్టనీయకుము. హెచ్చరించుము, నీ ఆలోచన విధానాన్ని మార్చుకునే పోరాటం ఇది (రోమా 12:12) జయించడం లక్ష్యంగా పోరాడాలి, ఇప్పుడే ఆరంభించుము.

లేఖన భాగాలు – తప్పుడు దోష భావాన్ని అదిగమించుటకు పనికొచ్చేవి. యోబు 2:10; 19:25–26, విలాపవాక్యములు 3:17–26; యోనా 4:3–4;8–11; 1 కొరింథీ 4:11–13; 2 కొరింథీ 6:3–10; ఫిలి 2:4–8; 4:11–12.

8. గర్వం

మూలం– భావాన్ని లేదా అభద్రతను కప్పి పుచ్చుకునే ప్రయత్నం.

అవసరమైన ఆత్మఫలము (గలతీ 5:22–23) దయ, మంచితనం,సాత్వీకము

గర్వము సాతాను నుండే ఆరంభమౌతుంది. గర్వించినవాడై సాతాను పాపంచేసి దేవుని మీద తిరుగు బాటు చేసెను (యెష 14:13–14). నేటికి సాతాను వాడే పరికరాలలో పెద్దది గర్వమే (1తిమో 3:6). దీనులను ఆయన హెచ్చిస్తాడు (యాకోబు 4:10; 1 పేతురు 5:6), తమనుతాము హెచ్చించుకొను వారిని ఆయన తగ్గిస్తాడు (లూకా 18:14).

సాతాను గర్వంతో శోధిస్తాడు, సంఘ నాయకత్వం కోసం ఎవరిని ఎంపిక

చేసుకోవాలో పౌలు, తిమోతికి సలహా ఇస్తూ – అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు (1 తిమోతి 3:6).

గర్వం స్వార్ధంతో కూడినది. తాను ఇతరుల కంటే మంచి వాడననే భావనే గర్వం. అంతే గాక కొన్ని సార్లు ఇతరుల కంటే నేను బహు చెడ్డవాడిని అనుకునే వాడు కూడా గర్విస్తాడు. దేవుని మీద కాక తమ మీదే దృష్టిని నిలుపుకుంటారు. ఇతరులకంటే నేను ఏ మాత్రం ఎన్న దగిన వాడను కాను అనుకొనుట దీనత్వం అనుకుంటారు. గాని అది కూడ ఒక రకమైన గర్వమే. నిజమైన దీనత్వం దేవుని మీద దృష్టిని నిలుపుట ద్వారా కలుగును. ఇతరులలో వలె మనలో కూడా బలాలు, బలహీనతలు ఉంటాయని వాటిని సక్రమంగా వినియోగించుటకు దేవుని సహాయం అవసరమని భావించుట దీనత్వం.

గర్వాన్ని అధిగమించుటకు అవసరమైన లేఖన భాగాలు : 1సమూ 2:3; సామెతలు 30:32; రోమా 11:20, 1కొరింథీ 5:6–7; యాకోబు 3:14; మీకా 6:8; యాకోబు 4:10. దీనత్వం గురించి చెప్పే వాక్యాలు.

సామెతలు 27:2, రోమా 12: 3,16; ఫిలి 2:3; కొలొ 3:12; 1 పేతురు 5:5–6.

9. అసూయ, ఈర్ష్య
మూలం – గర్వం, అభద్రత, నియంత్రణ
కావలసిన ఆత్మ ఫలము (గలతీ 5:22–23) సమాధానము

హామాను మొర్దెకై పట్ల అసూయ పడెను (ఎస్తేరు 5:13). యోసేపు సహోదరులు అతని బట్టి అసూయ చెందారు (ఆది 37:4). సౌలు దావీదును బట్టి అసూయ చెందెను (సమూ 18:8). తప్పిపోయి తిరిగి వచ్చిన చిన్న కుమారుని బట్టి పెద్ద కుమారుడు అసూయపడెను (లూకా 15:28). కయీను హేబెలును బట్టి అసూయ చెందెను (ఆది 4:5). అసూయ బైబిలులోను, నేటి మన సమాజంలోను సాధారణంగా కనబడుతుంది (మత్త 20:12;27:18; న్యాయాధిపతులు 8:1, ఆదికాండం 26:14;37:11; సంఖ్య16:3; కీర్తనలు 73:3; దాని 6:4; అ.కా 13:45)

దేవునికి అసూయ ఇష్ట ముండదు (కీర్తనలు 37:1; సామెతలు 3:31;23:12; 1 కొరింథీ 13:4; గలతీ 5:26) , దేవుడు రోషము గలవాడు (నిర్గమ 20:5; 34:14;ద్వితి 4:24; 29:20,యెహోషువ 24:19; 1రాజు 14:22; 1కొరింథీ 10:22)

కోపం, భయం, రోషం లాంటిదే అసూయ కూడ, అయితే వాటిని దేవుడు ఒక మంచి కార్యం నిమిత్తం సృష్టించాడు, అయితే మానవుడు దుర్వినియోగపరుస్తున్నాడు. గుణాత్మకమైన చర్యకు అసూయ ప్రేరేపిస్తుంది. ఒకని భార్యను మరొకరు దొంగిలించుటకు ప్రయత్నించి నప్పుడు భర్త రోషముతో వ్యవహరిస్తాడు. సాతాను తన స్వంత ప్రజలను దొంగలించుటకు ప్రయత్నించినప్పుడు దేవుడు రోషముతో వ్యవహరిస్తాడు. అందుకే దేవుడు రోషం గలవాడు, ఆసక్తికలిగిన వారిలోనే రోషం ఉంటుంది. దైవిక పని నిమిత్తం రోషం కలిగి పని చేయుటకు అసూయ ఉపయోగపడుతుంది. అయితే నీలో సంతృప్తి లేకుండా అసూయపడితే అది ఈర్ష్యగా మారుతుంది, అది పాపము. దేవుని ఆత్మ నీ ఆత్మకు తేటపరుస్తాడు – నీలో అసూయ ఉందా, రోషం ఉందా, ఈర్ష్య ఉందా అని, ఆయన జవాబును వినుము. అసూయ చిన్నతనంలోనే ప్రారంభమౌతుంది. పోటీ తత్వం, తల్లిదండ్రులు చూపించే గారాబం అసూయను పుట్టిస్తుంది. మామూలు అసూయే తరువాత కాలంలో ఈర్ష్యగా మారును. అది పాపం. అసూయ అభద్రతా భావంల్లోకి నడిపిస్తుంది. తిరస్కారం, విమర్శ నుండి పుడుతుంది, పాప స్వభావం నుండి పుడుతుంది (మార్కు 7:21–23; గలతీ 5:19–21;1కొరింథీ 3:3). సాతానుడు కూడా ఈర్ష్యను పుట్టించి దానిచే ఒక వ్యక్తిని నియంత్రించి ఓడిస్తాడు.

ఇతరుల ఆస్తిపాస్తులను బట్టి, ఆధిక్యతలను, హోదాలను బట్టి వ్యక్తిత్వాలను బట్టి ఈర్ష్య చెందుతూ ఉంటాం. పరిష్కారం ఎలాగు? మొదట నీ అసూయను అంగీకరించుము గర్వం అలా చేయనివ్వదు. పాపమని ఒప్పుకొనుము. అసూయపడడానికి కారణాలను నీవు అర్ధంచేసుకోవాలి, నీ మనస్సు వాస్తవాన్ని నీ ఉద్వేగాలకు వివరించనిమ్ము. పాత వాటిని విడిచి, క్రొత్త వాటిని ధరించేలా నిర్ణయం తీసుకొనుము (కొల 3:9–10). ఎందుకు నీవు అసూయపడుచున్నావో యధార్ధంగా ఒప్పుకొనుము. అసూయ నుండి నిన్ను స్వస్థపరచి సంతృప్తితోను, సమాధానంతోను నింపమని దేవుని అడుగుము. నీకు దేవుడిచ్చిన దానితో సంతృప్తిపడుము (ఫిలి 4:11–13). లోకాన్ని గాని, లోక వస్తువులను గాని ప్రేమించకుము, అసూయకు కారణాలు ఇవే (1యోహా 2:15–17). దేవుని ఆమోదాన్ని పొందేలా చూడుము లోకపు గుర్తింపుకు కాదు, సుఖాలను, సాధించుటకు కాదు. నీ బలహీనతలను, పరిమితులను అంగీకరించుము, నీ నుండి అతిగా ఆశించకుము.

అసూయ మీద విజయం ఒక్క రోజున సాధించేది కాదు, అదొకప్రక్రియ. సంతృప్తిగా ఉండుటకు పౌలు సహితం నేర్చుకున్నాడు (ఫిలి 4:11–13), ఆ దిశలో నీవు పురోగాభివృద్ధిని సాధిస్తున్నావని సంతోషించుము. దేవుని సహాయంతో నీవు సాధించ గలవు. ఎలాగైనా!

అసూయనుండి విడుదల పొందుటకు సహాయపడే లేఖన భాగం – రోమా 13:13–14.

10. కృంగుదల

మూలం : భయం, శారీరక రుగ్మత

కావలసిన ఆత్మఫలము: సమాధానం (గలతీ 5:22–23)

కృంగుదల అనేది సార్వత్రికమైనది (కీర్త 42:5–6). మానవాళి పుట్టినప్పుడే కృంగుదల పుట్టింది, ఇది ప్రతి ఒక్కరిపై దాడి చేస్తుంది. ఎవ్వరు దీనికి అతీతులు కారు. బైబిలులో అది ప్రాచీన గ్రంథమైన యోబు గ్రంథంలో కృంగదలను గురించి చెప్పబడింది (యోబు (7:3–11). మోషే కృంగుదలకు గురైయ్యాడు (సంఖ్య 11:11–15) యోనా కృంగుదలకు గురైయ్యాడు (యోనా 4:3) మరియు యిర్మీయా కృంగుదలకు గురైయ్యాడు (యిర్మీయా 15:10–18). కృంగుదల జీవితంలోని అన్ని రంగాలను ప్రభావితం చేస్తుంది. మూలాన్ని గమనిస్తే కృంగుదల ఆత్మ జాలి నుండి పుడుతుంది. మనలను బట్టి విచారిస్తాము, పరిస్థితులు కఠినమైనవని, దేవుడు మన పట్ల కఠినంగా ఉన్నాడు అని భావిస్తాము. మన మీద మనమే జాలిపడతాము. దీనికి ఏలీయా మంచి ఉదాహారణ.

ఏలియా గొప్ప విశ్వాసి, శక్తిమంతుడు. పాత నిబంధనలో ఈయన చేసినన్ని అద్భుతాలు ఇంకెవ్వరు చేయలేదు. కర్మెలు పర్వతం మీద బయలు దేవత ప్రవక్తలను ఓడించాక ప్రజలు ఏలియాను వ్యతిరేకించినప్పుడు భయంకరమైన కరువు వచ్చింది. (1రాజు 18 అద్యా). ఏలీయా పారిపోయి, తన ప్రాణమును తీసుకొనుమని దేవునికి ప్రార్థన చేశాడు. ఎందుకు? ఎందును బట్టి? దాని సమయం, ఏ విధంగా మొదలవుతుంది. అది పెట్టె హింస, దానికి విరుగుడేమిటో 1 రాజు 19 అధ్యాయం కృంగుదలకు సంబంధించిన వివరణను చూడవచ్చును.

ఏలియా కృంగుదలకు గురైన **సమయం** అసక్తి కరంగా ఉంటుంది (2–4వ). కాకోలము లేదా విధవరాలు చేత పోషింపబడినప్పుడు ఆయన శోధింపబడలేదు. లేదా అహాబును లేదా బయలు ప్రవక్తలను ఎదుర్కొనునప్పుడు కృంగిపోలేదు. అవన్నియు జరిగిపోయాక, ఉద్వేగపరంగా నీరు కార్చబడి కృంగిపోయాడు. జీవితంలో ఒక్క సారి ఎత్తుగా ఎదిగాక తిరిగి తిరోగమనం పట్టాల్సి వస్తుంది. మన ఉద్వేగాల ప్రకారం నడుచుకుంటే ఉద్వేగాలచే మనం నియంత్రించబడితే, ఏలియా వలె, కొన్ని సార్లు ఉద్వేగపరంగాను, శారీరకంగాను నీరు కారిపోతే కృంగుదలకు గురౌతాము. దేవుని మీద గాక మన మీదే దృష్టిని నిలిపినపుడు కృంగిపోతాము. మన పరిస్థితుల వంక

చూసినప్పుడు, అవి మన సామర్థ్యానికి మించినవని భావించినప్పుడు కృంగిపోతాము ఎందుకంటే మనం దేవుని సహాయం మీద నమ్మకం ఉంచము.

కృంగుదలను **ఏ విషయం** కలుగ జేసింది – ఓడిపోయిన ఒక మహిళ చేసిన ఒక భయపెట్టె ప్రకటన. యెజెబేలు రాణి ఏలియాను చంపుతానని చెప్పింది. ఆమె బలహీనమైన రాణి, ప్రజలందరు దేవుని తట్టు తిరిగారు. అసలు ఏలియా ఆమె మాటలను లక్ష్యం చేయాల్సింది కాదు, కృంగిపోవలసింది కాదు. కారణం ఏమిలేదు అది కేవలం కాకతాళీయం. మనలో కృంగుదలకు సంబంధించిన స్థితిగతులు పేరుకొని పోయి అతి చిన్న విషయమైన మనలో కృంగుదలకు కారణమౌతుంది.

ఏలియా **హింస** మనలాంటిదే (4వ). ఆయన తన సేహితుల నుండి బాధ్యతల నుండి పారిపోయాడు, జీవితంమీద విరక్తితో ప్రాణమును తీసుకొనుమని దేవుని ప్రార్థించాడు. తనను ఎవరు పట్టించు కోవడం లేదని విడనాడబడ్డాను అని భావించాడు.

ఇందులో అది ముఖ్యమైన విషయం దేవుని **చికిత్స** శారీరకంగా ఏలియా తినాలి, నిద్రపోవాలి (5–7వ) కృంగుదల నుండి బయట పడాలంటె మనం శారీరకంగా దృఢంగా ఉండాలి. నీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగాకాపాడు కోవాలి. మానసికంగా, ఏలియాకు ఎలాంటి బాధుందో వెళ్లగ్రక్కమన్నాడు దేవుడు (9–10వ). ఓపికతో దేవుడు విన్నాడు. దేవుడు మెల్లని స్వరంతో తన్నుతాను ప్రత్యక్ష పరచుకున్నాడు (11–15వ). ఏలియా కోరినట్లు పెద్ద శబ్దంతో, ఉరుములు మెరుపుల మధ్యకాదు. అప్పుడు దేవుడు ఏలీయాకు ఒక పనిని అప్పగించాడు (నీవు కృంగివున్నప్పుడు నీ బాధ్యతల పట్ల నమ్మకంగా ఉండుము). ఏలియా ఒంటరివాడు కాదు అని వివరించాడు. కృంగినప్పుడు మనం ఒంటరి వారము కాదని తెలుసుకోవడం ముఖ్యం మన పరిస్థితుల మీద గాక దేవుని ప్రేమ, వాగ్దానాల మీద దృష్టిని నిలిపినప్పుడు, కృంగుదల మన నుండి దూరమౌతుంది.

కొన్ని సార్లు శారీరక రుగ్మతల వలన కృంగుదల కలుగవచ్చును. అప్పుడు డాక్టర్ దగ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలి. కొన్ని సార్లు కృంగుదల ఏమి చేసినా అదుపులోకి రాదు అలాంటిది దయ్యపు పీడన వలన కావచ్చును మరింత సమాచారం కోసం నేను వ్రాసిన **ఆధ్యాత్మిక పోరాటం** అనే గ్రంథాన్ని చదువుము. నీవు కృంగిన వేళ నీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. నమ్మకమైన వారితో నీ బాధను పంచుకొనుము, నీ దిన బాధ్యతలను నిర్లక్ష్యం చేయకుము.

మరో విషయం కృంగుదల నుండి విడుదల శాశ్వతం కాదు, శేషం మిగిలిపోతుంది, ఎప్పుడైన **పునరావృతం** కావచ్చును. ఆఖరు విజయం కేవలం దేవునియందు, ఆయన వాక్యం మీద విశ్వాసం ద్వారానే సాధ్యం (రోమా 8:28;

యాకోబు 1:2-3;1 కొరింథీ 10:13; 1 థెస్స 5:18). విజయం కోసం ఈ లేఖన భాగాలను చదివి, ధ్యానం చేయుము. ఏలియాను గుర్తుకు తెచ్చుకొని కృంగుదల నుండి ఎలాగు దూరంగా ఉండాలో, కృంగినప్పుడు ఏ విధంగా బయటపడాలో నేర్చుకొనుము.

కృంగుదల పై విజయం పొందుటకు సహాయపడే ఇతర లేఖనాలు: కీర్తనలు 27:13-14;37:3-7;42:5; సామెతలు 3:5-6; రోమా 12:2;1 కొరింథీ 15:58; ఫిలి 3:1; 4:4.

11. నిరాశ

మూలం : భయం

కావలసిన ఆత్మఫలము: సమాధానం,ఆనందం (గలతీ 5:22-23)

ఒక వ్యక్తి కల్గి ఉండే అతి భయకరమైన భావన నిరాశ. నిరీక్షణ లేనప్పుడు జీవితం అర్థాన్ని కోల్పోవును. దేవుడే నిరీక్షణ, దేవుడు లేకుండా నిజమైన,నిలిచి ఉండే నిరీక్షణ లేదు. బైబిలు నిరీక్షణను " ధైర్యముతో కూడిన నిశ్చయత" అని చెబుతుంది. అంతే గాని ఏదో ఒకటి జరుగునని ఆశించడం కాదు. సాతాను మనలను ఓడించడానికి, నాశనం చేయుటకు నిరాశను వాడతాడు. నిరాశకు కారణమేమి? మనం ఎదుర్కొంటున్న సమస్య కాదు. ఎందుకంటే కొందరికి ఎంత పెద్ద సమస్యవున్న దేవునియందు నమ్మిక యుంచి సంపూర్ణమైన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తారు. మన పరిస్థితులు మన నిరాశకు కారణం కాదు, మన పరిస్థితులును ఎలా ఎదుర్కొంటున్నామో అది నిరాశను కల్గిస్తుంది.

ప్రస్తుతం, భవిష్యత్ మనం భరించలేము మార్చజాలము, నియంత్రించలేము అనుకోవడం నిరాశను తిరస్కరించడం, ఆయన వాక్యంలోని వాగ్దానాలను పూర్తిగా మరచిపోవడమే కారణం లేదా వారు దేవుని ప్రేమను దయను,కృపను,క్షమాపణను సార్వభౌమత్వాన్ని చూడలేని విధంగా దేవుని గురించి వక్రీకరించబడిన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. మన వనరులు,సామర్థ్యాల పరిమితిని మాత్రమే చూస్తే, ఎంతో నిరాశపడుటకు ఆస్కారముంది. అయితే మన ఉద్వేగాలను బట్టి ముందుకు సాగిపోకూడదు. మనం భావన చెందిన, చెందకపోయినా దేవుడు ఇంకా సార్వభౌముడై సమస్తాన్ని తన నియంత్రణలో ఉంచుకొని ఉన్నాడనే వాస్తవాన్ని మార్చజాలవు. ఆయన మన పట్ల ఉన్న ప్రేమను బట్టి మేలు చేస్తాడు (రోమా 8:28-29). నిరాశ మరింత నిస్పృహకు దారి తీస్తుంది. అలసి పోవడం (ఏలియా), క్షమాపణ కోరని పాపం, దోషం (కీర్త 6:18) లేదా అభద్రతా, భయం, పనికి రాని వాడననే భావన మరింత నిరాశకు గురిచేస్తాయి.

దీనికి విరుగుడు, నీ ఉద్వేగాలకు నీ మనసు దేవుడు ఇంకా సింహాసనాసీనుడే అని చెప్పనీయ్యండి బైబిలు వాగ్దానాల మీద దృష్టిని నిలపాలే గాని నీ ఉద్వేగాల మీద కాదు (2 తిమో 3:15;హెబ్రీ 4:12) ఏదైన దోషం, తక్కువ అంచనా లేదా అభద్రతా భావం ఉంటే ఒప్పుకోవాలి. ఇంకా దీని నుండి బయటపడుటకు కౌన్సిలింగ్ అవసరం కావచ్చును గుర్తుంచుకొనుము, దేవుని ప్రేమకు ఏ ఒక్కరు అర్హులు కారు, అయితే ఆయన మనలను ప్రేమించుటకు మనకు అర్హత అవసరం లేదు (మత్త 11:28-30) ఆయన ప్రేమ అందరికి ఉచితంగా ఇవ్వ బడింది. యేసు మీదే నీ దృష్టిని నిలుపుము. ఆయనే మన నిశ్చయంతో కూడిన ధైర్యానికి కేంద్రం (కీర్తన 31:24; 33:18; 39:7;42:11;71:5;146:5 యిర్మీయా 17:7; యోవేలు 3:16). నీ పరిమితి గల వనరులు సామార్థ్యాల మీద, సమస్య గొప్పతనం మీద దృష్టిని నిలుపకుము.

దైవభక్తి గల్గి జీవించుటకు నిరీక్షణ అత్యవసరం (1కొరింథీ 13:13). దేవుని యందు నిరీక్షణకల్గి ఉండడం అంటే ఆయన యందు మాత్రమే నమ్మకం ఉంచడం. ఈ నిరీక్షణయే అబ్రాహామును విశ్వాసులకు తండ్రిని చేసింది (రోమా 4:18;5:5). బైబిలు నిరీక్షణకు మూలం (రోమా 15:4). మనం మన నిరీక్షణను ఇతరులతో పంచుకోవాలి (1 పేతురు 3:15) నిరీక్షణ మనం శుద్ధమైన, పవిత్రమైన జీవితాన్ని జీవించుటకు ప్రేరేపిస్తుంది (1యోహాను 3:3)

మనం నిరీక్షణలేక ఉంటే, మనం జీవితంలో అలసిపోతాం (ఆది 27:46;యోబు 3:20;ప్రసంగి 2:17;4:1-2;యోహాను4:8) ఈ నిస్పృహ మనుష్యులను మరణానికి నడిపిస్తుంది (సంఖ్యా 11:15;1 రాజులు 19:4; యోహాను 3:21;7:15; యిర్మీయా 8:3; యోహాను 4:3;ప్రకటన 9:6). నిరీక్షణ కరువైతే మరణం ఆకర్షణీయంగా మారుతుంది, బయటపడే ఏకైక మార్గం అదే అనిపిస్తుంది, అందుకే ఆత్మహత్య ద్వారా జీవితాన్ని ముందుగా ముగించుకునేలా సాతానుడు నిరాశను వాడుకుంటాడు (1 సమూ 31:4 2 సమూ17:23; 1 రాజులు 16:18; మత్త 27:5; అపొ.కా 1:18). ఆత్మహత్య సమస్యకు పరిష్కారము కాదనుకోండి, కేవలం యేసు మాత్రమే సమస్యకు పరిష్కారం. నీవు గాని, నీకు తెలిసిన వారుగాని నిరాశతో బాధపడుతూ ఉంటే యేసు వైపు తిరగాలి. ఆయన ఇచ్చే నిరీక్షణ నిరంతరం నిలుచును (1కొరింథీ 13:13).

నిరీక్షణను కనుగొనే లేఖన భాగాలు: కీర్తనలు 16:8-9;31:24;రోమా 12:10-12;హెబ్రీ 10:23;1పేతురు 1:13.

12. ఆత్మహత్య

మూలం: భయం, నిరాశ

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23), ఆనందం, సమాధానం,నిరీక్షణ.

ఆత్మహత్య అనగా ఉద్దేశపూర్వకంగా జీవితాన్ని అంతం చేసుకోవడం. ప్రతి ఆత్మహత్య వెనుక నిరాశ,బాధ వేదనలు ఉంటాయి. అది జీవితారంభంనుండి కావొచ్చును లేదా ఈ మధ్యకాలం నుండి కావొచ్చును. అయితే దోషము ఎంత గొప్పగా ఉంటుందంటే విడుదల పొందుటకు మరణమే శరణ్యం అనుకుంటారు.

సాధారణంగా మనం ఆత్మహత్య గురించి ఆలోచించినప్పుడు, జీవితాన్ని ముగించుకొనుటకు ఒకడు ఏదో చేసుకుంటాడు అనుకుంటాం. అయితే అది అంతకంటే విస్తృతమైనది. తమ జీవితాలలో అనవసరపు సాహసం చేసుకునేది కూడా ఇందులో ఇమిడి ఉంది. వాహనాన్ని అజాగ్రత్తగా నడపడం, ఏమి జరిగిన అసలు పట్టించుకోక పోవడం. వారు చనిపోతే బాగుండుననుకొని ప్రవర్తిస్తారు గాని ఆత్మహత్య చేసుకోరు. మరికొందరు ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా అకాల మరణం చెందుతారు, మద్యపానం, మాదక ద్రవ్యాలను వాడకం, అతిగా తినడం, పొగత్రాగడం ల్లాంటి స్వీయ నాశన అలవాట్లను కలిగి ఉంటారు.

ఆత్మహత్యకు పూనుకోవాలను కునేవారిని నీవు ఎవరినైనా కౌన్సిలింగ్ ఇస్తూ ఉంటే, వారి భావాలను వ్యక్తపరచనీయండి, జాగ్రత్తగా వినండి,సరిదిద్దుటకు లేదా అది తప్పని, వారి ఆలోచన తప్పని వెంటనే చెప్పకండి. వారిమీద కనికరం చూపి, వారిని అర్థం చేసుకోండి. నిరీక్షణ,ప్రోత్సాహాన్నిచ్చే మాటలను వారికి వినిపించండి. వారి భావాలను తీవ్రంగా తీసుకొనినట్లు వాటిని కొట్టి పారేయటం లేదని వారికి తెలిసేలా చేయుము. ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారు ఉద్వేగపరంగా, సున్నితంగా ఉంటారు, వాదనలు వారిలో పనిచేయవు. నీవు వారిపట్ల ప్రేమగల్గి ఉన్నావని, వారిని ప్రేమిస్తున్నావని వారికి ఎరుక చేయుము. దేవుని సమాధానం, నిరీక్షణ వాగ్దానాలను వారితో పంచుకొనుము ఇతరులతో నిమగ్నమయ్యే కార్యకలాపాలకు వారిని ఆహ్వానించుము. ఏదైనా వైద్యపరమైన సమస్యలు ఉంటే డాక్టర్ సంప్రదించ మనండి. వారితో కలిసి ప్రార్థించుము, వారితో సన్నిహితంగా మసలుకొనుము.

ఆత్మహత్య మరియు సాతాను : తన్నుతాను చంపుకోవడం, హాని చేసుకోవడం వ్యక్తికి అసహజం. సాధారణంగా స్వీయ సంరక్షణ కోసం మనిషి అన్ని వేళలా ప్రయత్నిస్తాడు. అది జీవితలక్షణం. ఒక వ్యక్తి తన్ను తాను గాయపరుచుకొంటే (మార్కు 5:5;1 రాజు 18:28). పచ్చపొడిపించుకుంటే(లేవీ 19:28), తమ ప్రాణాలను

తీసుకొనుటకు ప్రయత్నిస్తూ ఉంటే, అది దయ్యాల ప్రభావం, సహజత్వానికి వ్యతిరేకంగా పని చేసే శక్తి పని (మార్కు 9:20).

ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు దయ్యాల ప్రభావం వలన కలుగుతాయి (మత్త 17:14-19; లూకా 9:37-45; మార్కు 9:14-29. ఇస్కరియోతు యూదా సాతాను వశమై ప్రవర్తించాడు (లూకా 22:3;యోహా 13:27) ఆ తరువాత ఆత్మహత్య చేసుకున్నాడు (అ,కా 1:18-19). నీవు గాని, ఇంకేవరికైనా ఇలాంటి ఆలోచనలు ఉంటే, వాటికి వ్యతిరేకంగా ప్రార్థించండి. వాటిని ఒప్పుకొని, దయ్యాలకు ఎలాంటి అవకాశం ఇచ్చినా దానిని వెనక్కి తీసుకోవాలి. ఈ రకమైన ఆలోచనలు సాతాను అతని అనుచరులు బదులు ఇవ్వడానికి ఇష్టపడే ప్రార్థనలు. దయ్యాలు ఏ వ్యక్తి ప్రాణం తీసుకొమ్మని వత్తిడి చేయవు. ఆ వ్యక్తి ఇష్టపడే చేసుకుంటాడు.

దేవుని దృష్టిలో వారికున్న అనంతమైన విలువను చూపించుటకు అవిశ్వాసులకు నేర్పించాల్సిన లేఖన భాగాలు: రోమా 5:8; లూకా 12:15; హెబ్రీ 9:27; విశ్వాసులకు 1కొరింథీ 3:11-18; 2 కొరింథీ 4:17; 12:9-10; యెష 43:2; కీర్తనలు 23:62; హెబ్రీ 4:14-16;12:1-3; 2పేతురు 1:10; రోమా8:18,28; యోబు 1:21;2:10; యోహాను 14:27; 16:33; 1యోహాను 3:11-5; ఫిలిప్పీ 4:13,19.

10. కృంగుదల; 11. నిరాశ; 12. భయం;13. స్వీయ గాయంల్లాంటి వాటిని కూడా చూడుము

13. కోసుకోవడం, స్వీయ గాయలు

మూలం: భయం, నిరాశ,ఉద్వేగభరిత బాధ.

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23), ఆనందం, సమాధానం, నిరీక్షణ.

ఈ రోజుల్లో కొందరు స్వీయగాయలు,కోసుకోవడం కేవలం మానసిక పరమైనవని చెబుతారు, నొప్పి మీద దృష్టిని పెట్టుకోవడానికి అని అంటారు. ఉద్వేగపరమైన బాధను తగ్గించుకొనుటకు శారీరకంగా నొప్పిని కల్గించుకోవడం. ఇందులో కొంత వాస్తవం ఉన్నప్పటికీ, లోతైన కారణం ఉంటుందని నేను నమ్ముతాను. నా అనుభవంలో నుండి మరియు బైబిలు ప్రకారము, మనలను మనం గాయం పరచుకోవడం మనలను ప్రేమించుకోవడానికి విరుద్ధం. అంతేగాదు స్వీయ సంరక్షణ ప్రక్రియకు మరియు ప్రాణ రక్షణకు కూడా ఇది విరుద్ధమే. మార్కు 5 అధ్యాయంలో అపవిత్రాత్మలు పట్టిన వ్యక్తిని గురించి వ్రాయబడింది. ఆ వ్యక్తి నిరంతరం తాన్నుతాను కోసుకుంటు ఉండేవాడు (మార్కు 5:5). అలాగే అపవిత్రాత్మ పట్టిన పిల్లవాడుకూడా అగ్నిలోకి, నీళ్లలోకి దూకుటకు ప్రయత్నించేవాడు (మత్త 17:15).

సాతాను నొప్పిని, మరణాన్ని ప్రేమిస్తాడు. తన వ్యాపారానికి అవే అతని పనిముట్లు. దేవుడు నిషేదించకపోతే మనమంతా చచ్చిపోవాలని అతని ప్రణాళిక. కాబట్టి అతడు చేయగల్గినది మనకు మనమే హాని చేసుకొని, గాయపరుచుకొనేలా చేయడం. దీనికి పరాకాష్ట ఆత్మహత్య. బయలు ప్రవక్తలు తమ దేవతను ప్రసన్నం చేసుకొనుటకు తమ శరీరాల మీద గాట్లు పెట్టుకునేవారు. కర్మేలు పర్వతం మీద ఏలీయాతో ముఖాముఖి సవాళ్లలో చూసినట్లు (1రాజు 18:28). బైబిలులో ఆత్మ హత్యల గురించిన భాగాలు, అపవిత్రత్మాలచే పట్టబడి పీడింపబడేవి ఉన్నాయి. ఎన్డోరులో సౌలు కర్ణ పిశాచితో మాట్లాడిన తరువాత ఆత్మ హత్య చేసుకున్నాడు. సాతాను ఇస్కారియోతు యూదాలో చొరబడి యేసును అప్పగించేలా శోధించి చివరికి ఆత్మహత్య చేసుకునేలా చేశాడు. 11. నిరాశ 12 ఆత్మ హత్య కూడా చూడుము.

14. ఆందోళన

మూలం: భయం

అవసరమైన ఆత్మఫలం : (గలతీ 5:22-23) సమాధానం,ఆశా నిగ్రహము

చిన్నచిన్న విషయాలకు నీకు కోపం వస్తుందా? ఇతరులను ఎప్పుడూ విమర్శిస్తూనే ఉంటావా? నిన్ను నీవే క్షమించమని కోరుతావా? నిద్ర లేమితో బాధపడుచున్నావా? నీవు మనసు నిలుపలేకపోవుచున్నావా? చిన్న చిన్న సమస్యలు నిన్ను ఇబ్బంది పెడుచున్నాయా? నీవు జీవితంలో ఆనందాన్ని సమాధానాన్ని పోగొట్టుకున్నావా? నీవు బందీవై పోయావనే భావన కల్గిఉన్నావా? వీటికి నీవు 'అవును' అనే జవాబిస్తే నీవు ఆందోళన అనే జబ్బుతో బాధపడుచున్నావని అర్థం. అంతరంగములో కలిగే అలజడినే ఆందోళన అంటాం. అటూ, ఇటూ లాగబడుతున్నమనే భావన. భయం దేనితో సంబంధం కలిగి ఉంటుందో దానినే నిరంతరం గుర్తిస్తూ ఉ ంటుంది. ఆందోళన - తేలియాడే భయం- ఊగిసలాడేది. ఈ రోజుల్లో ఆందోళన అనేక మందిని వేధిస్తూ ఉంది.

ఆందోళనకు చికిత్స తీసుకోకపోతే అనేక శారీరక రుగ్మతలకు దారితీయవచ్చును (సామాజిక, ఆధ్యాత్మిక). ఎప్పుడైతే మన ఉద్వేగపరమైన బ్యాటరీ డిశ్చార్జ్ అయిపోతుందో అప్పుడు దిన చర్యలకు కావలసిన శక్తిని కోల్పోతాం. ఇది మరిన్ని సమస్యలకు, కష్టాలకు దారి తీస్తుంది. అందోళనకు కారణమేమిటి? చిన్నతనంలో అణచి వేయబడిన సంఘర్షణలు కావొచ్చును. మనకు తెలియకుండానే మనలో అణిగివున్న సంఘర్షణలు కావొచ్చును. అవి అదును చూసి విస్ఫోటనం చెందుతాయి. ఆందోళనకు గురైయ్యే వ్యక్తి చుట్టూ ఉన్న వారు కూడా ఆందోళనకు గురౌతారు. దేవుని యందు మనం నమ్మకం ఉంచకపోతే, జీవితంలోని సమస్యలు మనలను ఆందోళనకు గురిచేస్తాయి.

భయం, దోషభావన, ఆత్మన్యూనతా భావనలు కూడా ఆందోళనకు కారణము కావొచ్చును.

పాపరహితమైన ఆందోళన కూడా కలదు. చేయవలసిన పనిని (ఉద్యోగాన్ని పోగొట్టుకోకుండా కాపాడుకునేలా, సంబంధాలను కాపాడుకునేలా) చేసేలా మనలను ప్రేరేపిస్తుంది. మనం గురైయ్యే ఆందోళన, మనలను ఓడించే ఆందోళన పాప భూయిష్టమైనది. అది మనలను జాగురూకులుగా, ఉత్పత్తిని పెంచేలా చేయకుండా, నిర్వీర్యం చేస్తుంది. ఆందోళన నుండి బయటపడుటకు లోకం మందులను, మాదక ద్రవ్యాలను, సంగీతాన్ని, వినోదాన్ని వాడుతుంది. అయితే ఆందోళనను కప్పి పుచ్చడానికే అవి ఉపయోగపడతాయి గాని నివారించలేవు.

కాబట్టి విరుగుడు ఏమిటి? ఫిలిప్పీ 4 అధ్యాయం ఆందోళన నుండి ఏ విధంగా బయటపడాలో వివరిస్తుంది. దేవుని అన్ని వేళలా స్తుతించాలి (4వ). దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని మన మనసులో ఎరుగుదుము ఆయన మనకు మేలైన దానినే చేస్తాడు. కేవలం మన ఉద్వేగాలు భిన్నంగా ఉన్నాయి. అవి ఏలాగుపోతాయి? మన మనస్సు ద్వారానే వాటిని పోగొట్టు కోవాలి. దేవుని ప్రేమను ఎరిగి,ఏదీ జరిగినా ఆయనను స్తుతించాలని తెలుసుకోవాలి (1థెస్స 5:16-18). 2) అన్ని వేళలా ప్రశాంతతను అలవరచుకోవాలి (5వ). మృదుత్వాన్ని అనగా సమతుల్యత, మధ్యస్థ స్థితి, స్థిరత్వం పరిపక్వత, ఆత్మ నిగ్రహం. వాస్తవాన్ని నీ మనస్సు ఉద్వేగాలకు వివరింపనీయండి, నీ ఉద్వేగాలు నీ జీవితాన్ని నడిపించేలా ఆత్మనిగ్రహాన్ని కల్గి ఉండండి. 3) దేవునికి దాని గురించి ప్రార్థించండి (6వ). ప్రతి చింతను దేవునికి అప్పగించండి! 4) దేవుని సంపూర్ణ సమాధానం కోసం పరిస్థితులవైపు చూడొద్దు. ఏ పరిస్థితుల్లోనైన సమాధానాన్ని ఇమ్మని దేవుని యందు నమ్మకముంచుము. 5) మంచి విషయాలను ఆలోచించుము (8వ) మానసికంగా దృఢంగా ఉండుము. దేవుని గురించిన సంగతులే నీ మనస్సులో ఉండేలా చూడుము. 6) దైవిక ప్రవర్తన మీద దృష్టిని నిలుపుము, నీ జీవితంలో ఎలాంటి పాపము లేకుండా జాగ్రత్తపడుము, చిన్నదైనా, పెద్దదైనా. 7) నీ మీద కాక ఇతరుల మీద దృష్టి నిలుపుము (10). స్వార్థపరుడవు కాకుము. 8) దేవుడు నిన్ను ఏ పరిస్థితులలో ఉంచెనో వాటిని బట్టి సంతుష్టిగా ఉండుము (11-12). ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, దేవుడు తప్పించుకొను మార్గాన్ని ఏర్పాటు చేశాడు. ఫిలిప్పీ 4 అధ్యాయాన్ని పదే పదే చదువుము. ఆందోళనను జయించే సూత్రాలు అందులో దొరుకుతాయి.

ఉద్వేగాలు నీ జీవితాన్ని నియంత్రించనీయకుము. హేతుబద్ధత నియంత్రించ నిమ్ము. వాస్తవాన్ని నీ ఉద్వేగాలకు వివరించ నిమ్ము.

ఆందోళనుండి బయటపడుటకు ఉపయోగపడే లేఖన భాగాలు: సామెతలు 3:5-6; ఫిలి. 2:1-5, 14-15, 4:4-9,19; 1పేతురు 5:6-7, యోహాను :43; 13:34-35; 14:1,27,21; మత్త 1:31-32; 5:38-39; 6:25-34; 10:19; 11:25-30; 13:23; రోమా 8:28:37-38; 12:17-21; ఎఫెసీ 4:27;37-32; 6:22.

2 భయం, చింత,15. వత్తిడిలను కూడా చూడుము.

15. వత్తిడి
మూలం: భయము
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) సమాధానం,ఆశా నిగ్రహము

అమెరికాలో అతిగా అమ్ముడుబోయే ఔషధాలు దేని గురించో మీకు తెలుసా? వత్తిడిని తగ్గించే మందులు. ఎందుకంటే నేడు వత్తిడి ఎంతో గొప్ప సమస్య. టైమ్ మ్యాగజైన్ వత్తిడిని జాతీయ విపత్తుగా పేర్కొంది. కుటుంబ వైద్యుని సంప్రదించే వారిలో 2/3 వంతు వత్తిడికి సంబంధించిన వారే. వత్తిడి మన జీవితంలో ఒక భాగమైంది, అయినా వత్తిడికి గురౌతున్నమని ఎరుగరు. త్వరగా నీవు మాట్లాడుతున్నావా, తింటున్నావా? త్వరపడుతూ ఇతరులను కూడా త్వరపెడుతున్నావా? ఒకరి సమస్యలను చర్చిస్తూ కూడా నీ సమస్యలను గురించే ఆలోచిస్తున్నావా? విశ్రాంతి తీసుకొనుటకు కూర్చున్నప్పుడు నీవు దోషభారాన్ని కలిగి ఉంటున్నావా? తక్కువ సమయంలో ఎక్కువ పనిని చేయాలని తపనపడుచున్నావా? ఇతరులతోను, దేవునితోను నీవు దూరంగా ఉన్నావా? శారీరక రుగ్మతలతో బాధపడుచున్నావా? (జలుబు,అజీర్తి,విరేచనాలు, అలసిపోవడం,తలనొప్పి) ఇవన్నియు వత్తిడి లక్షణాలే.

వత్తిడి మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఒక కారు బ్యాటరీ గురించి ఆలోచించుము. చార్జ్ అయ్యే దానికంటే డిస్‌చార్జ్ ఎక్కువైతే, ఖాళీ అయిపోతుంది. మన బ్యాటరీలు కూడా ఉద్వేగ పూర్వకంగా, శారీరకంగాను డిస్‌చార్జ్ కావొచ్చును. ఒకే సారి రెండూ జరుగ వచ్చును. కొన్ని సార్లు తక్కువకాలం ఉంటే వత్తిడి సహాయకారిగా ఉంటుంది ఆ సమయంలో ఎక్కువ అడ్రినలిన్ అనే హార్మోను ఉత్పత్తి అవుతుంది. ఈ హార్మోను దృష్టిని నిలిపి వత్తిడి కల్గించే పరిస్థితి ఎదుర్కోనేలా చేస్తుంది. అదే దీర్ఘకాలం ఉంటే వత్తిడిని పెంచి నిలువున ముంచేస్తుంది.

కొంత వత్తిడి తప్పించుకోలేము. అన్ని వత్తిడిలు చెడ్డవి కావు. ప్రత్యేక అవసరం ఉన్నప్పుడు, కొంత వత్తిడి మనలను ప్రేరేపిస్తుంది. మంచి వత్తిడి మనలో శ్రేష్టమైన దాని బయటికి తెస్తుంది. చెడ్డ వత్తిడి ఉత్పత్తిని తగ్గిస్తుంది. మంచి వత్తిడి మన

నియంత్రణలో ఉంటుంది. చెడ్డ వత్తిడి మనలను నియంత్రిస్తుంది. మనం దానిని ఆపలేము. కోపం, అసహనం మనలో నిత్యం ఉంటాయి. సమాధానం, అనందం ఎగిరి పోతాయి. చిన్న విషయాలే పెద్దవిగా కనిపిస్తాయి, పెద్దవి చిన్నవిగా కనబడతాయి. సంబంధాల కంటె మన పని ప్రాధాన్యతను సంతరించుకుంటుంది.

వత్తిడి అనగా మన మీద భారం ఉన్నట్లుగా భావిస్తాము. కొన్ని సార్లు వత్తిడి అంతరంగంలోంచి పుడుతుంది. మనం ఏదో చేయాలని తపించినప్పుడు, కొన్ని సార్లు బయటి నుండి వస్తుంది. ఇతరులు మన నుండి ఏమి ఆశిస్తున్నారో అని భావించినప్పుడు (వాస్తవము లేదా ఊహా కావొచ్చును). మనం యేసును అనుసరించి ఆయన జీవించినట్లుగా జీవించాలి. ఆయన జీవితంలో అసలు వత్తిడే లేదు.

నీవు వత్తిడితో బాధపడుచున్నట్లు ఎలాగు తెలుసుకుంటావు! సాధారణంగా, మనకు తెలిసిపోతుంది. నీవు విశ్రాంతి తీసుకొన్నందుకు దోషిగా భావిస్తున్నావా? అతి స్వల్ప కాలంలో ఎక్కువ పనులను చేయుటకు ప్రయత్నిస్తున్నావా? చిన్న విషయాలకే ఎక్కువగా కోప్పడుతున్నవా? నీవు ప్రేమించే వారినే తిడుతున్నావా? ఇతరులతో అన్యోన్యంగా ఉండలేక పోతున్నావా, ఆత్మన్యూన్యతా భావంతో బాధ పడుతున్నావా? దేవునితో వున్న సంబంధంలో ఆధ్యాత్మిక సన్నిధిని కోల్పోతున్నావా? ఇవన్నియు వత్తిడికి సూచనలు.

మోషే ఇందుకు మంచి ఉదాహరణ. యూదులు ఐగుప్తును విడిచి పెట్టినప్పుడు, పనంతా ఒక్కడే చేశాడు (నిర్గ 18:13-26). తత్ఫలితంగా యూదులు ఒక భారంగా మారిపోయారు (సంఖ్య 11:4-15; ద్వితి 1:9-13). మోషే సహనాన్ని కోల్పోయి రాయితో మాట్లాడమని చెబితే, దానిని రెండు సార్లు కర్రతో కొట్టాడు (సంఖ్య 20:1-12).

వత్తిడిని ఎలాడు అధిగమించగలం? నీ పరిమితిని తెలుసుకొని ఆ పరిధిలోనే జీవించాలి. నీకు సమయం, సామర్ధ్యం ఉన్నంత మట్టుకే పనిచేయుము. యేసు ఎప్పుడు 'కాదు', 'కూడదు' అని చెప్పాలో ఎరిగినవాడు. మనం కూడా ఆ విధంగానే ఉండాలి.

సమతుల్యత కోసం కృషి చేయుము (ప్రసంగి 3:1-8). ఇందుకు సొలొమోను ఏ ఏ విషయాలు జీవితంలో అవసరమో పట్టికగా పేర్కొన్నాడు. మంచి జీవనానికి ఆకాశము క్రింద అన్ని కార్యకలాపాలకు సమయం ఉండాలి.

ఇందులో విశ్రాంతి కూడా ఉంది. ఉత్పత్తి చేయ లేని క్రియలను కూడా చేయాలి.

సమాధానాన్ని వెదకి వెంటాడాలి. సమాధానం మంచి ఆరోగ్యంవల్లనో, సంపదవల్లనో వచ్చేది కాదు. ఏ పరిస్థితులలోనైన సమాధానాన్ని కనుగొనాలి, భౌతికంగా చూస్తే అది అంతా హేతుబద్ధంగా లేక పోయినప్పటికీ సమాధానం సంతృప్తినిస్తుంది, దీర్ఘాయువునిస్తుంది (ఫిలి4:11, కీర్తనలు 34:12). అడిగిన వారికి దేవుడు సమాధానాన్నిస్తాడు. జీవితంలో అవసరమైన మార్పులు చేర్చుతాడు, అప్పుడు దానిని గుర్తించి ఆస్వాదించగలరు.

జీవితాన్ని ఆస్వాదించడం నేర్చుకోవాలి. చాలా మంది ఏదో సాధించామని అతిశయపడతారు. అయితే వారికి ఆనందం ఉండదు. నిన్ను బట్టి ఆనందించడం దేవుడిచ్చే వరం (ప్రసంగి 5:19). ఆయన సమస్తం మన ఆస్వాదన కోసమే ఇచ్చాడు (1తిమో 6:17) వత్తిడికి గురై ఏదో సాధించాలని ప్రయత్నించక, ఆయన ఆశీర్వాదాన్ని అంగీకరించుము.

పౌలు వత్తిడిని ఎదుర్కొన్నాడు. "ఎటు పోయినను శ్రమపడుచున్నను, అపాయంలో ఉన్నను, తరుమబడుచున్నను, పడద్రోయబడినను నశించువారము కాము (2 కొరింథీ 4:7:8) అని వ్రాస్తున్నాడు. పౌలు అన్ని రకాలైన శారీరక, సామాజిక, ఉద్వేగపరమైన శ్రమల గుండా వెళ్లినప్పటికి క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకు అంతకంతకు ఎక్కువగా నిత్య మహిమ భారమును కలుగ జేయుచున్నది అని చెబుతున్నాడు (2 కొరింథీ 4:18). ఆ విధంగా ఎందుకు భావిస్తున్నాడు? దేవుడు తానేమి చేయుచున్నాడో ఎరుగును గనుక. దేవుడు సమస్తమైన ఇబ్బందుల్లో సహాయం చేస్తాడని నమ్మాడు. భరించగల దానికంటె అధికమైన భారము దేవుడు మోపడని పౌలుకు తెలుసు. విశ్వాసలేమి కారణంగా వత్తిడి కలుగుతుంది. (చింత, భయం) దేవుడు మనలను చేయమని చెప్పే దాని కంటె అధికంగా చేయుటకు ప్రయత్నించినప్పుడు వత్తిడి కలుగుతుంది. అలాంటి ప్రయత్నాన్ని పాపంగా ఒప్పుకోవాలి. అనుదిన జీవితంలో ఎదురైయ్యే వత్తిడిని దేవునికి తెలియజేయాలి.

అన్యాయంగా చెరసాలలో శ్రమపడుతు అనేక నూతన నిబంధన గ్రంథాలను పౌలు వ్రాశాడు, అందులో ఒకటి ఫిలిప్పీ పత్రిక. అయినప్పటికీ అంశం– **ఆనందించుట** – ఈ చిన్న గ్రంథంలో 16 సార్లు ఈ మాట వాడబడింది) ఫిలిప్పీ 4 అధ్యాయం వత్తిడికి శ్రేష్ఠమైన విరుగుడు. దేవుని గురించి సరైన అవగాహన ఉంటే వత్తిడిని అధిగమించగలం. **మొదటిగా,** ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆయనను స్తుతించుడి (8వ) దేవుని గొప్పతనం మీదే దృష్టిని నిలుపుము, నీ పరిస్థితులు మీద కాదు. నీ దేవుడు గొప్ప వాడైతే నీ సమస్య చిన్నదిగా కనిపిస్తుంది. అదే నీ దేవుడు చిన్న వాడైతే

సమస్య పెద్దదిగా కనిపిస్తుంది. సమస్యను ఒకే సారి నీవు కలిగి ఉండలేవు. ఏదో ఒకటి ఉంటుంది. వత్తిడిని ఎదుర్కొనుటకు నీవు దేవుని గొప్ప తనం మీదే దృష్టిని నిలపాలి. అంతేకాని నీ సమస్యల మీద కాదు. **రెండవదిగా,** వత్తిడిని తట్టుకోవాలంటే నీ గురించి సరైన అవగాహన కలిగి ఉండాలి (13వ) నీ గురించి మంచి అభిప్రాయాన్ని కలిగి ఉండాలి. నీ బలము. బలహీనతల మీద సమతుల్యతగల అభిప్రాయాన్ని కలిగి ఉండాలి. **మూడవదిగా,** జీవితం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలి (6వ). అన్ని వేళలా దేవునికి వందనాలు చెల్లించాలి. సమస్యను చూడాలి. యేసు మీద దృష్టి నిలపాలి. అలాగాక సమస్యను కేవలం ఒక చూపు చూసి యేసుమీద దృష్టిని నిలిపితే వత్తిడి కలుగుతుంది. **నాలుగవది** (4వ) – సమస్యను సరైన దృష్టితో చూడాలి – అన్ని వేళలా దేవుని బట్టి ఆనందించాలి (యాకోబు 1:2–4). కష్టాలలో కూడా ఆనందించమనికాదు, గాని అయినా దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని గ్రహించాలి. మన కోసం ఆయన ఒక ఉద్దేశాన్ని ప్రణాళికను కలిగి ఉన్నాడని తెలుసుకోవాలి. **ఐదవది**, ప్రజలను గురించి సరైన అవగాహన కలిగి ఉండాలి (వ 1–2). వారిని ఆటంకాలుకలిగించే వారిగా కాక, పరిచర్యకు అవకాశం కల్గించే వారిగా, క్షేమాభివృద్ధిని కలిగించే వారిగా సహాయపడేవారిగా చూడాలి. **ఆఖరుగా**, సమయం పట్ల కూడా సరైన అవగాహన కల్గి ఉండాలి. (3:12–14) "క్షణమాత్రముండు శ్రమలు" అని పౌలు వ్రాస్తున్నాడు (2 కొరింథీ 4:18). జీవితం అశాశ్వతమైనది చిన్నది. విషయాలను నిత్యత్వపు అవగాహనతో చూడాలి. మరో 20 సంవత్సరాలలో ఏం జరుగబోతుంది? మరో 100 సంవత్సరాలలో జరుగబోతుంది? దాని మీద ఆధారపడి ప్రాధ్యాన్యతలను ఏర్పాటు చేసుకోవాలి. జీవితంలో నీవు ఏమి సాధించదలచుకున్నావో నిర్ణయించు కొనుము. నిత్యత్వపు విషయాల మీద దృష్టిని నిలుపుము, అశాశ్వతమైన వాటి మీద కాదు. అన్నింటిని నీవు చేయలేవు గనుక ముఖ్యమైన వాటినే చేయుము. అన్ని నీవే చేయాలని కూడా అనుకోవద్దు, అదే వత్తిడికి ముఖ్య కారణం. నీ యొద్ద నున్న వనరులతో నీవు ఏమి చేయగలవో అంతమట్టుకే చేయుము మిగతాది దేవునికి వదిలివేయుము. ఎందుకంటే ఆయనే దేవుడు, నీవు కాదు!

ఈ విధంగా ఆలోచించుము, దేవుడు సామాగ్రి గృహం, మనం అందులో పనిచేసే వారము. ప్రతి భారాన్ని ఆయన మీదే వేయాలి. మనం సామాగ్రి గృహంగా మారితే మన మీదే ప్రతి భారాన్ని వేసుకుంటాం, అది మనలను కృంగదీస్తుంది, నడ్డి విరుస్తుంది. సామగ్రి గృహంగా మారకండి, అది దేవుని పని, ఆయన మీదే భారాన్ని వేయాలి!

యేసు జీవితంలో రెండవ వత్తిడి కలిగించిన సంఘటన యోహాను

చంపబడినప్పుడు (మత్త 14:1-36; మార్కు 6:30-44; లూకా 9:9-17) హేరోదు తనను కూడా చంప వెదకుచున్నాడనే వార్తతో పాటు యోహాను చంపబడెను అనే వార్తను కూడా విన్నాడు. తనకు ముందున్న వానికి జరిగినట్లే తనకు కూడా సంభవించ బోవుచున్నదని యేసుకు తెలుసు. తన విచారం నుండి బయటపడక ముందే శిష్యులు పరిచర్యను ముగించుకొని తిరిగివచ్చారు. మంచి విషయాలను పంచు కోవాలనుకున్నారు గాని జన సందోహం వలన చెప్పలేక పోయారు. ఏకాంతం కోసం గలిలయా సముద్రాన్ని దాటి అద్దరికి చేరుకున్నారు. అయితే అక్కడ కూడా జనులు పోగైయ్యారు, యేసు బోధిస్తూ, ప్రజలకు భోజనం పెడుతు గడిపాడు. శిష్యులు అలక్ష్యానికి గురైనామని భావించడంతో వారిని పడవలో తిరిగి ఇంటికి పంపించాడు మరిన్ని ఉచిత భోజన శిబిరాల కోసం ప్రజలు ఆయనను రాజుగా చేయాలనుకున్నారు గాని ఆయన వారి నుండి తప్పించుకొని వెళ్లెను. రాత్రంత తండ్రియైన దేవునితో ప్రార్థనలో ఏకాంతంగా గడిపెను. చాలా సార్లు ప్రార్థించుట కొరకు తప్పించుకొన్నాడు. దాక్కున్నాడు. తరచుగా ప్రార్థిస్తూ రాత్రంతా గడిపాడు. వత్తిడి నుండి తప్పించుకునే ఏకైక మార్గం అది.

వత్తిడే లేకుండా జీవితాన్ని గడపాలనుకోవడం కూడా బహుశా వాస్తవం కాదు. అయితే మరోదారికి మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం కలదు. యేసు ఖచ్చితంగా వత్తిడిని అనుభవించాడు అయితే అధికంగా పని చేయడం వలన కాదు. తాను ముగించలేని దానిని ఆయన మొదలు పెట్టలేదు. ఎప్పుడు – 'నో' చెప్పాలో ఆయనకు తెలుసు. తన్ను తాను నియంత్రణలో ఉంచుకున్నాడు. మనం కూడా ఆ విధంగా చేయవచ్చును.

వత్తిడిని అధిగమించుటకు పనికొచ్చే లేఖన భాగాలు: రోమా 5:1-5; ఫిలి 4:4-9.

2. భయము, చింత,14. అందోళనలను కూడా చూడుము.

16. కోపము, క్రోధము
మూలం: గాయం, నొప్పి
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23): సమాధానం,సహనం, ఆశా నిగ్రహం

కోపం ప్రాథమిక ఉద్వేగం. అందరు ఇలాంటి ఉద్వేగానికి సహజంగా గురౌతాం. కోపం మేలు చేస్తుంది. కీడు చేస్తుంది. అయితే చాలా మట్టుకు పాప భూయిష్టమైనది, తప్పు. ఈ రెండింటికి తేడాఏమి? పాపభూయిష్టమైన కోపం నుండి ఎలాగు తప్పించుకోగలము?

పాపరహిత కోపము – ప్రతి కోపం పాపం కాదు తరచూ కోపపడుడని ఆజ్ఞాపించ బడ్డాం. "యెహోవాను ప్రేమించు వారలారా, చెడుతనమును అసహ్యించు కొనుడి" (కీర్తన 97:10). కోపపడుడి గాని పాపము చేయకుడి, సూర్యుడస్తమించువరకు కోపము నిలిచి యుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి" (ఎఫెసీ 4:26-27). ఈ వచనాలు కోపపడుడిగాని పాపం చేయవద్దని చెబుతున్నాయి.

కోపం దేవుడిచ్చిన ఉద్వేగం, మనం దానిని అనుభవించాలి. దేవుడు కోప్పడుతాడు గాని పాపం చేయడు. పాత నిబంధనలో కోపం అనే మాట 375 సార్లు వాడబడింది. వేషధారులను చూసి (మార్కు 3:1-6), రూకలను మార్చు వారిని చూసి (యోహాను 2; మార్కు 11), శిష్యులు చిన్న పిల్లలను రానీయ్య కుండా అడ్డగించినప్పుడు (మార్కు 10; 13-17), ఆయనతో కలిసి ప్రార్థించనందుకు (లూకా 22) యేసు కోప్పడెను, యేసుపై తప్పుడు నిందలు మోపినప్పుడు, ఆయనను తృణీకరించినప్పుడు, మొఖం మీద ఉమ్మి వేసినప్పుడు, గేలిచేసినప్పుడు, గాయపరచినప్పుడు కోప్పడలేదు, నొప్పిని నొప్పిగానే భావించి దానిని తనను బాధించు వారిని గాయపరచేలా కోపాన్ని మలచుకో లేదు.

పనికి ప్రేరేపించుటకు కోపాన్ని దేవుడే సృష్టించాడు మిగతా ఉద్వేగపరమైన ప్రేరణలు (దోషం, భయం, అసూయలాంటివి). కోపాన్ని మేలు కోసం లేదా కీడు కోసం వాడ వచ్చును. పాప భూయిష్టమైనది కావొచ్చును, పాపరహితము కావొచ్చును. దైవిక కోపాన్ని నీతి యుక్తమైన కోపము, దేవుడు సృష్టించిన మనలను పనికి ప్రేరేపించుటకు. చేసిన పని మంచిదైనా లేదా చెడ్డదైనా కావొచ్చును. మనమీద లేక ఇతరులమీద ఆధారపడి ఉంటుంది.

ఎప్పుడు మనం కోప్పడాలి? ఎప్పుడైతే దేవుని వాక్యానికి, ఆయన చిత్తానికి కావాలని అవిధేయత చూపినప్పుడు. సొలొమోను అతని చర్యలచే విగ్రహారాధన వైపు మళ్లినప్పుడు దేవుడు కోప్పడెను (1రాజు 11:9). దేవుని శత్రువులు వారి హక్కులకు భిన్నంగా న్యాయవ్యవస్థ ముఖ్య సాధనంలో కూర్చున్నప్పుడు కోప్పడాలి. ఏ దేశాలైతే ఇశ్రాయేలును నాశనం చేయుటకు ప్రయత్నించాయో ఆ దేశాల మీద దేవుడు కోపగించుకున్నాడు (యెష 5:22-23). మరియు సౌలు మీద కూడా (1సమూ 11:6). పిల్లలు, దిక్కులేని వారు అన్యాయానికి గురౌతున్నప్పుడు మనం కోప్పడాలి. అణిచివేతతో చిన్న బిడ్డలు హానికి గురైనప్పుడు (3:25) నెహెమ్యా కోప్పడెను. యోబును విమర్శించిన ముగ్గురు స్నేహితుల మీద ఎలీహు కోప్పడెను (యోబు 32:2-4). దావీదును చంప చూసినందుకు తండ్రియైన సౌలు మీద యోనాతాను కోపపడెను (1సమూ 20:12-36).

పాపభూయిష్టమైన కోపం – కోపం మిగతా ఉద్వేగాలవలె పాప భూయిష్టం కావొచ్చును లేదా పాపరహితం కావొచ్చును. కోపం అనే ఒక బలమైన వ్యతిరేకత నిజంగా లేదా ఊహించిన వేదన కాదు, గాయం, తీరని కోరిక కావొచ్చును, సాధారణంగా, పగతీర్చుకోవాలనే ఉద్వేగంలో కోపం పుడుతుంది. ఇతరుల చర్యను గాని, మాటను గాని తీర్పు తీర్చే దృష్టితో చూసినప్పుడు కోపం వస్తుంది. పాపభూయిష్టమైన కోపం తనను గాయపరచిన, తనకు నచ్చిన విధంగా నడుచుకోని వ్యక్తులను గాయం చేయుటకు, నష్టం కల్గించుటకు పూనుకుంటుంది.

పాపభూయిష్టమైన కోపం, రెండవ ఉద్వేగము సరైన రీతిలో ఉద్వేగాన్ని పరిష్కరించకపోతే లోపలే ఉంటే ఈ రీతిగా బయటపడుతుంది. బాధ/గాయం, తాను అనుకున్నట్లు జరుగుట లేదనే ఉక్రోశం, అభద్రతా/ భయం వీటికి తోడౌతాయి.

1. గాయం, నొప్పి – సుత్తి దెబ్బ వేళ్లు మీద పడినప్పుడు నొప్పిపుడుతుంది. అంతే గాక కోపం వస్తుంది. నొప్పి కంటె కోపాన్ని తేలికగా మనం నియంత్రించు కోవచ్చును. ఎవరైన మనలను గాయపరిస్తే, మనకు కోపం వస్తుంది, దానిని అంగీకరించుటకు బదులు, దానిని గుర్తించి, అధిగమించకుండా మనం కోప్పడతాం, అంతేగాక తిరిగి గాయపరుస్తూ ఆ నొప్పిని ఇతరులకు అందిస్తాం. బిలామును గాడిద తన్నినప్పుడు, గాడిదను కొడతాడు (సంఖ్యా 22:21–39). దీనాను మానభంగం చేసిన వానిని షిమ్యోను, లేవీయులు హత్య చేశారు (ఆది 34:25).

2. నీవు అనుకున్నది జరుగనీయకపోయినా, మన దారికి అడ్డువచ్చినా, రావలసిన పదోన్నతి రాకపోయినా కోపం వస్తుంది. ఇది గర్వం వలన కలుగుతుంది. ఉదా:– కయీను హేబేలును చంపడం (ఆది 4:1–16). తప్పిపోయిన కుమారుని గురించి అన్న అలగడం (లూకా15:11–32), ద్రాక్షతోటను ఆక్రమించుకొనుటకు ఆహాబు నాబోతును చంపడం (1 రాజు 21:1–25). అహష్వేరోషు వష్తిని మహారాణి పదవి నుండి తొలగించడం (ఎస్తేరు 1:10–21). మోషే బండను రెండు సార్లు కొట్టడం (సంఖ్యా 20:10–13).

3. భయము/అభద్రత – నీ తప్పును ఎవరైనా నిరూపించినప్పుడు, నీవు ఉద్యోగం పోగొట్టుకున్నప్పుడు లేదా ఏదైనా నిన్ను భయపెడుతున్నప్పుడు, దాని వెనుకాల వున్న భయాన్ని, అభద్రతను అధిగమించుటకు బదులు కోప్పడడం చాలా తేలిక. ఉదా:– సౌలు దావీదును చంపాలని చూడడం (1సమూ 18:17–27), పౌలు సైఫనును చంపడానికి సమ్మతించడం (అ.కా 7:54–8,2), గెత్సెమనే తోటలో పేతురు సైనికుని చెవిని కోయడం (యోహాను 18:10–11), హేరోదు బెత్లెహేములోని

పసిపిల్లలను చంపడం (మత్త 2:16–18). యూదులు యేసును చంపుటకు ప్రయత్నించడం (యోహాను 5:16–16).

ఒక వేళ నీకు కోపంతో సమస్య ఉంటే, నీకు కోపం వచ్చిన ప్రతిసారి ఒక పేపరు మీద ఏం జరిగిందో వ్రాయుము. కారణాలు– గాయం/నొప్పి. 2. మార్గానికి అడ్డుపడడమా, 3. భయము, అభద్రతా అప్పుడు నీవు కారణాన్ని కనుగొని కోపాన్ని అధిగమించవచ్చును.

వివిధ రకాలైన కోపాలు క్రింద ఇవ్వబడినవి:, కోపాన్ని కోపంలా గుర్తిస్తే అధిగమించుటకు తేలికవుతుంది.

వ్యంగ్యం	– కోపాన్ని మాటలరూపంలో వ్యక్తం చేయడం.
అసూయ	– కోపంనుండే పుడుతుంది (సామె 6:34). ద్వేషం నుండి కలుగుతుంది. ఉదా :– మోషేను చంపాలనుకున్న ఫరో, తప్పిపోయిన కుమారుని అన్న, దావీదును చంపాలనుకున్న సౌలు
ఈర్ష్య	– అసూయ రకం – ఇది లోపల దాగి ఉంటుంది బయటికి రాదు ఉదా: యాకోబు ఆశీర్వాదాలను పొందాడని ఏశావు ఈర్ష్యపడెను.
పగ	– ఇతరులను గాయపరచేలా కోపం పనిచేయడం, పగను దేవునికే వదలి వేయాలి (హెబ్రీ 10:30). కయీను హేబేలు మీద పగపట్టాడు, యేసును తిరస్కరించిన యూదులపై శిష్యులు.
విమర్శ	– అసూయ, పగ వలన ఇతరులకు తీర్పు తీర్చడం.
క్రోధము	– కోపం మోతాదు మీరితే అది క్రోధము
అసహనం	– భిన్నంగా వారి వలన భయ కంపితులు కావడం ఇతరులపట్ల ప్రేమ లేక పోవడం, నెబుకద్నేజర్, ముగ్గురు యూదులపట్ల, దానియేలు పట్ల.
ఉక్రోశం	– ద్వేషము, అసూయ కలిస్తే ఉక్రోశం, నినెవె పట్ల యోనా భావనల్లాంటిది.
క్షమించలేక పోవుట	– కోపం నుండే పుడుతుంది.
పుకార్లు	– కోపం, ఈర్ష్యల కలయిక, హత్యతో సమానమని దేవుడు భావిస్తాడు.

దాడి – తన పంతం నెగ్గాలను కోవడం – గెలవాలనే పట్టుదల నుండి దాడి పుడుతుంది. అసా రాజు (2 దిన 16), దేవుని సందేశాన్ని తీసుకొని వచ్చిన ప్రవక్త మీద దాడి చేశారు.

దుర్బుద్ధి – గాయపరచాలను కోరిక

ద్వేషం – గన్‌మ్యాన్ మీదే పేలే గన్ ల్లాంటిది. నీవు ఎవరినైనా ద్వేషిస్తే, వారు నిన్ను నియంత్రిస్తారు. అహాబు నాబోతును ద్వేషించాడు, ద్రాక్షా తోటను అమ్మనందుకు చంపేశాడు.

ఉగ్రత – బయటికి ప్రదర్శింపబడే కోపం.

బీభత్సం – నియంత్రణ లేని కోపం.

హింస – నియంత్రణలేని కోపం, హింసకు పూనుకుంటుంది.

కోపాన్ని దిగమింగడం – బాధ్యతలను చేపట్టకపోవడం, సహాయ నిరాకరణ, అబద్దమాడడం, దొంగలించడం, ఆలస్యంగా రావడం, మరచిపోవడం.

మూలం – కోపం. వీటన్నింటికి మూలం కోపం, దానిని సరిగ్గా అధిగమించకపోతే లోపల ఇవన్నియు అచేతనంగా ఉండి పోయి ఏదో ఒక రకంగా బయట పడతాయి. కోపాన్ని ఒప్పు కొనుట ద్వారా విజయం వస్తుంది. కోపం ఎందుకు వస్తుందో మూలాన్ని కనుగొనుట ద్వారా అధిగమించవచ్చును.

కోపం గురించి చెప్పే లేఖన భాగాలు: ఎఫెసీ 4:26–32; యాకోబు 3:6; సామెతలు 14:17,29, 10:12, 12:16; 15:1,18; 19:11; 29:22; 22:24–25. కోపంకూడా పాపం, హత్యల్లాంటిదే అని బైబిలు చెబుతుంది. కారణం ఒకే ప్రేరణ మత్త 5:21–22; యోబు 5:2; 19:29; సామెతలు 19:19; 25:28; ప్రసంగి 7:9 కోప్పడకూడదని బైబిలు హెచ్చరిస్తూ ఉంది (యాకోబు 1:19–20; రోమా 12:19; ఎఫెసీ 4:31, కీర్తనలు 37:8).

17. విమర్శనాత్మక వైఖరీ

మూలం: గాయం, నొప్పి

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22–23) సమాధానం, సహనం, ఆశా నిగ్రహం.

విమర్శనాత్మక వైఖరీ, వివేచన మధ్య పలచటి పొరల్లాంటి భేదం ఉంది. అంతరంగంలో ఉద్వేగంలోనే తేడా ఉంది. పాపభూయిష్టమైన విమర్శనాత్మక వైఖరీని

కలిగి ఉన్నావా? లేదా వివేచిస్తున్నావా? తీర్పు తీర్చమని బైబిలు చెబుతుంది (మత్త 18:15–18; 7:16;1కొరింథీ 5:12,13, యోహాను 7:24; లూకా 12:57). అదే విధంగా తీర్పు తీర్చకూడదని కూడా చెబుతుంది (రోమా 14:3–13; 1కొరింథీ 4:5; మత్తయి 7:1; రోమా 2:1). తీర్పు తీర్చ వద్దని చెప్పిన యేసే తీర్పు తీర్చాడు. మత నాయకులకు (మత్త 5:20; 6:2,5,16; 15:1;23:1). ఎలాంటి తీర్పు సరైనది? దేవుని వలననైన తీర్పు ఏది? శారీర సంబంధమైన తీర్పు ఏది? జాగ్రత్త గల్గి ఉ ఒడడం ఏది? విమ్మర్శనాత్మక వైఖరీ ఏది?

ఒక వ్యక్తి చర్య వెలకట్టి అతని హృదయం యొక్క ఉద్వేగాలను మనకు తెలుసునని అనుకొని తీర్పు తీర్చడానికి, వివేచనకు గొప్ప తేడా ఉంది. కొన్ని సార్లు విమర్శనాత్మకంగా ఉండి తీర్పు తీర్చతాం మరియు మన అభిప్రాయాన్ని ఆపుకోకుండా అనేస్తాం (ఏలీ హన్నాకు తీర్పు తీర్చినట్లుగా (1 సము 1:13; దావీదు నాతానుకు తీర్పుతీర్చినట్లు 2 సమూ 12:1 7).

ఇతరులలో తప్పులను కనిపెట్టి తీర్పుతీర్చాలనే అలవాటు మనలోవున్న అభద్రత భావంలో నుండి మరియు ఆత్మన్యూనతా భావంనుండి పుడుతుంది. వెలకట్టడం, వివేచించడం చాలా ప్రాముఖ్యమైన పని. ఒక అభిప్రాయానికి రావడం గొప్ప మేధా పరమైన వరం, దానిని సరిగ్గా వినియోగించడం ప్రాముఖ్యమైన విధి. నీతిని, పాపాన్ని, సత్యాన్ని, అబద్ధాన్ని వేరు చేయుటకు మన మేథస్సును వాడాలని బైబిలు బోధిస్తుంది.

ఎవరికైన దిద్దుబాటు అవసరం అని నీ కనిపిస్తే సమయాన్ని చూసుకొని ఆ పని చేయాలి. దేవుడు చేయమంటే చేయడం శ్రేయస్కరం. అయితే ప్రేమతో చేయాలి. నీకు సంతోషం అనిపిస్తే చేయవద్దు. నీ జీవితంలోని అపజయాలను కూడా చూపిస్తూనే ఇతర వ్యక్తిని సరిదిద్దాలి (మత్త 7:3; యోహాను 8:7). నీవు దేవునికి సమీపంగా జీవించేలా సహాయపడినప్పుడు సరిచేయ పూనుకోవాలి. ఇతరులు తప్పు చేసిన క్షమాపణ ఇంకా ప్రాముఖ్యమైనది (ద్వితి 32:35; రోమా 12:19; యోహా 13:12–15; ఎఫెసీ 4:32;5:1–2; కొలొ 3:13). గుర్తుంచుకొనుము ఒక వ్యక్తి పరువుకు నష్టం కల్గించడం తేలికే, కట్టడం కష్టం. ఇతరులను తిరిగి విమర్శించాల్సిన అవసరం లేదు. అన్ని విషయాలలో మనం క్రీస్తు వలె ఉండాలి. ఆయన ఏ విధంగా చేస్తాడో, మాట్లాడుతాడో, స్పందిస్తాడో ఆ విధంగా మనం చేయాలి. ఆయనే మన పరిపూర్ణ మాదిరి, ఆయన సహాయంతో ఆయనను అనుసరించాలి.

తీర్పు తీర్చ వద్దని చెప్పే లేఖన భాగాలు: మత్త 7:1–5; లూకా 6:36–37; రోమా 16:17–18;1 కొరింథీ 11:30,31;ఫిలీ 2:3; 2 తిమోతి 3:5; 2 తిమో 2:16–17;4:14 లో బైబిలు మాదిరి ఇవ్వబడింది.

వివేచన ప్రాధాన్యతను చెప్పే లేఖన భాగాలు: మత్త 6:2; 7:1-12; 16-17;18:15-18;1 కొరింథీ 5:1-13; యోహాను 7:24; లూకా 12:57; 2 యోహాను 7-11.

18. క్షమించ లేక పోవుట

మూలం: గాయం, నొప్పి

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : సమాధానం, సహనం, ఆత్మ నిగ్రహం, ప్రేమ

నీవు ప్రేమించే నీ కుటుంబీకులు నిన్ను గాయపరచి నీ కుటుంబాన్ని నాశనం చేసి, 20 ఏండ్ల నుండి నీవు ప్రేమించిన వారికి దూరం చేస్తే, ఆ 20 ఏండ్ల నుండి నీవు దేవుని సేవించుటకు ప్రయత్నిస్తే పరిస్థితులు మరింత దారుణంగా మారుతాయి. నీవు చేయని తప్పుకు శిక్షను భరిస్తున్నావు. నీవు బంధీవైపోయావు. నీవు సహాయం చేసిన వారు నీకు తిరిగి సహాయం చేయకుండా మరచిపోయారు. ఒకనాడు ఆకస్మాత్తుగా నిన్ను కష్టాలపాలు చేసిన వారే నీకు ఎదురైతే, నీకెలా అనిపిస్తుంది? వారితో నీవు ఎలా వ్యవహరిస్తావు? పాత నిబంధనలో యోసేపు జీవితంలో ఎదురైన పరిస్థితి ఇది దేవుని కృపతో వారిని క్షమించగల్గినాడు (ఆది 45:4,8). దేవుడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకొని ఉన్నాడని, ప్రతి దానికి ఒక ప్రణాళికను,ఉద్దేశాన్ని కలిగి ఉన్నాడని గ్రహించాడు. సమస్తం సమకూడి మేలుకరంగా జరుగును (రోమా 8:28).

క్షమించడం కష్టం. ఎందుకంటె, ఎవరైనా నిన్ను గాయపరిస్తే, సహజంగానే తిరిగి గాయపరచాలనుకుంటాం. గర్వం వారికి శిక్షపడాలని కోరుతుంది. క్షమించకుండా ఉండే వారు చేసిన దానికి తగిన శిక్షణ భరిస్తారనుకుంటాం. వాస్తవానికి వారికి మనం గాయం చేయం గాని మనకు మనమే గాయపరచుకుంటాం. క్షమించ లేకపోవడం వలన సాతాను యొక్క దయ్యాలకు మన హృదయాల్లోకి ప్రవేశం కల్గించిన వారమౌతాము (ఎఫెసీ 4:26-27; 2 కొరింథీ 2:10-11; మత్త 18:34). సాతానుడు తన అబద్ధాలను మన చెవిలో వినిపిస్తాడు “వారు క్షమార్హులు కారు” అని (ఎవ్వరూ క్షమార్హులం కాదనుకోండి!) “క్షమించాను పో అని చెప్పడం సబబుకాదు”, “క్షమిస్తూపోతే వారు మళ్లీ అదే పొరపాటు చేస్తూ పోతారు”. “క్షమించ లేనంతగా వారు నన్ను గాయపరచారు” ఇవన్నియు సాతాను యొక్క అబద్దాలే! ఎవరు ఎంతగా గాయపరచినా మనం క్షమించాల్సిందేనని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (మత్త 18:15-35;ఎఫె 4:32; కొల్సొ 3:13).

క్షమించడం అంటే ఏమిటి? జరిగిన విషయాన్ని మరచి పోవడంకాదు లేదా

జరిగిపోయిందేదో జరిగిపోయిందని అనుకోవడం కాదు క్షమించడం అంటే ఖరీదును భరించడం, ఇతరులను గాయపరచాలనే హక్కును వదులు కోవడం. గాయంచేసిన వారికి గాయం చేయకుండా భరించడం. మన పాపాల కోసం చెల్లిస్తూ యేసు చేసింది సిలువ మీద అదేగదా? ఆయనే భరించాడు, ఇంకొకరి మీదికి త్రోయలేదు. మనం ఒకరిని క్షమించనప్పుడు మనం ఏమి చెబుతామంటే, దేవుని సహాయంతో గాయాన్ని భరిస్తాము, తిరిగి గాయ పరచిన వారిని గాయపరచం, పగతీర్చుకోము, క్షమించకుండా ఉండమని చెబుతాం, క్రీస్తులాగ ఉండడం అంటే ఇదే. ఇది మన చిత్తంలో జరిగిన నిర్ణయం, ఎలాంటి అనుభూతి కలిగి ఉన్నామనుటకు తావులేదు. స్వేచ్ఛ చిత్తాన్ని వాడి ఖరీదును భరించుటకు ముందుకొచ్చావు. పర్యవసానాలను భరించుటకు ఇష్టపడ్డావు. దేవుడే పగతీర్చుకునేలా అవసరమైతే, అనుమతించాలి (రోమా 12:19) దేవుడు మనలను క్షమించినప్పుడు ఆయన ఇలానే చేస్తాడు.

దేవుడు నిన్ను ఎలాగు క్షమించాడు జ్ఞాపకం చేసికొనుము. సిలువ మీద నీ కోసం ఏమి చేశాడో గుర్తుంచుకొనుము. దేవుడు నీ ప్రార్థనలకు బదులిచ్చిన సంఘటనలను జ్ఞాపకం చేసుకోనుము. దేవుని ఘనమైన ప్రేమను బట్టి ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుము. క్షమించుటకు సహాయం చేయుమని ప్రార్థించుము. నీలో క్షమార్హము కాని దానిని దేవుడు క్షమించాడు గనుక నీవు కూడా ఇతరులలో క్షమార్హం కాని దానిని క్షమించాలి. క్రైస్తవునిగా ఉండుట అంటే అదే .

ఒక గాయపడిన సంఘటనను గురించి ప్రార్థించుము, క్షమించుటకు ప్రయత్నించుము. నిన్ను దేవుడు ఎంత వేగంగా క్షమించాలని కోరుతావో నీవు కూడా ఇతరులను అంత వేగంగా క్షమించుము. ఇతరులను నీవు క్షమించకపోతే నీ ప్రార్థనలకు జవాబు దొరకదు, నీ జీవితంలో కీడు ప్రవేశిస్తుంది అని దేవుడు హెచ్చరిస్తున్నాడు (1పేతురు3:7). క్షమించాలని అనిపించేదాక ఆగకుము, అదెన్నడు జరగదు. దానికి బదులుగా నీవే ముందుగా క్షమించుటకు పూనుకొనుము అప్పుడు దేవుడు క్రమంగా సమాధానాన్ని నీకు పంపిస్తాడు.

విచారాన్ని వ్యక్తం చేయక పోయినా క్షమించుము నీవు క్షమించుటకు చేసే ప్రయత్నాన్ని ఎదుటివాడు సానుకులంగా తీసుకొన్న, తీసుకోక పోయినా బేషరుతుగా క్షమించాలి. నీకు విరోధంగా వ్యవహరించినప్పటికీ క్షమించాలి, దాని వలన నీకే ప్రయోజనం కలుగును.

నీవు క్షమించావని ఆ వ్యక్తి ఎరుగకపోయినా, వారికి నీవు చెప్పాలి. గుర్తుంచుకొనుము, నీవు ఇతరులను క్షమించకపోతే, ఆయన నిన్ను క్షమించడు (మత్త

6:12-15). క్షమించడం ఐచ్చికం కాదు, ఆజ్ఞ. మన మంచి కోసమే క్షమించమని చెబుతున్నాడు (మత్తయి 18:21-25).

నీవు క్షమించని వ్యక్తులు ఇంకా ఎవరైనా ఉంటే జ్ఞాపకం చేయమని దేవుని ప్రార్థించుము (మత్త 18:35), తరువాత దేవుని సహాయంతో వారిని క్షమించుము.

క్షమాపణను గురించి చెప్పే లేఖన భాగాలు:మత్త 5:44-47; 6:12-15; 18:15-17; 21-27; 32-35; ఎఫెసీ 4:32; మార్కు 11:25-26; కొలో 3:13; సామెతలు 24:17-19; రోమా 2:23-24; 12:1-21; మత్త 5:44-47; ఎఫెసీ 4:32; లేవీ 9:17-18; లూకా 6:37; 11:4;17:3-4, యోహాను 20:23; యాకోబు 2:8; 10-34;1 యోహా 3:10; నిర్గమ 24:4.

19. పురుషుల సమస్యలు
మూలం: భయం, గర్వం, పాప స్వభావం.
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) అన్నియు.

ఈనాటి సమాజం విచ్ఛిన్నం కావడానికి కారణం కుటుంబం విచ్ఛిన్నం కావడమే అని సరిగ్గానే నిందించబడుతుంది. అలాగే కుటుంబం విచ్ఛిన్నం అగుటకు కుటుంబ యజమాని పాత్ర విచ్ఛిన్నం కావడమే. పురుషుడు కుటుంబం యొక్క పెద్దగా ఉండాల్సింది పోయి స్త్రీ కుటుంబానికి పెద్దగా ఉండి నడిపిస్తూ ఉండడం వలనే ఈ విచ్ఛిన్నతకు కారణం. అయితే దేవుడు వారి నుండి ఏమి కోరుతున్నాడో పురుషులు ఎరుగుట కష్టమైపోయింది. దేవుడు కోరుతున్నదేమో తెలియకపోతే క్రైస్తవ పురుషులు భర్తలుగా, తండ్రులుగా ఏ విధంగా దేవుని చిత్త ప్రకారం నడుచుకోగలరు?

నీకు అనుభవశాలి, భద్రత గల తండ్రి ఉంటే తప్ప, మగాడు అంటే ఏమిటో సరిగ్గా చెప్పగల్గే వాడు కావాలి, నీవు ఎదుగుచున్నప్పుడు నిన్ను ప్రశంసిస్తూ ఉంటే తప్ప నీవు మిగతా పురుషుల మాదిరే ఉంటావు. పాత్రను పోషిస్తావు గాని తగిన రీతిలో కాదు. పండ్రెండేండ్లు వచ్చే వరకు తాము పురుషులమని నటిస్తారు. మిగితా జీవితాన్ని ఆ భావనతోనే గడిపేస్తారు. అలాంటి వారే పురుషుడు అని మార్క్ టేవ్విన్ అన్నాడు. మనలో చాలా మందిమి పురుషులనుకుంటాము. గాని అసలు పురుషుడంటే అర్థమేమిటో నిజంగా మనకు తెలియదు మన తండ్రిని చూసి మనం నేర్చుకుంటాము. ఆయనలా ఉంటేనే పురుషులము అనుకుంటాం. దురదృష్టవశాత్తు, చాలా మంది తండ్రులు దేవుని ఉద్దేశించిన వారిగా ఉండుట లేదు. పురుషులమని అంగీకరించబడే స్థితిలో లేము. తండ్రితో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నామనే భావనలు 1% కంటే తక్కువ మంది కలిగి ఉన్నారని సర్వేలో తేలింది.

పురుషులు ఎలా ఉండాలో తండ్రి చూపించకపోతే నీవు ఎదుగుచున్నప్పుడు, ఇంకెవరు చూపిస్తారు? తమ మగతనాన్ని నిరూపించుకునేందుకు వారు పాపపు క్రియలను చేస్తుంటారు. కొందరు డబ్బు సంపాదించి తమ విలువను నిరూపించు కుంటారు. లేదా మరి కొందరు జీవితంలో దేవుడిచ్చిన పాత్రను పోషించలేక జీవితాంతం సంఘర్షణపడుతూ ఉంటారు.

ఈ నకిలీ ప్రత్యామ్నాయాలు ఏవియు పనిచేయవు అదృష్ట వశాత్తు మనకు పరలోకపు తండ్రి ఉన్నాడు, ఆయన పరిపూర్ణ తండ్రి, మనలను అంగీకరిస్తాడు మాదిరిని కనపరుస్తాడు. ఒక వ్యక్తి దేవునివైపు మళ్లినప్పుడే అనుదిన అవసరాలు తీర్చబడతాయి నింపబడతాయి.

నీ తండ్రిచే నీవు గాయపరచబడిన తిరస్కారానికి గురైనా భేషరతుగా అంగీకరించ బడకపోయినా, నీవు వాటిని ఒప్పుకోవాలి, దేవునికి, నీ పరలోక తండ్రికి తెలియజెప్పి నీ భూలోక తండ్రి క్షమించాలి ఎందుకంటే ఆయన కూడా వారి తండ్రి వారసుడే కాబట్టి. నీ జీవితంలో ఖాళీని యేసు నింపనిమ్ము. ఆయన ఆఖరు తండ్రి, తిరస్కరించబడిన వారిని స్వస్థపరచగలడు. ఆయనే ఏకైక పరిష్కారం వీటిని గురించి ప్రార్థించి, నీవు క్రైస్తవునిగా ఎదుగుచుండగా, మరింత క్రీస్తువలె మారుటకు ఆయన నీలో పరిపూర్ణమైన పనిని చేసేలా అనుమతించుము.

దేవుని వాక్యము ఏమి చెబుతుందో నేర్చుకొనుటకు అబ్షాలోము, దావీదు కుమారుని గురించి చదువుము (2 సమూ 3:3; 13:20-14:33). దావీదు తండ్రిగా ఏ విధంగా విఫలుడైయ్యాడు, అబ్షాలోము మీద అది ఎలాంటి ప్రభావాన్ని చూపింది, అతడు ఏ విధంగా ప్రవర్తించి ఉండాల్సింది, దావీదు ఎందుకు దోష భారంలో బాధపడ్డాడు? (2 సమూ 18:33) దావీదు ఈ ప్రేమను అబ్షాలోముకు ఎప్పుడైనా చూపించాడా?

యేసు తండ్రియైన యోసేపును గురించి చదవండి (మత్త 1:18:25) యోసేపు తండ్రిగా యేసుకు ఏ విధంగా కనపరచుకున్నాడు. యేసు 12 ఏండ్లు వయస్సువాడైనప్పటి వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నవాడిలా యోసేపు ఎలా మలిచారు (లూకా 2:49). నీ కుమారులకు నీవు ఆ విధంగా ఎలా చేయగలవు?

మరింత సమాచారం కోసం నేను వ్రాసిన వ్యాసాన్ని చూడుము. **"పురుషులకు మాత్రమే"** అలాగే **"వివాహ సమస్యలు"** అనే అంశాన్ని కూడా చదువుము.

20. వ్యసనాలు, సర్వే
మూలం: సెక్స్, జూదం, మద్యపానం, మాదక ద్రవ్యాలు, తిండిబోతు తనం.

ఆయన మాత్రమే తీర్చగల అవసరాలతో దేవుడు మనలను సృష్టించాడు.

ఎప్పుడైతే మనిషి దేవుని నుండి ప్రేమను, అంగీకారాన్ని పొందలేడో, దానికి ప్రత్యామ్నాయంగా సంతృప్తి పరిచే దానికోసం వెదకుతాడు. దేవుడు లేకుండా మానవుడు బాధ నుండి ఉపశమనం పొందలేడు. జీవితంలో అర్థాన్ని, ప్రాముఖ్యతను తెలుసుకోలేడు. దానికి భిన్నంగా, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల కోసం చూస్తుంటారు, వివిధ పదార్థాలను వెదకుతారు, వారి గాయాలను కప్పి పుచ్చుకునేందుకు, ఆదరణ పొందుటకు వివిధ రకాలైన చర్యలకు పూనుకుంటారు. ఇవే కొద్ది కాలానికి వ్యసనాలుగా మారిపోతాయి. మద్యం, మాదక ద్రవ్యాలు, ఆహారము, సెక్స్, భౌతిక సంపద, పని, జూదం, సామాజిక మాధ్యమం, వ్యాయామం, షాపింగ్ మున్నగునవి. వీటిలో చాల మట్టుకు చెడ్డవి కావు.

అయితే అవి అవసరాలను తీర్చు కొనుటకు వాడినప్పుడు, దేవునిచే తీర్చ బడాల్సిన వాటిని అవి విఫలమౌతాయి. మనిషి అవి పని చేసేలా ఎంతో శ్రమపడుతూ ఉంటాడు. ప్రత్యామ్నాయంగా వాటి మీదే ఆధారపడుతాడు.

వ్యక్తి జీవితంలో పడిన చిల్లులకు ప్రతి స్పందనలే దుర్వ్యసనాలు. చిన్న తనంలో సరైన ప్రేమ, భద్రత లోపించినప్పుడు ఈ వ్యసనాలు ఏర్పడుతాయి. చిన్న తనంలో భేషరతు ప్రేమను భద్రతను కోరుకుంటారు, ప్రేమించబడాలి, శ్రద్ధచూపాలి. ప్రత్యేకమైన వారమని, ప్రాముఖ్యమైన వారమని ఇతరులు చెప్పితే బాగుండుననే అవసరం మనందరిలో ఉంటుంది. పదే పదే పలికే వారుంటే బాగుంటుంది. ఇతరుల నుండి ఈ మాటలు, ప్రశంసలు వినకపోతే మనలో ఆత్మన్యూనతా భావం కలుగుతుంది. ప్రేమకు అర్హులంకాదేమో అనే సందేహం కలుగుతుంది. మేము ప్రేమించ బడడం లేదు, శ్రద్ధను పొందడం లేదంటే మాలోనే ఏదో లోపం ఉందనే భావన చిన్న పిల్లలలో కలుగుతుంది. వారిని తల్లి దండ్రులు, సంరక్షకులు వారిని ప్రేమించే రీతిలో ప్రేమించుట లేదని ఏదో లోపం ఉందని బాధపడుతూ ఉంటారు. మనం ఎదుగుతూ ఉంటే భావన తప్పని గ్రహిస్తాము. భేషరుతు ప్రేమను చూపించ లేక పోవుటకు పెద్ద వారికెన్నో సమస్యలుంటాయి. ఈ విషయాన్ని గ్రహించే సరికి ముసలివారమౌతాం, అయితే జరగ వలసిన నష్టం జరిగిపోయింది. సందేశం పంపించబడింది. దానిని నమ్మి ఆ విధంగా ప్రవర్తిస్తుంటారు.

ఒక వ్యక్తి మరో వ్యక్తితో నిజమైన అన్యోన్యతను కలిగి ఉండ లేకపోతే, ఏలాంటి బేషజాలకు పోకుండా తన్నుతాను అంకితం చేసుకుంటే, తిరస్కారం లేదా అపజయాల భావనను అధిగమించుటకు, వ్యసనాలను ప్రత్యామ్నాయంగా వాడతారు. బాధ నుండి తప్పించు కొనుటకు ప్రత్యామ్నాయ అదరణను పొందుటకు వాటిని వాడతారు.

వ్యసనాల లక్షణాలు– సాధారణ వత్తిడిలో చేసే వాటికి, వ్యసనాలకు కొన్ని సాధారణ లోపాలు ఉంటాయి. జూదమైనా, త్రాగుడైనా, మాదక ద్రవ్యాలవాడకమైనా, తిండిబోతుతనమైనా, సెక్స్ అయినా ఏదైనా.

1. వీటి వాడకం మూల సమస్యను కనుకొనకుండా చేస్తాయి– తప్పించుకుంటూపోతే తిరస్కారం ఇంకా ఎక్కువైపోతుంది. ఒంటరితనం, అభద్రత, ఆందోళన బాధను కప్పిపుచ్చుతుంది. తప్పించుకోనేలా చేస్తుంది, మూలాల్లోకి వెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని పొందేల చేయదు.

2. వత్తిడితో చేసే పని దినదినం అధికమవుతుంది. మోతాదును పెంచేలా చేస్తుంది. మనిషిని ఇంకా బలహీనపరుస్తుంది.

3. సంతృప్తి పొందుటకు వాడుతున్న మందుల మోతాదును పెంచాల్సి ఉంటుంది. మద్యం కిక్ వచ్చేందుకు ఎక్కువ మోతాదులో త్రాగాల్సి ఉంటుంది. దినదినం పరిమాణం పెరుగుతూ ఉంటుంది.

4. ఆ పదార్థం అందుబాటు లేనప్పుడు విత్‌డ్రా రోగ లక్షణాలు బయలుపడతాయి.

5. వారు ఇష్టపడని వ్యసనాలలో వారికి తెలియకుండానే మునిగితేలుతూ ఉంటారు. త్రాగుబోతు ప్రతిరోజు ఇక త్రాగను అని ఒట్టేసుకుంటారు.

6. అవమానం, దోష భావన తరువాత వారికి కలుగుతుంది. ఇతరులను నిందిస్తారు దేవుని నిందిస్తారు, తమను తాము నిందించుకుంటారు. తాత్కాలిక ఉపశమనం కోసం తహ తహలాడుతూ ఉంటారు. విష వలయంలో చిక్కుకొనిపోతారు.

సాధారణ పాప విధానాలు: తరచుగా కుటుంబంలో ఈ వ్యసనాలు కొనసాగుతాయి. పిల్లలు వారి తల్లిదండ్రుల పాప విధానాలను అనుసరిస్తారు. తల్లిదండ్రులు పిల్లల మీద గొప్ప ప్రభావాన్ని చూపిస్తారు. ఇది రెండు రకాలుగా జరుగుతుంది. ఒకటి, మాదిరి మరియు ప్రభావం ద్వారా తమ తల్లిదండ్రుల పాపాలను చూసి పిల్లలు నేర్చుకుంటారు. దయ్యాలకు ద్వారాలను తెరుస్తారు. రెండవది, తల్లిదండ్రులలో అపవిత్రాత్మలు ఏ విధంగా ప్రవేశించాయో అదే మాదిరి పిల్లలలో కూడా ప్రవేశిస్తాయి. ఒక వ్యక్తిలో అపవిత్రాత్మ ప్రవేశిస్తే, ఆ వ్యక్తి కలిగి వున్న సమస్తాన్ని పిల్లల్తో సహా తన స్వాధీనంలోకి తీసుకుంటారు. బైబిలు ఈ విధంగా చెబుతుంది "ఏలయనగా నీ దేవుడైన యెహోవాను నేను రోషము గల దేవుడను, నన్ను ద్వేషించు వారి విషయంలో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పిస్తాను" (నిర్గమ 20:5); ద్వితి 5:8–9;నిర్గమ 34:6–7). తల్లిదండ్రుల పాపాల ప్రభావం

వారి బిడ్డల మీద ఉంటుందని బైబిలు చెబుతుంది (యెహె 18:2) వాస్తవానికి, ప్రజలు అపవిత్రాత్మలచే పీడించబడడానికి ఇదే ముఖ్య కారణం.

మరి విశేషంగా, ప్రథమ సంతతి విషయంలో ఇది నిజం, ఎందుకనగా దేవుడు వారు తనకు చెందిన వారని అన్నట్లుగానే సాతాను కూడా వారిని తనకు చెందిన వారిగా ఆశిస్తాడు (నిర్గమ 34:20). నీ తోబుట్టు వారితో, తల్లిదండ్రులతో, మామలు, అత్తలతో తాత అవ్వలతో నీ కున్న సమస్యలు కూడా వున్నాయని గ్రహించినట్లయితే తరతరాలుగా అపవిత్రాత్మ ఆధీనంలో వారున్నారని తెలుసుకోవచ్చును. అవే దయ్యాలు కుటుంబంలోని ఇతరులను తమ స్వాధీనంలోకి తీసుకొని పీడిస్తాయి (కుటుంబంలోవున్న అందరిని కాదు). రక్త సంబంధులలో కూడా ఈ లక్షణాలు కనిపించ వచ్చును. తన తండ్రి తన తల్లిని కొడుతుంటే చూసిన కుమారుడు పెద్దవాడైయ్యాక తన స్వంత భార్యను కొడుతుంటాడు. త్రాగుబోతు తండ్రికి త్రాగుబోతు కుమారుడు పుడతాడు.

తరతరాలుగా ఆ లక్షణాలు కనిపిస్తూ వుంటే ఆ బంధకాన్ని గుర్తుపట్టవచ్చును. దుర్వ్యసనాలు, ద్వేషము, మూఢనమ్మకాలు, భయం, గర్వం, తిరస్కారం, లైంగిక పాపాలు, తిరుగుబాటు,చిల్లంగి, విచిత్రమైన మత విశ్వాసాలు నియంత్రించుకోవడం, కుట్రలు కుతంత్రాలు ఇలాంటివి ఆ వంశంలో కొనసాగుతాయి.

తరాల బంధకాన్ని వ్యక్తిగతంగా పశ్చాత్తాపపడడం, పాపాలను ఒప్పుకోవడం ద్వారా యేసు క్రీస్తునందున్న వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. శాపాన్ని దీవెనగా మార్చుమని దేవుని అడుగుము (ద్వితి 23:5). దుర్వ్యసనాలతో పోరాటాన్ని కొనసాగించాల్సి ఉంటుంది గాని, పరిస్థితిని మరింత దిగ జార్చుటకు దోహదపడే దురాత్మల ప్రభావాన్ని తగ్గించుకోవాలి, అప్పుడు విజయం త్వరలో చేకూరును. మరింత సమాచారం కోసం నేను వ్రాసిన **"ఆధ్యాత్మిక పోరాటం"** అనే గ్రంథాన్ని చదవండి

దేవుని ఆత్మచే తప్ప, మరే దానితో మనం నియంత్రించబడుటకు అనుమతి నివ్వకూడదు (1కొరింథీ 6:12).

దుర్వ్యసనాల మీద విజయాన్ని చేకూర్చే వచనాలు: యోహా 8:34-36; రోమా 8:12-15; సామెతలు 23:20-21; రోమా 6:1-2; 11-13,16;12:1;1కొరింథీ 6:19-20; 2 కొరింథీ 7:1;1యోహా 1:8-9.

ఇంకా చూడుము. లైంగిక వ్యసనం 21, 20- వ్యభిచారము, 24-మాదక ద్రవ్యాల దుర్వినియోగం.

21. లైంగిక దుర్వ్యసనాలు

మూలం: కామం, తిరస్కరించ బడుతామనే భయం.

అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

ఈ మధ్యకాలంలో అధికమగుచున్న వ్యసనం లైంగిక పాపం. నైతిక విలువలు తగ్గుతున్న వేళ, ఇంటర్‌నెట్ ప్రభావం అధిగమగుచుండగా, చాలా మంది నిజమైన అన్యోన్యతకు, ప్రేమకు ప్రత్యామ్నాయంగా సెక్స్ సుఖం వైపు మళ్లుచున్నారు. అదెలా పనిచేస్తుందో అర్థం చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైనది.

వ్యసన చక్రము - మొదట, **లైంగిక పరమైన ఆలోచనలతో మనసు నిండిపోతుంది.** ఆలోచనలు మనసును ప్రేరేపిస్తే, మనసు అడ్రినల్ గ్రంథిని ప్రేరేపించి అడ్రినలిన్ అనే హార్మోనును అధిక మొత్తంలో ఉత్పత్తి చేస్తుంది (యాకో 1:13-14). ఇది వ్యసనంగా మారుతుంది. వాస్తవాన్ని మరిచి పోయేలా చేస్తుంది. మన ఆలోచనలను బట్టి ప్రవర్తించడం మన సమస్యలకు పరిష్కారం అనుకుంటాము. మన ఆలోచనలను దేవునికి చెరపట్టక పోతే అవి పెరిగి, వాటిని బట్టి మనం పనిచేస్తుంటాం.

ఈ చక్రంలో ఆచారపరమైన దిశ ఆలోచన ప్రకారం నడుచుకోవడం మొదలు పెడితే ఈ దశకు చేరుకుంటారు . ప్రతి సారి ఇది ఒకే రకమైన విధానాన్ని అనుసరిస్తుంది. సమ్సోను విషయంలో గాజాకు పోవడం, ఫిలిప్పీలోని ఒక పట్టణం, అక్కడ వ్యభిచారిణిలు అధికంగా ఉంటారు. పురుషులైతే వీటి కోసం రాత్రిపూట ఇంటర్నెట్‌లో వెదకడం, లేదా కొన్ని రకాలైన మ్యాగజైనులు లేదా పుస్తకాలను చదవడం, ఇతరులను ఆకర్షించే విధంగా వస్త్ర ధారణ చేసి నడవడం, దురాశ గర్భమును ధరించి పాపాన్ని కంటది అంటె ఇదే (యాకోబు 1:5).

ఈ దశ తరువాత, **ప్రవర్తన దశ** ఆరంభమౌతుంది. పాపం చర్యగా గాని, ఆలోచన రూపంలో గాని చేస్తారు. ఆ తరువాత దోషం, అవమానం కల్గుతుంది. యాకోబు చెప్పినట్లు పాపము మరణాన్ని కంటది (యాకోబు 1:15-16). జీవితానికి బదులు మనం మరణాన్ని పొందుకుంటాం. ఆనందానికి బదులు విచారాన్ని ఎదుర్కొంటాం. తాత్కాలిక సుఖం దీర్ఘ కాల బాధను మిగుల్చుతుంది. శూన్యత మనలను నింపేస్తుంది. ఈ తరువాత మనం నేలకు విసరగొట్టబడతాం. మరో సారి ఇలాంటి తప్పు చేయను అని వాగ్దానం చేస్తాం అయితే కొంత కాలానికి చక్రం పునరావృతమౌతుంది.

ఈ దుర్వ్యసనపు చక్రం ఆదిలోనే అంతం కావాలి. మొదటి ఆలోచనను ఎలాగు నియంత్రంచుకుంటామో దానితో ఆరంభించాలి (మత్త 5:28).

దుర్వ్యసనానికి కారణాలు: వత్తిడి దీనికి కారణం చిన్న తనంలోనే

ఆరంభమౌతుంది. విశేషంగా కుటుంబాలు విచ్ఛిన్నమైనప్పుడు, ఇతరులతో అన్యోన్య సంబంధాన్ని కలిసి ఉండలేని వ్యక్తులు ఈ చక్రంలో చిక్కుకుంటారు. తిరస్కారం లేదా విఫలత భావలను అధిగమించుటకుఈ వ్యసనంలో చిక్కుకుంటారు. వాటి వలన ఆ లోటును పూర్తి చేసుకొనుటకు ఇతర వ్యసనాలకు గురౌతున్నారు. బాధను తప్పించుకొనుటకు సెక్స్‌ను వాడుకుంటారు. ఊహజనిత ప్రపంచంలో విహరిస్తూ ఉంటారు. వాస్తవాలను తప్పించుకొనుటకు సమాజం ఈ విధంగా నడుచుకుంటుంది ఎందుకంటే ప్రతి ఒక్కరు ప్రేమ స్థానంలో కామాన్ని పెట్టి చూస్తారు. అన్యోన్యతకు అర్థం తెలియకుండా జీవిస్తున్నారు. ఈ విధంగా మనలో సాతాను పని చేస్తున్నాడు కూడా. మన బలహీతలను పసిగట్టి అపవిత్రాత్మలు మనలో చురుకుగా పనిచేస్తూంటారు. ఆ వ్యక్తి మనసులో ఆలోచనలను పెట్టి ప్రేరేపిస్తూ ఉంటారు. తరుచుగా ఈ ప్రక్రియ తరతరాలుగా కొన సాగుతుంటుంది. (మరింత సమాచారం కోసం- **ఆధ్యాత్మిక పోరాటం** అనే పుస్తకాన్ని చదవండి. వంశపారంపర్య పాపం)

లైంగిక వ్యసనానికి పరిష్కారం: పరిష్కారం యేసు, కేవలం యేసు మాత్రమే.

1. గుర్తుంచుకొనుము– సెక్స్ పాపం కాదు, దిగంబరత్వంలో తప్పులేదు (ఆది 2:22–25) అదే విధంగా వివాహ వ్యవస్థలో సెక్స్ ప్రాముఖ్యమైనది (హెబ్రీ 13:4; పరమగీతం 7:1–11) వివాహేతర లైంగిక వ్యవహారాలు స్త్రీకైనా, పురుషునికైనా తప్పే (నిర్గమ 20:14; ద్వితి 5:10; లేవీ 20:10). అయితే, సెక్స్ పాప భూయిష్టమైనదని, తప్పనికాదు అర్థం. డబ్బువలె సెక్స్ కూడా వాడే విధానం అది తప్పా, ఒప్పా నిర్ణయిస్తుంది.

2. అదే విధంగా, **సెక్స్ మనస్సులో ఆరంభమౌతుంది.** మానసిక కామం వ్యభిచారానికి దారి తీస్తుంది (యాకోబు 1:13–16) వాస్తవానికి మోహపు చూపు వ్యభిచారం (మత్త 5:27–28). శోధించే ఆలోచన లేదా అనుకోకుండా చూడడం పాపం కాదు, గాని చూశాక ఏమి చేయబోతున్నావు ? అన్నది ముఖ్యం. పాపం మనసులో ఆరంభమౌతుంది అదే మాదిరి విజయం కూడా మనసులోనే ఆరంభం అవుతుంది. పాపం ఎక్కడ ఆరంభమౌతుందో దానిని ఆపే ప్రక్రియ కూడా అక్కడే ఆరంభం కావాలి. మొదటి ఆలోచనలలో ఆ వ్యక్తి ఏమి చేస్తాడో, పాపం ఏ విధంగా విస్తరిస్తోందో దాని మీద ఆధారపడి ఉంటుంది. అక్కడే పాప బంధకాలు తెగిపోతాయి. నీవు విజయానికి తొలిమెట్టు వేయాలంటే ఆరంభ స్థానంలో ఆగిపోవాలి, జారుడు బండ మీద నుండి జారడమే గాని నియంత్రంచుకోలేవు. విజయపు నిచ్చెనకు తొలిమెట్టు ఆలోచన జీవితమే. అక్కడే మనం ఆగిపోవాలి.

3. యేసు సహాయంతో ఆలోచనలో శుద్ధత చర్యలో శుద్ధత కోసం నిశ్చయించుకోవాలి. ఏవి మాన్యమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటినే ఆలోచించాలి (ఫిలి (4:8). పాప భూయిష్టమైన ఆలోచనల నుండి దూరంగా పారిపోండి (1 కొరింథీ 10:13). అలా చేయకపోతే పాపపు క్రియలు చేస్తావు (ఆది 39:12–13). ప్రార్థనలో యేసువైపు పరుగెత్తుతూ పాపాన్ని, సాతానును ఎదిరించాలి (యాకోబు 4:7). బైబిలును వాడుము, వచనాలను కంఠస్థం చేయుము, క్రైస్తవ భక్తి గీతాలను పాడుకొనుము, నీ కొరకు ప్రార్థించుటకు స్నేహితునికి ఫోన్ చేసి మాట్లాడుము. పాపపు ఆలోచనలు నీ మనస్సులో మొదలుకాగానే వాటినుండి తప్పించుకొనుటకు శాయశక్తుల ప్రయత్నించుము.

4. మూలాల్లోకి వెళ్లుము. చిన్నతనంలో ఏ అనుభవం అన్యోన్యంగా ఉండకుండా చేసిందో, నీవు గుర్తుంచుకోవలసింది, గ్రహించాల్సింది ఏమిటో దేవుని అడిగి తెలుసుకొనుము. ఏ రకమైన తిరస్కారమైన గాయపరుస్తుంది. బాల్యంలో నీవు ఎదుర్కొనిన సమస్యలే కాదు, గతంలో నిన్ను గాయపరచిన వారిని క్షమించుము, నీ కోపాన్ని ద్వేషాన్ని దేవుని యెదుట ఒప్పుకొని, వాటిని తొలిగించమని ప్రార్థించు. నీవు స్వస్థపరచుమని దేవుని ప్రార్థించుము, నిన్ను క్షమించుమని, పునరుద్ధరించుమని వేడుకొనుము. నీ జీవితభాగస్వామితోను. దేవునితోను నిజమైన అన్యోన్యతను అభివృద్ధి చేసుకొనుటకు నేర్చుకొనుము. నీ వెవరివో ఇతరులు తెలుసుకొనేలా అనుమతినిమ్ము, ఇతరులను గురించి కూడా సరిగ్గా అర్థం చేసుకునేలా ప్రయత్నించుము. నిజమైన అన్యోన్యత స్థానంలో నీలో వున్న ఆతృత ఏ విధంగా ప్రత్యామ్నాయంగా మారిందో తెలుసుకొనుటకు జ్ఞానమునిమ్మని దేవుని అడుగుము. ప్రేమ, కామం మధ్యలో వున్న తేడాను గుర్తించుము. నీ మనస్సును లేఖనాలను కంఠస్థం చేయుట ద్వారా నూతన పరచుకొనుము. కీర్త 25:3–4; 101:23;103:8–14;119:9–11; మత్త 4:4; 18:3–11; యోహా12:19; ఎఫెసీ 6:10–16; హెబ్రీ 2:12;1 యోహా 3:8; 4:4 మరియు ఇతరులు.

5. నీవు విఫలమై పాపంలో పడిపోతే **పాపాన్ని ఒప్పుకొని, దేవుని క్షమాపణను అంగీకరించుము** ఒప్పుకొనుము (1యోహా1:9) ఎప్పుడైతే తప్పుడు ఆలోచనలు, తప్పుడు విషయాలు మనస్సులోకి వస్తాయో వెంటనే ఒప్పుకొనుము. నీ భాగస్వామి తరువాతే నీ సుఖాలను పెట్టుము లేదా నీ భాగస్వామికి దూరంగా ఉంచుము దానిని పాపంగా భావించుము. ఇతరులను నిందించకుము, సంజాయిషీ ఇవ్వకుము, సమర్ధించుకొనకుము, నిన్ను నీవే శిక్షించుకోకు. ఆ తరువాత దేవుని క్షమాపణను అంగీకరిస్తూ నిన్ను నీవు అంగీకరించుము (కీర్తనలు 103:8–14).

6. ఒక భక్తి గల వ్యక్తిని జవాబు దారిగా పెట్టుకోవడం ఎంతో సహకారంగా ఉంటుంది. 12 దశల కార్యక్రమం యొక్క విజయం రెండు విషయాల మీద ఆధారపడి ఉంటుంది. తమంత తాము పరిష్కారించుకోలేకనే వారు వచ్చారని గుర్తించాలి. వారు వ్యసనాన్ని జయించాలంటే ఇతరులకు జవాబుదారిగా ఉండాలి. దీనిని అనేక క్రైస్తవ గ్రూపులు విజయవంతంగా వాడాయి. లైంగిక పరమైన వ్యసనం విషయంలో నీకు బాగా పరిచయమున్న ఒక పరిపక్వత చెందిన క్రైస్తవుని కనుగొని, అతనితో నీ అనుభవాలను పంచుకొనుము. అతనితో కలిసి ప్రార్థించుము. నీ జీవిత భాగస్వామి ఈ పని చేయలేడు, వారినిబాధ పెట్టడం నీకు ఇష్టం లేదు గనుక ఆ విధంగా చేయలేవు. నీతో మాట్లాడ గల ఒక వ్యక్తిని కనుగొనుము, నిన్ను నిన్నుగా ప్రేమించు వ్యక్తిని అంగీకరించే వ్యక్తిని. వృత్తిరీత్య కౌన్సిలర్‌గా వున్న వారి సహాయం ఎంతో ముఖ్యం.

నిబంధన కన్నులు అనే కంప్యూటర్ అకౌంటింగ్ ప్రోగ్రామును కూడా వాడవచ్చును. నీలి చిత్రాల సైట్‌ను నీవు ఎన్ని మారులు క్లిక్ చేశావో చూపెడుతుంది. కంప్యూటర్ ఆ విషయన్ని అకౌంటర్బిబిలిటి పార్టర్స్‌కు తెలియ జేస్తుంది.

లైంగిక వ్యసనం మీద విజయంకోసం 12 మెట్లు (ఆల్కహాలిక్స్ 12మెట్ల ఆధారంగా)

1. నీవు శక్తి హీనుడవని నీ దుస్థితి నుండి బయటపడుటకు నీ చేతకాదని, జీవితం చేజారిపోయిందని ఒప్పుకొనుము (రోమా 7:17-18; కీర్తనలు 116:19; యిర్మీయా 9:23-24; 2 కొరింథీ 12:9).

2.యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా నిన్ను పునరుద్దరించగలడని నమ్మాలి. ఫిలి 2:13; సామె28:26; రోమా 5:8; కీర్తనలు 30: 2-3; మత్త 8:1-3; మార్కు 9:24)

3. నీ చిత్తాన్ని, నీ జీవితాన్ని యేసు క్రీస్తుకు అప్పగించుకొనుటకు తీర్మానం చేసుకోవాలి (రోమా 12:1;సామె3:5-6;గలతీ 2:19-20;కీర్తనలు 40;మత్త 11:28-30).

4. నీ గురించి లోతైన ఆత్మ పరీక్ష చేసుకోవాలి (విలాస 3:40-41; కీర్తనలు 139:23; మత్త 7:1-5).

5. యేసు క్రీస్తుతోను, నీతోను, ఇతరులతోను చేసిన తప్పులను ఒప్పుకోవాలి (యాకోబు 5:16;1 యెహా 1:9; కీర్తనలు 32:1-5;గలతీ -:2-3.

6. నీ శీలంలో వున్న లోపాలను యేసు క్రీస్తు సరిచేయుటకు నీవు పూర్తిగా సిద్ధంగా ఉండుము (యాకోబు 4:7-10;యిర్మీయా 10:23;హెబ్రీ 12:1-2; హోషేయా 10:12; మీకా 7:18-20.

7. నీ లోపాలను, పాపాలను తొలగించమని యేసుక్రీస్తును దీనంగా వేడుకొనుము (1యోహా 1:9; యెష1:18-19; యెష 66:2; కీర్తనలు 32:1-2).

8. నీవు గాయపరచిన వారి పట్టికను ఏర్పాటు చేసుకొని వారితో సమాధానపడుము (లూకా 6:31;మత్త 5:23-24; 6:14-15).

9. సరి చేసుకొనుట ద్వారా మరింత నష్టం నీకు గాని ఇతరులకు గాని జరుగకుండా నేరుగా సమాధానపడుము (మత్తయి 5:23-24; మార్కు 11:24; హెబ్రీ 12:1; 2 కొరింథీ 5:19; కొలొ. 1:20-21).

10. నిరంతరం నిన్ను నీవు పరీక్షించుకొనుము తప్పు చేసిన వెంటనే ఒప్పు కొనుము. (1కొరింథీ 10:12; కీర్తనలు 19:12; కీర్తనలు 26:2-3; గలతీ 6:4-5; 1 తిమో 1:19).

11. ఆయన చిత్తం గురించిన జ్ఞానం కోసం, ఆ చిత్తాన్ని నెరవేర్చుటకు కావలసిన బలం నిమిత్తం ప్రార్థిస్తూ, ధ్యానిస్తూ నిరంతరం యేసు క్రీస్తుతో సహవాసం కలిగి ఉండుము (కొలొ 3:16; సామె 2:3-5; కీర్తనలు 1:2; యాకోబు 5:13; రోమా 8:26).

12. ఈ అడుగులను బట్టి ఆధ్యాత్మిక మేలు కొల్పును కలిగి ఉండి, ఈ సందేశాన్ని ఇతరులకు చేర వేయుటకు ప్రయత్నిస్తూ నీ జీవిత కాలమంతా సూత్రాలను పాటించుము (గలతీ 6:1;1 పేతురు 3:15; యెష 61:1; కీర్తనలు 96:1-4; గలతీ 6:1; 2 కొరింథీ 1:3-4).

కామ అబద్దాలకు విరుద్ధంగా వాడాల్సిన లేఖన భాగాలు:

- "కామాన్ని జయించ వచ్చును" - యోబు 31:11-12.
- "చిన్న చిన్న పాపాలు ఫర్వాలేదు" - రోమా 8:6; గలతీ 6:7,8; రోమా 13.
- "లైంగిక పాపం అంత చెడ్డదికాదు" - మత్త 5:29-30; 2 తిమో 2:22.
- "దేవుడేమనుకోడులే, చిన్న పాపం చేస్తే" - కొలొ 3:5-6; ఎఫెసీ 5:3.
- "ఇది నా శరీరము, నా ఇష్టం వచ్చినట్లు చేయగలను" - 1కొరింథీ 6:18.

♦ "నా కామ వాంఛను నేను నియంత్రించుకోలేను" - 1 థెస్స 4:3-6.

♦ "కొన్ని నీలి చిత్రలను చూస్తే ఫర్వాలేదు" - సామె 6:25-27; కీర్తన 101:3.

♦ "మోహములో పడిపోతే పర్యవసానాలేవి ఉండవు" - రోమా 14:12; హెబ్రీ 12:6; యాకోబు 1:15.

♦ "వ్యభిచారం చేసి కూడా ప్రజలు తప్పించుకుంటారు అన్ని వేళలా" -సామె 5:3-5; 5:8-11

♦ "దేవుడు మంచి దానిని నాకు దూరం చేస్తున్నాడు - కీర్తనలు 84:10-12.

♦ "కామం వలన కలిగే సుఖం దేవుడిచ్చే సుఖం కంటె శ్రేష్ఠము- కీర్తనలు 16:11.

♦ "కామాన్ని తృప్తి పరచుకుంటే సంతృప్తిని, ఆనందం పొందుతాము - విలాప 3:24-26; సామె 19:23.

లైంగిక పాపం పై విజయం కోసం కంఠస్థం చేయవలసిన వచనాలు:

లెక్క అప్పగించాలి - హెబ్రీ 10:24-25, యాకోబు 5:16

లైంగిక అపవిత్రత పట్ల వైఖరి - రోమా13:13-14, కొలొ 3 :5-7; 1పేతురు2:11

పాపం యొక్క పర్యవసానాలు - సామె 5:7-14; 1 కొరింథీ 6:9-11;హెబ్రీ 13:4

లైంగిక పాపం నుండి పారిపోవాలి - ఆది 39:12; 2 తిమో 2:22

లైంగిక పాపం క్షమాపణ - కీర్త 32,51, 1 యోహాను 1:9

లైంగిక పాపాన్ని ఎదిరించాలి, సాతానును -మత్తయి 4:10; యాకోబు 4:7-8

పాపం నుండి పునరుద్ధరణ - కీర్తన 51:10; లూకా 22:31-32

శోధన - లూకా 4:13;1 కొరింథీ 10:13;యాకోబు 1:13-15.

ఆలోచనలను శుద్ధంగా ఉంచుకోవాలి - రోమా 8:5-7; 2 కొరింథీ 10:3-5; ఫిలి 4:8; కొల్సొ 3:1:2.

22. లైంగిక స్వీయ ప్రేరణ - హస్త ప్రయోగం
మూలం: సుఖం కోసం కోరిక,బాధ నుండి తప్పించుకొనుట
కావలసి ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

మన శరీరాలు మన జీవితంలో భాగస్వాములకు లైంగిక సుఖాన్ని అందించుటకు

సృష్టింపబడినవి (1కొరింథీ 7:2-5). మనకు మనమే లైంగిక సుఖాన్ని పొందుటకు సృష్టింపబడలేదు. లైంగిక స్వీయ ప్రేరణ తప్పు, పాపము (మత్త 5:28) అలా చేయుట ద్వారా లైంగిక సుఖమే పరమావధిగా భావించడం. అది జీవిత భాగ స్వామికి ప్రేమ చూపే మాధ్యమం. మన దేహాలు మన సుఖం కోసం వాడుకునేందుకు కాదు. మన జీవిత భాగస్వామి కోసం (1కొరింథీ 7:4) అంతేకాదు విశ్వాసం వలన కానిదేదో అది పాపం. యేసు ఇలా చేయదు, ఆమోదించడం అసాధ్యం. మనం సహించజాలినంత వరకే శోధింపబడతాము ఇది దేవుని వాగ్దానం (1కొరింథీ 10:13)

20- వ్యసనాలు; 21- లైంగిక వ్యసనాలు; 23- వ్యభిచారము, జారత్వమును చూడుము.

23. వ్యభిచారము, జారత్వము
మూలం: అభద్రత గల పురుషుడు, కామ భయం.
అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

వ్యభిచారి లేదా జారుడు - వివాహేతర లైంగిక సంపర్కం పాపం అని దేవుని వాక్యం సెలవిస్తుంది. వివాహమైన స్త్రీ గాని, పురుషుడు గాని వివాహేతర సంబంధం కలిగి ఉంటే అది వ్యభిచారం (హెబ్రీ 13:4; సామె 6:32). వివాహం కాకుండా లైంగిక సంబంధం కలిగి ఉంటే దానిని జారత్వం అంటారు (1కొరింథీ 6:18, ఎఫెసీ 5:1-4). నైతికత మీద దేవుడే ఆఖరు అధికారి అని ఎవరైతే చూడరో బైబిలే అలాంటి చర్యలు పాపం అని భావించారు. గాని దేవుని బిడ్డలకు అవి సంపూర్ణంగా నిషేధం. లైంగికత భార్య భర్తలకు దేవుడిచ్చిన వరం (ఆది 2:24; మత్త 19:5; మార్కు 10:8; ఎఫెసీ 5:31). దేవుడు వివాహంలో వున్న ప్రేమను చూసి సంతోషించాడు (పరమ 5:1), వివాహంలో లైంగికత సంపూర్ణ ఆమోదమే అని దేవుడు సెలవిస్తున్నాడు (హెబ్రీ 13:4). వివాహం సంఘానికి, క్రీస్తుకు సాదృశ్యంగా ఉంది (ఎఫెసీ 5:21-33). లైంగికత ఎంతో శక్తి గల్గి ఆకర్షణీయంగా ఉంటుంది గాని అనేకులు దానిని దుర్వినియోగం చేస్తున్నారు. క్రైస్తవులకు సహితం వివాహేతర లైంగిక సంబంధం గొప్ప శోధనగా ఉంది. దీని నుండి మనలను మనం ఏ విధంగా కాపాడుకోగలము?

రహదారి అంచుల వెంబడి ఉండే సంరక్షణ నిర్మాణాలు రోడ్డు నుండి క్రిందికి పడిపోకుండా కాపాడుతాయి. అదే విధంగా క్రైస్తవులకు కూడా జీవితంలోని అపాయకరమైన భాగాలలో సంరక్షణ కంచెను వేశాడు దేవుడు, లైంగిక వినాశనంలో పడిపోకుండా ఇవి మనలను కాపాడుతాయి.

1. తండ్రితో బలమైన సంబంధం ఒక సంరక్షణ కంచె - (సామె 5:1-2).

వినాశనానికి చక్కటి పరిరక్షణ దేవునితో సరైన సంబంధాన్ని కలిగి ఉండుట నీ ఆలోచనలను పరీక్షించుమని దేవుని అడుగుము (ఫిలి 4:8-9; కీర్తనలు 139:23-24) పవిత్రంగాని ప్రతి ఆలోచనను అవి ఎదగక ముందే చెరపట్టుము (2 కొరింథీ 10:5) కామం మీద పోరాటంలో నీకు సహాయపడుటకు బైబిలు వచనాలను కంఠస్థం చేయుము (1థెస్స 4:3-8; యోబు 3:1; సామె 6:27; మార్కు 9:42-47; ఎఫెసీ 5:3-7; 2 తిమో 2:22; 2 కొరింథీ 10:5; కీర్తనలు 139:23-24) మనం సహించ లేని దాని కంటే అధికమైన శోధనలకు మనలను గురి చేయనని దేవుడు వాగ్దానం చేశాడు (1కొరింథీ 10:13).

2. మరో సంరక్షణ ఏమిటంటే పర స్త్రీతో లేదా పర పురుషునితో అతి జాగ్రత్తగా మసలుకోవాలి. చర్యలలో గాని, ఆలోచనలో గాని శోధింపబడకుండా సాధ్యమైనంత మట్టుకు నివారణ చర్యలను చేపట్టుము (మత్త 5:29-30). పర స్త్రీ లేదా పర పురుషుని వైపు మోహంగా చూడకూడదు (యోబు 31:1).

జాగ్రత్త, ఒక స్త్రీతో లేదా పురుషునితో ఎలాంటి సంబంధాన్ని కలిగివున్నా, నీ జీవిత భాగస్వామి స్థానంలో వారిని చూసినా ప్రమాదమే. మంచి స్నేహ సంబంధంతోనే లైంగిక సంబంధం ఆరంభమౌతుంది, సహోదర, సహోదరీల మధ్య వున్న ఒక స్త్రీ, పురుషుడు కలిసి వున్నా తేలికగా పాపంలోకి నడిపించగలదు.

3. ఒకే లింగానికి చెందిన వారి మధ్య విశాల దృక్పధంతో కూడిన సంబంధం ఒక గొప్ప సంరక్షణ కవచం మనలను సంపూర్ణంగా పవిత్రులుగా ఉండేలా సవాలు చేసే ఎవరో ఒకరు మనకు అవసరం (యాకోబు 5:16). లెక్క అప్పజెప్పాల్సిన బాధ్యత ప్రోత్సాహం మరియు ప్రార్థన సహకారం అవసరం. మనలను అర్థం చేసుకొని, శ్రద్ధచూపే ప్రభువులో వున్న సహోదరుని ద్వారానే ఇది సాధ్యం.

4. మన జీవిత భాగస్వామితో సంతృప్తికరమైన సంబంధాన్ని కలిగి ఉంటే కూడా మనకు సంరక్షణ (సామెతలు 5:15-19) నీ జీవిత భాగస్వామితో నీవను కున్నట్లు సంబంధాన్ని కలిగి ఉండకపోతే వెంటనే సరి చేసుకో. నీ జీవిత భాగస్వామి ఏ విధంగా స్పందించినా సరే నీవు మాత్రం సరిగ్గా నడుచుకొనుము. నీవు ఆశించినట్లు మార్చబడేలా నీ జీవిత భాగస్వామిని గురించి ఉపవాస ముండి ప్రార్థించుము. నీ జీవిత భాగస్వామి ప్రేమించేలా సహాయం చేయుమని అనుదినం దేవునికి ప్రార్థన చేయుము. నీ హృదయంలో అలాంటి ప్రేమను దేవుడు ఉంచుతాడు. నీ జీవిత భాగస్వామితో అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉండుము. నీలో తీరని కోరికలు ఉంటే వాటిని ప్రభువు యొద్దకు తీసుకొని పొమ్ము. ఆయన నిన్ను అర్థంచేసుకొని నీకు సహాయం చేయును.

వ్యభిచారమును అధిగమించుటకు సహాయపడే లేఖన భాగాలు:- మత్తయి 5:27-32;15:19-20;19:9;1 కొరింథీ 5:9; 6: 9-11; 18-20;హెబ్రీ 13:4; లూకా 18:20; యాకోబు 2:11; 2 పేతురు 2:14;ఎఫెసీ 5:3;లేవీ2:10;1థెస్స 4:3; సామె5:20-23;6:23-25;7:4-5; మార్కు 7:21-23; గలతీ 5:19-21; 1థెస్స 4:3;యోహా 8:10-11.

జారత్వం గురించిన లేఖన భాగాలు: ద్వితి 22:13-23;2 సమూ 12:14; హెబ్రీ 13:4;1 కొరింథీ 6:16.

వ్యభిచారం చేసే జీవిత భాగస్వామికి వ్యభిచారం చేస్తున్న వారి యొక్క జీవిత భాగస్వామికి కూడా కౌన్సిలింగ్ అవసరము. వారు ఎంతో బాధ, కోపం, తిరస్కారంలో బాధపడుతు ఉంటారు వారి భావాలను తగ్గించి చూపవద్దు. వాటిని వ్యక్తపరచనివ్వాలి. క్షమించమని బలవంతం చేయవద్దు. ప్రార్థన పూర్వకంగా, ఆత్మీయంగా ఎదుగుతూ వాటిని అధిగమించాలి.

వ్యభిచారంలో వున్న వారు కౌన్సిలింగ్ ప్రక్రియకు కూడా వెళ్లాలి, పశ్చాత్తాపపడాలి, ఆత్మీయంగా బలపడాలి, భార్య భర్తలకు కలిపి కౌన్సిలింగ్ అవసరం ఉంటుంది. ఇక మీదట నమ్మకంగా ఉంటాను అని తీర్మానం చేయాలి. పశ్చాత్తాపం, నిర్ణయం జరిగే దాక వేరుగా ఉండడం బైబిలు ప్రకారం కరెక్టే (1 కొరింథీ 7:15).

ఇద్దరు తిరిగి కలుసుకున్నప్పుడు, వివాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని నూతనంగా ప్రమాణాలు చేసుకోవడం మంచిది. నూతన ఆరంభాన్ని కలిగివుండడం ప్రాముఖ్యం. నూతన సంబంధం విఫలమైన పాత ప్రమాణాల మీద కాదు. వారిద్దరి మధ్య స్వస్థత, ఎదుగుదల అవసరం ఉంది.

21. లైంగిక దుర్వ్యసనాలు, దుర్వ్యసనాలు చూడుము.

24. మాదక ద్రవ్యాల దుర్వినియోగం - అల్కాహాలు, మందులు

మూలం : నొప్పి నుండి నివారణ పొందుటకు స్వంతవైద్యం

అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

అల్కాహాలును బైబిలు నిషేదించలేదు. వైద్యపరంగా వాడవచ్చును (1తిమో 5:23) సంబరాలలో వాడవచ్చును (యోహాను 2:3-22; కీర్తన 104:14-15) అయితే మద్యం మత్తును దేవుడు నిషేదించాడు (ఎఫెసీ 5:18; రోమా 13:13; గలతీ 5:19-21; 1 పేతురు 4:3). అది తక్కువ మోతాదులో తీసుకున్నా ఇతరులకు ఇబ్బంది కల్గిస్తే వాడకూడదు (రోమా 14:15-21; 1 కొరింథీ 8). యేసు సువార్తకు

ఆటంకం కల్గించే దేనిని మనం వాడకూడదు (1 కొరింథీ 9:19-23). అయినా అల్కాహాలును పూర్తిగా బైబిలు నిషేధించలేదు. బహుశా యేసు కూడా భోజనంతో పాటు ద్రాక్షారసాన్ని త్రాగి ఉంటారు. నియంత్రణలో వినియోగించకపోతే అపాయం.

నియంత్రించ కుండా మద్యంచే నియంత్రింప బడే వారిని 'తాగుబోతులు' అంటారు. అనగా త్రాగుడుకు బానిసలు, సిగ్గు, విచక్షణ జ్ఞానాన్ని కోల్పోతారు. మద్యం విషయంలో కూడా ఇది వాస్తవం. బాధ నుండి, నొప్పి నుండి ఉపశమనం పొందుటకు, మనశ్శాంతిని కల్గి ఉండే ఉద్దేశంలో మద్యానికి అలవాటు పడతారు. స్నేహితుల వత్తిడితో ఈ వ్యసనం మొదలౌతుంది. పొగత్రాగడం, పొగాకు కూడా మాదక ద్రవ్యాలే.

ఈ దుర్వ్యసనాలకు గురైన వారు చేసే చర్యలకు వారే బాధ్యులు. కొన్నిసార్లు కుటుంబీకులు వారికి పూటపడతారు. వారు ఆ వ్యసనం నుండి బయట పడలేరు. కుటుంబీకులు పర్యవసానాలను వ్యసనానికి బానిసైనవాడు భరించకుండా పూటపడడం వలననే ఆ వ్యసనాలలో కొనసాగుతూ ఉంటారు. వారు విలువైనది కనుగొనేలా చూడాలి. అప్పుడే వారికి బుద్ధి వస్తుంది (గలతీ 6:8). వ్యసనానికి గురైనవాడు దాని నుండి బయటపడుటకు సిద్ధంగా ఉండాలి. అంకిత భావం, సమర్పణ,దృఢమైన నమ్మకం ఉంటేనే వ్యసనాల నుండి విడుదల పొందగలరు.

క్రీస్తుకు ఒకని జీవితాన్ని అర్పించకుండా బయటపడడం బహు కష్టం. నిరీక్షణ, సహనం కోసం ఆయన మీదే ఆధారపడాలి. ప్రత్యేకమైన కౌన్సిలింగ్ అవసరం అవుతుంది. అకౌంటబిలిటి ప్రోగ్రాము కూడా ఉపయోగపడుతుంది (ఎ.ఎ). ఒక వ్యక్తి దుర్వ్యసనాల నుండి విడుదల పొంది జీవించాలంటే వ్యసనాలను ఆపి, బాధ్యతతో వ్యవహరిస్తూ సత్‌సహవాసం మరియు ఇతరుల మద్దతుతో ముందుకుసాగాలి.

లక్ష్యం కేవలం ఒక వ్యక్తి మద్యాన్ని మాదక ద్రవ్యాలను వాడకం మానడం కాదు. కొన్ని సార్లు పదార్థాలు మారుతాయి, ఒక దానిని మాని మరో దానిని అలవాటు చేసుకుంటారు. అధికంగా కాఫీ త్రాగడం, పొగ త్రాగడం, తిండిబోతులును, జూదం, సెక్స్, అదేపనిగా పనిచేయడంలాంటివి. (20- వ్యసనాలను చూడుము). మద్యాన్ని, మాదక ద్రవ్యాల వాడకం మానివేయడం మొదటి మెట్టు, ఆ వ్యక్తి ఎదగాలి సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి. వైద్యుడు కేవలం రోగ లక్షణాలకు మాత్రమే చికిత్స చేయడు మూలాలకు చికిత్స చేస్తాడు. అదే మాదిరి దుర్వ్యసనాల విషయంలోను ఇది నిజం.

మద్యం గురించిన లేఖన భాగాలు: లేవీ 10:8-9;సంఖ్య 6:2-4; సామెతలు 23:3; 31:4; యిర్మీయా 35:5-8; దానియేలు 1:5,8: ఆమోసు 2:12; లూకా 1:15;7:33; 1తిమో 5:23. మద్యపానం మీద విజయం సాధించుటకు దోహదపడేవి.

యోహాను 7:37-38; 8:36;1 కొరింథీ 10:13;2 కొరింథీ 5:17;సామె23:20,21 లూకా 21:34; రోమా 13:12-14;1 కొరింథీ 5:11;6:19-20;2 కొరింథీ 7:1;ఎఫెసీ 5:18-21.

మాదక ద్రవ్యాల మీద విజయానికి దోహదపడే లేఖన భాగాలు: ప్రకట 22:14-15;ఎఫెసీ 5:18;1 కొరింథీ 6:12;ప్రకట 9:20-21;కీర్తనలు 16:11;23:1-6; మత్త 11:28; 1 కొరింథీ 10:13;2 కొరింథీ 12:9; 2 తిమో 1:7;హెబ్రీ 4:15; 1 పేతురు 5:7. 20 - దుర్వ్యసనాలను చూడుము.

25. స్వలింగ సంపర్కం (స్త్రీల మద్య, పురుషుల మద్య సంభోగం, సెక్స్ మార్పిడి)
మూలం : ఉద్వేగపరమైన వేదన, దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు
అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23) ఆనందం, సమాధానం, ఆశా నిగ్రహం.

స్వలింగ సంపర్కం పాపము అని బైబిలు బోధిస్తుంది (రోమా 1:24-32;2:8;1 కొరింథీ 6:9-11;లవి 18:1,22 20:13) లోకంలో నేడు ఈ పాపం సర్వ సాధారణ మైపోతుంది. చాలా మంది ఇది సహజమైన ప్రవర్తనే అని భావిస్తారు, గాని అది దేవుని విధానం కాదు, ఇది దోషాన్ని, అవమానాన్ని మరియు బంధకాన్ని తెస్తుంది.

స్వలింగ సంపర్కం కారణాలు : ఒక వ్యక్తి జీవిత భాగస్వామితో సంతృప్తి చెందనప్పుడు స్వలింగ సంపర్కానికి అలవాటుపడతాడు చిన్నతనంలో, కుటుంబ ప్రేమకు నోచుకొనివారు పెద్దయ్యాక ప్రత్యామ్నాయ మార్గాలను వెదకుతూ ఉంటారు. కుటుంబంలో దురుసుతనానికి గురైన వారి పిల్లలలో ఇది ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పురుషుని చేతిలో గాయపడిన స్త్రీ, పురుషులను మొత్తానికే ద్వేషించుతుంటారు. తరువాత మరో స్త్రీతో స్నేహం చేయడం ఆరంభిస్తారు. అదే మాదిరి లైంగిక అత్యాచారానికి గురైన బాలుడు కూడా. పరిపక్వత చెందిన వ్యక్తి దైవిక ప్రేమను బట్టి వారితో వ్యవహరిస్తే తప్ప వారిలో వున్న అభద్రతా భావం పోదు. దేవుని నుండి దూరమైన సంస్కృతులలో ఇది సర్వ సాధారణం (రోమా 1:24-26).

ఇంకా పరిస్థితిని విషమ పరిచేదేమంటే ప్రత్యామ్నాయ ప్రేమ, అంగీకారం తాత్కాలిక ఉపశమనాన్నిస్తుంది. చాలా మందికి ఇదే తేలిక అని భావిస్తుంటారు. అంతే గాక వారి విసుగును తల్లిదండ్రుల మీద వెళ్లబుచ్చుతారు. కొన్ని సార్లు సమాజం మీద, స్వలింగ సంపర్కం ద్వారా, ఈ అభ్యాసం సహచరుల వత్తిడి వలన మరి ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంది.

మనందరికి స్వీయ చిత్తం ఉందని గుర్తుంచు కొనాలి, కొన్ని పాపాలను తేలికగా జయించ వచ్చును అయితే పాపంలో ఉండుటకు మినహాయింపు లేదు. బైబిలు స్వలింగ సంపర్కాన్ని పాపం అని చెబుతుంది. దేవుడే అది తప్పని చెబుతూ ఉంటే, ఆయన తప్పక ఆ ఉరిలో చిక్కుకొన్న వారు తప్పించుకొను మార్గాన్ని కూడా కచ్చితంగా సమకూర్చుతాడు.

స్వలింగ సంపర్కానికి నివారణ: మొదట, ఇది పాపం అని ఒప్పకొని తీరాలి (1 యోహా 1:9). సమర్ధించుకోవడం, మినహాయింపు కోరడం, నిందించటం స్వీయ సమర్ధనకు తావులేదు. దేవుడు ఎవరిని స్వలింగ సంపర్కంగా సృష్టించలేదు. వారు స్వేచ్ఛ చిత్తాన్ని వాడి ఈ విధంగా ప్రవర్తించుటకు అలవరచుకున్నారు. దానిని వారు ఒప్పుకొని తీరాలి. ఆ వ్యక్తి అందులో ఉండ కుండా బయట పడుటకు ఇష్టపడాలి దేవుని సహాయంతో మళ్లి అలాంటి వాటి జోలికి వెళ్ల కూడదు, దేవుని క్షమాపణను అంగీకరించాలి కూడాను (కీర్తనలు 103:8-14). దేవుని శుద్దీకరణ, క్షమాపణను అంగీకరించడం అంత తేలిక కాదు. స్వలింగ సంపర్కానికి పాటుపడే శోధనలు ఎదురౌవుతూ ఉంటాయి. అయితే ఎదిరించి తీరాలి. అలాగే వివాహేతర సంబంధాన్ని కూడా కచ్చితంగా తిరస్కరించాలి. దేవుని సహాయం కోరుతూ ఎదిరించాలి.

రెండవదిగా, పాపాన్ని ఎదిరించుటకు దేవుని సహాయాన్ని కోరి, విజయంతో ఎదగాలి. శోధించబడుచున్నప్పుడు ప్రార్ధించాలి, -ప్రార్ధన భాగస్వాములతో సంబంధాన్ని కలిగి ఉండాలి, ఇతర క్రైస్తవులలో క్రమమైన సహవాసాన్ని కల్గి ఉండాలి, అర్ధవంతమైన అనుదిన ధ్యానాలు, లేఖనాలను కంఠస్థం చేయడం ఇవన్నియు ముఖ్యమైన అంశాలు. విజయం కోసం అనుక్షణం పరిశుద్ధాత్మశక్తి మీద ఆధారపడాలి.

మూడవదిగా, పాపానికి ద్వారం తెరచిన కారణాన్ని అర్ధం చేసుకోవాలి. గతంలో నిన్ను బాధ పెట్టిన వ్యక్తులను క్షమించుము. తండ్రియైన దేవుని వైపు మళ్లుము. (అబ్బా! - మార్కు 14:36; రోమా 8:15; గలతీ 4:6) నిన్ను స్వస్థపరచుమని ప్రార్ధించుము, అలాగే అవసరాలను తీర్చుమని వేడుకొనుము.

ఆఖరుగా, ఇతరులతో సరైన సంబంధాన్ని కల్గి ఉండుటకు నేర్చుకొనుము. ప్రేమను, అంగీకారాన్ని పొందుటకు ప్రయత్నించుము. దేవుని యందు మనుష్యుల యందు నమ్మకముంచుటకు సమయం పడుతుంది గాని సర్దుకోక తప్పదు.

స్వలింగ సంపర్కుల పట్ల మన వైఖరి : ఇతర పాపంవలె, పాపాన్ని ఖండించి పాపిని ప్రేమించాలి. అతి కష్టమైన పనే అయినా పాపం పాపమే. ఒకటి తీవ్రమైనది ఒకటి తేలికైనది అనుకోవద్దు. ప్రతి పాపం నిమిత్తం యేసు రుసుము చెల్లించాడు.

దేవుడు క్షమిస్తాడు, మరిచిపోతాడు, మనం కూడా అలాగే చేయాలి. మనం తీర్పు తీర్చకూడదు, ఖండించకూడదు గాని ప్రేమను చూపించాలి. స్వలింగ సంపర్కం అనే పాప పర్యవసానాలను దీని మనస్సులో హెచ్చరిస్తూనే అందులో వున్న వారిని ప్రేమించాలి, అంగీకరించాలి. తిరస్కారం వారికి కావలసింది కాదు. దేవుడు ఎలాంటి పాపాన్నైనా క్షమిస్తాడు. మన కంటే విపరీతులు కారు వారు. దేవుని ప్రేమ వారికి కూడా అవసరమే.

సరైన వైఖరిని వారిపట్ల చూపించేలా సహాయం చేయుమని దేవుని అడుగుము దేవుని ప్రేమను వారికి చూపించేలా. యేసు క్రీస్తు సువార్తలో అలాంటి వారిని చేరుకునేలా అవకాశం కోసం ప్రార్ధించుము.

లేఖన భాగాలు: రోమా 1:24-32;2:8; 1 కొరింథీ 6:9-11; లేవీ18:1; 22-23; 20:13-16;ద్వితి 23:17; ఆది 1:27; 2:18-24; 5:2; 19:5-8; న్యాయాధి 19:22;1తిమో 1:8-10; యెహె16:4-50; సామెతలు 16:5; 18:12;21-4; యెష 3:9; ఒబద్యా 1:3;మత్త 19:4-5;ఎఫెసీ 5:31; యూదా 4,6-7

స్వలింగ సంపర్కాన్ని ఎదుర్కొనుటకు దేవుని వాగ్దానాలు : కీర్తనలు 138:6,సామె 11:21;1 కొరింథీ 6:9-11;10:13;2 కొరింథీ 5:17; 2 తిమో 1:7; 2 పేతురు 2:4-10; ఎఫెసీ 4:20-24; 1 పేతురు 5:5.

20- దుర్వ్యసనాలు, 21 - లైంగిక వ్యసనాలు.

26. తిండిబోతు తనము

మూలం: కామం, భయం, ఆందోళన

అవసరమైన ఆత్మఫలం- ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23) ఆనందం, సమాధానం, ఆశానిగ్రహం

దేవుడు మన కిచ్చే వాటిపట్ల మంచి గృహ నిర్వాహకులై యుండాలి అని కోరుతున్నాడు, మన శరీరంతో సహా. అయినా అనేక మారులు ప్రజలు అధికంగా తిని తిండిబోతుతనం అనే పాపాన్ని మూటగట్టు కుంటున్నారు (ఫిలి 3:19; సామె 23:2,21 28:7). తిండిబోతు తనం ఇతరులకు చెడ్డ సాక్ష్యాన్ని ఇస్తుంది అదొక రకంగా మెల్లగా ఆత్మహత్య రూపం. తిండిబోతు తనం జీవన ప్రమాణాన్ని, జీవితం యొక్క నాణ్యతను తగ్గిస్తుంది, మనిషి విలువను ఉద్వేగాలను తగ్గిస్తుంది. అది వినాశకారి, సర్వ సాధారణంగా పరిగణిస్తుంది. తిండిబోతుతనం హానికరమైతే ఎందుకు అనేకులు తిండిబోతులుగా మారుతున్నారు?

కొందరు జన్యు పరమైన లోపాల వలన అధికంగా తింటారు. ఆహారాన్నే ప్రత్యామ్నాయంగా మార్చుకుంటారు, బాధించే విషయాలను మరచి పోవుటకు

తల్లిదండ్రులు తిండిబోతులైతే పిల్లలు కూడా తిండిబోతులుగా ఇంకొక తరానికి జన్యురూపంగా చేరవేయబడుతుంది.

తిండిబోతు తనానికి సాధారణ కారణం, ఆందోళన మరియు వత్తిడి, ఆహారం యొక్క రుచి ఆదరణ నిస్తుంది, మరి విశేషంగా చిన్నప్పుడు అది ఆదరణ కల్గిస్తే, సుఖాను భూతి కొరకు కొందరు తింటూ ఉంటారు దీని వలన కలిగే సంతృప్తి తాత్కాలికమైనది అయితే అధిక బరువు మిగిలిపోతుంది.

బాధ నుండి లేదా ఆరోగ్య కరమైన స్పందనలకు ప్రత్యామ్నాయంగా ఆహారం మారినప్పుడు అది వ్యసనంగా మారుతుంది. ఆత్మన్యూనతా భావంతో బాధపడేవారు అధికంగా తింటారు. కృంగిపోయిన వారు కూడా అధికంగా తింటారు. అధికంగా తినడం వలన అవమానం, దోష భావనకు గురౌతుంటారు. అధిక బరువు అవమానం మరింత ఎక్కువగా తింటానికి ఉసికొల్పు తుంది. అది ఒక విషవలయంగా మారుతుంది.

ఈ వలయాన్ని ఛేదించుటకు, దేవుని ఆత్మచే నియంత్రించబడాలి. ఎలాంటి కామాన్ని అయినా అధిగమించాలంటే ఆయన బలం మనకు కావాలి. భోజన ప్రియత్వం మీద విజయాన్ని సాధించాలన్న, ఏదైనా రోగం తిండిబోతుతనానికి కారణం అవుతుందో అని డాక్టర్‌చే పరీక్షించుకోవడం మంచిది.అధికంగా తినకుండా ఉండాలంటే ప్రణాళిక బద్ధంగా భుజించాలి. దినమంత ఎప్పుడు, ఏమేమి తినాలో ప్రణాళిక వేసుకోవాలి. కొద్ది కొద్దిగా తినాలి. పౌష్టికాహారాన్ని తగినంత భుజించాలి. ఆహారం మన మనుగడకు ఎందుకు అవసరమో గ్రహించుటకు దేవుని అడుగుము. అవసరమైన మేరకే తగిన పరిమాణంలో ఆహారాన్ని భుజించుము బాధ నుండి, వత్తిడి నుండి తగ్గించు కొనుటకు ఆరోగ్యకరమైన విధానాలను అనుసరించుము.మీ కుటుంబంలో అందరు అధికంగా భుజించు వారైతే, అది వంశపారపర్యంగా వచ్చే పాపం కావొచ్చును. అపవిత్రాత్మక పోరాటం అనే గ్రంథాన్ని చదవండి.

తిండిబోతు తనాన్ని అధిగమించుటకు ఉపయోగపడే వచనాలు: 1థెస్స 5:6–8; 1కొరింథీ 1:12; ద్వితి 21:20; ఫిలి 3:19; సామె 23:2,21; 28:7

20 – వ్యసనాలను చూడండి.

27. తిండికి సంబంధించిన రుగ్మతలు
మూలం:గర్వము, భయం, స్వనాశనం
అవసరమైన ఆత్మఫలం – ఆత్మ నిగ్రహం (గలతీ 5:22–23) సమాధానం, ఆనందం.

తిండి బోతులలో కొందరు తింటారు, వాంతి చేసుకుంటారు, వళ్లు పెరగదు, ఇది వ్యక్తి ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. దీర్ఘ కాలం ఇలాగుంటే అనేక రుగ్మతలకు దారి తీస్తుంది.

మరోరకమైన రుగ్మత, వారు అధికంగా తినకపోయినా ఎక్కువగా తినేస్తున్నామని బాధ పడిపోతుంటారు. తాము బరువెక్కి పోతున్నామని, లావెక్కుతున్నామని భ్రమపడుతుంటారు. అందుకని బరువును తగ్గించుకొనేందుకు తిండి మానేస్తారు అట్లా కాకుండా మానేస్తేనే వారికి బాగుంటుంది. ఇలాంటి వారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. దీనికి నివారణ తిండిబోతు తనం 26లో చెప్పబడిన నివారణ చర్యలే.

ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారపు అలవాట్లు: లేవీ 11:45; కీర్తనలు 136:25;మత్త4:4;లూకా:2:29–31;40–46;యోహాను 6:35; రోమా 4:12;1 కొరింథీ 6:12,19–20;9:24–27;10:23,31;ద్వితి 28:1–6;దానియేలు 1:8–14

28. దొంగతనం
మూలం: లోభం, అసంతృప్తి
అవసరమైన ఆత్మఫలం – ఆత్మ నిగ్రహం (గలతీ 5:22–23)

దొంగ తనం పాపం ఎందుకంటే మనది కాని దానిని మనం తీసుకుంటాము. బైబిలులో దొంగతనం గురించి అనేక ఉదా:– (2సము12:1–7;1 రాజులు 21:4,7–10; కీర్త 50:18–23) లోభత్వము ,అసంతృప్తిని, ఇతరుల ఆస్తులపట్ల గౌరవం లేక పోవడం, మనస్సాక్షితో లిఖించబడిన దేవుని ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘన చూపిస్తుంది.

ప్రజలు వివిధ కారణాలు బట్టి దొంగలిస్తారు, కొందరికి అది లోభత్వము, వారికి అధిక మొత్తం కావాలనుకుంటారు. వారు సంతోషం సంపద మీద ఆధారపడి ఉంటుంది అని భావిస్తారు. ఎక్కువ సంతోషం కావాలంటే ఎక్కువ సంపద కావాలని కోరుకుంటారు అది పని చేయదని తెలిసి కూడా ఇంకా ప్రజలు దొంగిలిస్తూ ఉంటారు. వాస్తవం ఏమిటంటే, సంపద నుండి సంతోషం రాదు.

మరికొందరు, దొంగలించడం వలన కలిగే థ్రిల్‌ను బట్టి, ఉత్తేజాన్ని బట్టి దొంగలిస్తారు. వారికి కావలసి ఉండి దొంగలించడం లేదు మానసిక రుగ్మత వలన, మరి కొన్ని సార్లు ప్రపంచాన్ని ద్వేషిస్తూంటారు. పగ తీర్చు కొనుటకు కూడా కొందరు దొంగిలిస్తారు. ఇలాంటి వ్యక్తులకు కౌన్సిలింగ్ చేసి వారిని దొంగిలించుటకు ప్రేరేపించే అంశాలను గుర్తించాలి. మూలాలకు వెళ్లి పరిష్కారాన్ని కనుగొనాలి. మరో కారణం త్వరత గతిన వస్తువులను సాధించుకోవాలను కోవడం, పని చేయుటకు సోమరులు,డబ్బు సంపాదించుకొని మనుగడ సాగించాల్సి ఉంటుంది, అది చేత కాక దొంగతనానికి పాటుపడతారు. సోమరితనం అనే పాపం యొక్క మూలాలను కనుగొని పరిష్కారం చేయాలి.

దొంగిలించకుండా ఉండాలంటే దేవుడిచ్చిన వాటితో సంతుష్టి కలిగి ఉండాలి (ఫిలి 4:11-13) ఆయన సమకూర్పుతో సంతృప్తి చెందాలి కష్టపడి పని చేసుకుంటు వచ్చే ఆదాయంలో మనగడ కొనసాగించాలి.

దొంగతనం గురించిన లేఖన భాగాలు: ఎఫేసీ 4:28; నిర్గమ 20:15-17; 21:6; లేవీ 19:11,13; ద్వితి 5:19-21; 24:7 హబక్కు 2:6; జెకర్యా 5:3-4; మత్త 19:18-19; లూకా 12:15; రోమా 2:21; 13:8-10; 1 పేతురు 4:14-15; మీకా 6:8,1 కొరింథీ 6:9-11; ఎఫేసీ 4:28; తీతు 2:9-10

29. అబద్ధమాడుట, మోసం

మూలం : గర్వము

అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

అబద్ధమాడుట, మోసం చేయుట, చెప్పేది చెప్ప కుండా ఉండడం, అసత్యాన్ని సత్యమని నమ్మించుటకు చేసే ప్రయత్నం. సత్యానికి భిన్నమైనదేదో అది అబద్ధం. ఏదేను తోటలోనే అబద్ధమాడుట ప్రారంభమైంది (ఆది 3:4). సాతాను అబద్ధికుడు, అబద్ధానికి జనకుడు (యోహాను 8:44; అ.కా 5:3). దేవుడు సత్యవంతుడు కాబట్టి అబద్ధమాడుట దేవుని విరుద్ధమైనది (సంఖ్యా 23:19; 1 సమూ 15:29; రోమా 3:4; తీతు 1:2; హెబ్రీ 6:18). అననీయా, సప్పీరాలు అబద్ధమాడారు, వారి మీదకి దేవుని ఉగ్రత వచ్చిపడింది (అ.కా 5:1-11).

అబద్ధమాడుట వలన భయంకరమైన పర్యవసానాలు తటస్థిస్తాయి. దేవుడు అబద్ధ మాడుటను ద్వేషిస్తాడు. అబద్ధ సాక్ష్యం పలుక కూడదు అది ఘోరమైన పాపం (నిర్గమ 20:6; ద్వితి 5:20; 19:18-19).

ప్రజలు అనేక కారణాలను బట్టి అబద్ధమాడతారు. కౌన్సిలింగ్ చేసేటప్పుడు మూల కారణాలను వెదకాలి. అప్పుడే పరిష్కారాన్ని ఇవ్వగలం. సత్యం అంగీకరించ బడదని భావించినప్పుడు అబద్ధమాడతారు, తమను మంచి వారిగా భావించాలని కొందరు అబద్ధమాడుతారు, తాము చేసిన తప్పు నుండి తప్పించుకునేందుకు, ఇతరుల మీద నెట్టి వేయుటకు అబద్ధ మాడాల్సిన అవసరం లేకుండానే అబద్ధమాడతారు. మానసిక దౌర్భల్యంతో అలాగు చేస్తారు. ఇలాంటి వారికి కౌన్సిలింగ్ అవసరముంది.

మరీ అపాయకరమైన అబద్ధం ఏమిటంటే తాను చేప్పే అబద్ధాలే నిజాలని నమ్మడం. ఆ విధంగా వారు దోషులను భావన కూడా ఉండదు వారు సరైనదే చెబుతున్నామని భ్రమపడతారు. అలాంటి వారికి సత్యాన్ని చూడగల్గుటకు, పలుకుటకు దేవుని శక్తి అవసరముంటుంది.

బైబిలులోని లేఖన భాగాలు - సామెతలు 10:18-19;11:13; 12:19; 14:5;

25,17:20;19:9; 24:24; 29:12; 26:28; మత్త 5:33-37; నిర్గమ 20:16; లేవీ 19:11-12; సంఖ్య 32:23; యెష 63:8; యిర్మీయా 8:44-47; 14:6; 1యోహాను 1:6-10; ప్రకటన 21:8;22:14-15; ఎఫెసీ 4:17-32; కొల్సొ 3:9; 1 పేతురు 2:21 -22.

30. అధికంగా పనిచేయుట

మూలం : గర్వము,భయము,బాధ నుండి తప్పించుకొనుట

అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23) సమాధానం

దేవుడు ప్రజలను పని చేయు నిమిత్తం సృష్టించాడు. పని చేయుట ముఖ్యం, మంచిది కూడాను అని సెలవిస్తున్నాడు దేవుడు (ఆది 3:19), పని చేయని వానికి భోజనం చేసే హక్కు ఉండకూడదు అని పౌలు వ్రాస్తున్నాడు (2 థెస్స 3:10). పని చేయడం అవసరమే గాని మిగతా మంచి విషయాల మాదిరి సమతుల్యతను పాటించాలి. అతిగా చేయడం తప్పు,పాపం కూడాను . తీరిక లేకుండా పని చేయడం సాధారణమై పోయింది, అది నిజంగా సమస్యే అయితే ఇతరులు మెచ్చుకునేలా అధికంగా పని చేయల్సిందే అని నేడు అనేకులు భావిస్తున్నారు.

ప్రజలు అధికంగా పని చేయుటకు ఒక కారణం, చిన్నతనంలో మనం చూసిన మాదిరి మరియు శిక్షణ. తల్లి దండ్రులు తీరిక లేకుండా నిరంతరం పని చేయడం చూస్తూ ఎదిగిన పిల్లలకు అదే అలవాటు అబ్బుతుంది, తీరిక లేకుండా పని చేయుట వలననే విజయం సాధిస్తామని, ఇంటిలో, ఆఫీసులో, సంఘంలో అనుకుంటాము. స్కూలులో, కాలేజీలో కష్టపడి బాగా చదివే విద్యార్థులను మెచ్చుకుంటారు. తీరిక లేకుండా పని చేసే వారే విజేతలు అనుకుంటాము. ఒక వ్యక్తి ఎలాంటి వాడో అని కాదు గాని ఎంత డబ్బు సంపాదిస్తున్నాడో ఆ విషయాన్నే ఎక్కువగా గమనిస్తుంటాం.

మరోకారణం, మన పనిలో మన అహంభావం ముడిపడి ఉంటుంది. వారు చేస్తున్న పనిని బట్టి మనుష్యులు గుర్తింపబడతారు ఇదిగో ఇతడు సేల్స్ మెన్, ఇదిగో ఇతడు డాక్టర్, ఇదిగో ఇతడు ఇంజనీర్ అని ఆ వ్యక్తి వృత్తిని బట్టి పేరు ఉంటుంది. ఉద్యోగం లేని వ్యక్తికి గుర్తింపు ఉండదు (నిరుద్యోగి, రోగి, పదవి విరమణ చేసిన వారు) భర్త కంటె భార్య పని చేసి ఎక్కువగా సంపాదిస్తే కూడా సమాజంలో భర్తకు అంత గౌరవం ఉండదు, ఇది నీకు అన్వయింపబడదు అనుకుంటే, నీవు ఒక వేళ పక్షవాతంతో మంచాన పడ్డావనుకో అప్పుడు నీ సంగతేమిటి? అలాంటి సమయంలో నీ విలువ ఏముంటుంది? నీ అహం దెబ్బతినదా?

మరో కారణం, ఎంత ఆలస్యమైన అప్ప జెప్పిన పనిని పూర్తి చేయాలను కోవడం. పని పూర్తియితే ఆ కిక్ వేరుగా ఉంటుంది. పని చేయడం మందుగా పని

చేస్తుంది కొందరైతే నిరంతరం తీరిక లేకుండా పనిలో నిమగ్నమై ఉంటూ వారి జీవన సాధక బాధకాలను మరచిపోవుటకు ప్రయత్నిస్తారు.

తీరిక లేకుండా పని చేసి సంపాదించిన డబ్బుతో ఇంట్లో వారి కోసం సౌఖర్యాలను పొందపరచవచ్చును. వారు ఈ వ్యక్తిని ప్రశంసిస్తుంటారు, అది సంతృప్తినిస్తుంది. అయితే వ్యక్తి గత సంబంధాలను భయం,మరణం, సంఘర్షణలు, కష్టాలు మనస్సుల్లోకి రాకుండా తప్పించుకునే ప్రయత్నమే తీరిక లేకుండా పని చేయడం.

పురుషులు మాత్రమే అధికంగా పనిచేయరు, గృహిణిలు కూడా, తల్లులు కూడా ఈ వ్యసనాన్ని కల్గి ఉంటారు. కొందరు అదే పనిగా కడిగిందే కడగడం, తుడిచిందే తుడవడం చేస్తారు. అభద్రతా భావం, దోష భారం, ఇతరుల మెప్పును పొందాలను కోవడం, తన్నుతాను గుర్తించు కొనుట కోసం ఇలాంటి పనులు చేస్తుంటారు.

నీవు అధికంగా పని చేస్తున్నావని ఆ వ్యక్తితో అంటే అతడు బుకాయిస్తాడు ఇది ఒక లక్షణం (అనేక సాకులతో సమర్ధన). ఆత్మన్యూనతా భావం (ఉత్పత్తే గుర్తింపుగా మారుతుంది), విశ్రాంతి తీసుకో లేక పోవడం (విశ్రాంతి తీసుకున్నప్పుడు దోష భావన కలుగుతుంది), ఏదైనా సాధించుటకు అడ్రినలిన్ అనే హార్మోను నిరంతరం అధికంగా అవసరమౌతుంది. అధికంగా పని చేయుట వలన శారీరక లక్షణాలు కూడా కలుగుతాయి. జపాన్ దేశంలో 10% మరణాలు అధికంగా పని చేయడం వలననే జరుగుతాయట. అమెరికాలో దీనినే క్రానిక్ ఫటిగ్ సిండ్రోమ్ అంటారు. అధికంగా పనిచేయడం వలన రోగ నిరోధక వ్యవస్థ అణిచివేతకు గురై అనేక రోగాలకు శరీరం నిలయమౌతుంది. అధికంగా అడ్రినలిన్ హార్మోను రక్తంలో ఉండి సమస్యను బయటికి కనబడ నియ్యదు. తరువాత కృంగుదల, మతి మరుపు మానసిక వికలత్వానికి గురౌతుంటారు.ఆసుపత్రిలో చేరితే బ్రీఫ్ కేసును వారు అడుగుతారు పనిని ప్రారంభించుటకు.

దీనిని నిరోధించేందుకు మనమేమి చేయాలి? మనలో చాలా మందికి ఈ లక్షణాలు కనిపిస్తే ఏమి చేయాలి? నివారణ రెండు రకాలు: మొదటిది, **సమస్యను ఒప్పుకోవాలి.** బయటికి కనిపించేది అధికంగా పని చేయడం గాని మూలం మాత్రం అభద్రత, భయం, ఆత్మన్యూనతా భావం, దేవుడు నియమించిన వారాంతపు సెలవును ధిక్కరించడం పాపం గనుక క్షమాపణ కోరాలి. రెండవది, **అధికంగా పని చేయకుండా ఉండాలంటే ఏమి చేయాలో పధకం వేసుకోవాలి.** నీవు జవాబిచ్చుకో గల ఒక వ్యక్తిని కనుగొనుము, నీ జీవిత భాగస్వామి కాక వేరే వ్యక్తిని. వారు నిన్ను జవాబివ్వాలని అడుగలేరు గనుక. అంతే గాక నీవు ఈ స్థితికి రావడానికి వారు సహకరించారు గనుక.

ప్రతి వ్యసనానికి నీరు పోసే వాడు కావాలి. తెలియ కుండానే అధిక పని చేసేవారు వారి భార్యల వలనే ఇలాగు తయారయ్యారు. అతడు చెప్పే సాకులను నమ్మి. అతడేమి చేసినా, ఎప్పుడు వచ్చినా, కుటుంబానికి దూరమైన ఏ మన కుండా సహించి సహకరి స్తారు. భార్యలు సమస్యకు కారకులు, పరిష్కారం వారి వలన కలుగదు. కాబట్టి బయటి వ్యక్తిని కనుగొని అతనికి జవాబు ఇవ్వాలి.అతడు నిన్ను గమనించి నీలోని మార్పును చూస్తూ. తప్పిపోయి నప్పుడు హెచ్చరిస్తూ ఉంటాడు. నీవు లక్ష్యాన్ని చేరుకునేలా సహకరిస్తాడు, ప్రార్థనలోను, ధ్యానంలోను సమయాన్ని గడుపుము నీవు ఎందుకు పని చేస్తున్నావో అర్థం చేసికొనుము నీ జీవితంలో ఏ అవసరాన్ని పని తీర్చుతుంది? కఠినమైన ఎంపిక చేసుకునేలా తీర్మానం చేసికొనుము నీ జీవితంలో ప్రాధాన్యతలకు స్థానం ఇచ్చి మిగత వాటిని దూరం పెట్టాలి.

గుర్తుంచుకొనుము – యేసుకు 24 గంటలు వారంలో కలిగి ఉండెను– తన పనిని ముగించుటకు కేవలం మూడు సంవత్సరాల కాలము మాత్రమే ఉండెను. అయినా ఆయన అధికంగా పని చేయలేదు, తీరిక లేకుండా ఉండలేదు. ప్రజలకు అందుబాటులో ఉండెను. దేవుడు అందరికి 24 గంటల సమయాన్నే ఇచ్చాడు ప్రతి రోజు. కుటుంబాన్ని మన ఆరోగ్యాన్ని ప్రక్కన పెట్టి పని చేయమని ఆయన మన నుండి ఆశించడం లేదు. విశ్రాంతి తీసుకోవడం, జీవితాన్ని ఆస్వాదించడం అవసరం, సబబే. దేవుడు మన నుండి ఆశించే వాటినే చేయుటకు తీర్మానం చేసుకుందాం!

తమ భర్తలకు సహాయపడుటకు భార్యలు ఏమి చేయగలరు?

వారి కోసం విపులంగా ప్రార్థించాలి. తీర్చబడే అవసరాలు మరో విధంగా తీర్చుటకు సహాయపడమని ప్రార్థించాలి. నీ భర్తకు నీవు సహాయపడేలా నీకు శక్తి నిమ్మని దేవుని ప్రార్థించుము. అధికంగా పని చేయగల ఆ వత్తిడిని తగ్గించుటకు నీ వంతు సహాయ సహకారాన్ని ఎలాగు అందిచగలవో చూపించమని దేవుని అడుగుము.

అతనితో ప్రేమ పూర్వకంగా, ఒప్పించే విధంగా ఈ సమస్యను గురించి మాట్లాడుము. తన మగతనపు అహంకారాన్ని కాపాడుకొనుటకు అధికంగా పని చేయుట అనే తాడును పట్టుకొని వ్రేలాడుతున్నాడని మనసులో పెట్టుకొనుము. ఆ తాడును తెంచుటకు ప్రయత్నించక ముందు దానికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి ఆ తరువాత దానిని తెంచాలి. ఒక వ్యక్తిగా అతన్ని బలపరుచుము. ముందు తన శక్తి మీద నిలువబడే విధంగా చేసి తరువాత ఊతకర్రగా వున్న అధికంగా పనిచేసే వ్యసనాన్ని దూరం చేయుము.

సమయాన్ని ఏ విధంగా వాడుకోవాలో చెప్పే బైబిలు వచనాలు: ఆది 2:2; కీర్తనలు 31:15;23:2-3; మత్తయి 11:28-29; మార్కు 6:3; ఎఫెసీ 5:15-18; కొలొస్సి 4:5; ఎఫెసీ 2:24.చూడుము - 20. వ్యసనాలు,31 ప్రాధాన్యతలు.

31. ప్రాధాన్యతలు
మూలం : స్వార్ధపూరితం, సోమరితనం
అవసరమైన ఆత్మఫలం - ఆత్మ నిగ్రహం (గలతీ 5:22-23)

ఒక బ్యాంక్ మీ అకౌంట్‌లో ప్రతి రోజు ఉదయం 86,000 రూపాయలను జమ చేసి, ఆ రోజుకు వాడుకోవచ్చును అని, మిగిలింది ఆ అకౌంంట్‌లో నుండి తీసువేసుకుంటుంది అని ఊహించండి. నీవేమి చేస్తావు? ప్రతి రూపాయిని ఆ రోజు ముగింపులోపే వాడుకునేందుకు ప్రయత్నిస్తావు గదా! ఏదైనా వాడుకోకుండా మిగిలిపోతే రాత్రి వరకు నీ అకౌంట్‌ల్లోంచి తొలిగించబడుతుంది. దానిని మరుసటి రోజు వాడుకోలేవు. అందుబాటులో ఉండవు. అలాగే సమయం కూడా ప్రతి రోజు ఉదయాన 86,400 సెకండ్లు నీ అకౌంట్‌లో జమ అవుతాయి. రాత్రికి ఆ సమయం అంతమౌతుంది. వాడుకోక మిగిలించుకునే వీలు లేదు రేపటి కోసం జమకాదు. 24 గంటలు వాడుకోకపోతే కోల్పోయినట్లే డిపాజిట్లు చేసినది వాడకపోతే చేజారి పోతుంది. ప్రతి రోజు నూతన అకౌంట్ తెరవబడుతుంది. ప్రతి రోజు రాత్రి డిలీట్ అవుతుంది. రేపటి కోసం దాచుకోలేము. ఈనాటి డిపాజిట్టును ఈ రోజే వాడుకోవాలి, ఆరోగ్యం, సంతోషం, విజయం పొందుటకు వినియోగించాలి. గడియారం తిరుగుతూనే ఉ ంటుంది. ఈ రోజును సద్వినియోగం చేసుకోవాలి. ఈ రోజు ఒక వరం అందుకే ఈ రోజును (బహుమతి) ప్రెజెంట్ అంటాం.

సమయం ఒక విలువైన వనరు, డబ్బు కంటె కూడాను సమయాన్ని సరిగ్గా సద్వినియోగపరచుకోకపోతే, జీవితంలో మిగతా వాటిని కూడా సరిగ్గా సద్వినియోగం చేయలేము. ఈ రోజు చేయల్సిన పనులు ఎన్నో వుంటాయి శ్రమను తగ్గించే పరికరాలు ఎన్ని ఉన్నప్పటికి , తీరిక లేకుండానే ఉన్నాము.

చాలా మంది మరికొంత సమయం ఉంటే బాగుండుననుకుంటారు, ధ్యానానికి, పనికి, కుటుంబానికి, మన కోసం సమయాన్ని కేటాయించాలి. ప్రతి సారి మనకు ఎక్కువ సమయం కావాలనిపిస్తుంది. అయినా మనకు తెలుసు దేవుడు 24 గంటలను ఇచ్చి 25 గంటలు పనిచేయమని చెప్పడు. యేసు కాలంలో ఆయన కివ్వబడినట్లే నేడు మనకు కూడా ఇవ్వబడింది. దేవుడు చేయమని చెప్పినంత వరకు చేయుటకే సమయాన్ని సద్వినియోగపరచుకోవాలి. అంతకు మించి చేయకూడదు.అప్పుడు వత్తిడి ఉండదు.

అయినా, మన సమయాన్ని ఇతరులకు కూడా అవసరముంటుంది అనిపిస్తుంది. జీవిత భాగస్వామి పిల్లలు, బంధువులు, ఉద్యోగం, మన పరిచర్యలు అందుకే ప్రాధాన్యతలనిస్తున్నాం, నీవు వేరే విధంగా భావించ వచ్చును గాని బైబిలు ప్రకారం ఇవ్వబడినది.

1. మన కోసం : ప్రాధమిక అవసరాలకు ప్రాధాన్యతనివ్వాలి. నీ గురించి నీవు శ్రద్ధ చూపించకపోతే ఇతరులకు ఇచ్చేందుకు మన దగ్గర ఏమి ఉండదు. దీని అర్ధం సమయాన్ని మొత్తం మన మీదే ఖర్చు చేసుకొమ్మని మాత్రం కాదు గాని మూల అవసరాలను నిర్లక్ష్యం చేయకూడదని. నీ కారును శ్రద్ధగా చూసుకున్నట్లు. నీవెక్కడికైనా వెళ్లాలను కుంటే ముందు కారులో పెట్రోలు పోయాలి గదా! అయితే రోజంతా పెట్రోల్ పోస్తూ గడపవు గదా ! పెట్రోల్ పోయించి మిగితా పనులను చేస్తుంటాము. అలాగే ప్రతి రోజు ఆరంభంలోనే ఆధ్యాత్మికంగా మనం నింపబడాలి (గలతీ 2:20; 5:22-26) మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి అలాగే ఎదుగుతూ ఉండాలి (మార్కు 12:33) మనం భయంచే, కోపంగా, కామంచే గర్వంచే లేదా ఇతర ఋణాత్మకమైన ఉద్వేగాలచే నియంత్రించ బడుతూ ఉంటే ఇతరులతో సత్సంబంధాలను కొనసాగించలేము. శారీరకంగా కూడా మనం ఆరోగ్యంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి (1రాజు 19). ఆరోగ్యకరమైన శరీర అభ్యాసం, మంచి పోషకాహారం నిద్ర మరియు విశ్రాంతి వలన చేకూరును. మన చేసే ప్రతి పని మీద మన శారీరక ఆరోగ్యం ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మన ప్రథమ ప్రాధాన్యత. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి. యేసు ప్రాధాన్యతలను కలిగి ఉండెను గనుక సమూహాల నుండి తప్పించుకొని ఏకాంతంగా ఉండేందుకు వెళ్లేవాడు. ప్రార్ధనలోను, ధ్యానంలోను గడుపుటకు తన అవసరాలను తీర్చుకున్నప్పుడే ఇతరుల అవసరాలను తీర్చగలుగుతాను అని ఆయనకు తెలుసు. దీనికర్ధం ఆయన తన కోసమై బ్రతికాడని కాదు. మౌలిక శ్రద్ధ అత్యవసరమని తెలిసికొని ఆ విధంగా నడుచుకున్నాడు. చాలామంది తన పట్ల చూపించాల్సిన శ్రద్ధను నిర్లక్ష్యం చేసి ఇతరుల పనులను చేస్తుంటారు అందుకు తగిన మూల్యాన్ని చెల్లిస్తుంటారు.

2. దేవుడు : మన మౌళిక అవసరాలు తీర్చబడినప్పుడు, ఆ తరువాత దేవుని విషయాల పట్ల శ్రద్ధ చూపాలి. దేవుని కంటే ముందు ఏదీవున్నా అది విగ్రహామే. ఆరాధించుటకు, ద్యానించుటకు, ఆధ్యాత్మిక ఎదుగుదలకు, ఆయనను సేవించుటకు సమయాన్ని ఇవ్వాలి. కొన్నిసార్లు మన అవసరాలను కూడా వదలుకొని. అప్పుడప్పుడు మరియ, మార్తలను గుర్తుకు తెచ్చుకోండి మరియను యేసు మెచ్చుకున్నాడు. ఎందుకు ఆధ్యాత్మక అవసరాలకు ప్రాధాన్యత నిచ్చినందుకు.

3. జీవిత భాగస్వామి : మూడవ వ్యక్తి మన జీవిత భాగస్వామి. మన పిల్లల కంటె ఉద్యోగం కంటేను (1 తిమో 3:4-5) భార్యా భర్తలకు కలిసి పని చేయడం, ఒకే ఇంట్లో కలిగి జీవించడం కాదు కలిసి మనసు విప్పి మాట్లాడుకోవాలి, సంబంధాన్ని మెరుగు పరుచుకోవాలి.

4. బిడ్డలు : బయటి కార్యకలాపాల కంటె మన పిల్లల పట్ల శ్రద్ధను కలిగి ఉండాలి. మరణపడక మీద ఉండి ఎవరు కూడా తన పిల్లల కంటే తన ఉద్యోగం మీద ఎక్కువ సమయాన్ని పెట్టాలని కోరుకోడు నీ పని కంటే నీ బిడ్డలు అధిక ప్రాధాన్యత గలవారని నీవు గుర్తించాల్సిన సమయమిది.

5. పని : మనందరి జీవితంలో పని కూడా ముఖ్యమే భూమి మీద జీవనం సాగించుటకు ఆదాము హవ్వలు కూడా పని చేయాల్సి వచ్చింది (ఆది 3:19-24). పని ద్వారా చేకూరే ఆనందం, ఆశీర్వాదాలను సామెతలు 31వ అధ్యాయంలో చూస్తాము. మన సుఖాల కంటే పని ముఖ్యమే గాని దేవుడు మన బిడ్డలు, భాగస్వామి కంటే ముఖ్యంకాదు.

6. నీ కోసం : ఆనందం, వినోదం కోసం ప్రయాసపడడంలో తప్పులేదు. మన చుట్టూవున్న ప్రపంచాన్ని బట్టి సంతోషించడం న్యాయ సమ్మతమే. దేవుడే మన ఆనందం కోసం సృష్టించాడు. మనం నిరంతరం పని చేస్తూ ఉండాల్సిన అవసరం లేదు. వారానికొక రోజు విశ్రాంతి తీసుకోమన్నాడు. పండగ సమయాలు కూడా విశ్రాంతి కోసమే. భూమికి, జంతువులకు ప్రతి ఏడు సంవత్సరాలకు ఒక సంవత్సరం సెలవు. ఇది ముఖ్యమని దేవునికి తెలుసు. ధనుస్సు అవసరమైనప్పుడు వత్తిడికి గురౌతుంది, మిగతా సమయంలో విశ్రాంతి తీసుకోవాలి మన విషయంలో కూడా అంతే. డబ్బును ఏ విధంగా వాడుతామో అదే విధంగా సమయాన్ని వాడుకోవాలి. వృథా చేస్తే చింతించాల్సి ఉంటుంది. అర్థ వంతంగా ఖర్చు చేయాలి. భవిష్యత్ ప్రయోజనం నిమిత్తం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలి భవిష్యత్ కొరకు పెట్టుబడిగా విశ్రాంతి కోసం వినోదాలను వాడుకోవాలి. సంతోష సమయాలను సద్వినియోగ పరచుకొనుట ద్వారా భవిష్యత్ కోసం ఆరోగ్యంగా ఉల్లాసంగా మనం ఉండగలం.

దేవుని ప్రాధాన్యతలలో సమానంగా నీ ప్రాధాన్యతలను ఉంచుకోవాలి. దీనిని గురించి ప్రార్థించుము. చెప్పడం ఒక ఎత్తైయితే పాటించడం మరొకెత్తు. సరైన ప్రాధాన్యతను కల్గి ఉండడం గొప్పే గాని అందుకు చెల్లించాల్సిన మూల్యం గొప్పది కొన్నింటికి 'నో' అని చెప్పాల్సి ఉంటుంది. అది ఎంతో కఠినమైన పని. పని చేయుటకు, మన గురించిన శ్రద్ధ, సోమరితనం, లోభత్వం ఇతరులను మెప్పించుటకు చేసే పని

మున్నగున్నవి. మనం చేసే పనిలోనే మనం విలువను, సంపదను వెతుకుతుంటే దానిని మానుకోనడం కష్టం, చెల్లించాల్సిన మూల్యం ఉంటుంది అయితే అది ఎంతో తగినది. సమయం మనం కలిగివున్న గొప్ప సంపద, దానిని ఒక సారి మాత్రమే వాడగలం కాబట్టి దయ చేసి తెలివిగా వాడుకొనుము.

దైవిక ప్రాధాన్యతలను కలిగి ఉండుటకు సహాయపడే లేఖన భాగాలు: సామెతలు 3:1-35; మత్తయి 6:25-34;ఎఫెసీ 5:15; యాకోబు 4:17

చూడుము - 30 అధికంగా పని చేయుట.

32. బహుళ వ్యక్తిత్వాలు
మూలం : అపవిత్రాత్మల ప్రభావం
అవసరమైన ఆత్మఫలము (గలతీ 5:22-23)

భిన్నమైన వ్యక్తిత్వాలను కల్గిఉన్న వ్యక్తిని నీవు కౌన్సిలింగ్ చేస్తూ ఉంటే నీవు ఆధ్యాత్మిక పోరాటాన్ని ఎదుర్కొంటున్నావు ఒకే వ్యక్తి నుండి భిన్న స్వరాలు వింటూ ఉంటే, సమయానుకూలంగా వారి వ్యక్తిత్వాలు మారుతూ ఉంటే, వారిలో అపవిత్రాత్మలు పని చేస్తున్నాయి అని చెప్పుటకు గొప్ప సూచిక. ఇలాంటి వ్యక్తిని ఎదుర్కోని ప్రతి సారి యేసు, అపవిత్రాత్మలను గద్దించెను, అవి ఆ వ్యక్తిని విడిచి వెళ్లేను ఆ వ్యక్తి స్వస్థ చిత్తుడైయ్యే వాడు.

అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకు యేసే మన మాదిరి. ఆయన పరిచర్య ఆరంభంలో అనేకమైన దయ్యాలను ఆయన వెళ్లగొట్టెను (మత్త 4:23-24; మార్కు 1:34,39) గదరేనులో ఇద్దరి వ్యక్తులలో నుండి అపవిత్రాత్మలను వెళ్లగొట్టెను (మత్తయి 8:28-34; మార్కు 5:1-17;లూకా 8:26-36) కనాను స్త్రీ కుమార్తెలో నుండి దయ్యాలను వెళ్లగొట్టెను (మత్తయి 15:22-28;మార్కు 7:25-29). దయ్యము పట్టిన వ్యక్తిని స్వస్థపరచెను (మార్కు 1:21-28; లూకా 4:33-36) మూర్ఛవ్యాధి గల బాలుని బాగు చేసేను (మత్త 17:14-20), మగ్దలేని మరియ నుండి ఏడు దయ్యములను వెళ్లగొట్టెను, ఇతర అనుచర స్త్రీలలో నుండి కూడా (లూకా 8:2; మార్కు 16:9).

దయ్యాలను యేసు ఎలాగు వెళ్లగొట్టెను? వెళ్లగొట్టక ముందు గద్దించాడు (వాటి శక్తి తీసివేసెను) (మత్త 17:18;లూకా9:42) తరువాత ఆయన వాటిని బయటికి పంపి వేసెను (మార్కు 1:39), నోటి మాట చేత చేసెను (మత్త 8:16). ఎలాంటి ఆచారకర్మ కాండలను చేయలేదు. దయ్యాలను ఆయన మాట్లాడనీయ లేదు (మార్కు 1:34;లూకా 4:41) ఒక్కసారి గుంపు నాయకునికి అవకాశం ఇచ్చెను (మార్కు

5:9). ఆయనను గురించి చెప్పే అవకాశమియ్యలేదు (మార్కు 1:25;లూకా 4:35;మార్కు 3:11-12). నోరు మూసుకొని బయటికి రమ్మన్నాడు (లూకా 4:35;మార్కు 1:25). మరికొన్ని సార్లు వెళ్లి పొమ్మన్నాడు (మత్త 8:32) మరి కొన్ని సార్లు దూరం నుండే వెళ్లగొట్టెను (మత్తయి 15:21-28;మార్కు 7:24-30) వెళ్లగొట్టాక, తిరిగి రావొద్దని గద్దించెను (మార్కు 9:25).

ఆయన శిష్యులు కూడా దయ్యాలను వెళ్లగొట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. యేసు వారికి శక్తినిచ్చి వాడమని ఆజ్ఞాపించారు (మత్త 10:1;లూకా 10:17;మార్కు 6:7,16:17) వారి పరిచర్యలో భాగంగా వారు దయ్యాలను వెళ్లగొట్టారు (మార్కు 9:38;లూకా 10:17); పౌలు కూడా దయ్యాలను వెళ్లగొట్టెను (అ.కా 16:16-18, 19:12) అలాగే ఫిలిప్పు కూడా (అ.కా 8:7) దేవుని మీద ఆధారపడక తమ స్వశక్తితో చేయుటకు ప్రయత్నించినప్పుడు వారు విఫలులైయ్యారు (మార్కు 9:18,28-29).

అపొస్తలులు దయ్యాలను ఎలాగు వెళ్లగొట్టారు? పౌలు కూడా నోటి మాట బట్టి వెళ్లగొట్టెను. యేసు నామంలో బయటికి రమ్మని ఆజ్ఞాపిస్తున్నాను అన్నాడు (అపొ.కా 16: 16-18). పౌలు తన ప్రతినిధియని దేవుడు చూపిస్తున్న సమయంలో ఆయన అంగి అంచును తాకిన వారు సహితం విడుదల పొందిరి (అ.కా 19:12). అది ప్రత్యేకమైన సంఘటన అనుసరించాల్సిన మాదిరి కాదు దేవునిచే నడిపింపబడి ఎలుమ (గారడివాడు)లో వున్న దయ్యాలను ఓడించాడు. దేవుని కార్యానికి ఆటంక కల్గించకుండు నిమిత్తము అతన్ని గ్రుడ్డి వానిలా చేశాడు (అ.కా 13:6-12).

సాతాను ఓడిపోయిన శత్రువు, గర్వం వలన అతడు పరలోకంలో ఉన్నత స్థలం నుండి త్రోసివేయబడెను (యెహె 28:16;లూకా 10:18; యెషయా 14:12). అతనికి ఏదేనులో తీర్పు తీర్చబడింది (యోహా 12:31) మహాశ్రమల కాలంలో అతడు భూమ్మీదికి వెళ్లగొట్టబడును (ప్రకట9:1;12:7-12) వెయ్యేండ్లపాలనలో బంధింపబడును (ప్రకట 20:13) మండుచున్న అగ్ని గుండంలో పడద్రోయబడును (ప్రక 20:7-10; యెషయా 27:1; 40:23-24, 2 థెస్స 2:8) మరింత సమాచారం కోసం **ఆధ్యాత్మిక పోరాటం** అనే నేను వ్రాసిన గ్రంథాన్ని చదువుము.

ఆధ్యాత్మిక పోరాటం గురించి చెప్పే లేఖన భాగాలు: 1 కొరింథీ 16:13; 1 యోహా 5:5; 1 పేతురు 3:21-22; 5:8; 1 థెస్స 5:8,7; 2 కొరింథీ 10:4; 2 తిమోతి 2:1-5; కొలొస్సి 1:16; ఎఫెసీ 1:21; 6:10-20; గలతీ 5:17; హెబ్రీ 2:8; యాకోబు 4:7; మత్తయి 6:24; ఫిలి 4:6; ప్రకటన 12:11; రోమా 8:5-6; 38-39; 13:12.

సి. సంబంధానికి సంబంధించిన సమస్యలు (ఇతరులతో కలిసిపోవుట)

ఇద్దరి మధ్యవున్న సంబంధాల శక్తిని గురించి మనం తెలుసుకుందాం. సన్నిహిత సంబంధంలోవున్న సమస్యలు ముందు చెప్పబడిన సంబంధాలలోవున్న సమస్యలకు భిన్నంగా ఉంటాయి. మరింత సమాచారానికి నేను వ్రాసిన **" వివాహం మరియు పరిచర్య "** అనే గ్రంథాన్ని చదవండి.

1 . వివాహానికి ముందు కౌన్సిలింగ్
మూలకారణం : స్వార్థం
అవసరమైన ఆత్మఫలం - విధేయత, సేవా (గలతీ : 22-23)

జీవితంలో అతి ముఖ్యమైన నిర్ణయం - యేసును రక్షకునిగా అంగీకరించడం, రెండవ అతి ముఖ్యమైన నిర్ణయం జీవిత భాగస్వామిని ఎంచుకొనుట. అనేకులకు ఇది అతి కష్టమైనది, మరి విశేషంగా దేవుని చిత్తాన్ని వెతకని వారికి. ఈ విషయంలో పొరపాటు జరిగితే పర్యవసానాలు జీవితకాలం బాధిస్తాయి. సమ్సోను అవిశ్వాసియైన ఫిలిష్తీయురాలిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు (న్యాయాధి 14వ అధ్యా), దావీదు మీకాలును పెండ్లి చేసుకోవాలనుకున్నాడు (1సమూ. 18 అధ్యా.), దీనా షెకెము వాడిని పెండ్లి చేసుకోవాలనుకుంది (ఆది. 34 అధ్యా). ఎంపికను దేవునికి వదిలేసిన రూతు, బోయజులు (రూతు 3), ఇస్సాకు రిబ్కాలు (ఆది. 24) యోసేపు మరియలు (మత్త.1; లూకా 1) ఎంతో సంతోషంగా జీవించారు.

యోసేపు, మరియ- వీరు విశేషమైన వారు ఎందుకంటె వీరు తమ జీవిత భాగస్వామి కంటే దేవుని ముందుగా పెట్టుకున్నారు. వారికంటే కూడా భాగస్వామిని ముందుగా పెట్టుకున్నారు. మరియ దేవుని కుమారుని కనడానికి యోసేపును కూడా వదలు కోవడానికి సిద్ధపడింది. ఎందుకంటే తాను ఎలాగు గర్భం ధరించిందో అతడు అంగీకరించడని భావించింది. అంగీకరించినా పెండ్లి చేసుకుంటాడని అనుకోలేదు (లూకా 1: 26-38), అలాగే యోసేపు కూడా ఆమెను పెండ్లి చేసుకోకూడదని భావించి దేవునికి విధేయుడైయ్యాడు (మత్త 1:18-25) పెండ్లి కాక ముందే తల్లికాబోతున్న మరియను అవమానపరచనొల్లక ఆర్థికంగాను, సామాజికంగాను నష్టపోవుటకే సిద్ధపడ్డాడు. ఆమె అతని నమ్మినా, విభేదించినా, మధ్యరాత్రి ఐగుప్తునకు పారిపోవాలంటే అతని వెంబడించింది (మత్త 2:13-14). విజయవంతమైన వివాహానికి దేవునియందు నమ్మిక ఉంచాలి.

సరైన జీవిత భాగస్వామిని పొందుటకు ఏ ఏ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలో చూద్దాం :

యవ్వన ప్రాయ దశలు – యవ్వనప్రాయం రాక ముందు చిన్నతనంలో మన, ఆడ పిల్లల మధ్య అయిష్టత ఉంటుంది – వారితో కలిసి పనిచేయుటకు ఇష్టపడరు. వారు ఎడమొఖం, పెడమొఖం గల్గి ఉంటారు – దేవుడు వారిని చిన్న పిల్లల నుండి యౌవనస్తులుగా మార్చినప్పుడు, అకస్మాత్తుగా ఒకరినొకరు గుర్తుంచుకోవడం మొదలుపెడతారు. జరిగిన మార్పును బట్టి ఆశ్చర్యపడతారు.

మొట్టమొదట వారి ఆడతనాన్ని, మగతనాన్ని అంగీకరించడం నేర్చుకోవాలి. ముందు స్వలింగం వారిలో తరువాత భిన్నలింగం వారిలో. భిన్న లింగం వారితో స్నేహం చేయడం వారి యవ్వనప్రాయాన్ని అర్థం చేసుకొనుటకు దోహదపడుతుంది. ఎలాంటి స్వభావాన్ని వారు ఇష్టపడతారో, ఏ లక్షణాలు వారికి అయిష్టమో తెలుసుకోగల్గుతారు. వారితో ఏ విధంగా సంభాషించాలో కూడా తెలుసుకుంటారు.

స్వభావాలు మరియు వివాహం : సంగ్వేన్ స్వభావం గలవారు –ఎల్లప్పుడు సరదాగా ఉండేవారు ఇతరులను ఆకర్షిస్తుంటారు, ఇతరులను తమ వెంట త్రిప్పుకుంటారు. స్వార్థపరులు, వారికి నైతికత నేర్చుకోవలసిన అవసరం ఉంది, ఇలాంటి స్వభావం గలవారికి ప్రేమించే, సరిగ్గా స్పందించే, అనురాగాన్ని కనబరిచే భాగస్వామి అవసరం.

కొలెరిక్ స్వభావం గలవారు – లక్ష్యాన్ని చేరుకొనుటకు వేగిరపడుతూ ఉంటారు. జీవిత భాగస్వామిని చేరుకొనుటకు చేయవలసినదంతా చేస్తారు. అయితే హృదయాన్ని గెలుచుకున్న తరువాత వారిని సంతోషపెట్టాలని యత్నించారు. వారు ఉద్వేగం మీదే శ్రద్ధ నిలుపుతారు. వారు ఉద్వేగపరంగా పరిపక్వత చెందాల్సి ఉంది (వాటిని నిర్లక్ష్యం చేసి, అణచుకునే బదులు) వీరికి భద్రతగల, పరిపక్వత గల్గి సత్యాన్ని ప్రేమతో చెప్పేవారు కావాలి.

మెలన్‌కోలిక్ స్వభావం గలవారు – ఇతరుల నుండి, తమనుండి ఎంతో ఆశిస్తారు. సున్నిత మనస్కులు, జీవిత భాగస్వామి కోసం ఎంతైనా త్యాగం చేస్తారు అయితే వారిమీద వారు దృష్టిని నిలుపుకొనే వారిగా అప్పుడప్పుడు ప్రవర్తిస్తారు. భేషరతు ప్రేమను చూపించుటకు వారికి దేవుని సహాయం అవసరం, తేలికగా బాధపడని, ప్రోత్సహించే, మద్దతు తెలిపే వ్యక్తిని వారు వివాహమాడాలి.

ప్లెగ్మెటిక్ స్వభావం గలవారు – వ్యక్తులు, మృధుత్వాన్ని బట్టి, అంగీకరించే స్వభావాన్ని బట్టి ఇతరులను ఆకర్షిస్తుంటారు. వారు తెలియకుండానే మనుష్యులను తమ వైపు మళ్లించుకోగల సమర్థులు. ఇతరులకు ప్రాధాన్యత నిచ్చుటకు, ప్రేమను చూపించుటకు, భయాన్ని జయించుటకు యేసు సహాయం అవసరం వీరికుంది.

విసుక్కోకుండా, వారిలోవున్న శ్రేష్టమైన వాటిని బయటికి తీయగల ఇలాంటి వారికి అర్థం చేసుకొని ప్రోత్సహించే వ్యక్తి జీవిత భాగస్వామిగా కావాలి.

అంతర్ముఖులు, కలగలుపు గల వ్యక్తులు వివాహం చేసుకొనుటకు ఇష్టపడతారు. కలగలుపుకునే ఇద్దరు లేదా ఇద్దరు అంతర్ముఖులు అరుదుగా వివాహం చేసుకోవడం కూడా బహు అరుదు. పరస్పర్ప విరుద్ధ స్వభావాలు ఆకర్షించుకుంటారు. ఒకరి బలాలు మరొకరి బలహీనతలను సమతుల్య పరిస్తే అది అన్యోన్యత. బలహీనతలేమిటో కూడా గ్రహించాలి. జీవిత భాగస్వాములు సాధారణంగా ఒక స్వభావం ప్రభావితంగా ఉంటే మరొకరిలో స్వభావం ద్విగువశ్రేణిగా ఉంటుంది. ఆ విధంగా కలిసిపోయిన జంటలు పదికాలాలు నిలుస్తాయి.

జన్మక్రమము, వివాహం : జ్యేష్ఠ సంతానం బాధ్యత గల్గి ఉంటారు ఇలాంటి వారు మరో జ్యేష్ఠ సంతానాన్ని లేదా ఏక సంతానాన్ని అరుదుగా వివాహం చేసుకుంటారు. మధ్య వరుసలో పుట్టిన వారు చక్కటి ఎంపికచేసుకుంటారు వారికి ఎలాగ రాజీపడాలో, ఇబ్బందులను ఏ విధంగా దూరంగా ఉంచుకోవాలో తెలుసు. సాధారణంగా ఇద్దరు మధ్య వరుసలో పుట్టిన వారు పెండ్లి చేసుకోరు. ఇద్దరు ఇబ్బందులకు దూరంగా ఉండాలనే చూస్తారు. ఇలాంటి కుటుంబంలో వున్న చిన్న పిల్లలకు ఓపికతో వ్యవహరించే జీవిత భాగస్వామి కావలెను.

బైబిలు ప్రకారం బాలుర, బాలికల సంబంధాలు : "నీవు ప్రేమించిన వ్యక్తినే పెండ్లిచేసుకో" అని లోకం చెబుతుంది. బైబిలు ఏమిచెబుతుందంటే "నీవు పెండ్లి చేసుకున్న వ్యక్తినే ప్రేమించుము" (ఎఫెసీ 5:25; తీతు 2:4) సరైన వ్యక్తి దొరికేదాక ప్రయత్నిస్తూనే ఉండుము అని లోకం చెబుతుంది. సరైన వ్యక్తి దొరికేదాక నీ హృదయంలో ఏ వ్యక్తికి స్థానం ఇవ్వొద్దు అని బైబిలు చెబుతుంది. నీకు నచ్చిన సరైన వ్యక్తి కోసం నీ శరీరాన్ని భద్రంగా కాపాడుకొనుము అని బైబిలు చెబుతుంది. (శారీరక కన్యత్వం) అలాగే సరైన వ్యక్తి కోసం నీ హృదయాన్ని కూడా కాపాడుకోవాలి (ఉద్వేగపరమైన కన్యత్వం)

"అన్నదమ్ములని యౌవనులను, అక్క చెల్లెంద్రని పూర్ణ పవిత్రతో యౌవన స్త్రీలను హెచ్చరించుము" (1తిమో 5:1). ఇక్కడ పౌలు బాలుర, బాలికల సంబంధాన్ని గురించి మాట్లాడక పోయినా ఇక్కడ చూపించిన సూత్రాలు అందరికి వర్తిస్తాయి. దేవుడు స్పష్టంగా ఒక వ్యక్తిని జీవిత భాగస్వామిగా చూపించేంత వరకు బాలురు, బాలికల సంబంధాన్ని ఒకరినొకరు అన్న చెల్లెల మాదిరి భావించాలి.

క్రైస్తవుడు క్రైస్తవరాలిని మాత్రమే పెండ్లి చేసుకోవాలని దేవుని వాక్యం స్పష్టంగా

చెబుతుంది (2 కొరింథీ 6:14-16) ఇరువురు కూడా విశ్వాసులై యేసు కొరకు జీవిస్తూ ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉండాలి (2కొరింథీ. 2:3). దేవుడు వారిని ఏ విధంగా ఉండాలని నిర్ణయించాడో ఆ విధంగా ఉండేవారై ఉండాలి (1కొరింథీ 7:39) ఒకరినొకరు భేషరతు ప్రేమనే కలిగి ఉండాలి (1కొరింథీ13). ఒకరికంటె ఒకరు అధికంగా గౌరవించుకోవాలి, దేవునికి ప్రథమ స్థానం ఇవ్వాలి (ద్వితియో 24 :5). ఇలాంటి వివాహ సంబంధం స్నేహబంధాన్ని మూలంగా కలిగి ఉంటుంది. ఇద్దరు ఒకే లక్ష్యాన్ని కల్గి ఉండాలి. ఇద్దరి మధ్య శారీరక, మానసిక ఆకర్షణ కూడా ఉండాలనుకోండి!

విశ్వాసినే పెండ్లి చేసుకోవాలి అని చెప్పే లేఖన భాగాలు: నిర్గమ 34:12,16, ద్వితి 7:3-4; యెహో 23: 12-13; ఎజ్రా 9:1-2; నెహెమ్యా 13-23-27; సామెతలు 15:1; ఆమోసు 3:3; 2కొరింథీ 3:2-3; 6:14-16; 7:12-16.

జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకొనుటలో ఉపయోగపడే లేఖన భాగాలు: నిర్గమ 34:16; ద్వితి 7:3-4; సామె12:4;18:22;19:14;22:24-25; 31:10-11,30 1 కొరింథీ 5:11; 7:39; 15:33-34; 2కొరింథీ 6:14-18, యాకోబు 4:4, ఎజ్రా 9:12.

2. వివాహ సమస్యలు
మూలకారణం : పాప స్వభావం, స్వార్థం, భయం, కోపం
అవసరమైన ఆత్మఫలం - (గలతీ 5:22-23) అన్నియు

వివాహ సమస్యలకు పరిష్కారాన్ని సూచించక ముందు దైవిక వివాహం ఏ విధంగా పని చేస్తుందో తెలుసుకోవాలి, మెకానిక్ ఇంజన్ ఏ విధంగా పనిచేస్తుందో తెలుసుకుంటెనే పని చేయని ఇంజనును సరి చేయగలడు. కాబట్టి ముందు దేవుని దృష్టిలో వివాహం అంటె ఏమిటో చూద్దాం. ఎందుకనగా దేవుడు వివాహ వ్యవస్థను కనుగొన్నాడు, సృష్టించాడు గనుక. మరింత సమాచారం కోసం. **" వివాహం మరియు పరిచర్య"** అనే గ్రంథాన్ని చదవండి.

వివాహం నిమిత్తం దేవుని అసలు ఉద్దేశం - ఒక ఇంటిని నిర్మించినట్లే వివాహాన్ని నిర్మించుకోవాలి. ఇంటి నిర్మాణాన్ని చేపట్టకముందు **'నమూనా'** కావాలి. ఆది 2:18-25లో వివాహం కోసం దేవుని **'నమూనా'ను** చూస్తాము.

ఆది 2:18- మరియు దేవుడైన యెహోవా- వరుడు ఒంటరిగా నుండుట మంచిదికాదు - మొదటి సారి మంచిదికాదని దేవుడు చెబుతున్నాడు. కారణం, నరుడు ఒంటరిగా నుండుట. ఆదాము దేవునితో నడిచినా, మాట్లాడినా ప్రాథమిక

అవసరం - సహచరత్వానికి దూరమైయ్యాడు. ఒంటరిగా ఉండుటకు నరుడు సృష్టింపబడలేదు, దేవుడు ఆయనకు పెంపుడు జంతువును, టీవి, లేదా మరో నరుని ఇవ్వలేదు. హవ్వనిచ్చాడు - "వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదునను కొనెను"

సాటియైన సహాయము - ఖాళీ స్థలాన్ని నింపగల వ్యక్తి మన అవసరాలను తీర్చే దేవునికి ఇదే మాట వాడబడింది (1సమూ 7:12; కీర్త 22:11,19; 46:1) నరుని ఖాళీ స్థలాన్ని తీర్చుటకు స్త్రీని సృష్టించెను. స్త్రీ ఏఏ విషయంలో బలహీనురాలో పురుషుడు ఆయా విషయాలలో బలవంతుడు. పురుషుడు ఏఏ విషయాలలో బలహీనుడో, స్త్రీ ఆయా విషయాలలో బలవంతురాలు. మొత్తానికి, పురుషులు లక్ష్యాన్ని, హేతుబద్రతను కల్గి ఉంటారు గాని స్వానుభూతుని, సున్నితమైన భావోద్రేకాలను కలిగి ఉండరు. స్త్రీలు దీనికి భిన్నంగా ఉంటారు అందుకే స్త్రీని సృష్టించాడు. స్త్రీ పురుషులు ఒకరికొకరు సహకరిస్తూ జీవించాలి. పోటి పడుతూ కాదు. కాబట్టి, వివాహంలో ఇద్దరు కలిసి జీవితాన్ని పంచుకోవాలి, సంబంధాలను దృఢపరచుకోవాలి.

ఆది 2:23- "అప్పుడు ఆదాము ఇట్లనెను - నా ఎముకలలో ఒక యెముక, నా మాంసంలో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడును" హెన్రీ మాత్యుగారు ఈ విధంగా వాఖ్యానించారు- "హవ్వ ఆదాము తల నుండిచేయబడలేదు అలాగైతే ఆమె అధికారం చెలాయించేది, పాదంనుండి తీయబడలేదు అలాగయితే ఆదాముచే త్రొక్కబడేది గాని తన ప్రక్కటెముకలో నుండి, హృదయానికి దగ్గర నుండి సంరక్షించుటకు, ప్రేమించుటకు తీయబడెను".

దేవుడు ఆదాము కొరకు సరైన స్త్రీని ప్రక్కటెముక నుండి సృష్టించాడు, ఆమెను ఆదాముకు ఇచ్చేశాడు, ఆదాము తనకు తాను సంపూర్ణుడు కాదు. స్త్రీ లేకుండా పురుషుడు సంపూర్ణుడు కాదు. వివాహాలు పరలోకంలో జరుగుతాయని అంటారు. అది ఒక కిట్స్ రూపంలో వస్తాయి నీవు వాటిని అమర్చుకోవాలి అది నిజమే. దేవుడు నమూనాను ఏర్పాటు చేశాడు గాని, మనిషి అన్నింటిని అమర్చుకోవాలి తరువాత వచనం ఎలాగు అమర్చుకోవాలో చెబుతుంది.

ఆది 2:24." కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడచి తన భార్యను హత్తుకొనును వారు ఏకశరీరమై యుందురు" చాలా ప్రాముఖ్యమైన వచనం బహుశా ఆదికాండాన్ని వ్రాస్తున్నప్పుడు వ్యాఖ్యానంగా మోషే కలిపి ఉంటాడు. ఈ మాటలను వ్రాయుటకు దేవుడే ప్రేరేపించాడు. యేసు (మత్త 19:5-6) మరియు పౌలు (1కొరింథీ 6:15-16) వాటి ప్రాధాన్యతను గుర్తించి ఉటంకించారు. వివాహం కొనసాగుటకు సహాయపడు బైబిలులో ముఖ్యమైన వచనాలు ఇవి:

"విడిచి" అనగా విడిచిపెట్టుట, దూరంగా ఉండుట మన తల్లిదండ్రుల పట్ల బాధ్యతను కల్గి ఉంటూనే మన మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలకు ఇక ఏ మాత్రం వారి మీద ఆధారపడము. సంబంధం మారుతుంది. మన అవసరాలను మన జీవిత భాగస్వామి మీదికి నెట్టాలి. దీనిని చేయలేక పోవుట వలననే వివాహంలో సమస్యలు తలెత్తుతున్నాయి.

"హత్తుకొనుట" – సాన్నిహితంగా ఉండుట. ఎముకకు చర్మము అంటిపెట్టుకొని వున్నట్లు. వివాహం నూటికి నూరుశాతం అంకిత భావంలో ఉండుట. మరణం వరకు విడిపోకూడదు. ఎలాంటి విభేదాలు విడిపోవుటకు కారణం కాకూడదు.

"ఏకశరీరము" – విడిచి, హత్తుకొనుట ద్వారానే సాధ్యం రెండు పార్శ్విక వ్యక్తులు కలిసిపోయి ఏక శరీరాలుగా నూతన వ్యక్తిగా సృష్టింపబడడం. మనస్సు, శరీరము హృదయం కలిసిపోవడం. వంట చేసేటప్పుడు అనేకమైన పదార్థాలను కలుపుతాము, అయినా వేటి రుచి వాసన వాటికి ఉండినట్లే వివాహంలో ఇద్దరు వ్యక్తులు కలిసిపోయినా వ్యక్తిత్వపు గుణ లక్షణాలు అలాగే ఉంటాయి. వివాహంలో ఒక నూతన వ్యక్తిగా మారిపోతాము, జీవిత భాగస్వామి లేకపోతే అసంపూర్ణులుగా మిగిలిపోతాం.

"ఉందురు" ఇది ఒక ప్రక్రియ, నిరంతరం కొనసాగుతుంది. ఒక్క సారి జరిగేదికాదు. జీవితకాలం పడుతుంది పూర్తి అగుటకు. ఈ రోజుల్లో ఎంత మంది దంపతులు పరిపూర్ణతను పొంద గలుగుచున్నారు?

ఆది 2:25 – అప్పుడు ఆదాము అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా ఉండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి.

దంపతులు విడిచి, హత్తుకొని ఏక శరీరంగా మారినప్పుడు సిగ్గు వారిరువురి మధ్య ఉండదు. అన్యోన్యతను (శారీరక, ఆధ్యాత్మక, మానసిక, ఉద్వేగపరమైన) వారు అనుభవిస్తారు. కేవలం శారీరక అన్యోన్యత మీద ఆధారపడి ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలువదు. లైంగికత ఉద్వేగపరంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా అన్యోన్యతను పెంచితే మానవ జాతికి అది దేవుని అతి గొప్ప వరంగా మారుతుంది.

భర్త ప్రేమించే నాయకునిగా ఉండాలి: ప్రేమింపబడుట అనే అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. అది మానవ ప్రాధమిక అవసరం. నీవు ప్రేమించ బడుచున్నావని తెలిస్తే దేనినైనా సాధించ గలవనే నమ్మకం కుదురుతుంది. ప్రేమకు నోచుకోకపోతే శూన్యతను అనుభవిస్తాం. ప్రేమ కోసం కొందరు దేనికైనా తెగిస్తారు. ప్రేమను పొందుటకు అనేక ప్రత్యామ్నాయాలు గలవు, అయితే అవి ప్రత్యామ్నాయాలే, నిజమైన ప్రేమకు సాటిరావు.

తమ భర్తల నుండి స్త్రీలు ప్రేమను ఆశిస్తారు. పూర్తిగాను, సంపూర్ణంగా ప్రేమింపబడుచున్నామనే భరోసా వారికి అవసరం. ప్రేమతో భర్తకు సమస్తాన్ని అర్పించే స్త్రీ గాయపడే అవకాశం కూడా ఎక్కువే. భర్త ప్రేమను పొందుతూవున్నప్పుడు స్త్రీకి భద్రతా భావం కలుగుతుంది. భర్త ప్రేమించడమే కాక భార్య భర్తను ప్రేమను గుర్తించేలా చూడాల్సిన బాధ్యత భర్తదే.

ప్రేమ నిర్వచనం : 1కొరింథీ 13– ప్రేమను గుంచి చెప్పే బైబిలులు ముఖ్యమైన అధ్యాయం. ప్రేమ దీర్ఘకాలం సహించును. దయ చూపించును. ప్రేమ మత్సరపడదు, ప్రేమడంబముగా ప్రవర్తింపదు. అది ఉప్పొంగదు. అపకారమును మనస్సులో ఉంచుకొనదు. ప్రేమ అనే చోట నీ పేరు పెట్టి చదివితే ఎలాగుంటుంది? ఎక్కడెక్కడ సరిదిద్దుకోవలసి ఉంటుంది?

ప్రేమకు గ్రీకు భాషలో మూడు పదాలు వాడబడుచున్నవి. "ఎరోస్" లైంగిక సంబంధమైన ప్రేమ. (ఎరోటిక్ లవ్) మరో పదం–"ఫిలియో"– స్నేహితుల మధ్య ఉండే ప్రేమ, ఫిలదెల్ఫియా అంటే సహోదర ప్రేమ మనలను ఆకర్షించే వారిపట్ల మనం చూపించే ఉద్వేగపరమైన స్పందన "నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఎందుకనగా... నీవు ఇలా చేస్తే నిన్ను ప్రేమిస్తాను.

"అగాపే" – మనపట్ల దేవుని ప్రేమ భేషరతు ప్రేమ. అయినప్పటికీ, ఆయనను నేను ప్రేమిస్తున్నాను అని చెప్పడం. అగాపే ఆశించేదికాదు. ఇచ్చేది. త్యాగపూరితమైన ప్రేమ. యేసు మనలను ప్రేమించిన రీతిలో ఇతరులను మనం ప్రేమించడం అగాపే.

దేవుడు మనలను అగాపే ప్రేమతో ప్రేమిస్తున్నాడు, భర్త తన కోసం, ఇతరుల కోసం ఏమి చేయలేని, చేసుకునే స్థితిలో ఉన్నాగాని ఆమె కోసం భర్త సర్వము తానైయుండి చేసే సేవకు అగాపేయే కారణం. మన మందరం ఈ విధంగానే ప్రేమించాలి. భర్తల నుండి భార్యలు ఇలాంటి ప్రేమనే కోరుచున్నారు. ఇదే వారి గొప్ప అవసరం, స్రీలకు ఇది అత్యవసరం.

ఎఫెసీ 5: 25–33 – భర్తలకు తమ భార్యలను ప్రేమించాలని చెబుతుంది. భార్యలు భర్తలను ప్రేమించమని చెప్పడం లేదు భర్తలే తమ భార్యలను ప్రేమించాలి. భార్యలు సహజంగానే భర్తలను ప్రేమిస్తారు అయితే వారు భర్తలను నమ్మాలంటే వారికి దేవుని సహాయం అవసరం ఉంది. అలాగే భర్తలు తమ భార్యలను భేషరతుగా ప్రేమించాలంటె కూడా దేవుని సహాయం అవసరం. ఎఫెసీ 5:25 – పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి అటువలె క్రీస్తుకూడా సంఘమును ప్రేమించి...

దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను. యేసు మనలను ఏ విధంగా చూసుకుంటున్నాడో ఆ ప్రమాణములోనే మనం మన భార్యలను చూసుకోవాలి. ఇతరులతో పోల్చుకోకూడదు. యేసు మనకు ప్రమాణము.

యేసు ప్రేమను గురించి విన్నప్పుడు నీ కూతురు ఏ విధంగా అర్థం చేసుకోవాలంటే మా నాన్న మా అమ్మను ప్రేమించినట్లు అని చెప్పాలి. నీ బిడ్డ ఆ విధంగా నీ గురించి చెప్పగలదా?

పురుషుని యొక్క భార్యలు కేవలం ప్రేమించడమే కాదు భార్య ఆ ప్రేమను గుర్తించేలా చూడాలి. దేవుడు నిర్ణయించిన విధంగా కుటుంబం ఉండాలి అంటే ఇది కీలకము థియోడార్ హెస్‌బర్గ్ అనే*భక్తుడు ఈ విధంగా పలికెను* –*“ఒక తండ్రి తన పిల్లలకు చేసే మేలు ఏమిటంటే వారి తల్లిని ప్రేమించడమే.”*

నీ భార్యను ప్రేమించడం అంటే ఏమిటి? యేసు నిన్ను ప్రేమించినట్లే ఆమెను ప్రేమించాలి. నిస్వార్థమైన ప్రేమ, నీ కోసం చనిపోవుటకు యేసు పరము నుండి భువికి దిగివచ్చాడు. భర్తలు తమ భార్యలపట్ల నిస్వార్థమైన ప్రేమను చూపాలి. త్యాగ పూరితమైన ప్రేమ. ఆమె కోసం చనిపోయేంతగా నీవు నీ భార్యను ప్రేమిస్తున్నావా, ఆమె కోసం ప్రతినిత్యం జీవించేంతగా నీవు ఆమెను ప్రేమిస్తున్నావా? నీ స్వంత అవసరాలకంటే ఆమె అవసరాలకు నీవు సమయాన్ని, వనరులను శక్తిని వినియోగిస్తున్నావా?

	పురుషుడు	**స్త్రీ**
అవసరం		**త్యాగపూరిత ప్రేమ**
విధి	**భద్రత ప్రేమ**	

సేవచేయుట : భర్తలు తమ భార్యలే సేవ చేయాలని కోరుతారు అది బైబిలు ప్రకారం సరైన పద్ధతికాదు. పురుషుడే సేవచేయలి. సేవ చేయించుకోవద్దు. యేసు ప్రేమించినట్లే ప్రేమించడంలో సేవచేయడం ఒక భాగం. మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెను (మత్త 20:26-28). *“ నీ భార్య ఏమి చేయగలదు అని అడుగకుము, గాని నీవు ఆమెకు ఏమి చేయగలవో చెప్పుము”* అని జాన్ కెన్నెడీగారు చెప్పారు.

ఇతరులకు సేవచేసే లక్షణం సహజమైనది లేదా తేలికైనది. మనలోవున్న

పాప స్వభావం మనలను స్వార్థపరులుగా చేస్తుంది. అదనంగా, భార్యలకు కూడా పాప స్వభావం ఉంటుంది. పరిపూర్ణమైన భార్యలకు సేవ చేయవచ్చు నేమో గాని అసంపూర్ణులకు? అయితే అలాంటి వారికి కూడా సేవచేయాలంటే మనం యేసులా మారాలి అది ముఖ్య విషయం! ఒక పరిశుద్ధునిగా నీ భార్యను ప్రేమించడం వాస్తవానికి అగాపే ప్రేమలో ప్రేమించడం కాదు. పాపియని ఆమెను ప్రేమించినప్పుడే యేసు ప్రేమించినట్లే ప్రేమించడం. పురుషుని మొదటి స్పందన అది – భేషరతుగా భార్యను ప్రేమించాలి, ఆమె ప్రేమింపబడుచున్నదని తెలుసుకునేలా ప్రేమించాలి. వారిపట్ల పురుషులు వ్యవహరించే తీరును బట్టి స్త్రీలు స్పందిస్తారు.

ముందు పురుషుడే ప్రేమించుటకు చొరవ చూపాలి తరువాత స్త్రీ విధేయత చూపుతుంది అని ఈ క్రింద ఇవ్వబడిన చిత్రం చూపుతుంది. స్పందనగా భర్త ఆమెలో రూపొందించిన విషయాలనే భార్య అద్దంలో ప్రతిబింబిస్తుంటుంది; ప్రేమ, భద్రత, కల్గి ఉండడం లేదా లేకపోవడం. ప్రేమించడం మొదటిగా రావాలి. యేసు మనలను ముందుగా ప్రేమించాడు. ఇప్పుడు విధేయతతో మనం స్పందిస్తున్నాము.



“తనను తాను ఏ విధంగా ప్రేమించుకుంటాడో ఆ విధంగా తన భార్యను ప్రేమించాలి” – ఎఫెసీ 5లో క్రీస్తు మనలను ప్రేమించినట్లు మాత్రమే గాక తనను తాను ప్రేమించుకొను రీతిలో ప్రేమించాలి. – 28-29- “అటు వలెనే పురుషులు కూడ తమస్వంత శరీరములవలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించువాడెవడునూ లేడు గాని ప్రతి వాడు దానిని పోషించి సంరక్షించుకొనును”

తనతాను ప్రేమించుకొనుట అనగా వాస్తవిక దృష్టితో ప్రేమించుకొనుట. నేను పరిపూర్ణుడను కానని నాకు తెలుసు, అలాగని వ్యర్థుడను కాను, నన్ను గూర్చి పూర్తిగా నేను ఇష్టపడను, అయినా ఇంకా నా కొరకు శ్రద్ధ చూపుతాను. నాలో కొంత ఇష్టంలేని విషయాలు వున్నంత మాత్రానా అన్నింటిని నాశనం చేసుకోను నా బలాలు, బలహీనతలను హేతుబద్ధంగా యథార్థంగా పేర్కొనగలను. నేను సంపూర్ణుడను కావాలి అని ఆశిస్తాను. నాలో బలహీనతలు లేవని బుకాయించను, అయితే పదేపదే వాటినే గుర్తు చేసుకోను, నా భార్య విషయంలో కూడా నేను ఈ విధంగానే ఉండాలి. ఆమె పరిపూర్ణురాలు కాదని నాకు తెలుసు, అయినా నేను ఆమెను ప్రేమిస్తాను నన్ను నేను

ప్రేమించుకోనుచున్నట్లు బంగారు నియమం ఇది తన భార్య వంటి మీద కప్పబడిన ఒక వెచ్చని కోట్‌ల్లాంటిది భర్త ప్రేమ. ప్రేమతో ఆమె కప్పబడినంత వరకు, ఆమె భర్తకు విధేయత చూపుతుంది. ఆమె స్త్రీ తనాన్ని, విలువను అంగీకరిస్తుంది. అప్పుడు పక్షి గాలిలో ఎగిరినట్లు, చేపలు నీటిలో ఈదుతున్నట్లు సహజంగానే తన భర్తకు తనను తాను లైంగిక సంబంధంలో అర్పించుకుంటుంది. .

రిచర్డ్ హర్వర్‌సన్,అమెరికా సెనేట్‌కెప్టెన్ ఇలా అన్నాడు –" వివాహ సంబంధం నిలకడగా ఉండుటకు నూటికి నూరు శాతం భర్తదే బాధ్యత అని నా దృఢమైన నమ్మకం. భర్తలుగా మనం క్రీస్తును అనుసరించాలి, ఎలాంటి ముడత, కళంకము లేకుండా తన వధువును సిద్ధపరచినట్లు సమస్తం అర్పించుకోవాలి"

ఎలాగు ప్రేమించాలి:– నీ భార్య కోసం అధికమైన ప్రేమను ఎలాగు కలిసి ఉండగలవు? నీ అవసరాలమీద నుండి దృష్టిని ఆమె అవసరాల మీదికి మళ్లించుము. నీ బలహీనతల మీదను, ఆమె బలాల మీద దృష్టిని పెట్టుము. ఆమె పట్ల నీ ప్రేమను అధికం చేయమని దేవుని అడుగుము, ఆయన ఎలా చేస్తాడో గమనించుము. ప్రేమ ఆత్మ ఫలమని గుర్తుంచుకొనుము (గలతీ 5:22). అగాపే ప్రేమను నీవు కలిగి ఉంటావని అనుకోకూడదు. మనలో మన ద్వారా అలాంటి ప్రేమను దేవుడు పుట్టించేలా అనుమతించుము. ఆమె ప్రేమను పొందుటకు నీ వెట్లు ప్రయత్నించావో, ఆ ప్రయత్నాన్ని ఇప్పటికీ కొనసాగించుము ఆమెను, ఆమె అవసరాలను ముందుంచుము.

ఎలాగు నడిపించాలి – పురుషులు కుటుంబానికి నాయకులై నడిపించాలని బైబిలు బోధిస్తుంది. ఆది 3:16;1కొరింథీ 11:3–5; ఎఫెసీ 5:23; 1 కొరిథీ 11:3–10; 1తిమో 2:11–15; 3:4–5; వారు వారి ఇంటిని కుటుంబాన్ని నడిపించాలి. 1తిమో 3:4లో వాడబడిన పదం **"ఏలుట"** అన్ని తానై చేయడం కాదు గాని మార్గదర్శిగా ఉండి నడిపించాలి. కాపరివలె, స్కూల్ ప్రిన్సిపాల్‌వలె, ఒక కంపెనీ చైర్మెన్ వలె. వారికి ఏం చేయాలో మొత్తం ఒక దర్శనం ఉంటుంది అలాగునే జరిగేలా ఇతరులను పురమాయించి, ప్రోత్సాహిస్తారు. చైర్మెన్‌కు సేవ చేయుటకు కంపెనీ ఉండదు. కంపెనీను నడిపించుటకే ఉంటాడు. అబ్రాహాము తన బాధ్యతలను నిర్వర్తించినందుకు దేవుడు సంతోషించాడు (ఆది 18:19) ప్రతి భర్త బాధ్యత నేటికి అదే.

సమకూర్పు – శారీరక అవసరాలను తీర్చుటకు మాత్రమే కాదు, అవి తేలికగా సమకూర్చవచ్చును. ముందుగా **'చూచుట'** – లక్ష్యాన్ని ఏర్పాటు చేసికొని ముందుకు నడిపించాలి. పురుషుడు ఆధ్యాత్మిక, ఉద్వేగపరమైన, మేధాపరమైన నాయకత్వాన్ని తన కుటుంబంకోసం సమకూర్చాలి.

ఎలా చేయాలి? – ప్రేమ పూర్వకమైన నాయకత్వాన్ని ఎలాగు సమకూర్చాలి– "అటు వలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని ఎరిగి యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్ధనలకు అభ్యంతరము కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున కాపురము చేయుడి" (1పేతులు 3:7).

"భార్యలతో కాపురం చేయుడి" – కాపురం చేయుట అంటే కలిసి జీవించుట భార్య, కుటుంబాన్ని భర్త చుట్టుకోవాలి. మొదటి సంతృప్తి ఉద్యోగం, వ్యాపారం నుండి కాదు కుటుంబం నుండి రావాలి. యూదుడు పెండ్లి చేసుకొని ఒక సంవత్సరం పాటు ఏ పనిలేకుండా ఆమెతోనే ఉండాలి (ద్వితి 24:5) మంచి పునాదికి సమయం,కృషి అవసరం.

"సన్మానించాలి" – ఉన్నది ఉన్నట్లుగానే అంగీకరించాలి, ఆమెను మార్చుటకు ప్రయత్నించకుము ఆమె దృష్టితో కూడా ఆలోచించుము (సామె 18:22; కొలొ 3:19).

"బలహీనమైన ఘటము" – శారీరకంగా బలహీనులే గాని నైతికంగా, తెలివి విషయంలో, ఆధ్యాత్మికంగా మాత్రం కాదు. ఇంకో రకంగా చెప్పాలంటే బలవంతులు (జన్మనిస్తారు). శారీరకంగా పురుషులు బలంగా ఉన్నంత మాత్రన వారు స్త్రీలను కొట్టడం, తిట్టడం చేయవద్దు. అలాగే వారికి బరువైన పనులు చేయుమని చెప్పవద్దు. మృధువైనవారు, సున్నిత, సుకుమారులు స్త్రీలు, పురుషులు దున్నపోతుల్లాంటివారు, స్త్రీలు సీతాకోక చిలుకల్లాంటివారు. జ్ఞానము చొప్పున వ్యవహారించాలి – ఆమెచేసే పనులను బట్టి కాక, ఆమె ఒక వ్యక్తి అని గౌరవించాలి. ఆమె నీకు ప్రశస్తమైన సంపద. ఆమె నీకు సమస్తము ఇప్పటికీ ఆమెను మొదటిసారి చూసిన దృష్టితోనే చూస్తున్నావా? ఆమె నీకు ఎంతో విలువైనదని నీవు గ్రహించినట్లు ఆమె గ్రహించగల్గుతుందా? ఆమె ఉద్వేగాలను, భావాలను నీవు అర్థం చేసుకుంటున్నావని ఆమెకు తెలుసా?

"జీవమను కృపావరంలో వారు పాలిభాగస్తులు"– ఆధ్యాత్మికంగా ఆమె నీతో సమమే, ఇద్దరుకలిసి దేవుని సన్నిధిలో నిత్యం గడపబోతున్నారు. నీవలె ఆమె కూడా దేవునికి ప్రాముఖ్యమైనదే నీ పాపాల కోసము ఏ విధంగా యేసు చనిపోయాడో ఆమె పాపాల కోసము కూడా చనిపోయాడు. ఇద్దరు దేవుని కృపను బట్టే బ్రతుకుచున్నారు. ఇద్దరు ఆయన దృష్టిలో ఒక్కటే ఆమె దేవుని కుమార్తె. అలాగే నీవు ఆమెతో వ్యవహారించాలి.

"మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండా"– నీవు నీ భార్యను సరిగ్గా

చూసుకోకపోతే నీ ఆత్మీయ జీవితం కుంటుపడుతుంది. నీవు నీ భార్యతో ఉండాల్సినట్లు ఉండకపోతే దేవునితో కూడా సరిగ్గా ఉండలేవు. ముందు భార్యతో సమాధాన పడితేనే దేవునితో నీవు సమాధానపడగలవు. అందుకే నేమో చాలా మంది భర్తలు ఆత్మీయంగా ఎదుగు బొదుగు లేకుండా ఉన్నారు. అది నిన్ను అధోగతిపాలు చేయకుండా చూచుకొనుము.

ప్రేమించే నాయకునిగా ఎలాగుండాలి?

మానవులకు అసాధ్యమైన భార్యను ప్రేమించి, ఆమెకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చే ఈ పనిని ఎలాగు చేయగలడు? దేవుడు మనలను ఆజ్ఞాపించిన దానిని చేయుటకు సన్నద్ధులను చేస్తాడు. అలాంటి త్యాగ పూరితమైన వైఖరితీని మనం ఎలాగు భార్యలపట్ల, కుటుంబాలపట్ల కల్గి ఉండగలము?

దేవునితో వ్యక్తిగతంగా అన్యోన్య సంబంధాన్ని కల్గి ఉండుట – దేవుని సహజాతీత శక్తి వారికితోడై వుంటే తప్ప ఎవ్వరుకూడా నిరంతరం, ఇతరులకు ప్రాధాన్యత నిచ్చుటలో నిజమైన భావనను కలిగి ఉండలేరు. ఆ విధంగా మొదట కావలసింది రక్షణ. తరువాత ప్రతి దినము దేవుని బలంతో జీవించడం అత్యవసరం. గ్రూపు బైబిలు స్టడీ, కుటుంబ ధ్యానాలు, బైబిలు స్టడీ లేఖనాలను కంఠస్థం చేయడం, వ్యక్తిగత అన్యోన్యతలో ఎదగడం, ఇతర విశ్వాసులతో నిమగ్నమైఉండడం నిరంతరం పాపాలను ఒప్పుకోవడం అత్యవసరము.

త్యాగపూరిత ప్రేమను చూపుటకు అంకిత భావం కావాలి – ఇతరులను సంతృప్తి పరచాలంటే మన కోరికలను త్యాగం చేయాలి. రోమా 12:1-2. మానసికంగా నిర్ణయం చేయాలి. ప్రతి దినము దానిని అభ్యాసం చేయాలి క్షణ, క్షణం కూడా ఆ విధంగా నడుచుకోవాలి. శారీరకంగా దూరం అవ్వొచ్చును (విడాకులు) లేదా ఉద్వేగపరంగా దూరం కావొచ్చును అలాంటి సమయంలో నూటికి నూరు శాతం జీవిత భాగస్వామికి ప్రథమ ప్రాధాన్యతనివ్వలేవు. నీవు సమర్పణగా చేస్తానని ఒప్పుకుంటే తప్ప చేయలేవు. ఒక సారి ఒక ఆసుపత్రిలో నర్స్ కుష్టువ్యాధి గల వ్యక్తి పుండుకు కట్టుకడుతూ ఉండగా ఒకతను ఆమెను చూసి ఇలా అన్నాడు. – '2కోట్ల రూపాయలు ఇచ్చిన ఈ పనిని నేను చేయలేను." అందుకానర్సు బదులిస్తూ – "నేను కూడా చేయనుగాని యేసు నిమిత్తం నేను ఈ విధంగా చేస్తున్నాను". నీవు నీ జీవిత భాగస్వామికి చేయకపోతే నీవు కచ్చితంగా యేసు నిమిత్తమైన చేయగలవు!

ఆత్మఫలములో నింపబడాలి – నీవు ఎంత అంకిత భావం గలవాడవైనా అదొక్కటే సరిపోదు. మన అంకిత భావం పని చేయదుగాని పరిశుద్ధాత్ముడు మనలో పని చేసి

మనం త్యాగపూరితంగా వ్యవహరించేలా చేస్తాడు (గలతీ 5:22-24). మనం కేవలం ప్రేమిస్తున్నట్లు నటిస్తే, మనకు సహనం ఎలా వుందని నటిస్తే లేదా ఋణాత్మకమైన ఉద్వేగాలను అణచి వేసుకుంటే, కొంత కాలం వరకే నటించగలము. మన స్వంత శక్తితో ఇతరులకు ప్రాధాన్యత నిస్తూ జీవించలేము. యేసులో ఉండాలన్న, ఆయన చేసినట్లుగా చేయాలన్న యేసు బలం అవసరం. యేసులా ఆలోచించి పనిచేయలంటే పరిశుద్ధాత్ముడు మనలో పనిచేయాలి. ఆయన మనలో ప్రేమ, సంతోషం, సమాధానం, దీర్ఘశాంతం, దయాళుత్వము, మంచితనం విశ్వాస్యత, సాత్వీకం, ఆశానిగ్రహాన్ని పుట్టిస్తాడు (గలతీ 5:22-23).

యేసు మాదిరిని అనుసరించుము – "మీలో అలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను. మీలో ఎవడు ముఖ్యుడైయుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను" (మత్తయి 20:26-28). ఆయకే మన మాదిరి ఆయనలా మనం ఉండాలి. శిష్యుడు బోధకునికంటె గొప్పవాడు కాడు లేదా దాసుడు యజమాని కంటె గొప్పవాడు కాడు" (మత్త 10:24-25). ఆయనే మనకు మాదిరిని కనబరుస్తూ శిష్యుల పాదాలను కడిగెను (13: 1-17). పురుషులారా, యేసులా ఉండాలకుంటే మీ భార్యల పాదాలను క్రమంగా కడగండి. అలా చేయడం ఒక్కొక్కరికి ఒక్కొరకంగా ఉండవచ్చును, అది మన అహంకారాన్ని దెబ్బ తీస్తుంది అయితే యేసులా ఉండడం అంటే అదే. నీ భార్యకు నీవు దయాపూర్వకంగా చేస్తున్నది యేసు పాదాలను కడుగుచున్నట్లే అనుకొని చేయాలి. అలా చేస్తే ఆయన నిన్ను ఆశీర్వదిస్తాడు. ఆ విధంగానే నీ భార్య కూడా సంతోషిస్తుంది.

కాబట్టి, పురుషులారా, సేవక నాయకునిగా నీవు ఎలా ప్రవర్తిస్తున్నావు? ఏ విషయంలో దేవుడు నిన్ను సరిచేసుకోమంటున్నాడు? ఆరంభించుటకు నీవేమి చేయబోవుచున్నావు?

భార్య లోబడే సేవకురాలుగా ఉండాలి

ఖాళీ స్థలాన్ని పూడ్చేది – భర్తల ఖాళీని పూడ్చుటకే భార్య సృష్టింపబడింది (ఆది 2:18,20) ఆ అవసరాలేమిటో వాటిని ఏ విధంగా నీవు నింపగలవో నేర్చుకొనుము అతనికి నీ అవసరం ఉంది. ఆయన నీకవసరము. నీ అవసరం ఆయన కుందని తెలుసుకోనిమ్ము. నీ అవసరం నాకుంది అని చెబితే అది అతని మనస్సుకు తాకుతుంది. అలాంటి స్త్రీ కోసం పురుషుడేమైనా చేస్తాడు. ప్రేమించబడాలి అనే అవసరాన్ని స్త్రీలో నిర్మించిన దేవుడు, పురుషున్ని సమకూర్చేవానిగా, కుటుంబ నాయకునిగా చేశాడు. పురుషుడు స్త్రీ అవసరాన్ని గుర్తించాలి, స్త్రీ పురుషుని అవసరాన్ని గుర్తించాలి.

అవసరం ఉందనే విషయాన్ని పురుషుడు తెలుసుకోవాలి – తరచుగా పురుషుడు పదవీ విరమణ చేశాడో లేదా ఉద్యోగం లేకుండా ఉంటే, స్వయంవిలువను కోల్పోతాడు. అందుకే ఉద్యోగం పురుష లక్షణం అన్నారు. పనిలో నిమగ్నమైపోతాడు.

	పురుషుడు	స్త్రీలు
అవసరం	సమకూర్పు నడిపింపు	భద్రత ప్రేమ
విధి	త్యాగపూరిత ప్రేమ	లోబడుట గౌరవించుట

ఇంట్లో అతని అవసరం ఉందనే విషయం తెలియని పురుషుడు, అవసరం ఉన్న చోటును లేదా వ్యక్తిని వెతుక్కుంటాడు, అవసరం ఉందనే విషయాన్ని పురుషుడు తెలుసుకోవాలి, అలాగే ప్రేమ అవసరాన్ని స్త్రీ గుర్తించాలి. స్త్రీలు తమ భర్తల అవసరత ఉందని గుర్తించాలి. ఆ విషయాన్ని అతనికి తెలుపకపోతే మరో వ్యక్తి వలలో పడిపోతాడు. ఉద్దేశ పూర్వకంగా లేదా ప్రమాదవశాత్తు. నీవు ప్రేమను పొందకపోతే ప్రమాద అంచున ఎలా ఉంటావో అతను కూడా అలాంటి స్థితిలోకి వెళ్లిపోతాడు అందుకు నీవే కారణమౌతావు.

భేషరతుప్రేమ – దీని అర్థం – అతడు నిన్ను ప్రేమించినట్లే నీవు అతన్ని ప్రేమించాలి. భేషరుతుగా అనురాగాన్ని పంచకుండ ఆపొద్దు (1కొరింథీ 7:4-5) నీ భర్త వలె నీవు కూడా సేవక వైఖరీని కలిగి ఉండాలి. బంగారు నియమాన్ని అనుసరించుము ఎదుట వ్యక్తి నీతో ఎలాగు వ్యవహారించాలను కుంటావో నీవు ఆ వ్యక్తి పట్ల అలాగే వ్యవహారించుము. ఆ వ్యక్తి నీవనుకున్నట్లు వ్యవహారించక పోయినా సరే. అతని నుండి నీవేమి ఆశిస్తున్నావో గమనించుము. ప్రేమించుము అతని అవసరం నీకుందని అతడు తెలుసుకునేలా చేయుము.

సీతాకోక చిలుకలు మరియు దున్నపోతులు

స్త్రీ పురుషుల మధ్య భేదాలను అర్థం చేసుకొనుట వలన ఒకరి నుండి ఒకరు

పురుషుడు	స్త్రీలు
ఆలోచన	ఉద్వేగాలు
మొదట హేతుబద్ధత	మొదట ఉద్వేగాలు
ఉత్పత్తి ముఖ్యం	సంబంధాలు ముఖ్యం
అవసరమైనవాటిని వెంటనే కొనేస్తారు	కొనడాన్ని ఆస్వాదిస్తారు, వెదకుతారు
దీర్ఘదృష్టితో కూడిన ప్రణాళిక రేపటి సమస్యలు	హ్రస్వదృష్టితో కూడిన ప్రణాళిక, నేటి సమస్యలు

ఎలాంటివి ఆశిస్తారో గ్రహించగలము. స్త్రీలు సీతాకోక చిలుకల్లాంటి వారు, పురుషులు దున్నపోతుల్లాంటివారు. సీతాకోక చిలుక చిరుగాలికి కూడా స్పందించే సున్నితత్వాన్ని కలిగి ఉంటుంది. అతి సున్నితంగా స్పందిస్తుంటుంది. ఒక చిన్న రాయి తన రెక్కలకు గాయం చేసిన భరించలేదు, చనిపోయే అవకాశం ఉంది. పురుషులు అల్లాంటి వారు కాదు. వారు దున్నపోతుల్లాంటి వారు, చిరుగాలులకు చలించరు. దృఢంగా ఉంటారు. ఈదురు గాలులకు సహితం స్పందించరు, వారు చేస్తున్న పనిని చేసుకుంటూ పోతారు. తమ చుట్టు ఏమి జరిగిన అంత త్వరగా స్పందించరు. దున్నపోతుల్లాంటి లక్షణం మనుగడకు అవసరము. వారి పాత్రకు ఉద్వేగానికి వారు అలాగేఉండాలి. సున్నితంగా ఉంటే పని జరుగదు. కుటుంబాన్ని కాపాడడానికి అలాగే కఠినంగా ఉండాలి. స్త్రీలు తమ పురుషులు సీతాకోక చిలుకలా లేదా దున్నపోతుల్లా రెండు విధాలుగా ఉండాలనుకోరాదు. వారు అనుకున్న వెంటనే ఒక పాత్ర నుండి మరో పాత్రలోనికి మారాలనుకో కూడదు.

స్త్రీలు, పురుషులు భిన్నమైనవారు. నీలా నీ భర్త ఉండాలనుకోవద్దు, నీవు ఆయనలో ఇష్టపడిన లక్షణాలను నీవు గుర్తు చేసుకొనుము. మొదట ఉన్నట్లే ఉన్నాయి, ఏమి మారలేదు. అయితే నీవు ఆశించేది మారివుంటుంది?

అపజయాల మీద దృష్టిని పెట్టక ఆయనలో వున్న బలహీనతల మీద దృష్టిని పెట్టక ఆయనలోవున్న బలాల మీద దృష్టిని పెట్టుము అతన్ని ఎల్లప్పుడు ప్రోత్సహిస్తూ ఉండుము, జీవన సంరక్షక కవచాన్ని మునిగిపోయే వాడికి అందించినట్లు అందించుము. అంతేగాని రాయి వేసినట్లు విసికించవద్దు అతని అపజయాలను ఎత్తి చూపుట వలన ప్రయోజనం ఉండదు. ఇక్కడ కూడా బంగారు నియమము కలదు – అతని ప్రేమ భాష మాటలతో చెప్పేదైతే అది మరింత నిజము.

అద్దాలు – అతడే విధంగా నడుచుకుంటాడో చూపించుటకు పురుషునికి రెండు అద్దాలు ఉంటాయి. ఆయన భార్య, అతని పని ఈ రెండు అతని విలువను, అర్థాన్ని పురుషత్వాన్ని చూపిస్తాయి. ఈ రెండు అద్దాల ద్వారా అతడు పొందే చిత్రాలు సంతృప్తిని, అసంతృప్తిని కలిగిస్తాయి. ఈ రెండింటిలో భార్య చూపించేది ప్రాముఖ్యమైనవి. ఆమె ప్రతిబింబించే అద్దం సరైనవికాకపోతే పనిలో అర్థాన్ని, సంతృప్తిని, విలువను వెతుక్కుంటాడు కాబట్టి నీవు నీ భర్తను ప్రోత్సాహిస్తూ ఉండుము. ఆయనకు నీ ప్రోత్సాహం అవసరం అది నీ వలననే రావాలి.

భార్య తన భర్త నుండి అవాస్తవికమైన వాటిని ఆశించకూడదు. అలాగే భర్త కూడా భార్య నుండి ఆశించకూడదు. దేవుడు భార్యల నుండి ఏమి ఆశిస్తున్నాడు?

ఆయన తన వాక్యంలో స్పష్టం చేశాడు– **1పేతురు 3:1-6** – "అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడి యుండుడి; అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి వాక్యము లేకుండానే తమ భార్యల నడవడి వలన రాబట్టవచ్చును. జడలు అల్లుకొనుటయు బంగారు నగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించు కొనుటయునను, వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక, సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమును అక్షయాలంకారము గల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను. అది దేవుని దృష్టికి మిగుల విలువగలది. అటువలె పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలును తమ స్వపురుషులకు లోబడియుండుట చేత తమ్మును తాము అలంకరించుకొనిరి. ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడి యుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరకయున్న యెడల ఆమెకు పిల్లలగుదురు.

దృష్టి స్త్రీ అంతర్ సౌందర్యం మీద ఉంచాలి బాహ్య సౌందర్యం మీద కాదు. భాహ్య సౌందర్యం మంచిదే అంతకంటే మరీ ప్రాముఖ్యమైనది అంతర్ సౌందర్యం. బైబిలులో వున్న స్త్రీలను గురించి ఆలోచించుకొనుము వారెలా నుండే వారో మనకు తెలియదు గాని వారెలాంటివారో మనకు తెలుసు. అంతరంగ గుణం బాహ్యసౌందర్యం కంటె మిన్న. అంతరంలో సౌందర్యాన్ని మెరుగు పరచుకునేందుకు ఎక్కవ శ్రద్ధ చూపుము నీవు తన కంటికి అందంగా కనబడాలనుకుంటాడు అంతేగాదు నీ గుణం కూడా సౌందర్య వంతంగా ఉండాలను కుంటాడు.

నీవు ఏమి చెబుతున్నావో గమనించుము: నీ భర్తని ప్రోత్సాహించే విధంగా నీ మాటలు ఉండాలి. ఆయన అవసరం నీకుందని అతనికి తెలిసేలా చేయుము. "సాధువైనట్టియా, మృదువైనట్టియు స్వభావము" – అని 1 పేతు 3:3,4 లో చెప్పబడింది. "వివేకము లేని సుందర స్త్రీ పంది ముక్కున వున్న బంగారు కమ్మి వంటిది" (సామె 11:22) "ముసురు దినమున ఎడతెగక కారు నీళ్లును గయ్యాళియైన భార్యయు సమానము" (సామె 27:15). "అటువలె పరిచర్య చేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పని వారును మితానుభావము గల వారును అన్ని విషయములో నమ్మకమైన వారునై యుండవలెను" (1తిమో 3:11).

స్త్రీల నుండి దేవుడేమి కోరుతున్నాడు: "అలాగుననే వృద్ధ స్త్రీలు కొండకత్తెలును మిగుల మద్యపానాసక్తులునై యుండక ప్రవర్తనయందు భయభక్తులు గలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడుకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధి

గలవారును పవిత్రులును ఇంట ఉండి పని చేసికొను వారును మంచి వారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము" (తీతు 2:3-5). "మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్రగుటకు పరుల' జోలికి పోవు వారునగుటకును నేర్చు కొందురు. కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్యకుండవలెనని కోరుచున్నాను. ఇంతకు ముందే కొందరు త్రోవ నుండి తొలిగిపోయి సాతానును వెంబడించినవారైరి" (1తిమో 5:13-15). "అరువది ఏండ్లకంటె తక్కువ వయస్సు లేక, ఒక్క పురుషునికే భార్యయై సత్క్రియలకు పేరు పొందిన విధవరాలు పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములను కడిగి, శ్రమ పడు వారికి సహాయము చేసి, ప్రతి సత్కార్యము చేయ బూనుకొనినదైతే ఆమెను విధవరాండ్ర లెక్కలో చేర్చవచ్చును" (1తిమో 5:9-10).

శారా మాదిరి : 1పేతురు 3 అధ్యాయం ఈ భాగాన్ని శారా అబ్రాహాముల మాదిరితో పేతురు ముగిస్తాడు. " ఆ ప్రకారము శారా అబ్రాహామును యజమానుడని పిలుచుచు అతనికి లోబడి యుండెను. మీరును యోగ్యముగా నడుచుకొనుచు, ఏ భయమునకు బెదరక యున్న యెడల ఆమెకు పిల్లలగుదురు" (6వ). శారా ఉదాహరణ తీసుకొనుటకు ఆమె మొదటిదికాదు. తనను తాను కాపాడు కొనుటకు శారా తన భార్య కాదు, సహొాదరీ అని చెప్పాడు ఫరో ఆమెను కొని పోయినప్పుడు, చంపకుండా తగిన సొమ్ము ఇవ్వబడెను. ఆ సంఘటన శారాను మార్చి వేసింది, అప్పటి నుండి అబ్రాహాము తనకు తాను కాపాడుకొనుటకే ప్రాధాన్యత నిస్తున్నాడు అని గుర్తించి శారా తనను తాను కాపాడు కొనుటకు ప్రయాసపడడం మొదలు పెట్టింది. ఆమె చేసింది తప్పని ఆమెను నిందించ గలమా? భేషరుతు ప్రేమను ఆమె అనుభవించలేదు. ఆమె ఆశించినట్లు అబ్రాహాము స్పందించ లేదు. అది అబ్రాహాము లోపము అలాంటి భర్తను ఏ స్త్రీ యైన క్షమించి ప్రోత్సాహిస్తుందా? దేవుని సహాయం లేకుండా ఏ స్త్రీ చేయలేదు. దేవుని సహాయంతో శారా అబ్రాహామును యజమానిగా గౌరవించ గల్గింది. 90 ఏండ్లు ఆమెకు 99 అబ్రాహాముకు వచ్చేంత వరకు ఆమె అలాగే భావించిందా ఆమె తన భర్తను గౌరవించడం నేర్చుకుని నందున ఆమె పేరు శారాయి ("వివాదాస్పదమైన") శారా ("రాకుమారి") గా మార్చబడింది అప్పుడు ఇస్సాకు ("నవ్వు") ఆమె ఇంట్లోకి వచ్చాడు.

భార్య తన భర్తతో వ్యవహరించే తీరును బట్టి భర్త మారగలడు. కేవలం అతని లోపాలను ఎత్తి చూపుట ద్వారా అతనిలో మార్పురాదు. బేషరతు ప్రేమను చూపిస్తూ, అతని అవసరాలను తీర్చుట ద్వారా మార్పును తీసుకొని రాగలదు.

లోబడే సేవకునిగా ఎలా గుండ గలము– 1. దేవునితో వ్యక్తిగత అన్యోన్య సంబంధాన్ని కల్గి ఉండాలి. ఇది మొదటి వనరు. ప్రతి రోజు ఆయన కోసం జీవించుటకు రక్షణ, అంకిత భావం అత్యవసరం. పరలోక భర్త మీదే స్త్రీలు ఆధారపడి, ఆయనతో తమ సంబంధాన్ని మెరుగు పరచు కోవాలి. ఆయన సహాయం లేకుండా లోబడే ఆత్మను కలిగి ఉండలేరు.

2. లోబడుటను చూపించాలి – ఎలాంటి పరిస్థితిలోనైనా నీ భర్తకు సేవకురాలిగా ఉంటానని సంకల్పం కలిగి ఉండాలి. అయితే సేవకులకు అన్ని వేళలా ప్రతి ఫలం, గుర్తింపు ఉండదు, నీ సేవలను నీ భర్త గుర్తిస్తాడని కూడా అనుకోవద్దు. వెంటనే అతడు మార్పు చెంది అనుకూలంగా ప్రవర్తిస్తాడనుకోవద్దు. నీవు మెప్పును కోరి సేవకురాలిగా నడుచుకుంటే అది తప్పు. ఈ ఉద్దేశం పని చేయదు. నీ ప్రతిఫలము పరలోకంలో దాచి ఉంటాయి. ఇక్కడ నీవు పొందుకునేవి అదనం ఏవైనా ఉంటే నీ ఉద్దేశం పవిత్రమైనదిగా, ప్రేమతో, దేవుని సేవిస్తున్నాను అనే ఉద్దేశంతో నీ భర్త పట్ల నడుచుకొనుము అంతేగాని ఏదో ప్రతిఫలము వస్తుందనే ఆశతో కాదు. ఈ విషయంలో యేసే మన మాదిరి.

3. ఆత్మ ఫలముతో నింపబడాలి – గలతీ 5:22–24 “అయితే ఆత్మ ఫలమే మనగా, ప్రేమ. సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను దురాశలతోను సిలువ వేసి యున్నారు” ఒక వ్యక్తి పట్ల త్యాగపూరితమైన ప్రేమను శరీర సంబంధులు చూపించలేరు. దేవుని ఆత్మ మనలను నింపినప్పుడే ఆయన ప్రేమించిన రీతిలో మనం ప్రేమించగలము. ఆయన సహాయం లేకుండా ఇలాంటి ప్రేమను కనబరచడం అసాధ్యము. ప్రతి రోజు ఉదయం ఆయన ఆత్మ ఫలముతో నింపుమని ప్రార్థించుము (గలతీ 5:22–24) నీలో కొరతగా ఉన్న గుణాన్ని కల్గించుమని అడుగుము. స్త్రీ యేసుకు సమర్పించుకున్నప్పుడు మాత్రమే భర్త నాయకత్వానికి లోబడి ఉండగలదు. క్రీస్తు శక్తి మాత్రమే ప్రభువునందు లోబడే విధంగా మారగలదు

యేసు మాదిరిని అనుసరించుము– లోబడే సేవకునిగా ఉండాలంటే ఆఖరు తాళం ఇది. ఏ పరిస్థితిలోనైనా యేసు ఈ సందర్భంలో ఏమి చేయగలడో ఆలోచించి నీవు కూడా ఆ విధంగా చేయుము.

నీ భర్తను విమర్శించడం మాని ఆయనను పొగడడం నేర్చుకొనుము. యేసు ఆ విధంగానే చేస్తాడు. ఇలా చేయడం ఆయనకు కూడా క్రొత్తే మరియు కఠినమైనదే,

దైవిక భర్తగా ఎలా ఉండాలో ఆయనకు నేర్పించుటకు బహుశా ఆయనకు అప్పట్లో మాదిరి లేకపోయి ఉండవచ్చును. అలాగే నీలోని లోపాన్ని కూడా చూపించమని ప్రార్థించుము. ఎదుటివారి కంటిలోనున్న నలుసును తీసివేయాలంటే ముందు నీ కంటిలోని దూలాన్ని తీసివేయుము (మత్తయి 7:5).

యేసు మాదిరిని అనుసరించడం అంటే, నీ తీరని కోరికలతో దేవుని యొద్దకు వెళ్లి మొఱ్ఱపెట్టాలి. పనికి రాని ప్రత్యామ్నాయాల జోలికి వెళ్ల వద్దు (స్నేహితులు, చెత్త సలహాలు ఇచ్చే పుస్తకాలు, ఉద్యోగము, నీ పిల్లలు). నేరుగా నీ భర్తతోనే , ప్రేమతోనే మాట్లాడుము. కఠినంగా విమర్శనాత్మకంగా మాటలాడవద్దు. అలా చేస్తే నీ కాపురం కూలిపోతుంది.

వివాహ సమస్యలను అర్థం చేసికొనుట – నీవు కౌన్సిలింగ్ చేసేటప్పుడు వివాహ సమస్యలకు బైబిలు సూత్రాలను అన్వయించుకొనుము గుర్తుంచుకొనుము. ప్రతి వివాహం కొన్ని సంఘర్షణల గుండా వెళ్తుంది. ప్రతి ఒక్కరు కష్టాలను ఎదుర్కొంటారు, ఎవరు పరిపూర్ణులు కారు. వ్యతిరేక లక్షణాలు ఆకర్షిస్తుంటాయి, పాపస్వభావంతో, స్వార్థంతో వివాహంలో కొనసాగుతారు. మన జీవితభాగస్వామిని వాడుకొని మనలోని ఋణాత్మక గుణాలను నునుపు చేసుకొవాలను కుంటాము. వివాహం యొక్క ఉద్దేశం మనలను పరిశుద్ధ పరచుటకే కాని సంతోషం కోసం కాదు. మనలో వున్న స్వార్థాన్ని తొలగించుటకు దేవుడు వివాహాన్ని వాడుకుంటాడు. యేసులా మార్చుటకు వాడుకుంటాడు. సంఘర్షణతో సతమతమవుతున్న కుటంబాలలో శాంతి అవసరం. అది ఆశించకూడనిదా? కుటుంబం నుండి మనమేమి ఆశించవచ్చు? దేవుడు మనల నుండి ఏమి కోరుతున్నారు? ఈ విషయాలు చూద్దాం:

పరిపూర్ణ కుటుంబం అనేది ఒక మిథ్య– పరిపూర్ణ దంపతులు కేవలం షూ మరియు గ్లౌసులోనే ఉంటుంది. చిన్న పిల్ల కథలలో మాదిరి, ఆ తరువాత మనం సంతోషంగా ఉండలేము. వివాహాలు అన్ని సంతోషంగా జరుగుతాయి గాని తరువాత అసలు సంగతి మొదలౌతుంది. ఆదాము హవ్వలకు కయీను ద్వారా సమస్యలు వచ్చాయి (ఆది 4 అధ్యా). అలాగే అబ్రాహాము, శారాలు కూడా ఇబ్బందులు పడ్డారు (ఆది 16,21). అలాగే ఇస్సాకు, రిబ్కాలక్కూడా (ఆది 27), యాకోబు రాహేలులు కూడా సమస్యలు ఎదుర్కొన్నారు (ఆది 30,31). సిప్పొరాతో మోషే వివాహం ఫెయిల్ అయ్యింది (నిర్గమ 4 అధ్యా). మీకాలు, దావీదులు కూడా వివాహం సమస్యలను ఎదుర్కొన్నారు (2 సమూ 6 అధ్యా). హోషేయా, గోమేరులు తిరిగి కలుసుకున్నారు గాని ఎన్నో గాయాలు, బాధలు తరువాత (హోషే1). విలియం బ్రాడ్‌ఫోర్డ్ భార్య పుణ్య తీర్థం పోయి ఆత్మహత్య చేసుకుంది. జాన్ వేస్లీ కూడా తన స్త్రీలతో సంబంధాలలో

ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. విలియం కేరీ ఆధునిక మిషన్స్ పితామహుడు, తన వివాహ జీవితంలో మరియు కుటుంబ జీవితంలో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడు. దేవుడు ఎల్లప్పుడు కష్టాలను నివారించడు గాని వాటితోనే ఎదగాలని, అధిగమించాలనుకుంటాడు.

సంఘర్షణలు అన్నివేళలా చెడ్డవికావు– పాత సామెత ఇలా చెబుతుంది – అతని ఇబ్బందిపెట్టని స్త్రీ అతని సంతోషపెట్టనూ లేదు అలాంటప్పుడు పెండ్లి చేసుకోవడంలో అర్థం లేదు. భార్యభర్తలు ఒకరి నొకరు ఇబ్బంది కలుగజేసుకొనని వారు, సంతోషపెట్ట లేరు కూడాను. వివాహం సమస్యలను రెండంతలు చేయగలదు. లేదా నీ ఆనందాన్ని రెట్టింపు చేయగలదు.ప్రేమ తైలముతో ఈ ఘర్షణను అదుపులో ఉంచుకోవడమే దీనికి పరిష్కారము.

ఇండ్లలో సంఘర్షణలకు కారణాలు – ఇద్దరు పాప భూయిష్టులు, స్వార్థపరులు జీవితాన్ని పంచుకోవడం వలన మరియు ఇతరుల అవసరాలకు ప్రాముఖ్యత నివ్వడం వలన ఒక వ్యక్తిలోని దుర్గుణాలను బయట పెడుతుంది. అది తప్పదు గాని మరికొన్ని కారణాలు కూడా ఉన్నవి.

1) **అవాస్తవమైన ఆశలు పెట్టుకోవడం:** దీనిని ఎదుర్కోవాలి, వివాహానికి ముందు మనం యథార్థంగా లేము.భాగస్వామి అవసరాలకు ప్రాధాన్యత, వారిని మెప్పించడానికి శత విధాలుగా ప్రయత్నించాలి. అలాగుండాలని కోరుకోవడం యథార్థత కాదు గాని అది అంత తేలికకాదు. ఒక వ్యక్తి బలాలను ప్రేమిస్తాము గాని వారి బలహీనలతో జీవించాల్సి వస్తుంది. ప్రేమ గ్రుడ్డిదైతే వివాహం కండ్లు తెరిపిస్తుంది!

2. వివాహం వెళ్లే దశలు : అన్ని వివాహాలు ఈ క్రింది దశల గుండా వెళ్తాయి

మొదటి దశ	రెండవ దశ	మూడవ దశ
ప్రేమికులు: ప్రేమలో పడి పెండ్లి చేసుకుంటారు	**వ్యతిరేకతలు:** పిల్లలు, డబ్బు సమస్యలు	**మద్దతురారులు:** అంగీకారం, పరిపక్వత
రసజ్ఞులు	**ఉక్రోషం**	**సమాధానం**
సమర్పణ **పరీక్షింపబడలేదు**	సమర్పణ **అనిశ్చితం**	సమర్పణ **నిస్సందేహం**
సంఘర్షణ **తప్పించుకోవడం**	సంఘర్షణ **నిరంతరం** బాహ్యంగా, ఉపరితలంపై	సంఘర్షణ **సమసి పోయింది** నమ్మకం చిగురించింది
మాదిరి కలయిక బలం, దృష్టి నిలపడం	కలయిక **తిరస్కారం,** బలహీనతల మీద దృష్టి నిలపడం	కలయిక **ఆమోదం**

పరిష్కారం 2వ స్టేజీ నుండి 3వ స్టేజీకి వెళ్లడం 1 స్టేజీ నుండి 2వ స్టేజీకి వెళ్లడం అది దిగజారడం గాని 2వ స్టేజీ నుండి 3వ స్టేజీకు వెళ్లడం ఎగబాకడం తరచుగా అలా జరుగును. అయితే చివరికి వేరుపడతారు (భౌతికంగా), కలిసి ఉండాల్సి వస్తే, అన్యోన్యత లేకుండా (ఉద్వేగ పరంగా), 2వ స్టేజీ నుండి 3వ స్టేజీకి రావడం సంఘర్షణ ద్వారా పని చేయడమే.

3. విడుచుట మరియు హత్తుకొనుటలో విఫలం: వివాహం విజయవంతం కావాలంటే, దంపతులు ఉద్వేగపరంగా తల్లిదండ్రుల మీద ఆధారపడే విధానాన్ని విడనాడాలి. "విడిచిపెట్టుట" (ఆది 2:24), దానికి బదులు నూటికి నూరు శాతం వారి జీవిత భాగస్వామి మీదనే ఆధారపడాలి ("హత్తుకొనుట" ఆది 2:24). ఇద్దరు కలిసివుండి , కలిసి పనిచేసుకోవడం చాలా కఠినమే గాని వారి తల్లిదండ్రులలో ఒకరు జోక్యం చేసుకుంటే భార్యాభర్తల సంబంధం విచ్ఛిన్నమౌతుంది.మన తల్లిదండ్రులకంటే మన జీవిత భాగస్వామికే ప్రాధాన్యతనివ్వాలి.

4. స్త్రీ పురుషుల భేదాలను అర్థం చేసుకొనుటలో విఫలం: స్త్రీల, పురుషుల మధ్యవున్న భిన్నత్వాన్ని అర్థం చేసుకోక పోతే వారి అవసరాలను సక్రమంగా వ్యక్తం చేయలేము. ఒకరి భావాలను ఇంకొకరు సరిగ్గా అర్థం చేసుకోలేరు.

పురుషుడు	స్త్రీలు
ఆలోచన	ఉద్వేగాలు
మొదట హేతుబద్ధత	మొదట ఉద్వేగాలు
ఉత్పత్తి ముఖ్యం	సంబంధాలు ముఖ్యం
అవసరమైనవాటిని వెంటనే కొనేస్తారు	కొనడాన్ని ఆస్వాదిస్తారు, వెదకుతారు
దీర్ఘదృష్టితో కూడిన ప్రణాళిక రేపటి సమస్యలు	హ్రస్వ దృష్టితో కూడిన ప్రణాళిక, నేటి సమస్యలు

5. పరస్పరం భావ ప్రకటన చేసుకోలేకపోవుట: చాలా కుటుంబాలలో ఒకరి నొకరు తమ అభిప్రాయాలను పంచుకునే స్వేచ్ఛ లేక పోవుట.ఎఫీసీ 4:25, 5:2 – కొన్ని మంచి సూత్రాలు: ఎ). **యథార్థంగా, సత్యమునే మాటలాడవలెను (25వ)** గెలవడానికి పోరాడవద్దు లేదా నీవు గాయం చేస్తావు. నాశనం చేస్తావు, నీ భావాలు, ప్రేరణలను గురించి యథార్థంగా ఉండుము. సంఘర్షణ తలెత్తితే ఏ విధంగా స్పందించాలో ముందుగానే ప్రణాళిక వేసుకొనుము. నీ జీవిత భాగస్వామికి ముందుగానే వ్రాసి తెలుపుము. అప్పుడు వత్తిడి లేకుండా స్పందించగలవు. (కోపంలో/ గాయపడినప్పుడు). నీవు చెప్పే దానిని బట్టి ఏమి సాధించాలనుకుంటున్నావో నిన్ను

నీవే ప్రశ్నించుకొనుము. నీవు సరైనది చేశానని లేదా వారు నిన్ను గాయపరచినందున నీవు గాయపరచాలను కుంటున్నావా, అలాగైతే చేయకుము.

బి. స్వీయ నియంత్రణలో ఉండుము (26వ)– బాధను ఏ విధంగా భరిస్తావో అదే విధంగా గాయాన్ని కూడా భరించుము. కోపగించుకొని ఇతరులను గాయపరచవద్దు వినుటకు నేర్చుకొనుము. గొడవపడాలంటే ఇద్దరు కావాలిగా!

సి. కోపాన్ని ఎక్కువకాలం ఉంచుకోకూడదు (26–27)–సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచి యుండకూడదు.

డి. అపవాదికి చోటియ్యకూడదు(26–27)– అలసిపోయినప్పుడు, ఆకలిగొనినప్పుడు, తీరికలేనప్పుడు, వత్తిడిలో వున్నప్పుడు వాదించకుము.

ఈ. గుణాత్మక నిర్ణయాలు చేయుము – (28) ఒకరునొకరు పోట్లాడకూడదు, సమస్యను కనుగొని సావధానంగా పరిష్కరించు కోవాలి.

యఫ్. క్షేమాభివృద్ధి కలిగేలా మాటలాడవలెను (2ఎ)– క్షేమాభివృద్ధి, ప్రోత్సాహం దీనికి సాత్వీకత అవసరం

జి. దేవునికి సమీపంగా ఉండుము (30)– మాట్లాడక ముందు, మాట్లాడుచున్నప్పుడు ప్రార్థించుము (కలిసి, మనసులో)

హెచ్. నిర్మాణాత్మక ప్రవర్తనను అలవరచు కొనుము (31)– దుర్వ్యసనాలను అధిగమించుటకు సమయం పడుతుంది అయితే తప్పక అధిగమించవలెను.

ఐ. క్షమించాలి (32)– "నన్ను క్షమించుము" అని అడగాలి తప్పులను మన్నించాలి. ఎంత బాగా ఒకరినొకరు క్షమించుకుంటే అంత బాగా మీ వివాహం ఉంటుంది. ఒక మంచి వివాహబంధం క్షమాపణల మీదే ఆధారపడి నిలుస్తుంది, తప్పు ఎవరు చేసినప్పటికినీ. ఇరువురు వెంటనే, సంపూర్ణంగా క్షమించుకోవాలి, మళ్లీ,మళ్లీ, యేసు మనలను క్షమించిన ప్రకారము మనం ఒకరినొకరం క్షమించుకోవాలి.

జె. ప్రేమలో జీవించుము (5:1–2)– యేసే మన మాదిరి, యేసు ఏమి చెబుతాడు/ ఏమి చేస్తాడు ఇలాంటి స్థితిలో అని ప్రశ్నించుకొనుము. ఆ తరువాత ప్రవర్తించుము.

సందిగ్దపడుట కంటె నిరోధికమే శ్రేష్ఠము (ఎఫెసీ 5:15–21) – దేవుని జ్ఞానంమీద ఆనుకొనుము (15వ) నీ సమయాన్ని సరిగ్గా వాడుకొనుము (16) అనగా 'నో' అని చెప్పగలగాలి కొన్ని విషయాలకు. సున్నితంగాను, అర్థం చేసుకొనుటకు వేగిరపడుము (17) నిన్ను నీవు, నీ జీవిత భాగస్వామిని దేవునికి అప్పగించుము (18–21).

ఏ కుటుంబమైన పునరుద్ధరించబడగలదు – బైబిలు సూత్రాలమీద దేవుని బలంతో నిర్మించుకుంటూ పోతే (సామె 24:3–4). దానికి కొంత కృషి, అంకిత భావం అవసరం ఉంటుంది. సంబంధంలో మెరుగుదలకై అహంభావాన్ని, బాధను సమర్పించుకోవాలి. అయితే సహజ ప్రవృత్తితో కాదు గాని ప్రయత్నించి తప్పక అలవరచుకోవాలి.

వివాహం గురించి మాట్లాడే లేఖన బాగాలు: 2 కొరింథీ 6:14–18; ఆది 1:27; 2:18,24; సామెతలు 5:18–23; 18:22; 19:13–14; 25:11; 27:15–16; మత్త 7:24–25; 19:4–6; మార్కు 10:6–9; 1 కొరింథీ 7:2–6,9; హెబ్రీ 3:4; ఎఫెసీ 5:21–28,33; కొలొ 5:18–19; 1పేతురు 3:1–7; లూకా 16:18; 1తిమో 3:2; పరమగీతం 7:1–11; సామెతలు 31:10–11;30; నెహెమ్యా 13:1–3; 23–26; కీర్తన 106:35–36;127:1, మలాకీ 2:11.

ప్రేమను వ్యక్తపరచడం (ప్రేమ భాషలు)

అందరికి ప్రేమించబడాలి అనే అవసరం ఉంది. ప్రేమ మానవ ప్రాథమిక అవసరము. భేషరతుగా ప్రేమింపబడినప్పుడు, ఆమోదించబడినప్పుడు మనం దేనినైన సాధించ వచ్చునని భావిస్తాము. ప్రేమలేకపోతే ఖాళీగాను, పోగొట్టుకున్నట్లుగా భావిస్తాము. మన రూపం, అందం, తెలివి తేటలు, వ్యక్తిత్వము, నైపుణ్యత సాధించిన విజయాలు, ఆస్తి పాస్తులను బట్టి ఇతరులను ప్రభావితం చేయాలని అనుకుంటాము. మనం మన పనిని, డబ్బును, సెక్స్‌ను, ఆహారం నిజమైన ప్రేమకు ప్రత్యామ్నాయంగా వాడుతాము. ఇవేవియు సంపూర్ణ ప్రేమను అంగీకారాన్ని ఇచ్చి సంతృప్తి పరచలేవు.

ప్రేమను వ్యక్తం చేయుట – ప్రజల మధ్య సమాచారాన్ని చేరవేయుటకు వివిధ భాషలను వాడుకోవచ్చును. అలాగే ప్రేమను కూడా వ్యక్తం చేయుటకు భాషలున్నాయి. ఒకే భాషను మాట్లాడకపోతే సమాచారాన్ని స్వీకరించలేరు. చాలాసార్లు ఒక వ్యక్తి ప్రేమ ట్యాంక్ నిండుగా ఉండదు ఎందుకంటే అవతల వ్యక్తి ప్రేమ వ్యక్తం చేసినప్పుడు సరిగ్గా స్వీకరించ లేకపోతాడు. డా. గారీ చాప్మ్యాన్ "ఐదు ప్రేమ భాషలు" అనే గ్రంథాన్ని వ్రాశాడు.

ఈ గ్రంథం ప్రేమను చూపించడం, స్వీకరించడంలో ఉపయోగపడుతుంది ఐదు భాషలు ఏమనగా; 1. ప్రేమ మాటలు – నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పడం.

2. కలిసి సమయాన్ని గడపడం – కలిసి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమను చూపించడం.

3. ఒక బహుమతిని పొందడం – ప్రేమను వ్యక్తం చేయుటకు బహుమతి నివ్వడం.

4. త్యాగపూరిత సేవ – మరో వ్యక్తికి త్యాగపూరిత సేవను అందించడం.

5. శారీరక స్పర్శ – స్పర్శ ప్రేమను వ్యక్తం చేస్తుంది.

1. ప్రేమతో పలికే మాటలు : మార్క్ ట్వేక్ అన్నాడు– "ఒక మంచి ప్రశంస వలన 2 నెలలు బ్రతికేయ గలను". ఇది ఆయన ప్రేమ భాష. మాటలు శక్తి వంతమైనవి (సామె 18:21;12:25). కొంత మందికి మంచి మాటలు పదే పదే వినాలనిపిస్తుంది. నీకు ఇలాగే అనిపిస్తే మంచి మాటలను ఎంపిక చేసుకొని వాటిని భద్రం చేసుకొని వాటిని బట్టి జీవించడం నేర్చుకొనుము. విమర్శలు, ఋణాత్మకమైన మాటలు గాయపరుస్తాయి.

కొన్ని కారణాల వలన , వివాహం తరువాత జీవిత భాగస్వామిని ఎంతగా ప్రేమిస్తున్నారో చెప్ప లేకపోతారు. ప్రేమను ప్రకటించే మాటలను పలుక లేక పోవుటకు కారణాలేవి? తరచుగా అది మన అహంభావం, మనలను మనం తగ్గించుకొనుటకు ఒప్పుకోము, మనము విప్పి చెప్పుటకు భయపడతాము, బాధపడతామేమో అని వెనుకడుగు వేస్తాము. అన్యోన్యత మనకు ఇబ్బంది కలిగిస్తుంది. అదొక బలహీనతగా భావిస్తాము. నీ జీవిత భాగస్వామిని క్షమించ లేకపోతే, ప్రశంసించలేము, మెచ్చుకోలేము. అప్పుడు కూడా, ప్రేమను వ్యక్త చేయుటకు మాటల వాడుక చాలా ప్రాముఖ్యమైనదని గ్రహించము.

2. కలిసి సమయాన్ని గడపడం : కొంత మందికి "మాట్లాడడం లోకువ" కలిసి సమయం గడిపితేనే ప్రేమను చూపించినట్లుగా భావిస్తారు. ఎదుటి వ్యక్తి చూపే శ్రద్ధను బట్టి ప్రేమను అంచనా వేస్తారు. అయితే కలిసి టి.వి చూడడం కాదు. కలిసి కూర్చొని మాటలాడు కోవడం లేదా ఒకరి మొఖంలోకి ఒకరు చూస్తూ సమయాన్ని గడపడం. లోన భావాలను వ్యక్తం చేయడం, ఏం తిందాము అని గాని, పిల్లల సంగతిని చర్చించటం కాదు. ఇలాగు సమయాన్ని గడపాలంటే ఖరీదైనదే గాని దానికి సిద్ధపడాలి. పిల్లలను త్వరగా నిద్రపుచ్చి, ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి లేదా సినిమాలకు కాకుండా ఎక్కడికైనా ఏకాంత స్థలంలోకి వెళ్లి మాట్లాడు కోవాలి.

మరికొన్ని సూచనలు :కండ్లల్లోకి చూస్తూ మాట్లాడండి. నూటికి నూరుశాతం వినండి. మాటల్లోని అర్థాన్ని గ్రహిస్తూ వినండి. ఎలాంటి భావాలను వ్యక్తం చేస్తున్నామో గమనించండి దేహ భాషను గమనించండి, నీ జీవిత భాగస్వామిని చదువుట నేర్చుకొనండి. (యధార్థమైన సంభాషణ ఇలాగే జరుగుతుంది). నీ దేహ భాషను కూడ గమనించుము. ఎదుటి వ్యక్తి మాట్లాడునప్పుడు నీ గడియారాన్ని చూసుకోవడం ఇక చాలు ఆపు అనే సమాచారాన్ని ఇస్తుంది. అంతరాయం కల్గించకూడదు. ఎదుటి

వారు ఏమి చెబుతున్నారనే దానికంటే నీవేమి చెబుతున్నావో అది ముఖ్యం. ఖండించకుము, వాదించకుము సమర్ధించుకోవద్దు, బుకాయించకూడదు. విని నీ తరుణంలో నీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయుము. "నీకెలాగు అనిపిస్తుంది?" అని అడుగుము. సంబంధాన్ని కలిగి ఉండుటకు తగినంత సమయాన్నిమ్ము, తరువాత అనుభవాలను అంచనా వేసికొనుము.

3. బహుమతిని పొందుకొనుట: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించి తన కుమారుని ఇచ్చెను." కొంత మంది బహుమతులను ఇవ్వడం ద్వారా తమ ప్రేమను వ్యక్తం చేస్తారు. బహుమతులు స్వీకరించినప్పుడు వారి ప్రేమ ట్యాంక్ నిండుగా ఉంటుంది. అది వారి ప్రేమ భాష. బహుమతి ఖరీదైనది లేదా పెద్దది కావలసిన అవసరం లేదు. ఆలోచన ముఖ్యం. వివాహానికి ముందు బహుమతులను ఇచ్చి పుచ్చుకుంటారు. ఆ తరువాత మానేస్తారు. ప్రేమను వ్యక్తం చేసే మాధ్యమం బహుమతులను ఇవ్వడం, పుచ్చుకోవడం.

4. త్యాగపూరిత సేవ: సెలవు తీసుకొని, పాత్రలను కడగడం, రాత్రికి భోజనాన్ని సిద్ధం చేయడం, షాపింగ్‌కు తీసుకెళ్ళటం, బాత్‌రూమ్స్ కడగడం, కారు తుడవడం, చెత్తను బయటికి పారవేయడం ఇవన్ని త్యాగపూరిత సేవలు. యేసు తన శిష్యుల పాదాలను కడిగెను. ప్రేమతో ఒకరినొకరు సేవ చేసికొనుడి అని క్రైస్తవులకు చెప్పబడింది (గలతీ 5:13–14). అయితే కొంతమందికి వట్టి మాటలను కాక చేతల ద్వారా ప్రేమను వ్యక్తం చేస్తేనే వారు ప్రేమను స్వీకరించగల్గుతారు.

అందరు క్రియల రూపంలో ప్రేమను వ్యక్తం చేయలేరు. ఎందుకు? మరలా, అహంభావం అడ్డు వస్తుంది. మనకు ఇతరులు సేవ చేయాలని మనం ఇతరులకు సేవ చేయకూడదనిపిస్తుంది. స్వార్ధపరులం మనం. మనకు దానం చేసిన వారికి లేదా మనకు సేవ చేయాలి వారికి సేవ చేయుటకు అసలు ఇష్టపడము. ఇతరులకు సేవ చేస్తే మనలను తక్కువ అంచనా వేస్తారు జనం అనుకుంటాం. అది మన గర్వం అయినా ఇది మనకు చాలా ప్రాముఖ్యమైనది.

5. శారీరక స్పర్శ : చివరిది, ప్రేమను వ్యక్తం చేసే భాష – స్పర్శ. కొందరికి తాకడం ఇష్టం ఉండదు. మరికొందరికి తాకితేనే ఇష్టపడతారు. సెక్స్ అంటేనే స్పర్శ, ఆలింగనము చేసుకొనుట. యేసు చిన్న పిల్లలను తాకాడు, దీవించాడు. ఈ రోజుల్లో స్పర్శ ప్రేమ భాషలో ఒకటి. క్రొత్త వారిని, స్వలింగులను తాకడం ఇబ్బంది కల్గిస్తుంది. అపార్థం చేసుకుంటారు. చాలామంది శారీరకంగా స్పర్శ ద్వారా ఎదుటి వారిని ఇబ్బందులకు గురి చేస్తుంటారు. ఇతరుల అవసరాలకు, భావాలకు సున్నితంగా ఉండాలి. అయితే కొందరికి స్పర్శే జీవిత కాల ప్రేమ భావన అని గుర్తుంచుకోండి.

నీ ప్రేమ భాష ఎలాగు కనుగొనగలవు? ప్రతి ఒక్కరికి ఈ ఐదింటిలో ఏదో

ఒక భాషను ప్రేమను స్వీకరించుటకు వాడుతారు. రెండు విధానాలు కూడా ఉంటాయి. ఈ విషయాన్ని గుర్తిస్తే ప్రేమను స్వీకరించుటకు, మరియు ప్రేమను వ్యక్తపరచుటకు తేలికౌతుంది.

నీ జీవిత భాగస్వామి ఏమి చేస్తే నీవు ప్రేమించబడుచున్నావని గ్రహించగలవు? ఆమె / ఆయన నుండి నీవు ఏమి ఆశిస్తున్నావు? ఏది నీ ప్రేమట్యాంకును సంపూర్ణంగా వెంటనే నింపుతుంది? చిన్నప్పుడు లేదా వివాహం అయ్యాక నీకు గుర్తున్న ప్రేమను వ్యక్తపరచిన అనుభవం ఏమి? ఇతరులకు నీ ప్రేమను వ్యక్తం చేసేటప్పుడు సహజంగా ఏది నీ ముందుకు వస్తుంది?

నీ జీవిత భాగస్వామి ఏమి చేస్తే నీకు ఎక్కువ బాధ కలుగుతుంది? ఒకవేళ మార్చగల్గితే దేనిని మార్చుటకు ముందు ప్రయత్నిస్తావు? సహజంగా నీ జీవిత భాగస్వామికి నీ ప్రేమను ఎలాగు వ్యక్తం చేస్తావు? నీవు సహజంగా వాడే విధానమేది? నీవు ప్రేమను స్వీకరించుటకు వాడుతావు.

నీ ప్రేమ భాష	నీ జీవిత భాగస్వామి ప్రేమ భాష
– ప్రశంస	– ప్రశంస
– సమయాన్ని కలిసి గడపడం	– కలిసి సమయాన్ని గడపడం
– బహుమతులను పొందడం	– బహుమతులను పొందడం
– సేవా చర్యలు	– సేవ చర్యలు
– స్పర్శ	– స్పర్శ

నీ సంబంధాలు ఇవి ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయి. నీ ప్రేమ ట్యాంక్‌ను నింపుటకు నీ జీవిత భాగస్వామి ఏమి చేస్తే బాగుంటుంది? ఆమె ప్రేమ ట్యాంక్‌ను నింపుటకు నీవేమి చేస్తే బాగుంటుంది?

సత్తువ లేని ప్రేమను బాగు చేయడం – దంపతుల మధ్య విఘాతం కల్గి వారు చేసుకున్న లోతైన గాయాల సంగతేమిటి? జరిగిన నష్టాన్ని ఎలాగు పూడ్చగలవు, భవిష్యత్‌ను ఎలాగు బాగు చేసుకొనవలెనో ఆలోచించాలి. ప్రేమలో పడ్డాము అనే భావన పూర్తిగా కనుమరుగై పోయింది. అది తిరిగి రాదు. తిరిగి ప్రేమించగలమా? ప్రేమించగలము. ప్రేమ అనేది మనం కోరుకుంటే పుట్టేది ఇష్టం ఉంటే ప్రేమ దానంతట అదే పొంగి వస్తుంది. మనం ఆయనను గాయపరచినా దేవుడు మనలను ప్రేమించుటకే ఎంచుకున్నాడు. మన పట్ల ఆయనకున్న ప్రేమ స్వేచ్ఛకర్త వలన కలిగినది, ఆయన

మన గురించి ఆలోచించినప్పుడు ఆయన మన పట్ల ప్రేమను కనబరుస్తుంటాడు. ప్రేమించడం అంటే ఆ వ్యక్తి పూర్తిగా ఇష్టపడాల్సిన అవసరం లేదు. అలాగైతే అది షరతులతో కూడినదై ఉంటుంది. అయితే, 'ఒకవేళ', 'అందువలన' ఇలాంటివి దైవిక ప్రేమ (అగాపే) లక్షణాలు కావు. ఒక వ్యక్తిని ప్రేమించుటకు ఆ వ్యక్తిని ఇష్టపడాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు నీవు చేసేది, చెప్పేదానికే ఇష్టం ఉండదు. అయినా భేషరతుగా వాటిని ప్రేమించవచ్చును. ప్రేమ అన్ని వేళలా అంత తేలికగా పుట్టదు. ప్రేమను చూపించాలంటే కృషి చేయాలి. సిలువ మీద యేసు చక్కటి మాదిరిని చూపించాడు. మన శత్రువులను ప్రేమించాలి అని ఆయన మాత్రమే చెప్పగలడు (లూకా 6:27–32). నిజమైన భేషరతు ప్రేమ ఆత్మ ఫలము (గలతీ 5:22–23) మన స్వంత ప్రయత్నం వలన సాధ్యం కాదు. మనలో దేవుడు ఆ ఫలాన్ని పుట్టించేలా మనం అనుమతించాలి. ఇతరుల పట్ల నిజమైన ప్రేమను చూపించగల్గేలా దేవుని సహాయాన్ని కోరాలి.

ప్రేమించడం నేర్చుకోవడం విదేశీ భాషను నేర్చుకోవడంల్లాంటిదే – సమయం, అభ్యాసం కావాలి. దురదృష్టవశాత్తు, ప్రేమను గురించి అంతగా మనం పట్టించుకోము. మన జీవిత భాగస్వాములకి ప్రేమను వ్యక్తం చేయుటకు కృషి సల్పకుండా, మరింత దురుసుగా ప్రవర్తిస్తాము. కఠినంగా, కోపముగా వ్యవహరిస్తాము. బయటివారితో మంచిగా మాట్లాడుతాము గాని జీవిత భాగస్వామి పట్ల ఎంతో దురుసుగా ప్రవర్తిస్తాము. కొరింథీ 13:1–8 నిజమైన ప్రేమను వర్ణిస్తుంది. చివరిది ప్రేమను వర్ణించుటకు వాడబడిన ప్రతి మాటను గురించి ఆలోచించండి. ప్రేమ దీర్ఘకాలం సహించును, దయ చూపించును, ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తించదు. అది ఉప్పొంగదు, అమర్యాదగా నడవదు, స్వప్రయోజనమును విచారించుకొనదు. అపకారమును మనసులో ఉంచుకొనదు మున్నగునవి. ప్రేమను గురించిన ఈ ప్రార్థనలు ఉద్రేకభరితమైనవి కావు గాని మానసిక ప్రవృత్తులు, నియంత్రించుకోవలసిన చర్యలు. ఇతరులను లక్ష్య పెట్టకుండా, దయ చూపించకుండ ఉండుటకు బదులు ప్రేమించుటకు మనం ఇష్టపడితే అది సాధ్యమౌతుంది. మన జీవిత భాగస్వాములపట్ల అలాంటి ఎంపికను మనం చేసికోవాలి.

నీ బిడ్డల యొక్క ప్రేమ భాషను మాట్లాడుట : చిన్నపిల్లలకు కూడా వారి స్వంత ప్రేమ భాష ఉంటుంది. వారికి ప్రేమను వ్యక్తం చేయుటకు ఏది మంచి మాధ్యమమో దానిని వాడాలి. నీకు తెలియకుండానే వారి మనసులను గాయపరచేలా మనం వాడే పదజాలం ఉండే ప్రమాదం ఉంది. కఠినమైన పదాలు చిన్నారి మనసులను గాయ పరచగలవు. మృదువైన స్పర్శ అవసరమైన పిల్లవాడికి దెబ్బ కొట్టడం ఎంతో నష్టం

కల్గిస్తుంది. కలిసి ఉండుటకు ఇష్టపడే వాడిని దూరంగా ఉంచడం కూడా ఎంతో నష్టాన్ని కలిగిస్తుంది. క్రమశిక్షణలో పెట్టవద్దని కాదు దీనర్థం. మన చర్యలు ఆ పసివాడి మనసును ఏ విధంగా ప్రభావితం చేస్తాయో గుర్తెరగాలి. స్వభావం, పుట్టుక క్రమం మరియు ఇతర విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. బాల్యంలో జరిగిన సంఘటనల వివరాలు కూడా మనకు కొంత సమాచారాన్ని ఇస్తాయి.

వారి ప్రేమ భాషను కనుగొనుటకు ఒక మంచి విధానం. క్రింద కూర్చునే వారు చేస్తున్న దానిని గమనించాలి. నీ మీద కూర్చుంటున్నారా నీ మీది కెక్కి ఆడుకుంటున్నారా (స్పర్శ), చదవడానికి పుస్తకాన్ని పట్టుకుంటున్నరా (నాణ్యమైన సమయం) వారితో కలిసి ఆడమని కోరుతున్నారా? (త్యాగపూరిత చర్య) కూర్చొని, మాట్లాడమని కోరుతున్నారా (మెచ్చుకొనే మాటలు), బహుమతినిస్తున్నారా?

దేవుని ప్రేమ భాష : ఇప్పుడు నీవు ప్రేమ భాషలను అర్థం చేసుకున్నావు, దేవునితో సంబంధం విషయంలో వాటిని గురించి ఆలోచించుము. వాటిలో ఏదీ తన ప్రేమను మనుష్యులకు చూపించుటకు దేవుడు వాడుతాడు? దేవునికి నీ ప్రేమను చూపించుటకు నీవే భాషను వాడతావు? జవాబు, అన్ని భాషలు దేవునికి మానవునికి మధ్య వేయగా, మరి కొన్నిసార్లు, మన అవసరాలు తీర్చుటకు మరొకరిని వాడుకుంటాడు (స్పర్శతో), ఇతరులకు ప్రేమను చూపించుట ద్వారా మనం దేవునికి మన ప్రేమను చూపగలము. ఆయన మనలను మెచ్చుకుంటారు (బైబిలు) అన్ని సమయాల్లో, అన్ని దేశాలలో అందుబాటులో ఉంటారు (సమయం), శ్రేష్టమైన బహుమానాన్నిచ్చాడు (రక్షణ), మనకు సహాయపడుటకు అన్ని వేళలా సిద్ధంగా ఉన్నాడు (సేవక చర్యలు), మనలను ఆధ్యాత్మికత, ఉజ్జీవంతో స్పర్శిస్తూ ఉంటాడు (ఉద్వేగపరంగా, కూడా ఇతరుల ద్వారా). ప్రేమను వ్యక్తం చేయుటకు ఎన్నో గొప్ప పద్ధతులను సృష్టించిన గొప్ప ఆశ్చర్యకరుడు, ప్రేమ గల దేవుడో చూడండి.

3. వివాహములో సెక్స్ సమస్యలు
మూలం : భయం, గర్వం, స్వార్థం
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : ప్రేమ, దీర్ఘశాంతం, ఆశానిగ్రహం

పాపం ప్రవేశించకముందే దేవుడు స్త్రీ పురుషుల నిమిత్తం సెక్స్‌ను సృజించాడు. వివాహంలో సెక్స్ పవిత్రమైనది మరియు పరిశుద్ధమైనది (హెబ్రీ 13:4), (నిష్కల్మషమైనది). భార్య భర్తలకు సెక్స్ దేవుని వివాహ కానుక. దీనియొక్క ఉద్దేశ్యం రెండు విధాలు : మానవ జాతి కొనసాగించుటకు పిల్లలను కనడం (ఆది 1:27-28; 9:1; కీర్తన 127:3). రెండవది, భార్య, భర్తలు ప్రేమను పంచుకుంటూ సుఖ సంతోషాలను

అనుభవించే కలయిక (ఆది 2:23-25; 18:12; 26:8-9; ద్వితీ. 24:5; సామె. 5:15-19; పరమ గీతము 7:6-10; హెబ్రీ 13:4). అయితే పాపభూయిష్టులం గనుక, పతనమైన ప్రజలం గనుక, మనం తరచుగా వివాహ సమస్యలను ఎదుర్కొంటాం.



స్త్రీ, పురుషుల మధ్య ప్రత్యేకపరమైన తేడా ఉంది. **స్త్రీ ప్రేమను పొందుటకు సెక్స్‌ను ఇస్తుంది. పురుషుడు సెక్స్‌ను పొందుటకు ప్రేమనిస్తాడు.** ఉదయాన్నే స్త్రీకి సెక్స్ అంటే ప్రేమతో పలకరించడం, స్పర్శించడం, శ్రద్ధను కనపరచడంతోనే ఆరంభమౌతుంది. పురుషులు తనలో తానే ఉద్రేకం చెందుతారు. అంటే తొందరగా నీరసించి పోతారు. స్త్రీలు నెమ్మదిగా ఉద్రేకం చెంది నెమ్మదిగా, క్రమంగా నెమ్మది పడతారు. ఈ విషయాన్ని పురుషులు గ్రహించాలి. భర్త తన భార్య అవసరాలకు ప్రాధాన్యతనివ్వాలి. శ్రద్ధను, ప్రేమను కనపరిచే చర్యలు చేపట్టాలి. అందుకు ప్రేమపూర్వక పలకరింపు ఎంతో ముఖ్యం. ఉద్రేకపరంగా సంపర్కంలో ఉండుటకు అది అవసరం. ఈ మొదటి సంగతిని పట్టించుకోకపోతే ఆ రోజంతా కఠినంగానే ఉంటుంది.

ఆరోగ్యకరమైన సంతృప్తికరమైన వివాహ బంధంలోనే ఆరోగ్యకరమైన సంతృప్తికరమైన సెక్స్ ఉంటుంది. శారీరక అన్యోన్యత కంటే ముందు ఉద్వేగపరమైన అన్యోన్యత అవసరం.

సెక్స్‌లో భాగస్వామిని సుఖానుభవంలో కల్గించాలనే ప్రయత్నించాలి, తమకు తాము కాదు (1 కొరింథీ 7:4). మనలను మనం సేవించుకొనడం కాదు, భాగస్వామికి సేవ చేయాలి, వివాహంలో ఇది మొదటి సూత్రం. అందుకే సెక్స్ సమస్యలను ఒక్కరి ద్వారానే పరిష్కరించబడవు ఇరువురు రావాలి, వివాహ సంబంధం నేపథ్యంలోనే సెక్స్ సమస్యలను చూడాలి.

బాలుడు యవ్వనస్థునిగా ఎదుగుచున్న క్రమంలోనే మగాడు అంటే ఇలాగుండాలి అనే తప్పుడు ఆలోచనతో పెంచుతారు. సంస్కృతి బైబిలు వ్యతిరేక మగతనాన్ని నేర్పిస్తుంది. సెక్స్‌ను గురించి మాట్లాడడమే తప్పని, ఈ విషయంలో క్రైస్తవ్యం మౌనంగా ఉండిపోతుంది. కొన్నిసార్లు ఈ అజ్ఞానం, అసత్యపు సమాచారం వలననే సెక్స్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. నీలి చిత్రాల వీక్షణం, కామాన్ని ప్రేరేపించే ఊహలు, తప్పుడు లైంగిక ఆలోచనలు ప్రారంభమౌతున్నాయి. తల్లిదండ్రులు

పిల్లలకు డబ్బులు ఎలాగు ఖర్చు చేయాలో చెబుతారు గాని సెక్స్‌ను ఎలాగు నియంత్రించుకోవాలో చెప్పరు. అందుకే ఈనాడు ఏమి తెలియకపోయినా అంతా తెలుసు అన్నట్లు భ్రమ పడుతూ ఉన్నారు.

లైంగికంగా బాగుంటేనే మగాడు అనిపించుకోవచ్చని నేడు పురుషులు భావిస్తున్నారు. తగినంత లైంగిక బలం అంటే ఏమిటో ఎవరికి తెలియదు. తరచుగా స్త్రీ, పురుషులు నీలి చిత్రాల వలన సెక్స్ ప్రభావితం అవుతుందని భావిస్తారు. వాస్తవానికి నీలి చిత్రాలు, ఊహాజనితమైనవి, తప్పించుకొనుటకు ప్రత్యామ్నాయం. పురుషులు నీలి చిత్రాలకు, స్త్రీలు ప్రేమ నవలలు, చిత్రాలకు ఆకర్షితులౌతారు. ఇద్దరు కూడా నిషేధితమైన వివిధ అనుభవాలకు బానిసలే. స్వార్ధపరులు, స్వీయసేవకులు. ప్రతి దాంట్లో ఉద్వేగపరమైన అవసరాలు, అంశాలు మనకు కనబడే వాటికంటే బలంగా ఉంటాయి. శారీరక అవసరతకంటే ఉద్వేగపరమైన అవసరాలు వారికి నచ్చుతాయి.

అలాగే మానసిక, శారీరక నమ్మక ద్రోహం విషయంలో కూడా ఇది సత్యం. ఇది సెక్స్‌కు సంబంధం లేనిది. దీనికి కారణం లోతైనది, అవి ఉద్రేకపరమైన అవసరాలను తీర్చుతాయి. వాటిని యధార్ధంగా ఒప్పుకోవాలి, అన్వేషించాలి. చట్టపరంగా తీర్చుకోవాలి, దైవిక విధానంలో. మూలకారణం బాల్యంలో సరైన అనుకూల వాతావరణంలో పెరగకపోవడం. తల్లిదండ్రులతో సంబంధాలను కలిగి లేకపోవడం. సెక్స్‌కు ముందు ప్రార్ధించాలి. భోజనం చేయకముందు ప్రార్ధించినట్లే మన ప్రయోజనం కోసం ఆశీర్వదించుమని, సెక్స్ విషయంలో కూడా ప్రార్ధించాలి. ఎందుకంటే సెక్స్‌ను దేవుడే సృజించాడు గనక ఇది ఆయన ఆలోచన. పాపం ప్రవేశించక ముందు మానవాళికి ఆయన అందించిన వరం, వివాహంలో సెక్స్ అందమైన బహుమానం, క్రీస్తు, తన సంఘం ఏకత్వానికి గుర్తుగా.

స్త్రీ ఏమి చేయగలదు?

యధార్ధంగా లైంగిక అపనమ్మకాన్ని ఒప్పుకొని, ప్రేమ నమూనాలను, సెక్స్ ఊహజనిత విషయాలకు సంబంధించిన పుస్తకాలను బయటపడేయాలి. నీ ఉద్వేగపరమైన అవసరాలు ఏమిటో తెలుసుకోవాలి. ఆయన సమయంలో, ఆయన విధానంలో అవి తీర్చబడుటకు దేవుని వైపు మళ్ళుకొనుము.

ఈ భర్త మీద ఎక్కువ ఆశలు పెట్టుకున్నావా? శారీరకంగా, ఉద్వేగపరంగా, ఆధ్యాత్మికంగా భార్యలు అలాగే చేస్తారని నేననుకుంటాను. అలాగు చేయకపోతే భర్త విఫలుడయ్యాడనుకుంటాడు. ఇది అదనంగా భారాన్ని, వత్తిడిని

పెంచుతుంది. అతని జీవితాన్ని మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. భార్యలో అతన్ని అంగీకరించి ధైర్యపరచాలి. నీలో ఏదో లోపం ఉందా లేదా అతనిలో లోపం ఉందని నీవు ఆలోచించుకొని అతడు సెక్స్‌ను కోరకూడదనుకోకుండా అందుకు అనుమతించుము.

అతని జీవితంలో నీవు అతని తల్లి స్థానాన్ని భర్తీ చేయుటకు అనుమతించవద్దు. అలాగు నీవు చేస్తే రాత్రి పూట లైంగిక ప్రియులుగా ఉండలేరు. అలాగే నీవు కూడా నీ తండ్రి స్థానంలో అతని ఉంచకూడదు. గుర్తుంచుకొనుము, భార్య, భర్తల సెక్స్ గ్రాఫ్ ఎల్లాగుంటుందో. మెల్లమెల్లగా అతనికి అవగాహన కల్గించాలి. అతనికి అన్ని విషయాలు తెలుసుననుకోవచ్చు, వివరించి చెబితే తప్ప భర్తలకు అర్ధం కాదు.

సెక్స్ మాత్రమే ఏకైక సుఖానుభవాలు కేంద్రం అనుకోవద్దు, నీలి చిత్రాలు ఆ విధంగా చూపిస్తాయి. దీనిని ప్రమాణం చేసుకొని మీ సెక్స్ జీవితాన్ని అంచనా వేసుకోవద్దు.

గుర్తుంచుకొనుము – స్త్రీ, పురుషుల మధ్య ఉద్వేగపరమైన గోడను సెక్స్ కూలదోస్తుంది. సెక్స్‌లో పాల్గొనే సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి, ఓపికతో, అవగాహనతో నడచుకోవాలి. మృదువుగా మాట్లాడాలి. ఈ విషయంలో నీ కోసం, నీ భర్త కోసం ప్రార్ధించుము. సెక్స్‌కు ముందు ప్రార్ధించుము, అది నీ కొరకైనా సరే !

వివాహేతర సంబంధాన్ని తెంచుకోవాలి. ఇంతకు ముందు వివాహంలో అయితే, ప్రభుత్వం చేసిన నిబంధనను ప్రభుత్వమే రద్దు చేయగలదు. (చట్టబద్ధమైన వివాహం). వివాహాల ద్వారా లేదా వివాహేతర సంబంధాల ద్వారా ఏర్పడిన ఆధ్యాత్మిక బంధాన్ని దేవుడు మాత్రమే తెంచగలరు (1 కొరింథీ 6:16). సెక్స్ పాపాన్ని ఒప్పుకొనుము (వివాహేతర సంబంధమైతే). శారీరకంగాను, ఉద్వేగపరంగాను తెగతెంపులు చేయుమని దేవుని అడుగుము. ఆయన క్షమాపణను అంగీకరించుచు, దోషభావాన్ని విడిచి పెట్టుము. మళ్లీ అలాంటి ఆలోచనలను నీ మనసులోనికి రానీయకుము.

21 – లైంగిక దుర్వ్యసనాలు, 22 – లైంగిక ప్రేరణ, 23 – వ్యభిచారం, జారత్వం చూడుము.

4. పిల్లల పెంపకములో వచ్చే సమస్యలు

మూలం : పాపం, అపరిపక్వత

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : దీర్ఘశాంతం, వివాహం

దేవుని సహాయం లేకుండా దైవభక్తి గల భార్యగా లేదా భర్తగా ఉండడం కష్టమే. అలాగే మంచి, దైవభక్తిగల తల్లిదండ్రులుగా ఉండడం కూడా కష్టమే. మనందరిలో అపరిపక్వత, పాపభూయిష్టత ఉంటుంది, అలాగే మన పిల్లలలో కూడా. పిల్లలను ఎలాగు పెంచాలో, క్రమశిక్షణ ఎలాగు ఇవ్వాలో తల్లిదండ్రులు తరచుగా భిన్నముగా ఆలోచిస్తారు. మొట్టమొదటిగా, ఒకభిప్రాయానికి వచ్చి తల్లిదండ్రులు పెంపకాన్ని ఆచరించాలి. అలాగాకపోతే వివాహంలో అనే సమస్యలు ఉత్పన్నమౌతాయి. పిల్లలను ఆరోగ్యకరంగా పెంచాలంటే ముందు తల్లిదండ్రులు వారి సంబంధ బాంధవ్యంలో ఆరోగ్యకరంగా వికసిస్తున్నట్లుగా ఉండాలి. అలా కాకపోతే తల్లిదండ్రుల మధ్య గొడవలు పొడచూపుతాయి. అప్పుడు పిల్లల పెంపకం కష్టతరమౌతుంది. మొదటిగా, పిల్లల పెంపంకంలో దేవుని మార్గదర్శకాలేమిటో చూద్దాం.

బిడ్డలకు ప్రేమ అవసరం – ఒక రోజు మధ్యాహ్నంపూట ఒక తండ్రి తన కుమారుని తీసుకొని పొలానికి వెళ్లాడు. ఎండాకాలం గనుక అలసి పోయి ఒక చెట్టు నీడన విశ్రమించాడు. ఆ బాలుడు చుట్టు ప్రక్కన ఉన్న పువ్వులను, ఈకలను సేకరించాడు. తన తండ్రి యొద్దకు వచ్చి "ఎంతో అందముగా ఉందో" అని అరిచాడు. ఆ అరుపులకు తండ్రి మేల్కొన్నాడు. నిద్రపోతున్నప్పుడు ఆ బాలుడు అటూ ఇటూ తిరుగుతూ తప్పిపోతాడు. తండ్రి లేచి కుమారుడెక్కడ? అని చుట్టూ ప్రక్కల చూశాడు. కుమారుడు కనబడలేదు, తన అరుపే తిరిగి ప్రతిధ్వనిస్తుంది తప్ప కుమారుని జాడ లేదు. కొంతదూరం వెళ్లాక అక్కడ బండ సందు ఒకటి కనబడింది. అదేమిటో అని భయాందోళనతో వెళ్ళి చూస్తే అది అతని కుమారుని శవము, చీల్చబడి ఉంది. అది చూసి తన కుమారుని మరణానికి తన నిర్లక్ష్యమే కారణమని తండ్రి జీవితాంతం కుమిలి కుమిలి ఏడ్చాడు.

ఇలాంటి దోషభారంతో జీవించడం ఎంత కష్టమో ఊహించగలవా? తల్లిదండ్రుల నిర్లక్ష్యం పిల్లవాని జీవితాన్ని నాశనం చేసింది. పిల్లలను నిర్లక్ష్యానికి గురి చేసే విధానాలు ఎన్నో ఉన్నాయి, తీవ్రమైన పర్యవసానాలతో ఆధ్యాత్మిక, ఉద్వేగపరమైన నిర్లక్ష్యం నిత్య పర్యవసానాలను కల్గి ఉంటుంది. పియానో కల్గి ఉన్నంత మాత్రాన సంగీత విద్వాంసుడివి ఏలాగు కాలేవో పిల్లలున్నంత మాత్రాన మంచి తల్లిదండ్రులుగా కాలేరు. పిల్లవాడికి తీర్చాల్సిన కొన్ని ప్రాథమిక అవసరాలున్నాయి ప్రేమించ బడుచున్నామనే నమ్మకం పిల్లలకు కలగాలి. నీవు ఎదుగుచున్నప్పుడు ఇలాంటి

అవసరాన్ని గుర్తించావా? నీ తల్లిదండ్రులు నిన్ను ప్రేమించారా లేదా అని నేను అడుగుట లేదు. నీకవసరమైనంత ప్రేమను నీ పట్ల చూపించారా లేదా? నీ బిడ్డల సంగతేమిటి? వారికి నిరంతర, భేషరతు ప్రేమను అవసరమైనంత మేర అందిస్తున్నావా? మనకవసరమైన దాంట్లో ప్రేమ ముఖ్యమైనది. పరలోక తండ్రి నుండి పొందుకుంటాము. ప్రేమ అనేక దోషములను కప్పును (1 పేతురు 4:8). మన పిల్లలు ప్రేమించబడుచున్నారని ఏ విధంగా వారు తెలుసుకోగలరు?

భేషరతుగా ప్రేమించాలి
ఉపదేశం చేస్తూ పర్యవేక్షించాలి
నిరంతరం ప్రశంసించాలి
మెల్లమెల్లగా విడుదల చేయాలి
క్రమశిక్షణలో నిరంతరం పెంచాలి

భేషరతుగా ప్రేమించండి – అగాపే, దైవిక ప్రేమను పంచుతూ యేసు మాదిరిని కనబరిచాడు. ప్రేమను పొంది తిరిగి ప్రేమించక పోయినా ప్రేమను పంచేదే అగాపే ప్రేమ. కొన్నిసార్లు నీ తల్లిదండ్రులు నీ భార్యలను బట్టి, మాటలను బట్టి నిన్ను ప్రేమించుట లేదా, అలాంటప్పుడు నీకేమనిపిస్తుంది? తిరస్కారం మంచి విధానం కాదు సత్కరించుటకు, వ్యతిరేక ఫలితాలను ఇస్తుంది.

భేషరతుగా ప్రేమించిన వ్యక్తులలో యోసేపును మంచి మాదిరిగా పరిగణించ వచ్చును. మరియను కూడా అదే మాదిరి. అతడు ప్రేమించాడు.ఆమె కూడా యోసేపును నమ్మి అనుసరించింది. యోసేపు యేసుతో 20 సంవత్సరాలు వండ్రగిషాప్‌లో కలిసి పని చేశాడు. ముప్పది సంవత్సరాలు ఒకే ఇంటిలో కలిసి జీవించాడు. కలిసి ప్రతి నిమిషాన్ని గడిపారు. యోసేపు ప్రభావం యేసు మీద ఎంతో ఉంది. యోసేపు ఇతర కుమారుల జీవితాలను చూస్తే, యాకోబు, యూదా, తండ్రి ప్రేమ,శ్రద్ధ కనబడుతుంది. అందుకే దేవుడు తన కుమారుని పెంచుటకు యోసేపును ఎంచుకున్నాడు.

దావీదు, మరో వైపు, తన సంతతికి ప్రేమను పంచలేదు. దావీదు తండ్రి, సహోదరులు దావీదును చిన్నచూపు చూసి ఉంటారు (1సమూ 17:28). అబ్షాలోము తండ్రి ఆమోదం కోసం ఎంతో చేశాడు. గాని విఫలుడైయ్యాడు (2సమూ 14:28-33) తండ్రికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి చివరికి హత్య గావింపబడెను. హృదయం బ్రద్దలై అబ్షాలోము పట్ల ప్రేమ పొర్లిపారింది (2 సమూ 19:4) అయితే అప్పటికే జరగ వలసింది జరిగిపోయింది. ప్రేమను చూపించుటకు చివరి వరకు ఆగవద్దు.

నీవు యోసేపువలె, లేదా దావీదు వలె ఉన్నావా? యేసులానో, అబ్షాలోములానో నీ బిడ్డలు స్పందిస్తారు? భేషరతుగా వారిని ప్రేమించుము, అప్పుడు నీవు గొప్ప మార్పును కనుగొంటావు.

ఉపదేశం చేస్తూ పర్యవేక్షించుము :బిడ్డలు బాణముల వంటి వారని బైబిలు చెబుతుంది (కీర్త 127:1-5). లక్ష్యాన్ని ఛేదించాలంటే గురి పెట్టి వదలాలి. తల్లి దండ్రులు బాణమును మలచి, గురిపెట్టాలి. లక్ష్యం - క్రీస్తు స్వారూప్యత మన బిడ్డల విషయంలో అది మన లక్ష్యం. ఇది జీవితాంతం జరిగే ప్రక్రియ - పుట్టుక, ఎదుగుదల, ఆధాత్మికంగాను, భౌతికంగాను.

ఆధ్యాత్మిక పుట్టుక: రక్షణ-యోహాను 1:12,13; 3:3 - జీవితానికి ఆరంభం- మన బిడ్డలకు భౌతికంగా పుట్టడంతో పాటు ఆధ్యాత్మికంగా పుట్టడం అంటే ఏమిటో కూడా నేర్పించాలి. వారి గురించి ప్రార్థించాలి, దైవభక్తితో కూడిన మాదిరిని ఉంచాలి. దేవుని వాక్యాన్ని బోధించాలి. ఆయన రక్షణ ఉచిత వరాన్ని అంగీకరించుటకు యేసును గూర్చిన సంపూర్ణ అవగాహన అవసరం లేదు వాస్తవానికి, పెద్దలు చిన్న పిల్లల వలె దేవుని యొద్దకు రావాలి, పెద్దలుగా రావాలని చెప్ప వద్దు (మత్తయి 19:14; మార్కు 10:14;లూకా 18:16). తిరిగి జన్మించుటకు కనీస అవసరత ఏమిటి? అదేదనగా దేవుని ఉచిత రక్షణ వరాన్ని తిరస్కరించకుండా అంగీకరించడమే. ఆయన మనకు ఇవ్వాలనుకుంటున్నాడు మనం కేవలం ఇవ్వనివ్వాలి. చిన్నబిడ్డ ఆ విధంగా చేయగలదు. వారి అవసరాన్ని, యేసు సమకూర్చు అర్థం చేసుకుంటే ఆ ఉచిత వరాన్ని స్వీకరించగలదు 3-4 సంవత్సరాలు లేదా 8-10 సంవవత్సరాలు వయస్సుగల వారు.

రక్షణ అనగా సమస్తాన్ని యేసుకు సమర్పించుకొనుట. రక్షింపబడుటకు ఎదగాల్సిన, పరిపక్వత చెందాల్సిన లేదా యేసును గురించి పూర్తిగా తెలుసుకోవలసిన అవసరం లేదు. మనకు మనం యేసుకు సమర్పించుకొని ఆయనను అర్థం చేసుకొంటాము. తరువాత బిడ్డ ఎదిగినట్లు, యేసును గురించి తెలుసుకుంటూ ఎదుగుతాం. యేసుకు మరింత దగ్గరౌతున్నా కొద్ది ఆయనతో సహవాసం చేస్తున్న కొద్ది ఆయనను మరింతగా అర్థం చేసుకుంటాం, రక్షణను అనుభవిస్తూ ఉంటాం. వివాహంలో భార్యాభర్తలు ఇలాగే చేస్తుంటారు. వివాహంలో ప్రమాణాలు వారి వివాహాన్ని చట్ట బద్ధం చేస్తాయి గాని వారు ఎదుగుతుండగా, ఒకరిపట్ల ఒకరికి ప్రేమ విస్తరిస్తూ ఉండగా, వారి అనుబంధం, అన్యోన్యత దృఢపడును, రక్షణలో కూడా ఇలాగే జరుగును.

ఎదుగుదల : జీవం ఉన్న చోటే ఎదుగుదల ఉంటుంది. శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను. ఆధాత్మిక పుట్టుకలో నుండి ఆధ్యాత్మిక ఎదుగుదల వస్తుంది (2పేతురు 3:18). పోషణ ఎదుగుదలను వేగవంతం చేస్తుంది. బైబిలు, దేవుని వాక్యంచే పోషింపబడాలి (1కొరింథీ 3:1-12; యిర్మీయా15:16). బాల్యం నుండే

ప్రారంభమగును (2 తిమో 3:15). అంశాన్ని బోధించడమే కాకుండా వారిలో దేవుని వాక్యం కొరకైన ఆకలిని పుట్టించాలి. శిక్షణలో పెంచడం (సామె 22:6) అనగా దాని పట్ల రుచిని కల్గించుట. మాటల ద్వారా చర్యల ద్వారా సమాచారాన్ని అందించాలి. ప్రార్థన ద్వారా పరలోక తండ్రితో ఏలాగు మాట్లాడాలో బిడ్డలకు నేర్పించాలి. అనుదిన మాదిరి ద్వారా నేర్పించాలి (ద్వితి 6:4-9). అలాగే అవసరమైన అంశాలను బోధించుట ద్వారా.ఎదుగుదల ఉన్న చోట నడక కూడా ప్రారంభమగును. దేవునికి, తల్లిదండ్రులకు లోబడుట ద్వారా విశ్వాసంతో నడుచుటను నేర్చుకుంటారు (గలతీ 5:16; 2కొరింథీ 5:7).

శారీరకంగా బిడ్డలు ఎదుగుట చూస్తే ఎంతో ఉత్సాహం కలుగుతుంది, అలాగే మన బిడ్డలు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉంటే కూడాను. ఇవేవియు వాటంతట అవే జరుగవు. తల్లిదండ్రులు ఎంతో కృషి చేయాలి మరియు సమయాన్ని వెచ్చించాలి, ఆ విధంగా వారి ప్రేమను కనబరచాలి. అది వారు సంతోషించుటకు దోహదపడుతుంది. క్రీస్తులా మారుటకు వారి జీవితాన్ని మొదలు పెట్టుటకు సహాయపడగలదు.

నిరంతరం వారిని మెచ్చు కోవాలి. ప్రోత్సహించుట ద్వారా, ప్రశంసించుట ద్వారా, బలపరచుట ద్వారా వారిని నిలదొక్కుకునేలా స్థిరపరచాలి , వారు చేస్తున్నది సరైనవని నిర్ధారించాలి. "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4). శిక్షణ ఏలాగిస్తాము -బోధించుట ద్వారా, ప్రార్థించుట ద్వారా మంచి మాదిరిని కనబరచుట ద్వారా బిడ్డలలో మంచి విలువలను, ప్రవర్తనను పెంపార చేయగలం. క్రమశిక్షణలో పెట్టుట ద్వారా సత్ప్రవర్తనను నేర్పించగలం. ఇవి మనం చేసేవి. చేయకూడనివి- వారికి కోపము రేపకూడదు. భయంతోనో, శిక్షపడుతుందనో మనకు లోబడుటను నేర్పించకూడదు గాని తల్లిదండ్రులకు ప్రేమ పూర్వకంగా లోబడాలని నేర్పించాలి.

మన పిల్లలను మనం ఏ విధంగా ప్రేరేపించగలం? **వారి సహజ ప్రవృత్తిని వాడుకోవడం ద్వారా.** మొదటిది బాలుడు నడవ వలసిన త్రోవను వానికి నేర్పించాలి (సామె 22:6). వారి వ్యక్తిగత అభిరుచులను, విశిష్ఠ లక్షణాలను, నేర్చుకునే తత్వాన్ని, పుట్టుక క్రమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఒక పిల్లాడికి పనికొచ్చే విధానం మరో పిల్లాడికి పనికిరాక పోవచ్చును. **ఉప్పు సూత్రాన్నివాడి వారిని ప్రేరేపించాలి.** గుర్రాన్ని నీటి యొద్దకు తీసికొని పోవచ్చును గాని నీటిని త్రాగించలేము గాని దానికి ఉప్పును తినిపించవచ్చును. వారి సహజ ప్రవృత్తులను అభివృద్ధి చేయాలి. వారు దేనిలో ఆసక్తిని కలిగిఉన్నారో, సృజనాత్మకత ఎక్కడ ఉందో దానిని వాడుకోవాలి. వారితో కలిసి పని చేయాలి గాని వ్యతిరేకంగా కాదు అంతేగాక **తమ స్వంత లక్ష్యాలను**

ఎంచుకునేలా సహాయపడవలెను. వారు ఎదుగుచున్న కొద్ది వారి లక్ష్యాలు సుదీర్ఘకాలానికి చెందినంతగా ఉంటాయి. ప్రస్తుతానికి ఏది తేలికైనదో దాని మీద గాక, లక్ష్య సిద్ధి కోసం పనిచేయాలి. తమకు తామే ప్రేరేపించుకొనుటకు సహాయపడగలదు. **లక్ష్యాలను చేరుకోకపోతే కలిగే బాధను, కష్టాన్ని అనుభవించనీయాలి. వారిని తప్పించే ప్రయత్నం చేయవద్దు** సరైన దానిని చేయుటలోవున్న ప్రాధాన్యతను నేర్పించుటకు దేవుడు సహజ పర్యవసానాలను వాడుకుంటాడు. నీ బిడ్డల విషయంలో కూడా ఇలాగే వ్యవహరించుము. మెచ్చుకోవడంలోవున్న శక్తిని గుర్తుంచుకొనుము. పనిని మెచ్చుకొని ప్రశంసిస్తే ఎంతో ఉత్సాహాన్ని ప్రేరణను కల్గిస్తుంది. విమర్శల వలన అంత ఫలితం ఉండదు. చిన్న మెరుపులా చిన్న ప్రశంస ఒక వ్యక్తిలో అంతటి ప్రభావాన్ని చూపుతుంది.

క్రమక్రమంగా విడుదల కల్గించాలి – ఇంతకు ముందు బిడ్డలు బాణముల వంటి వారని విన్నాము. బాణాలను లక్ష్యాన్ని ఛేదించుటకు పంపిస్తుంటాం. పనిని నెరవేర్చుటకు బాణాలను వదులుతాము. ధనుర్విద్య మాదిరి, పిల్లలను వదలడం అనేది చాలా ప్రాముఖ్యమైనది. వారు పుట్టినప్పటి నుండి ఆరంభమై క్రమక్రమంగా కొనసాగే ప్రక్రియ ఇది తల్లిదండ్రుల నియంత్రణ నుండి విడుదల పొందాలని అనేక మంది యౌవనస్తులు ఇబ్బందిపడుతున్నారు. వారిని వదలడం నైపుణ్యంతో కూడిన పని. నీవు లేకుండా నీ పిల్లవాడు బ్రతకలేడు అనే భావనను అధిగమించాలి. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనుటకు వాడు సిద్ధంగా లేడనిపిస్తుంది. నియంత్రించాలనే నీ కోరికను విడనాడాలి, ఇప్పుడు నీ అవసరం నీ బిడ్డలకు లేదనే విషయన్ని గుర్తించాలి. విడుదల అనేక మారులు చేయాలి, ప్రతి రోజు. వారు దేవునికి చెందిన వారని, వారు కేవలం తాత్కలికంగా నీకు లోన్‌గా ఇవ్వబడ్డారని గుర్తించాలి.

స్వేచ్ఛనివ్వడం అంటే వారు ఏ విధంగానైనా జీవించాలని కాదు. యేసులా మార్పుచెందాలనే లక్ష్యం, ఆ మార్గంలోనే బాణాన్ని వదలాలి. పరిపక్వత కలిగిన క్రైస్తవునిగా వారు ఎదగాలని కోరుకుంటాం. బాణాలను కనుగొన్నాక యుద్ధ విధానం సమూలంగా మారిపోయింది. దూరం నుండే శత్రువులపై దాఢి చేయవచ్చు ముఖాముఖిగా పోరాడాల్సిన అవసరం లేదు. అలాగే మన బిడ్డలు మన పరిధిని దాటి వారు సాధించగలరు. యేసు కొరకు వారు లోకాన్ని ప్రభావితం చేస్తారు, మనం చేరుకోలేని వారిని వారు చేరుకోగలరు. అవసరమైన లోకానికి వారిని పంపించి వారి ద్వారా యేసును చూపించగల ఆధీక్యత ఎంత గొప్పదో గదా!

నిలకడగా క్రమ శిక్షణలో పెట్టాలి– నిలకడగా అనే మాట ముఖ్యం. నిరంతరం కాదు. మన గురిని గమనించి క్రమ శిక్షణలో పెట్టాలి. చాలా సార్లు నిలకడగా

ఉండకుండా అప్పుడప్పుడు త్రోవ తప్పుతాము. అప్పుడు బిడ్డలు తికమక పడతారు. (ఎఫెసీ 6:4). వారికి ఏమి కావాలో ఏది అందుబాటులో ఉంటుందో గమనించాలి. నిర్దిష్ఠమైన లక్ష్య దిశలో మనం నిలకడగా వారిని నడిపిస్తే వారు తేలికగా వెంబడించ గల్గుతారు లేని పక్షాన తిరుగుబాటు చేస్తారు. మన ప్రయత్నం పూర్తిగా బెడిసి కొట్టే ప్రమాదముంది.

చిన్న బిడ్డలను క్రమ శిక్షణలో పెట్టడం తల్లిదండ్రుల బాధ్యత అని బైబిలు స్పష్టం చేస్తుంది (తీతు 1:6;1 తిమో 3:4–5; సామె 13:24; 22:15; 23:13–14; 29:17) . బిడ్డలు ఒప్పుకోరు గాని తల్లిదండ్రులు పట్టించుకొని వారి పట్ల బాధ్యతతో, శ్రద్ధను కనబరచకపోతే బాధ పడతారు. బలమైన మనస్సు గల స్త్రీ బలహీన మనస్సు గల పురుషుని పెండ్లి చేసుకోవడం అసాధారణమేమి కాదు గాని అలా చేస్తే భర్తను గౌరవించలేదు. అంతరంగంలో భర్తే బలంగాను దృఢంగాను ఉండాలని కోరుకుంటుంది (ప్రేమ పూర్వకంగా, మృదువుగా) బయటికి కనబడేలా భర్తను నియంత్రించినట్లు ప్రవర్తించినా అంతరంగంలో భర్తే జీవితాన్ని నియంత్రిస్తే బాగుంటుందని భావిస్తుంది. ఇదే విధంగా దృఢ చిత్తంగల బిడ్డలు కూడా భావిస్తారు.

పసిపిల్లలు స్వేచ్ఛ చిత్తాన్ని వాడి నిర్ణయాలు చేయలేరు, గనుక వారిని క్రమశిక్షణతో ఇబ్బంది పెట్టకూడదు. చిన్న పిల్లలను అతి గారాబంతో పెంచిన తల్లిదండ్రులు ఆ తరువాత విచారిస్తారు. అడిగిన తడవే కావలసిన వాటిని అందిస్తూ పోతే వారు స్వార్ధపరులుగా మారి పోతారు, అయితే ఇష్ట పూర్వకంగా అవిధేయత చూపేంత వరకు క్రమ శిక్షణ ప్రక్రియను ప్రారంభించకూడదు. కఠినంగాను, ప్రేమ పూర్వకంగా వారి చేతిలో నుండి వారిని వశపరచుకున్న వస్తువును తీసివేయాలి. నిరంతరం, నిలకడగా వారిని కనిపెడుతూ ఉండాలి. రెండవ సంవత్సరం వచ్చే సరికి వారి స్వంత నిర్ణయాలు చేయడం మొదలుపెడతారు. పరిమితులను కావాలనే పరీక్షించాలనుకుంటారు. తల్లిదండ్రులు చెప్పింది చేయడం కంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని తెలుసుకుంటారు. అలాంటప్పుడు ప్రేమపూర్వకంగా అలా చేయకూడదని ఒక కుర్చీలో కూర్చోబెట్టాలి లేదా ఒక మూలన నిల్చోబెట్టాలి. అదే శిక్ష. కొట్టడం, మందలించడం చిన్న చిన్న పొరపాట్లను చేయవద్దు. కోపంతో వారిని తిట్టకూడదు. 4–5 ఏండ్ల వయస్సులో ఎందుకు చేయాలో ఎందుకు చేయకూడదో వివరించాలి. దీర్ఘకాల లక్ష్యాలను వెంటనే సంతృప్తి నివ్వగలిగేలా పరిపక్వతలోనికి వారిని నడిపించాలి. నియమాలు ఎందుకున్నాయో వారు అర్థం చేసుకున్న కొలది వాటిని పాటించుటకు ఇష్టపడతారు.

మరో ముఖ్యమైన విషయం, వారి నుండి మన మేమి ఆశిస్తున్నామో వారు

గుర్తించేలా చేయడం, మంచి నియమాన్ని వివరించి అమలులో పెట్టాలి. ఎల్లప్పుడు సమర్థిస్తూ ప్రశంసిస్తూ ప్రోత్సాహించాలి. "ప్రేమ అనేక పాపములను కప్పును" (1పేతురు 4:8) అని గుర్తుంచుకొనుము. అన్ని వేళలా వారిని ప్రేమిస్తున్నాము అనే భరోసాను వారికి కల్గించాలి. కావలసినంత మట్టుకంటె కొంచెం ఎక్కువ మోతాదులోనే వారిని ప్రోత్సహించాలి.కొంచెం గారాబం ఎక్కువ చేసి వారిలోనున్న ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టాలి. గారాబం అధికం చేయడం వలన కలిగే నష్టం కంటే. కఠినంగా వ్యవహరించడం వలన కలిగే నష్టం అధికం.

ఏదైనా సందర్భంలో ఎలాగు స్పందించాలో అర్థంకానప్పుడు దేవుడు ఎలాగు స్పందిస్తాడు అని నిన్ను నీవు పశ్నించుకొనుము. వాస్తవానికి మన పిల్లలపట్ల మనం వ్యవహరించే విధానంలో దేవుని గూర్చి వారికి బోధిస్తాము. ఎందుకంటే మన జీవితంలో దేవుని సార్వభౌమత్వపు అధికారాన్ని వారు నేర్చుకుంటారు, దేవుడు మనలను ఏ విధంగా క్రమ శిక్షణలోఉంచుతాడో గుర్తుంచుకొనుము. సాధారణంగా మనం దారితప్పి పోతే, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు అనుమతినిస్తాడు. (ఉదా: స్పీడు మించి కారు నడిపితే అపరాధ రుసుము చెల్లించాలి, ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే రోగాల బారినపడడం, భాగస్వామిని పట్టించుకోకపోతే, కుటుంబంలో సంఘర్షణలు, దూరం పెరగడం. కాబట్టి బిడ్డలు తమ అజాగ్రత్త వలన పొరపాట్లు జరిగితే వచ్చే నష్టాన్ని భరించుటకు అనుమతి నివ్వాలి. వారు ఆ విధంగా గుణ పాఠాన్ని నేర్చుకుంటారు. వారు ఏ వస్తువునైనా పగలగొడితే దాని ఖరీదును భరించాల్సి ఉంటుంది. ఎవరినైనా గాయపరిస్తే వారికి కొంత కాలం దూరమౌవ్వాలి. వారు తమ డబ్బును సద్వినియోగ పరచుకోక పోతే అవసరమైనప్పుడు వారి యొద్ద డబ్బు ఉండదు వారు తప్పు చేస్తే దానికి శిక్ష వారే అనుభవించాలి, అవిధేయత వలన కలిగే బాధను వేదనను స్వతహాగా అనుభవిస్తేనే వారు గుణ పాఠాలను నేర్చుకొని భవిష్యత్‌లో జాగ్రత్తగా మసలు కుంటారు. పనిచేయని వానికి భోజనం పెట్ట కూడదు (2 థెస్స 3:10) అని బైబిలు చెబుతుంది.

గుర్తుంచు కొనండి, తల్లిదండ్రులు దేవుని పనివారు, పిల్లలు దేవునికి చెందిన వారు ఆయనే వారు ఎదిగి పరిపక్వత చెందేలా వనరులను వాడుతాడు (రోమా 8:28). యేసు వలె వారిని మార్చుటకు దేవుడు మనకు బిడ్డలను అనుగ్రహిస్తాడు. ఏ కుటుంబం పరిపూర్ణం కాదు, ఏ తల్లిదండ్రులు పరిపూర్ణులు కారు, విఫలమైనప్పుడు అందరం ఆశ్చర్యపడుతూ, సంఘర్షణలకు గురౌతూ ఉంటాం. దేవుని జ్ఞానము, సహాయం లేకుండా పిల్లలను పెంచడం అసాధ్యము, అయితే అడిగితే దేవుడు జ్ఞానాన్నిస్తాడు (యాకోబు 1:5) జ్ఞానం శక్తి కొరకు తరచుగా దేవుని అడగాలి. ప్రోత్సాహించుటకు, నడిపించుటకు ఆయన మాత్రమే సహాయం చేయగలడు.

తల్లిదండ్రులకు అవిధేయులైన బిడ్డలు

కోపం, తిరుగుబాటు చేసే బిడ్డలు– బిడ్డలు అనుభవం లేనివారు, వారి గురించే వారు ఆలోచించుకుంటారు. వారు సహజంగానే స్వార్థపరులు, వారి పాప స్వభావాన్ని ఏ విధంగా నియంత్రించుకోవాలో వారికి తెలియదు. స్వీయ నియంత్రణ వారికి ఉండదు, ఉన్న పళంగా కోరిక తీరాలని కోరుకుంటారు. అందుకే దేవుడు తల్లిదండ్రులకు బిడ్డలను ఇచ్చి వారిని శిక్షణలో పెట్టమంటాడు, ఆ విధంగా వారు సహజంగానే తిరుగుబాటు చేసేవారు.

తిరుగుబాటు తత్వాల తల్లిదండ్రుల అశ్రద్ధ వలన మరింత జఠిలంగా మారగలదు, తెలిసో, తెలియకో తల్లిదండ్రులు బిడ్డల పట్ల దురుసుగా ప్రవర్తించినప్పుడు అది వారి ఆత్మను గాయపరుస్తుంది (సామె 18:14) ఆ గాయమే విత్తనమై చేదును వారిలో పుట్టిస్తుంది (హెబ్రీ 12:15), క్షమాపణ పునరుద్ధరణ జరుగక పోతే, కోపం అపకారములను మనస్సులో ఉండిపోతుంది (1 కొరి 13:5). – "తండ్రులారా, మీ పిల్లలకు కోపమురేపక ప్రభువు యొక్క శిక్షణలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4) అని బైబిలు చెబుతుంది. వారికి కోపము రేపకుండా జాగ్రత్తపడాలి. ప్రేమతో శిక్షించాలే గాని కోపంతో శిక్షించకూడదు. ఒక వేళ ఎప్పుడైన కోపంతో శిక్షించితే క్షమాపణ కోరి సంబంధాన్ని పునరుద్ధరించుకోవాలి. దేవుడు మనలను శిక్షిస్తాడు అయితే కోపంతో కాదు (హెబ్రీ 12:4–12).

" తిరుగుబాటు చేయుట సోది చెప్పుటయను పాపముతో సమానము" అని బైబిలు చెబుతుంది (1సమూ 15:23). మూర్ఖులు జ్ఞానమును ఉపదేశమును తిరస్కరించుదురు" (సామె1:7,17:16). బుద్ధి లేని కుమారుడు తన తల్లికి దు:ఖము పుట్టించును (10:1), 17:25), " చెడు పనులు చేయుట బుద్ధిహీనునికి ఆటగానున్నది" –సామె 10:23), మూర్ఖుని మార్గము వాని దృష్టికి సరైనది (12:15), మూఢుడు కోపపడునది నిముషములోనే బయటపడును (12:16) 29:11), బుద్ధి హీనుని పెదవులు కలహమునకు సిద్ధముగా నున్నవి. (18:6) మోసకారి – 14:8, దుర్మార్గుడు– 13:19; అజాగ్రత్తపరుడు (14:16) తల్లిదండ్రుల ఉపదేశమును తిరస్కరించును (15:5,20) జగడమాడువాడు (20:3).

పిల్లలలో తిరుగు బాటుకు కారణాలు: పిల్లల అవిధేయత మూలకారణాన్ని కనుగొనేందుకు ముందు పాపభూయిష్ఠమైన తిరుగుబాటును పసితనపు అపరిపక్వత నుండి వేరు చేయడం నేర్చుకోవాలి. ఎప్పుడైతే పిల్లవాడు అవిధేయుడౌతాడో లేదా ఏదైనా తప్పు చేస్తే తెలిసి చేస్తున్నాడా? ఉద్దేశపూర్వంగా చేస్తున్నాడా? లేదా అజ్ఞానముతో,

అపరిపక్వత వలన చేస్తున్నాడా? కనుగొనాలి. చిన్న పిల్లలు యౌవనస్థులు పర్యవసానాలను సరిగ్గా అంచనా వేయలేరు. అనాలోచితంగా నిర్ణయాలు చేస్తుంటారు. కావాలని ఉద్దేశ పూర్వకంగా చేసే దానికి, అజ్ఞానంతో తెలియక చేసిన దానికి ఎంతో వ్యత్యాసమున్నది. కావాలని తిరుగుబాటు చేయుటకు, అవిధేయత చూపుటకు కారణమేమి? పాప స్వభావం ఉంది గనుక. అయితే తరచుగా ప్రతి చర్య వెనుక గాయం, బాధ దాగి ఉంటుంది.

తమ పిల్లలను క్రమశిక్షణలో పెంచమని దేవుడు తానే తల్లిదండ్రులకు ఆజ్ఞాపిస్తున్నాడు (తీతు 1:6; 1తిమో 3:4–5; సామె 13:24; 22:15; 29:15; 23:13–14;29:17) అయితే క్రమశిక్షణకు, శిక్షకు ఎంతో తేడా ఉంది. పిల్లల అవిధేయతను బట్టి తల్లిదండ్రులు నిష్పృహ చెందినప్పుడు, పిల్లలను కొడతారు. వారిని గాయపరచడం ద్వారా వారి కోపాన్ని ప్రదర్శిస్తారు గాని అది క్రమ శిక్షణ కాదు. దాని వలన మేలు కంటే కీడే ఎక్కువ జరుగును.

ఈ క్రింద ఇవ్వబడిన పట్టికలో క్రమ శిక్షణ, శిక్షణ గల తేడాను చూడగలరు:

	క్రమ శిక్షణ	**శిక్ష**	**లేఖన భాగాలు**
	పాపరహిత కోపం నీతిమంతమైనది	పాపసహిత కోపం శారీరక ద్వేషం	హెబ్రీ 12:10; యెషయ 13:11
ఎటువైపు	పాపం వైపు	వ్యక్తి లేదా వస్తువు వైపు	కీర్తన 7:11; గలతీ 5:19–21
ఉద్దేశం	తప్పును సరిదిద్దుట	పగ తీర్చుకొనుట	రోమా 12:17–21
వైఖరి	బిడ్డపట్ల ప్రేమ, శ్రద్ధ	కోపం, ద్వేషం, నిష్పృహ	1కొరింథీ 13:4–7; విలాప 3:33
విధానము	నెమ్మదిగా, నియంత్రణలో	వేగంగా, ఉద్రేకంతో	యాకోబు 1:19–21; సామె 16:32
భౌతికంగా	ప్రేమతో, పిర్రమీద నెమ్మదిగా కొట్టడం, 2 ఏండ్లు ఆపైనా	ద్వేషంతో అన్నీ వయస్సుల వారిని తీవ్రంగా బాదటం	సామె 3:2 4; 22:15; 29:15; 23:13–14
ఫలితం	ప్రేమ, గౌరవం, భద్రత	ద్వేషం, దోషం, భయం, కోపం	సామె 15:1 ఎఫెసీ 6:4
తల్లిదండ్రులలో ఫలితం	క్రైస్తవ ధర్మాన్ని జరిగించామనే సంతృప్తి	తాత్కాలిక ఉపశమనం, దోషభావం	

ఎందుకు కొంత మంది యవ్వనస్థులు విధేయులైవారు మరి కొంత మంది కారు? రూతు త్యాగనిరతిని (తన భవిష్యత్‌ను పణంగా పెట్టింది) ఏ విధంగా అర్థం చేసుకోగలము మరియు ఇస్సాకు (తన ప్రాణాన్ని అర్పించుటకు ముందుకొచ్చాడు). భయ పెట్టకుండా, కోపం రేపకుండా యౌవనస్థులను ఏ విధంగా విధేయత చూపేల చేయగలం?

ఎఫెసీ 6:1–4. ఈ విధంగా చెబుతుంది – "పిల్లలారా, ప్రభువు నందు మీ తల్లి దండ్రులకు విధేయులై యుండుడి. ఇది ధర్మమే. తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షణలోను బోధలోను వారిని పెంచుడి."

చిన్న బిడ్డలు యౌవనస్థులు దేవుని వలె తమ తల్లిదండ్రులకు లోబడవలెను. పెద్ద వారయ్యాక వారు దేవుని వెంబడించగలరు. దేవుడు మనతో వ్యవహరించినట్లుగా ప్రేమతోను సహనంతో తల్లిదండ్రులు తమ బిడ్డలతో వ్యవహరించవలెను. అధికారాన్ని వాడుతూ వారికి నేర్పించాలి. ప్రేమతోను ఓపికలోను, కఠినంగా, ఒకే మాదిరిగా వ్యవహరిస్తూ ఉంటే పరలోకపు తండ్రి ఆ విధంగానే వ్యవహరిస్తాడని వారు నేర్చుకుంటారు. అంతేగాక అసహనంతోను, విమర్శనాత్మకంగా వ్యవహరిస్తే దేవుని కూడా ఆ విధంగా వారు అర్థం చేసుకుంటారు.

ఎఫెసీ 6:4 వివరంగా చూద్దాం: "తండ్రులారా," అన్ని వయస్సు పిల్లల పట్ల బాధ్యత గల వ్యక్తి తండ్రి. తల్లి ఎంత సన్నిహితంగా బిడ్డలతో ఉన్నప్పటికీ, కుటుంబ యజమానిగా తండ్రి పిల్లల బాధ్యతను వహిస్తాడు. భార్య భర్త అధికారానికి లోబడే తన విధులను నిర్వర్తిస్తుంది. కలిసి తీసుకున్న నిర్ణయాన్ని ఆమె నెరవేర్చుతుంది. తండ్రులారా మీ బిడ్డల కోపము రేపవద్దనే మాట తల్లికి కూడా వర్తిస్తుంది.

"కోపము రేపవద్దు"– తల్లిదండ్రులకు ఇవ్వబడిన ఆజ్ఞ– ప్రేమ లేకుండా తిరస్కరించకూడదు, భారం మోపకూడదు, ఒక్కసారి ఒక విధంగా మరోసారి మరో విధంగా వ్యవహరించ కూడదు. అతిగా గారాబం చేయకూడదు. కోపంతో క్రమశిక్షణలో పెట్టితే పిల్లలలో కోపము రేపినట్లువుతుంది. నిరంతరం ఒకే మాదిరి నియమబద్ధంగా క్రమశిక్షణను నేర్పించాలి. కఠినమైన నియమాలను వారి మీద రుద్దవద్దు అలా చేస్తే కోపము నిష్పృహ కలుగుతుంది. కోపంలో, ఆవేశంతో, క్రమశిక్షలో పెడితే అది మేలుకంటే కీడే ఎక్కువ కలుగ జేస్తుంది. బంగారు నియమాన్ని గుర్తు చేసుకొనుము. నీ పట్ల ఎలా ప్రవర్తిస్తే నీకు బాగుగా ఉంటుందో అలాగే ఇతరుల పట్ల నీవు ప్రవర్తించవలెను.

"పెంచుడి"– కాయాలి, పోషించాలి, ఎదుగుటకు సహకరించాలి – శారీరకంగా, ఉద్దేశపరంగా, సామాజికంగా, మేధాపరంగా ఆధ్యాత్మికంగా ఏ విధంగా పెంచాలి? ప్రభువు యొక్క శిక్షణలోను బోధలోను వారిని పెంచుడి.

"ప్రభువు బోధ"– క్రమశిక్షణ, సరిదిద్దుట, బోధ, వారి ప్రవర్తనపట్ల స్వీయ నియంత్రణ కల్గేదాకా. శిష్యుడు అనగా– స్వీయ నియంత్రణ గలవాడు. బయట నుండి తల్లి దండ్రులు క్రమశిక్షణ సమకూర్చాలి. దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (ఎఫెసీ 6:4; సామె13:24), బిడ్డలకు కూడా అవసరమే – ప్రేమను పొందుటకు, భద్రత కోసం దేవుడు తన బిడ్డలను ఏ విధంగా చూస్తాడో దానికి ఇది మాదిరి (హెబ్రీ 12:11). మన బిడ్డల పట్ల మనం చేసే క్రమశిక్షణ ప్రేమతో మన మేలు కోసం, మనం కల్గించిన ఇబ్బందిని దృష్టిలో పెట్టుకోకుండా, దేవుడు మనపట్ల చూపే క్రమశిక్షణకు దర్పణం పట్టాలి.

"ప్రభువు యొక్క శిక్షణలోను,బోధలోను"– శిక్షణ, నిరోధకము, అత్యవసరమని కాదు మాదిరిలోను, మాటలలోను (ద్వితి 6:4–9) నీ భావాలను, ఉద్వేగాలను, కష్టాలను, తెలియపరచాలి వారిని బయటికి లాగాలి. నీకెలా అనిపిస్తుంది అని అడగాలి. నిశ్శబ్దంగా వారికి సలహా ఇవ్వక ముందు జాగ్రత్తగా ఆలోచించుము (యాకోబు1:19), ప్రోత్సాహించుము (1 థెస్స 5:11) కఠినమైన ఒక్క విమర్శ 99 ప్రశంసలతో సమానం. యౌవనస్థులను క్రమశిక్షణలో పెట్టుట వారు ఎందుకు అవిధేయులైయ్యారో అర్థం చేసుకొని వారిని సరిచేయాలి. కావాలని, మొండి వైఖరితో తిరుగుబాటు చేయడం లేదు ఇష్టపూర్వకంగా, సహజంగానే మొండివైఖరీని కలిగి హార్మోనుల ప్రభావం వలన కొన్ని సార్లు తిరుగుబాటు ధోరణిని కనబరుస్తారు, పాప స్వభావం వలన కూడా తిరుగుబాటు చేస్తారు. ఈ రెండింటి మధ్యవున్న తేడాను తెలుసుకోవాలి. దేవుడు ఆ విధంగా తెలుసుకొని మనతో వ్యవహారిస్తాడు.

యౌవనస్తులు పరిమితి గల్గి ఉండాలి, స్వేచ్ఛ ఉండాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణి కల్గి ఉండాలి. పెద్ద వారితో ఆశించినట్లు వారి నుండి ఆశించాలి. అయితే చిన్న పిల్లలతో వ్యవహారించినట్లు వ్యవహరించాలి. చిన్న పిల్లలకు ప్రేమ, భద్రత, అంగీకార అవసరతలు ఎలాగుంటాయో వారికి కూడా అవే అవసరతలు ఉంటాయి, అయితే వాటిని అంత తేలికగా బయట పెట్టరు.

ఏ విషయంలో వారు తిరుగుబాటు చేయుటకు ఎంచుకుంటారో గమనించుట కూడా సహాయకరంగా ఉండగలదు. సాధారణంగా సామాజిక జీవితం, ఆచార సాంప్రదాయలు (స్నేహితులు, వస్త్రధారణ, జుట్టు) బాధ్యత (తన భారాన్నిమోయ లేదు, సహాయము) స్కూల్‌లో రాణింపు (గ్రౌడ్స్, స్టడీ అలవాట్లు, వైఖరిలు) కుటుంబ సంబంధాలు (తల్లిదండ్రులతో, తోబుట్టువులతో కలిసి పోవడం) లేదా విలువలు, నైతికత (సెక్స్, టీవీ) సంభాషణ, మోసపూరితతత్వం) ఈ విషయాలలో తిరుగుబాటు చేయుటకు ఎం దుకు ఎంచుకుంటారు? వారి నుండి మనం అధికంగా ఈ విషయాలలో

ఆశిస్తున్నందుకా? లేదా మన జీవితంలో ఈ విషయంలో మనం సంపూర్ణ నియంత్రణ కల్గి ఉన్నందుకా? ఇది మనకు ప్రాముఖ్యమైనది, ఈ విషయాలలో వారు అవిధేయత చూపినా మనకే లాంటి ఇబ్బంది ఉండదని వారికి తెలిసినందునా? వివేకం, అంతర్జ్ఞానం కోసం ప్రార్థించి దేవుని అడుగుము. వారి ప్రేరణలు కారణాలు ఏమిటో అని, అప్పుడు వారిని సంస్కరించుటకు తేలికవుతుంది, తిరుగుబాటు చేయకుండా ఆపుము, ప్రేమ పూర్వకంగా పర్యవసానాలను వివరింపుము. అజ్ఞానము, అపరిపక్వత విషయంలో సరైన కారణాలు తెలుపుతూ విషయాన్ని వివరించాలి.

నీ పోరాటాన్ని జాగ్రత్తగా ఎంచుకొనుము అన్ని విషయాలలో వెంటనే లోబడతారని ఆశించకుము. యౌవనస్తులు ఇంకా పసివారు కాదు తమ ఇష్టాన్ని వాడుకొని ఎంపిక చేసుకునేలా తగిన వ్యవధిని ఇమ్ము. నీవు పోరాటంలో గెలువకపోతే అసలు ప్రారంభించకుము. సమస్య ఏదో దానిని మాత్రమే దృష్టించుము చిన్న వాటిని పట్టించుకోవద్దు. గీత గీశాక, ప్రేమతో చక్క బెట్టుము. "ప్రేమ అనేక పాపములను కప్పును." ఎల్లప్పుడు, సాధ్యమైనంతమట్టుకు, భేషరతు ప్రేమను వారికందించుము, వారి ఉద్వేగ ట్యాంక్‌ను పూర్తిగా నింపి ఉంచుము.

క్రమశిక్షణలో పెట్టాలను కున్నప్పుడు, సహజ పర్యవసానాలను వాడుము అంతేగాని సణుగ కూడదు, గొణగకూడదు, అరవకూడదు, భయపెట్ట కూడదు. పాపం వలన పోగొట్టుకునే ఆధిక్యతను వారికి చూపించుము. పనిచేయని వాడు భోజనానికి అర్హుడు కాదు (2థెస్స 3:10). వారు స్కూలుకు వెళ్తుంటారు, స్కూలే వారి పని, వారు ఆ పని చేసేదాక భోజనం చేయకూడదు. వారు తమ తోబుట్టువులతో సరిగా కలిసి ఉండకపోతే, వారు కుటుంబం బయట స్నేహితులతో కలిసి ఉండకూడదు. ఇతరుల పట్ల సరిగ్గా వ్యవహరించకపోతే వారి చుట్టు జనులు ఉండాలని కోరకూడదు. వారు డబ్బును సరిగ్గా వినియోగించక పోతే అవసరమైనప్పుడు డబ్బు ఇవ్వకూడదు. సణుగుడు, గొణుగుడును ఎట్టి పరిస్థితిలో వాడకూడదు. కొట్టకూడదు అలా చేస్తే ద్వేషం కోపం వారిలో కలుగుతుంది. చిన్న పిల్ల వాడిని నేను అనే విధంగా మాట్లాడే అవకాశం కల్గించ కూడదు దాని వలన కీడు ఎక్కువగా జరుగును ఒక బిడ్డను ఎక్కువగా, మరో బిడ్డను తక్కువగా చేసి మాట్లాడ కూడదు, వివక్ష చూపకూడదు. జ్యేష్ఠుడని ఎక్కువగా ఆశించకూడదు.

నీవు పొరపాటు చేసినప్పుడు – నీవు పొరపాటు చేస్తే, వెంటనే వారితోను, దేవునితోను ఒప్పుకొని క్షమాపణ కోరుము అంతేగాని ఇతరులను నిందించకూడదు, సమర్థించుకో కూడదు. నీకు నీవు క్షమించుకొని వారితో తిరిగి మాట్లాడుము. మరోసారి

అలాంటి పొరపాటు జరుగకుండా కావలసిన మార్పులు చేర్పులు చేసికొనుము. ఓపికతో కనిపెట్టుము, దేవుడు నీ నుండి పరిపూర్ణతను ఆశించడం లేదు అయితే తప్పు చేసినప్పుడు ఒప్పుకొని తీరాలని ఆశిస్తున్నాడు.

పిల్లలకు, యౌవనస్తులకు సలహా – ఇంకా ఇంట్లో, తల్లి దండ్రుల అధికారం క్రింద జీవిస్తున్న ప్రతి ఒక్కరికి, వారు ఏ వయస్సు వారైనా యేసు మాదిరిని అనుసరించి గౌరవంతోను, ప్రేమతోను విధేయత కల్గి ఉండాలి (లూకా 2:51). నీ తల్లిదండ్రులు తప్పు చేశారని అనిపిస్తే, జాగ్రత్త, నీకు తెలియని విషయాలు వారికి తెలిసి వుండి ఉండవచ్చును. కొన్ని సార్లు వారు తప్పు చేసి ఉండవచ్చును, అది వారి హక్కుగా పరిగణించుము. వారు పరిపూర్ణులు కారు కదా? కోపంలో ఉన్నప్పుడు వారితో వాదించకుము, ప్రేమతో స్పందించుము, నీ పట్ల వారు స్పందించాలని నీవు కోరుకున్నట్లు నీవు తప్పు చేసినప్పుడు, ఒప్పుకొని క్షమించుము దేవుని, నీ తల్లిదండ్రులను కోరుము. మూల సమస్యకు చికత్స చేయుము, రోగ లక్షణాలకు కాదు. నీకు సహాయపడే విధంగా లక్ష్యాలను ఏర్పాటు చేసికొనుము, ప్రేమతో వ్యవహరించుము. “నా తల్లిదండ్రులతో నేను చెప్పే మొదటి మాట థ్యాంక్స్ అడుగక ముందే నా గదిని నేను శుభ్రం చేసికుంటాను, ప్రతి ఉదయమే ధ్యానంలో గడుపుతాను. గుర్తుంచుకొనుము. ఇలా చేస్తే దేవుని ఆశీర్వాదాలు మెండుగా వస్తాయి. ప్రేమలో లోబడుము, బంగారు నియమాన్ని అభ్యాసం చేయుము. ఇతరులు నీ పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో ఆ విధంగా నీవు వారిపట్ల ప్రవర్తించాలి.

ఒకరంటె ఒకరికి పడని తోబుట్టువులు – యోసేపు సహోదరులు అతన్ని ద్వేషించారు (ఆది 37:4), వారికి ఇబ్బంది కల్గింది. వారి మీద చాడీలు చెప్పినందుకు (ఆది 37:2). తండ్రి యోసేపును అందరి కంటె ఎక్కువగా ఇష్టపడినందుకు (ఆది 37:3-4). అందరు అతనికి సాష్టాంగపడి మ్రొక్కిన కలను యోసేపు తన సహోదరులకు చెప్పెను (37:5-10). అది వారి మధ్యనున్న సంబంధాన్ని మెరుగుపరచ లేదు. సహోదరుల మధ్య సఖ్యత లేక పోవుట చూచి యాకోబు ఎంతో దు:ఖించి ఉంటాడు. తరువాత ఏం జరిగిందో మీకు తెలుసు. యోసేపును ఐగుప్తుకు బానిసగా అమ్మి వేశారు తోబుట్టువుల మధ్య విభేధాలు పొడచూపితే ఎంతో విచారకరం!

తోబుట్టువుల మధ్య విభేదాలు ఎందుకు తలెత్తుతాయి? ప్రాధమికంగా, ఒకరికంటె ఎక్కువ మంది పిల్లలు ఉండుట వలన. ఇద్దరు పిల్లలు, రెండు పాప స్వభావాలు, ఇద్దరు అపరిపక్వ స్వార్ధ పూరిత వ్యక్తులు ఉన్నప్పుడు ఘర్షణ అనివార్యం. కొన్ని ముఖ్యమైన విషయాలను మనం పరిగణలోకి తీసుకుందాం:

1. తల్లి దండ్రుల వివక్ష– ఒకని బాగా చూసుకొని మరొకరిని నిర్లక్ష్యం చేయడం – వాస్తవం కావొచ్చును, కేవలం ఊహ కావొచ్చును. ఏ ఇద్దరు ఒకేలా ఉండరు గనుక, ఒకేలా చూడలేము, అది వివక్షగా అనిపించ వచ్చును, ఇస్సాకు ఏశావును ఎక్కువగా ప్రేమించాడు, యాకోబు కూడా యోసేపును ఎక్కువగా ప్రేమించాడు. అలా చేయడం వలన వినాశనకరమైన ఫలితాలను ఇస్తుంది. ఋణాత్మక భావోద్వే గాలకన్న అసలు ఉద్వేగాలే లేకుంటే మంచిది కదా!

2. కోపాన్ని వేరే దాని మీద లేదా వేరొకరి మీద చూపడం – కయీను హేబేలులు యాకోబు ఏశావులు అన్నదమ్ములు అయినా నిరంతరం సంఘర్షణలో, ఒకరితో ఒకరు పోరాడుతూ నడిపారు. అందుకు కారణం అంతరంగంలో ఏదో మూలకారణాలు ఉన్నాయి.

3. ఆత్మన్యూనతా భావం – ఒకరితో ఒకరి పోల్చి చూడడం. లేయా, రాహేలుల మధ్య పొడచూపిన ద్వేష భావం. పిల్లలు యుక్తవయస్సుకు వచ్చినప్పుడు కారణాలు స్పష్టంగా కనిపిస్తాయి. సమాన హక్కులు, ఆధిక్యతలు అవసరమనిపిస్తుంది. యుక్త వయస్సు తోబుట్టువులు మధ్య ఇలాంటి సంఘర్షణలు చాలా బలంగా కనబడతాయి.

4. అభివృద్ధి చెందుచున్నప్పుడు కలిగే మార్పులు– చిన్న పిల్లలు యుక్త వయస్సుకు వచ్చినప్పుడు చిన్న వారిపట్ల కొంత చులకన భావం కలుగుతుంది. పెద్ద వారము అనే భావన కలుగు తుంది. అందరూ పెద్ద వారౌతారు వారివారి క్రమంలో అనే వాస్తవాన్ని ఎరిగితే అసలు సమస్యలే రావు.

5. టెంపర్‌మెంట్ తేడాలు – సహజ స్వభావసిద్ధ అభిరుచులు భిన్నంగా ఉన్నప్పుడు సంఘర్షణలు తలెత్తుతాయి. అవిధేయతకు దారి తీసి గొడవలు మొదలౌతాయి.

6. పుట్టుక క్రమము – ఎవరి తరువాత ఎవరు పుట్టారు అనే విషయాన్ని గుర్తెరిగితే సమస్యకు పరిష్కారం తేలికగా దొరుకుతుంది. అవిధేయతకు కారణాలు ఏవో కనుగోగలం.

పరిష్కారం – తల్లి దండ్రుల వైపు – సంఘర్షణ తీవ్రతను ఎత్తి చూపుము. సహజంగా, సాధారణంగా కలిగే వ్యతిరేకంగా అంతకంటే లోతైన కారణాలు ఏవైనా ఉన్నాయా? పిల్లలతో మాట్లాడుము. మాటల వెనుకాల దాగివున్న భావాన్ని గ్రహించుము. నీకే మనిపిస్తుంది? అని ప్రశ్నించాలి. వ్యక్తిత్వాల మధ్య సాధారణంగా ఉండే తేడాను (విశేషంగా యౌవనస్తులు) మరియు తీరని అవసరాల వలన అంతరంగంలో చెలరేగిన చేదుకు గల తేడాను గుర్తుంచుము. కోపాన్ని, నిష్పృహను,

అన్యాయాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో మాటల ద్వారా, మాదిరిని కనబరచుట ద్వారా బోధించుము. వైఖరీతోను స్వరగంభీరంతో నీవు చెప్పదలచిన విషయన్ని తెలియజేయుము. ద్వేషం, భయం, అసూయ, గాయం, స్వార్థం, మొదలగు భావాలను గుర్తించమని చెప్పుము. ఏదీ జరిగిన భేషరతు ప్రేమను చూపించుము. అవసరమైతే అనుభవజ్ఞులైన క్రైస్తవుల సలహాను కోరుము. సహాయాన్ని అడుగుటకు జంకవద్దు.

పరిష్కారం – యౌవనస్తులవైపు – చిన్న చిన్న సంఘర్షణలను తల్లి దండ్రుల దాక కొనిపోవద్దు. అవి వారిని క్షోభకు గురిచేస్తాయి. అన్ని సవ్యంగా, న్యాయంగా జరుగవనే వాస్తవాన్ని తెలుసుకొనుము. యేసు వలె నడుచుకొని మరో చెంపను చూపించే బంగారు నియమాన్ని పాటించుము. సమస్య పరిష్కారాల వైపు గాక నీకు నీవే కొంత సమయాన్ని కేటాయించుకొనుము. మర్రి చెట్టు తుఫాను తట్టుకొని నిలువ గలదు గాని సింధూర చెట్టు తట్టుకోక విరిగిపోవును. ఎందుకంటె వంగలేదు. వంగి నడవడం నేర్చుకోవాలి. సంఘటనకు, నీకు మధ్య కొంత సమయానిమ్ము. సమయం గడుస్తున్న కొద్దీ పరిస్థితులు మారుతాయి. తిరిగి ఒకరిని గాయపరచుట ద్వారా నీవు ఏదో సాధించ గలవని అనుకోవద్దు. వారు తిరిగి మరింత గట్టిగా కొడతారు. క్షమాపణ కోరకుండా ఉండవద్దు. విమర్శలు, బనాయింపు, వ్యంగ్యంగా మాట్లాడడం మానుకోవాలి. యేసు సహాయంతో క్షమించుము. “శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానంగా ఉండుము” (రోమా 12:15–18). దేవుని సహాయంతో ఏదైనా చేయవచ్చును.

కాబట్టి, విధేయత మన లక్ష్యం. దానిని పూర్తిగా సాధించలేమని మనం అనుకున్నప్పటికీ, పిల్లవాడు అవిధేయత చూపుటకు కారణమేమి అని అర్థం చేసుకోవాలి. తరువాత పరిష్కరించాలి. పై పైన సర్దుకు పోతే అది వేషధారణ అవుతుంది. క్రమ శిక్షణ కంటే వారు ప్రేమింపబడుచున్నారనే భావన, భద్రత చాలా ముఖ్యం సమతుల్యత పాటించాలి.

మన పట్ల ఇతరులు ఏ విధంగా నడుచుకుంటే బాగుంటుందో అని ఎరిగి ఆ విధంగా ఇతరుల పట్ల వ్యవహారించడం చాలా ముఖ్యం. మాదిరిని కనబరుస్తూ బలహీనతలను ఏ విధంగా అధిగమించాలో నేర్పించాలి. పిల్లలపట్ల ఏ విధంగా నడుచుకోవాలో, దానికి కావలసిన జ్ఞానం వివేకం కోసం దేవుని అడగాలి– ప్రార్థించాలి, ప్రార్థించాలి, ప్రార్థించాలి– అన్నింటికీ ప్రార్థనే జవాబు అనుకోండి!

విచ్ఛిన్న కుటుంబాలు – విచ్ఛిన్న కుటుంబాలను సరిచేయక ముందు కారణాలను, లక్షణాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. విచ్ఛిన్న కుటుంబానికి చక్కటి ఉదాహారణ

దావీదు రాజు యొక్క కుటుంబము. బైబిలులో అందరికంటే ప్రియమైన వాడు దావీదు. ఎలుగు బంట్లతో వీరోచితంగా పోరాడాడు. సింహాన్ని ఏ విధంగా ఎదిరించాడో, గొల్యాతును ఏ విధంగా చంపాడో వింటే ఆశ్చర్యపోతారు. అందరిచే శభాష్ అనిపించుకున్న వాడు, దేవునితో సహితం నిపుణత గల సంగీత విద్వాంసుడు, కవి బలవంతుడైన యుద్ధశూరుడు, అన్నింటికి మించి 'దేవుని హృదయానుసారి' అయినప్పటికీ జీవితంలో అపజయం చోటు చేసుకుంది. బత్షేబాతో పాపం చేశాడు అయితే పశ్చాత్తాప పడి పాప క్షమాపణ పొంది పునరుద్ధరించబడ్డాడు, దావీదు తన స్వంత కుటుంబంలో విఫలమైయ్యాడు. క్రైస్తవ నాయకుడు విఫలమైయ్యే ఒక స్థలం కలదు (1 తిమో 3:4–5) వాస్తవానికి పతనానికి ముందే దానికి సంబంధించిన పని మొదలౌతుంది.

అపజయపు విత్తనం నాటబడింది – రూతు, బోయజులు ఆరోగ్యకరమైన మంచి సంబంధాన్ని కల్గి ఉన్నారనిపిస్తుంది. ఓబెదు గురించి చాలా మట్టుకు తెలియదు. యెష్షయి తన కుమారుని అవసరాలను తీర్చడంలో విఫలుడైయ్యాడనిపిస్తుంది. అతని అన్నలను చూసినట్లు దావీదును చూడలేదు (1సమూ 16: 4–11). అతని కుమారులు తమ్ముడైన దావీదుతో ప్రేమగా వ్యవహరించ లేదు. సైన్యంలో వారు పని చేస్తున్నప్పుడు వారికి దావీదు భోజనాన్ని తీసుకొని వచ్చాడు. అప్పుడు వారు అతనితో సరిగ్గా వ్యవహరించలేదు (1సము 17:28–29) మంచి మాదిరి గల తండ్రి కాదు యెష్షయి. దేవునితో అన్యోన్య సంబంధాన్ని, భక్తిని కల్గి ఉన్నప్పటికీ అది అతని కుటుంబ సంబంధాలను సరిచేయలేక పోయింది. ఉద్వేగ పరమైన అన్యోన్యత కరవైయింది. 2 సమూయేలు అధ్యాయంలో విచారకరమైన కథ ఆరంభమైనది.

పాపము విచ్చిన కుటుంబానికి విత్తనం – దేవుడు దావీదును ఎక్కడ ఉంచాలనుకున్నాడో అక్కడ లేదు (2సమూ 11:1). అతని సైన్యం యుద్ధానికి వెళ్లినప్పుడు బత్షేబాతో వ్యభిచారం చేశాడు (2సము 11:2–5). ఆమె గర్భవతి అని తెలిసినప్పుడు, ధైర్యంగా ఒప్పుకో వలసింది పోయి దానిని కప్పిపుచ్చు కోవాలనుకున్నాడు. బత్షెబా భర్తను చంపించాడు (2సము 11:14–27). తరువాత బత్షేబాను పెండ్లి చేసుకున్నాడు, అంత మరిచిపోయాడు. దావీదు పశ్చాత్తాపపడి పునరుద్ధరించబడ్డాడు (2సమూ 12:13) అయినా పాప పర్యవసానాలు ఎంతో తీవ్రంగా ఉండెను.

మొదట, పుట్టిన బిడ్డ చనిపోయాడు (2సమూ 12:16–18). తన బాధను వ్యక్తం చేయకుండా గంభీరంగా ఉండుటకు ప్రయత్నించాడు (2 సము 12:21–23). తన ఉద్వేగల ప్రభావం కుటుంబం మీద పడకుండా జాగ్రత్త పడ్డాడు. తాను చేసిన వ్యభిచారం, అమ్నోను గురించి పిల్లలకు తెలిస్తే ఎలాగు? మాట్లాడుకునే సహృద్భావ

వాతవరణం కుటుంబంలో లేదు. దావీదు ఏలాగు తన ఉద్వేగాలను అణచుకొని జీవించాడో అలాగే కుటుంబ సభ్యులంతా చేశారు. దేవునితో తన బాధను వెళ్లగ్రక్కాడు గాని కుటుంబ సభ్యులతో పంచుకోలేదు.

విచ్ఛిన్నత తరువాత తరంలో పునరావృతమవుతుంది – కాలం గడచు చున్నా కొద్ది విచ్ఛిన్నత తీవ్ర రూపం దాల్చును. ఉద్వేగాలను సరిగ్గా నియంత్రించుకోలేక పోతే ఘోరం జరిగిపోతుంది. దావీదు పెద్దకొడుకు, తన చెల్లెలు మీద మనస్సు పడ్డాడు (2సమూ 13:1–2). దావీదు పథకం వేసినట్లే అమ్నోను కూడా పథకం వేసి తామారును లొంగదీసుకున్నాడు (13:11–18). తరువాత తాను చేసిన దానికి పర్యవసానాలను అనుభవించాడు. తామారును ద్వేషించాడు, అనుకున్నట్లుగానే, తామారు వంచించబడింది (13:18–19). జరిగినది అబ్షాలోము విన్నాడు (3:30). వెంటనే అతని మీద పడకుండా అతనుకూడా పథకం వేశాడు. దావీదు చేసినట్టుగా, అన్ని సవ్యంగా జరుగుచున్నావని ప్రతి ఒక్కరు నటించారు. అబ్షాలోము కూడా ఆ విధంగానే స్పందించాడు. ఏమి జరుగలేదన్నట్లుగా, న్యాయం చేస్తానని తన స్వంత చెల్లిలికి భరోసా ఇవ్వలేదు, పట్టించుకోవద్దు, ఇది కుటుంబ వ్యవహారమని సర్ధి చెప్పుటకు ప్రయత్నించారు (13:20).

జరిగినది తెలుసుకున్న దావీదు ఉగ్రుడైయ్యాడు (13:21). అయినా ఎలాంటి చర్యను తీసుకోలేదు. తామారును ఆదరించలేదు, దేవుని ధర్మశాస్త్రాన్ని అమలు చేయలేదు, దోషిని రాళ్లతో కొట్టి చంపించాలి లేదా దేశ బహిష్కరణ చేయాలి. ఏమి జరుగ లేదు అంతా బాగుందని అందంగా నటించారు.

పరిష్కృతంగాని బాధ లోతుల్లోకి వెళ్లిపోతుంది. బయటికి అంతా బాగా ఉందనిపిస్తుంది. అయితే లోలోన ఉప్పెన ఎగిసి పడుతుంది. దావీదు ఉగ్రుడైయ్యాడు, తామారు జీవితం నాశనమైంది. అమ్నోను తామారును ద్వేషించాడు, అబ్షాలోము అమ్నోను పై పగపట్టాడు. విచ్ఛిన్నకుటుంబంలో మాదిరి, కాలం గడచు చున్నకొద్ది అవి అంతకంతకు బలోపేతమౌతాయి. రెండు సంవత్సరాల తరువాత అబ్షాలోము తన పగను తీర్చుకోబోతున్నాడు – కుటుంబం అంతా కలిసి పండుగ చేసుకొనుటకు తండ్రి అనుమతిని కోరుతాడు అబ్షాలోము. దావీదు అందుకు నిరాకరిస్తాడు. అయితే కొన్ని వింత కారణాల వలన వారివురి మధ్యవున్న గొడవను ఎరిగి ఉండి కూడా అమ్నోను విందుకు వెళ్లుటకు అనుమతినిస్తాడు (13:23–27). విచ్ఛిన్న కుటుంబాలలో నేరుగా మాట్లాడుకోరు సంక్షోభ పరిస్థితులలోనే మార్పు సంభవిస్తుంది. ఇప్పుడు సమస్యను పరిష్కరించాల్సిన సమయము దావీదు ఆ పని చేయకుండా వాయిదా వేశాడు. ఆ

విధంగా అబ్షాలోము తన తండ్రి మీద నమ్మకం కోల్పోయి సమస్యను తన చేతిల్లోకి తీసుకొని అమ్నోనును చంపేశాడు (13:28–29).

తరువాత దావీదు దు:ఖపడ్డారు, అబ్షాలోము తండ్రి యొద్ద నుండి పారిపోయాడు. దావీదు ఏమి చేయలేక పోయాడు. తిరుగుబాటు దారుడు నియమ బద్ధంగా నడుచుకోడు (బాధను పట్టించుకోడు, అంతా సవ్యంగా ఉందని నటిస్తాడు. ఉద్వేగాలను అణచుకుంటాడు) కుటుంబంలో ఎవరికి లేని బాధను అబ్షాలోము అనుభవించాడు, భారాన్ని తన మీద వేసుకున్నాడు. బలి పశువుగా మారిపోయాడు. దావీదు కుటుంబంలో అబ్షాలోము బలి పశవు వాస్తవానికి అనేకులు అబ్షాలోము తిరుగుబాటు చేసే కుమారుడని అనుకుంటారు. అతను ఎందుకలా ప్రవర్తించాడో అర్థం చేసుకోరు.

మూడు సంవత్సరాల కాలం అబ్షాలోము చెరలో ఉన్నాడు, దావీదు తిరిగి వచ్చుటకు అబ్షాలోముకు అనుమతినిచ్చాడు. అయినా సమస్యను పరిష్కరించలేదు. అందుకు అబ్షాలోము కోపగించుకున్నాడు, తామారు బాధను గురించి నిరంతరం ఆలోచిస్తున్నాడు ఎందుకంటే తన ఇంట్లోనే ఆమె ఉంది. తన ఏకైక కుమార్తెకు తామారు అనే పేరు పెట్టుకున్నాడు. అయినా బాధను, గాయాన్ని ఏ విధంగా సరైన రీతిలో ఎదుర్కోవాలో తన తండ్రి నుండి నేర్చుకోలేక పోయెను.

ఆఖరుగా, దావీదు అబ్షాలోము యెరుషలేములో జీవించేలా అనుమతించాడు. అయినా రెండు సంవత్సరాలైన తండ్రిని కలుసుకునే అవకాశం రాలేదు(14:30–32). తన తండ్రితో తను ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకోవడం కుమారునికి చాలా ముఖ్యం. దావీదు అబ్షాలోమును ముద్దాడాడు (14:33). అయితే అది పై పైనా అది అంతరంగంలో ఎలాంటి మార్పును తీసుకొని రాలేక పోయింది. ఏడు సంవత్సరాలుగా సమస్యను పరిష్కరించ లేకపోయాడు. దావీదు తామారు మానభంగం జరిగి ఏడు సంవత్సరాలు అయ్యింది.

విచ్ఛిన్నత నాశనం చేస్తుంది – అబ్షాలోము తన చుట్టువున్న ప్రజలకు రాజును గురించి చెడుగా ప్రచారం చేయడం మొదలుపెట్టెను. రాజు తమను గురించి పట్టించుకోడని ఆ విధంగా అబ్షాలోము దావీదు మీద తిరుగుబాటు చేయుటకు ప్రజల మద్దతును కూడ గట్టుకున్నాడు (15:1–23). కాలక్రమేణా దావీదు నమ్మకమైన సేవకులు అబ్షాలోమును నాశనం చేశారు. అబ్షాలోము మరణ వార్త వినగానే దావీదు హృదయం బ్రద్దలైంది – “నా కుమారుడా, అబ్షాలోము, నా కుమారుడా అబ్షాలోము, నా కుమారుడా, అని ఏడ్చేను (18:33). తాను ఇంతకాలం అణుచుకున్న బాధ వేదన ఒక్కసారి కట్టలు తెంచుకుంది. రాజు తన కుమారుని గూర్చి దు:ఖించుచు ఏడ్చుట

చూసి సైనికులు పారిపోయారు. అయినా ఎలాంటి మార్పు జరుగలేదు, జీవితాలు నాశనం అయిపోయాయి– తామారు, అమ్నోను, అబ్షాలోము – అక్కడ నుండి దావీదు జీవితం పతనం వైపు పయనిస్తున్నప్పటికీ. విచ్ఛిన్న కుటుంబాలు క్రొత్తేవి కావు. వాటిని సరి చేసుకోవచ్చు, రాబోయే తరానికి దాని ప్రభావం చేరకుండా చేయవచ్చును. నీ కుటుంబం ఏ విధంగా ప్రారంభమైంది? దావీదు కుటుంబం మాదిరా? ఏ విధంగా? దావీదు కుటుంబంలో నీవు ఎవరితో గుర్తించ బడగలవు? ఆరోగ్యకరమైన సంబంధాలను నెలకొల్పుటకు ఇప్పుడే నీవు ఏమి చేయగలవు? ప్రతి ప్రయాణం మొదటి అడుగుతోనే ప్రారంభమగును. మొదటి అడుగును ఇప్పుడే వేయుము.

పిల్లలకు, యవ్వనస్తులకు దేవుని నడిపింపు

"పిల్లలారా, మీ తల్లి దండ్రులకు లోబడుడి" (ఎఫెసీ 6:1 కొలో 3:20) ఇది పిల్లలకు యవనస్తులకు దేవుని ఆజ్ఞ. యేసు తాను కూడా తన తల్లి దండ్రులకు లోబడెను. ఆ విధంగా లోబడాలని మననుండి ఆశించ బడుచున్నది (లూకా 2:51). దయ చేసి గమనించండి, బాహ్యంగా నటించమని కాదు. అంతరంగంలో విధేయత చూపాలి, గౌరవంతో కూడిన లోబడుట, అందుకే పిల్లలు తల్లి దండ్రులను సన్మానించాలి (ఎఫెసీ 6:2). స్వార్ధపరురాలైన భార్య భర్తకు లోబడదు. కేవలం లోబడుచున్నట్లు నటిస్తుంది. ప్రేమచే ప్రేరేపితులై క్రైస్తవులు దేవునిని సేవించాలి. అదే మాదిరి పూర్ణ హృదయంతో వారికి ప్రాధాన్యతనిచ్చి పిల్లలు తల్లి దండ్రులను గౌరవించడం ముఖ్యం, త్యాగపూరితంగా ప్రేమించే భర్తలకు భార్యలు లోబడినట్లు, క్రైస్తవులు దేవుని పట్ల జరిగించినట్లు, బిడ్డలను గౌరవంతో వారి పట్ల శ్రద్ధతో చూసినప్పుడు విధేయత చూపుతారు. బిడ్డలు తల్లి దండ్రులను గౌరవించాలంటే, తల్లి దండ్రులు బిడ్డలను గౌరవించాలి. వారి అవసరాలకు, ఉద్వేగాలకు సున్నితంగా ఉండండి. వారు మీ యెడల ఏ విధంగా ప్రవర్తిస్తే బాగుంటుందో వారిపట్ల మీరు కూడా ఆ విధంగా భావించండి (బంగారు నియమం అన్ని కాలాలలో పని కొస్తుంది) వారి నుండి విధేయతను కోరుము గాని విధేయత జీవిత కాలం నేర్చుకోవాలసినదే నన్న సంగతిని మరచిపోవద్దు. దేవునిపట్ల నీవు ఎంత విధేయతను కలిగి ఉన్నావు? దేవుడు నీ నుండి విధేయతను ఆశించినంత కంటే ఎక్కువగా నీవు నీ బిడ్డల నుండి ఆశిస్తున్నావా? దేవుడు నీ పట్ల సహనంతో వ్యవహరించాలని నీవు కోరినట్లు నీ బిడ్డలు నీ నుండి సహనాన్ని కోరవచ్చా?

నీవు ఏమి ఆశిస్తున్నావో కనిపెట్టి చూడుము: గుర్తుంచుకొనుము, చిన్నపిల్లలు చిన్న వారే, పెద్ద చిన్నపిల్లలు కారు. "నేను పిల్లవాడనైయున్నప్పుడు పిల్ల వానివలె మాట్లాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్ల వాని వలె యోచించితిని ఇప్పుడు పెద్దవాడనై

పిల్లవాని చేష్టలను మానివేసితిని" (1 కొరింథీ 13:11). పెద్దవారివలె చిన్న బిడ్డలను భావించ కూడదు. మనం ఎవరితోను పోల్చుకోకుండా మనతోనే పోల్చుకొని గతం కంటె మెరుగ్గా ఉన్నామా లేదా అని చూచుకోవాలి. ఇతర పిల్లలతో మీ పిల్లలను పోల్చకూడదు. వారి నుండి అధికంగా ఆశించ కూడదు. అలా చేస్తే వారు నిస్పృహకు గురౌతారు (ఎఫెసీ 6:4). అతిగా ఆశించితే బిడ్డలు భారాన్ని తట్టుకోలేరు. మన నుండి ఇతరులు అధికంగా ఆశిస్తే ఏమి జరుగుతుందో మనకు తెలుసు గదా! బలహీనతలను, అపజయాలను ఎత్తి చూపడం కన్న వారిని ప్రోత్సాహిస్తూ, మెచ్చుకుంటూ ఉంటే ప్రయోజనకరంగా ఉంటుంది. బలాల మీద కన్న బలహీనతలు మీద ఎక్కువ శ్రద్ధను చూపితే, వారు అభద్రతకు గురౌతారు, ఆత్మన్యూనతతో బాధపడతారు. దాని నుండి బయట పడడం చాలా కష్టం. రాబోవు దినాలలో అది జరిగించే నష్టం అంతా ఇంతా కాదు. కఠినంగా ఉండి ఏదో సాధించే దానికన్న కొంచెం తేలికగా ఉండి నష్టపోయినా ఫర్వాలేదు. తప్పు చేసి అనుభవ పాఠాలను నేర్చుకున్నవాడు జీవితంలో దృఢంగా ఉంటాడు. ఏ తప్పుచేయకుండా ఉన్నవాడు భవిష్యత్ జీవితంలో చిన్న అవరోధం ఏర్పడినా తట్టుకోలేడు. అభద్రత భావంతో ఉన్నవాడు పరిసరాలకు అనుగుణంగా తనను తాను మలచుకుంటాడు. సంపూర్ణంగా యధార్ధంగా ఉండడం అంటే దాని వలన కలిగే నష్టం ఎంతైనా నా దృష్టిలో దేవుడు నా పట్ల తేలికగా వ్యవహరిస్తాడు నా స్వంత నిర్ణయాన్ని గౌరవిస్తాడు, అనుమతినిస్తాడు అని నమ్మడం. అయినా సమస్తం సమకూడి జరిగిస్తాడు. మనం కూడా ఆయనవలె ఉండాలి. ప్రేమతో కనికరాన్ని బిడ్డలకు అందించాలి.

యౌవనస్తులను అర్ధం చేసుకొనుట : యౌవన ప్రాయం – కదిలే రోజున ఉండే ఇంటిల్లాంటిది, తాత్కాలిక గందరగోళం! ప్రతి ఒక్కరు ఈ దశ గుండా వెళ్లాము. అపొ. పౌలు కూడా ఈ దశ గుండా వెళ్లాడు (1 కొరింథీ 13:11). తల్లి దండ్రులు ఏ విధంగా సహాయపడగలరు?

ఆజానుబాహులను సవాలు చేయుట: చిన్న బిడ్డలు తమకు తాము నిస్సహాయులమని తలంచి 20 అడుగుల సార్వభౌములైన ఆజానుబాహులు తమకు సంరక్షణ కలిగించాలని సంపూర్ణముగా ఆధారపడుతూ పెరుగుతారు. చిన్న బిడ్డలు పెద్ద వారిని చూసి ప్రభావితులై ఆ విధంగా ఉండుటకు ప్రయత్నిస్తారు. సంరక్షణ శ్రద్ధ అవసరమైన వారిగా తమను తాము చూస్తారు. చిన్నతనం నుండి యౌవ్వన ప్రాయంలోకి అడుగు పెట్టినప్పుడు, శరీరంలో హార్మోన్లు విడుదలై అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మానసికంగా, ఉద్వేగపరంగా కూడా మార్పులు చోటు చేసుకుంటాయి. పెద్ద వారితో పోటీ పడుతున్నట్లుగా తమ కెదురుగా ఉన్నట్లు వారికి అనిపిస్తుంది. తల్లి

దండ్రులు ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే వారికి సహాయపడగలరు. ఈ వయస్సు పిల్లల్లో తల్లిదండ్రుల లోపాల మీద, అపజయాల మీద ఎక్కువ శ్రద్ధ చూపడం మొదలు పెడతారు. తమ తల్లి దండ్రులు పరిపూర్ణులు కారని తెలుసుకొని వారి పట్ల గౌరవంగా వ్యవహారించ కుండా తిరుగుబాటు ధోరణిని ప్రదర్శిస్తారు. తల్లిదండ్రులు తమ తప్పులు ఒప్పుకొని వారు ఎదుర్కొంటున్న సంఘర్షణలను బిడ్డలతో పంచుకుంటే (గతం, ప్రస్తుతం) బిడ్డలు గ్రహించి సహకరించగలరు.

తీరాన్ని వీడుటకు ఓడను సిద్దపరచుట – తల్లి దండ్రులుగా మన పాత్ర ఏమిటి? తీరాన్ని చేరుటకు ఓడను సిద్ధపరచే పనిలాంటిది. సముద్రంలోకి ఓడ వెళ్లేముందు తీరాన తాళ్లతో కట్టి ఉంచి ఇంధనాన్ని నింపుతారు. అదేమాదిరి ప్రేమ, అమోదం, భద్రత, ధైర్యం,మంచి అనుభవంతో వారిని ప్రయాణానికి సిద్ధ పరుస్తారు (విలువలతో కూడిన శిక్షణ, జ్ఞానము, వివేకము) ఇవేవి లేకుండా ఓడను సముద్రంలోకి పంపిస్తే ఓడ మునిగిపోతుంది. ఇంజన్ స్టార్టయితే అప్పుడు లోడును నింపవచ్చును (యౌవనప్రాయపు శిక్షణ)

తల్లిదండ్రుల అధికారం, నియంత్రణ క్రమంగా వదలుకోవడం సాధారణం, సహజం గూడాను. వదలడం దేవుడిచ్చిన ప్రేరణ, ఆది 2:24 – జీవిత భాగస్వామిని హత్తుకొనుటకు ముందు తల్లి దండ్రులను విడిచి పెట్టాలి (ఆధారపడడం మానివేయాలి). తల్లిదండ్రులే ఈ ప్రక్రియలో సహాయపడాలి. ఆ విధంగా తన సార్వభౌమత్వపు అధికార నియంత్రణ చూపి స్నేహపూర్వక సంబంధంలోనికి మారాలి. నియంత్రణ రేఖ గీయబడును (పూర్తిగా తెంచబడదు). బాధ్యత వారిమీదే ఉంచబడును. వారి నిర్ణయాల పర్యవసానాలు, మంచివైనా, చెడ్డవైనా వారి మీదికే వదిలివేయాలి. తమ తోటి వారు ఎలాగు మెలగుచున్నారో నేర్చుకొని తమను తాము సన్నద్ధ పరచుకోవాలి

యౌవన ప్రాయం ఆరంభంలో బిడ్డలు వాదనలకు దిగి మాటకు మాట బదులివ్వడం ఆరంబిస్తారు; అదీ పని చేయకపోతే, తల్లి దండ్రులనుండి దూరమౌతారు, తల్లిదండ్రుల విలువలను తిరస్కరిస్తూ, విశేషంగా ఆధ్యాత్మిక విషయాలను. ఆ విధంగా తల్లిదండ్రులకు దూరమౌతారు. క్రైస్తవ యౌవనస్తుల తిరుగుబాటు ఇలా ఉంటుంది.

ఈ దశల గుండా పిల్లలు పని చేయకపోతే వారు సమతుల్యత గల పెద్ద వారిగా ఎదుగలేరు. ఈ దశల గుండా వెళ్లని పిల్లలు అపరిపక్వత పెద్ద వారిగా మిగిలిపోతారు. తప్పిపోయిన కుమారుని ఉపమానము (లూకా 15:11-32) లో ఈ విషయాన్ని చూస్తారు.

చిన్న కుమారుడు తిరుగుబాటు చేశాడు (విపరీత బుద్ధి) తన స్వేచ్ఛ కోసం.

అపరిపక్వత ఖరీదైన పాఠాన్ని అతనికి నేర్పింది. పెద్ద కుమారుడు ఇంటి పట్టునే ఉన్నాడు గాని ఈ దశల గుండా వ్యక్తిగా ఎదగలేదు. స్థిరమైన గుర్తింపును అతడు కలిగి ఉండలేదు. అందుకే తమ్ముడు తిరిగి వస్తే సంతోషించలేదు. తల్లిదండ్రుల ఇష్టాన్ని కోరుకున్నాడు. ఎందుకనగా, అభద్రతా భావాన్ని కలిగి ఉండెను. జీవిత కాలం వారు కొన్ని సార్లు అలాగే ఉండిపోతారు.

తల్లి దండ్రులు, బాలురు, బాలికలు – యౌవనస్తులు మొదటిగా తల్లినుండి దూరమవుతారు. ఎందుకనగా ఆమె చిన్నతనానికి నిదర్శనం ఇంకా తల్లికి సమీపంగా ఉండడం నామూషి. బాలికలకు ఇది మరింత కఠినంగా ఉంటుంది. ఎందుకంటే వారు తల్లితో దగ్గర సంబంధాన్ని కలిగి ఉంటారు. వారు సున్నితంగా ఉండడమేకాక, ఉద్వేగపరంగా అతిగా ప్రవర్తిస్తారు. వారు తల్లి మీదే ఎక్కువగా ఆధారపడతారు. బాలురు తల్లి చాటు కొంగు చాటు బిడ్డగా ఉండకూడదని చెబుతారు. తండ్రితో సంబంధం కలిగి ఉండాలి. ఈ వయస్సులో తండ్రికి ఎంతో బాధ్యత కలిగి ఉంటుంది. తల్లి నుండి దూరమై తండ్రికి సమీపంగా ఉండాలి. ఇంకా వారు చిన్న పిల్లలని భావించక, యౌవనస్తులుగా భావించి వారిని గౌరవించాలి. ఇంకా చిన్న పిల్లలని వారితో వ్యవహరించకూడదు.

తల్లిగాని, తండ్రి గాని వారితో చిన్న పిల్లలని మాట్లాడితే వెంటనే వారు గమనించి ఎదురు తిరుగుతారు. నా యిష్టం నేను ఇలాగే ఉంటాను అని ఎదురు తిరుగుతారు. నా యిష్టం నేను ఇలాగే ఆలోచిస్తాను, నడుచుకుంటాను అని చెప్పకపోయినా, వారు తమతో పెద్ద వారితో వ్యవహరించినట్లు వ్యవహారించాలి అని ఇష్టపడతారు. మీరు నా మీద పెత్తనం చెలాయిస్తే నేను చిన్న పిల్ల వానినా అని అంటారు, అది నా కిష్టం లేదని చెబుతారు, వారి ప్రవర్తనలో మార్పును గమనించి వారిని అర్థం చేసుకోవాలి (బాడీ లాంగ్వేజీని బట్టి). తల్లిదండ్రులు నిజంగా వినుటకు నేర్చుకోవాలి. వినుటకు వేగిరపడాలి, మాట్లాడుటకు నిదానించాలి, కోపగించుటకు ఆలస్యం చేయాలి (యాకోబు 1:19). అంటే, తల్లి దండ్రులు తమ స్వంత అభద్రతా భావం, భయాల నుండి కృషి చేయాలి. బయట పడుటకు వారి అపరిపక్వత, ఆత్మ నియంత్రణ లేక పోవుట. పిల్లలు తమ స్వంత నిర్ణయాలు చేసుకునేలా అనుమతించక పోవడం) యుక్త వయస్సును జాగ్రత్తగా నియంత్రించాలి. తల్లిదండ్రులు పరిపక్వత చెందిన వారైయుండి వారు భద్రత కల్గి ఉండాలి. బిడ్డలను క్రమశిక్షణలో నడిపించగల్గేలా అర్హతను కల్గి ఉండాలి. నీ ఉద్వేగాలను నియంత్రణలో పెట్టుకోకపోతే, నీ బిడ్డల ఉద్వేగాలను ఏ విధంగా నియంత్రణలో పెట్టగలవు?

తల్లి దండ్రులు విరమించుకుంటే, తోటి వారు ప్రవేశిస్తారు: యుక్తవయస్సులో తల్లిదండ్రులకంటే తోటి వారి మీదే ఎక్కువగా ఆధారపడుతారు. తమ వయస్సు వారితో ఏ విధంగా పోటి పడుతున్నారో వారు తెలుసుకోవాలి సరిగ్గా కలిసి పోతున్నారా? క్రొత్త స్నేహితులను చేసుకొనివున్న వారితో సరిగ్గా మసలుకోకపోతే, వారి స్నేహితులను గురించి వారితో మాట్లాడాలి. రాత్రి ఇంటి నుండి దూరంగా గడుపుటకు వారు ఇష్ట పడకపోతే, తోటి వారికి దూరంగా ఉంటే, భయపడుతూ ఉంటే, వారి ఎదుగుదలను ఏదో అడ్డుకుంటుందన్నమాట.

సరైన స్నేహితులను ఎంపిక చేసుకునేలా సహాయపడాలి. ఇతరుల కోసం నీ ఇంటిని తెరువుము. నీ పిల్లల స్నేహితులను గురించి నీవు తెలుసుకోవాలి. నీ యుక్త వయస్సులో నీవు. సరిగ్గా నడుచుకోకపోయినా ఇప్పటి తరం వారికి నీవు సహాయపడగలవు. కొన్ని సార్లు. వారి స్నేహితులను గురించి మాట్లాడకుము, ఏ విధంగా ఎంపిక చేసుకున్నారు, ఎలాంటి లక్షణాలు గల వారిని స్నేహితులుగా ఎంపిక చేసుకోవాలి, వారు చేస్తున్నది ఎందుకు చేస్తున్నారు మున్నగు విషయాలను అడిగి తెలుసుకోవాలి. ఒకరి మనసు మరొకరితో పంచుకునేలా వాతావరణాన్ని కల్గించాలి. మనసు విప్పి మాట్లాడుటకు అవకాశం ఇవ్వాలి.

ఆడ / మగ స్నేహితులు – యుక్త వయస్సులో ఆడ స్నేహితులు మగ పిల్లలకు, మగ పిల్లలు ఆడ పిల్లలకు ఉండుటకు ఆసక్తి చూపుతారు. వారి గుర్తింపు విషయంలో స్పష్టమైన అవగహన కల్గి వున్న యుక్త వయస్సు పిల్లలు ఎవరితోనైన స్నేహం చేయగలరు. ఇబ్బంది లేకుండా ఇది సహజమైన కోరదగిన పరిణామం. సహోదర, సహోదరి స్నేహాలు కూడా ముఖ్యమే. ఆడ/ మగ స్నేహాలను గురించి పూర్తి సమాచారాన్ని తెలుసుకుంటే తప్పా అలాంటి స్నేహంలో ఇమిడిపోలేరు. ఏదీ తిరస్కరించ బడుతుందో, ఏది అంగీకరించ బడుతుందో తెలుసుకొని వ్యవహరించాలి.

తిరోగమనము – అత్యవసర సరకుల నిమిత్తం ఓడ తీరానికి వచ్చి వెళ్లే విధంగా, యుక్త వయస్సు పిల్లలు కొన్ని సార్లు చిన్న పిల్లల మాదిరి ప్రవర్తించడం సహజమే. కొంత సమయాన్ని వారికిస్తే తిరోగమనము నుండి తేరుకొని పురోగమనం వైపు పయనించగలరు. ప్రోత్సహించుము అయితే వారంతట వారే బయటపడాల్సి ఉంటుంది. పక్షి పిల్ల అండం నుండి బయటపడినట్లు సీతాకోక చిలుక గొంగలిపురుగు నుండి బయటపడినట్లు సరిగ్గా ఎదగాలంటే వారు స్వంతంగా కృషిచేయాలి.

ఆ విధంగా యుక్తవయస్సు ఎంతో ఉత్తేజంగా ఉంటుంది. ఎదిగే సమయం అది, ప్రత్యేకమైన అనుబంధం అన్యోన్యత చేకూరుతుంది. లేక పోతే నియంత్రణ

కోసం నిరంతర పోరాటంగా మారగలదు. ఉద్వేగాలు అదుపు తప్పి కుటుంబంలో అశాంతి నెలకొనే ప్రమాదం ఉంది. నీ కుమారుడు / కుమార్తె ఎలాంటి పరిస్థితి గుండా వెళ్తుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, అప్పుడే నీవు తగిన సహాయం చేయగలవు. నీ స్వంత సమస్యలను అధిగమించుటకు కృషి చేయడం కూడా అత్యవసరమే. దేవుని సహాయంతో యుక్త వయస్సు బిడ్డలతో నీవు ఫలభరితమైన సంబంధాన్ని ఆస్వాధించగలవు. అది నీ జీవిత కాలం వరకు నిలిచి ఉంటుంది.

5. విచ్ఛిన్నమైన సంబంధాలు:

మూలం : పాపం, గర్వము

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : ప్రేమ, సమాధానం, మృదుత్వము, క్షమాపణ

ఒకప్పుడు ఉన్నంత అన్యోన్యంగా లేని సంబంధం నీ జీవితంలో ఏదైనా ఉందా? అలాంటిదొకటి ఉండి ఏ విధంగా పునరుద్ధరించుకోవాలో ఎరుగక ఉన్నావా? విచ్ఛిన్నమైన సంబంధాలను ఏ విధంగా బాగు చేసుకో గలము? దేవుని వాక్యం జవాబిస్తుంది.

1. దేవునితో ఆ విషయాన్ని ఒప్పుకొనుము. తప్పిపోయిన కుమారుడు, దావీదు ఇద్దరు కూడా వారి విచ్ఛినమైన సంబంధాన్ని ఒప్పుకున్నారు. దేవునికి వ్యతిరేకంగా చేసిన పాపాలను నీవు కూడా నీ పాపాన్ని ఒప్పుకొనుము (1తిమో 1:9).

2. వ్యక్తిని క్షమించుము: వారు క్షమాపణ కోరక పోయినా మనం క్షమించాలి. (మత్త 6:12-15; 5:22; 38-39; రోమా 12:19; 1పేతు 3:9) క్షమాపణ విషయంలో యేసే మన మాదిరి (ఎఫెసీ 4:32) తిరిగి వారిని గాయపరచే హక్కును వదులుకోవాలి గాయాన్ని దేవుని దగ్గరకు తీసుకొని పోయి బాగు చేయమని వేడుకొనుము. గుర్తుంచుకొనుము, నీవు ఇతరులను క్షమించకపోతే దేవుడు నిన్ను క్షమించడు (మత్త 6:12-15; 7:1-5, 12; లూకా 6:31; రోమా 2:1)

3. మొదటి అడుగు వేయుము – నీ తప్పేమి లేకపోయినా, ఎదుటి వ్యక్తే దౌర్జన్యంగా ప్రవర్తించినా దేవుని నీవు ఆరాధించక ముందు ఆ వ్యక్తి యొద్దకు వెళ్లి సమాధాన పడవలెనని బైబిలు చెబుతుంది (మత్త 5:23-24; 18:15-17), వెంటనే చేయాలి, వాయిదా వేయకూడదు, ఆ వ్యక్తి యొద్దకు వెళ్ల లేకపోతే ఫోన్ చేయుము లేదా ఉత్తరం వ్రాయుము, ఎంత త్వరగా వీలైతే అంత త్వారగా ఆ వ్యక్తితో ముఖా ముఖగా మాట్లాడి సమాధాన పడుము(మత్త 18:15). మరీ దూరమైతే తప్ప మధ్యవర్తితో సమాచారం పంపవద్దు.

4. యథార్థమైన ప్రేమతో వ్యవహారించుము – వారి కోసం ప్రేమను నీ హృదయంలో నింపమని దేవుని ప్రార్థించుము (ఎఫెసీ 4:32, మత్త 5:44, 18:15-35). మనం ఇతరులను ప్రేమించ లేకపోతే, ఆయనను కూడా ప్రేమించలేము. అది దేవుడు చెబుతున్నాడు (1యోహా 2:9-11; 3:14-15; 4:7-11;20-21; లూకా 17:3-4) వారి చేసిన దానిని, వారి నమ్మకాలను (శారీరక క్రియలు, విలువలు, చర్యలు) మనం ఆమోదించాలని బైబిలు చెప్పుటలేదు. గాని వారి కోసం శ్రేష్ఠమైన దానిని కోరుతూ మనం అందరిని భేషరతుగా ప్రేమించాలి.

5. విషయాన్ని విడిచిపెట్టుము – ఒక సారి ఒప్పుకున్న తరువాత, సమాధానపడ్డాక ఆ విషయాన్ని మనసులో నుండి తీసివేయుము. మరోసారి ఎవరితోను ప్రస్తావించ కూడదు, నీ మనసుల్లో నుండి దాని తొలిగించుమని దేవుని అడుగుము, అవసరమైనంత మట్టుకు ఆ విధంగా ఉండుము (మత్త 18:21-31; లూకా 17:3-4).

గర్వమే సమాధాన పడకుండా ఆపుతుంది ఎదుటి వ్యక్తే మన యొద్దకు రావాలని కోరుతాము వారే క్షమాపణ కోరాలనుకుంటాము. అప్పుడు క్షమించుటకు ఆలోచిస్తామని భీష్మించుకొని కుర్చుంటాము. దేవుడు మనలను ఏ విధంగా క్షమించాడు. మనం ఆ విధంగా కోరకూడదు. భూమ్మిదికి మనలను చేరవచ్చి, సిలువ మీద బలియాగమైయ్యాడు. మనం ఆయనను సమీపింపక ముందే మనం కూడా ఆ విధంగా చేయాలి. అప్పుడు మనం ఆయనలా మారగలము. తన బిడ్డలు కలిసి ఉండకుండా ఒకరినొకరు ద్వేషించుకుంటూ వుంటే దేవునికి ఇష్టముండదు. బిడ్డలు సమాధానంగా లేక పోతే తండ్రి హృదయం ఏ విధంగా గాయపడుతుందో ఆ విధంగా దేవుడు కూడా బాధపడతాడు.

6. లైంగిక దురాగతం, మానభంగం:
మూలం : పాపం, కామం
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : సమాధానం,

భయంకరమైన దురాగతం ఒక వ్యక్తి జీవితంలో లైంగిక దురాగతం – మానభంగం ఇది పురుషులకు కూడా సంభవించవచ్చును గాని సాధారణంగా స్త్రీలలో, చిన్న బిడ్డలతో జరుగును. మానభంగం, బలహీనులైన బాధితుల మీద జరిగే దౌర్జన్యం శారీరక, మానసిక, వ్యక్తిగతంగా, అతి సమీపంగా జరిగేది. ఎంతో బాధకరమైన అనుభవం. దురదృష్టవశాత్తు నేడు సాధారణమైపోయింది. అమెరికాలో, ప్రతి ఆరుమంది మహిళలలో ఒక్కరు లైంగిక వేదింపులకు గురౌతున్నారు. చాలా మాట్టుకు రేప్ కేసులు బయటపడడం లేదు ఎందుకంటె అవమానం భయం వలన. మానభంగం కేసులకు కౌన్సిలింగ్ చేయలంటే ఎంతో ఓపిక, అవగాహన అవసరం.

మహిళ బాధితులు మహిళలచే కౌన్సిలింగ్ చేయబడితే బాగుంటుంది ఎందుకనగా పురుషులను చూస్తే భయం, అపనమ్మకం స్త్రీలకు పుదుతుంది. మహిళలైతే సరిగ్గా అర్థం చేసుకొని సలహాలు ఇవ్వగలరు.

తరుచుగా మనభంగాలకు గురైయ్యే మహిళలు కోపంతో ఊగిపోతూ ఉంటారు తమకు న్యాయం జరుగుట లేదని, తమతో సరిగ్గా వ్యవహారించడం లేదని, తమ శరీరాలు మలినమై పోయాయని, భవిష్యత్‌పై నమ్మకం కోల్పోతారు. దోషభారంతో కుమిలిపోతూ ఉంటారు. సరైన జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదని బాధ పడుతూ ఉంటారు. భయాందోళనతో జీవిస్తారు, అమూల్యమైన దానిని కోల్పోయామని తిరిగి పొందలేమని బాధపడతారు. నష్టము శారీరకమైనదేగాదు మానసికమైనది కూడాను.

మానభంగానికి గురైన వ్యక్తితో మాట్లాడుచున్నప్పుడు వారికి మద్దతుగా నీవు నిలుచున్నావని వారు గ్రహించేలా ప్రవర్తించుము. వారిని ఏ విధంగానైనా నిందించకూడదు, వారిదే తప్పని తేల్చకూడదు. నీ పూర్తి నమ్మకం,మద్దతు వారికి అవసరం వారు చెప్పేది వినుము, నీవు వింటున్నావని వారికి నమ్మకం కుదుర్చుము. సలహాలిచ్చే వారికంటే వారి వేదనను విని అర్థం చేసేకునే వారు కావాలి. సలహాలు ఇవ్వాల్సినప్పుడు మాట్లాడే ముందు ఆలోచించుము. దేవుడు చూసుకుంటాడు అని తేలికైన మాటలు పలుకవద్దు. అలాంటి ఊకదంపుడు మాటలు బాధితులకు మరింత బాధను కల్గిస్తాయి.

ప్రార్థన, లేఖనాల ద్వారా స్వస్థపడుటకు సహాయపడగలవు. దేవుని పట్ల వారు కోపగించుకొని ఉంటారు, ప్రార్థించుటకు లేదా బైబిలు మాటలు వినుటకు వారు ఇష్టపడక పోవచ్చును. వారిని అందుకు విమర్శించకూడదు, ఓపికతో వారి బాధను అర్థం చేసుకొనుము, పూర్తిగా శుద్ధిపొంది స్వస్థపడునట్లు సహాయపడుము (లూకా 17:11-19;ఎఫెసీ5:25-27) నిజమైన దోషము, తప్పుడు దోష బాధల మధ్య తేడాను వారు గ్రహించేలా వివరించుము. (దోషము, అవమానాలు -7 చదువుము) ఎంత సేపు మాట్లాడిన విసుకుకోకుండా వినుము, గాయం మానుటకు చాలా కాలం పడుతుంది. నీ అసహనాన్ని వారు గుర్తించేలా వ్యవహారించకుము. యేసు మనతో సహనంతో వ్యవహారించాడుగదా! నమ్మకం పునరుద్ధరించబడుటకు సమయంపడుతుంది. పునరుద్ధరణకు నమ్మకం, సమయం పడుతుంది. యేసు మనపట్ల ఎంతో సహనంతో వ్యవహారించినట్లు వారి పట్ల శ్రద్ధచూపు అన్ని వేళలా అందుబాటులో ఉండే వారున్నారని వారికి తెలియజేయాలి.

ఏమి జరిగిందో గుర్తించడం చాలా ముఖ్యం, అందరికి కాదు, కౌన్సిలింగ్

చేసే వారే పరిచయము లేని వ్యక్తులు కూడా ఆన్‌లైన్‌లో మానభంగానికి గురైన బాధితులతో నేరుగా మాట్లాడి కౌన్సిలింగ్ చేసే సదుపాయం నేడు అందుబాటులోకి వచ్చింది. ఇది మొదటి అడుగు. వారి బాధను, ఉద్వేగాన్ని వ్యక్తం చేయనివ్వాలి. ఎంత కఠినంగా వారు మాట్లాడినప్పటికి వారి స్వేచ్ఛను వాడుతూ వారంతట వారే బయటపడేలా సహకరించాలి. కోపాన్ని ఆవేశాన్ని అధిగమించి గాయాన్ని మాన్పుకోవాలంటే క్షమించడం నేర్చుకోవాలి. దేవుని సహాయంతో పరిస్థితిని అధిగమించాలి. (రోమా 12:19) (18– క్షమాపణను చూడుము)

నిందితుని గుర్తించి అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటే అది బాధితురాలికి కొంత ఉపశమనాన్నిస్తుంది. ఇలాంటి దాని కోసం ప్రోత్సహించాలి ఆ వ్యక్తి చూడమని ఇష్టపడకపోయినా. అది ఆమెకు వరాన్నిస్తుంది, భవిష్యత్‌లో అలాంటివి పునరావృతం కాకుండా నివారించడంలో చట్టరీత్యా శిక్షకు గురైయ్యేలా చేయడం తోడ్పడుతుంది.

పాత నిబంధనలో మానభంగానికి శిక్ష– మరణం (ద్వితి 22:25).

7. దుర్వినియోగం:
మూలం : పాపం, చెడు
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22–23) : స్వస్థత, క్షమాపణ, ఆనందం.

మాటలద్వారాగాని, శారీరకంగా దాడి చేసి గాని, లైంగికంగా వేధించి గాని మరో వ్యక్తిని అగౌరవపరచడం, పరువు తీయడం దుర్వినియోగం క్రిందికి వస్తుంది, ఇతరులను తిట్టడం పాపం, అలాంటిది చేయకూడదు (సామె 22:21; మత్త 18:15–17;1కొరింథీ 5:4–5;లూకా 17:3;2 థెస్స 3:14–15)

దుర్వినియోగానికి గురైనవాడు – దైవిక సలహాలను, మద్దతును పొందాలి. సాధారణంగా భర్తచే భార్య దుర్వినియోగానికి గురౌతుంది. ఆమె బాధతోను కోపముతోను తిరస్కారంతోను ఊగిపోతుంది ఆమె తన బాధను వ్యక్తం చేయనీయాలి, మినహాయింపు ఇవ్వకూడదు, తేలికగా కొట్టి పారేయకూడదు. బాధ ఎంతో లోతుగా ఉంటుంది. దానిని వ్యక్తపరచ నీయాలి. క్షమించమని, పునరుద్ధరించబడుటకు వత్తిడి చేయవద్దు. దానికి సమయం పడుతుంది. జరిగిన దాంట్లో ఆమెకు భరోసా కలిగించాలి.

బాధితురాలు కౌన్సిలింగ్ పొందాలి – పశ్చాత్తాపపడి అధిగమించాలి. తరువాత భార్యభర్తలకు వివాహ కౌన్సిలింగ్ అవసరం ఉంటుంది. భర్త భార్య పట్ల ప్రేమతో

వ్యవహరిస్తానని మాట ఇవ్వాలి, భార్య ఆయన మాటలను నమ్మాలి. అప్పటి దాక కొంత దూరంగా ఉండవచ్చును. ఇది బైబిలు ప్రకారం సరైన విధానం (1 కొరి 7:15)

బాధితురాలు క్షేమాభివృద్ధికోసం, ఆమె తన కోపాన్ని, ఆవేదనను భర్త మీద నుండి దేవుని యొద్దకు తెచ్చి ఆయనకు చెప్పాలి (రోమా 12:19). క్షమాపణ కోసం –18 చదవండి.

బాధించిన వారిని క్షమించుటకు ఉపయోగపడే లేఖన భాగాలు – 1కొరింథీ 6:9–11, యాకోబు 4:6–7,పేతురు 5:6–7.

అధిగమించుటకు – కీర్తన 34:4–5; సామెతలు 3:5–6;55:4–8;యెషయా 26:3–4, 61:10; మత్తయి 7:12; 2సమూ 22:2–4 కీర్తనలు 27:10;రోమా 8:16;2 కొరిథీ 4:7–15;1యోహాను 3:1; కీర్తనలు 18:2, 28:7; యెషయా 43:18–19; 58:8;61:7;యోవేలు 2:22)

తల్లి దండ్రులచే పిల్లాడు దుర్వినియోగానికి గురైతే, అతన్ని సంరక్షించాలి, వారి బారి నుండి తప్పించాలి. ఎట్టి పరిస్థితులలోను ఈ ఘోరం కొనసాగకూడదు. రాజకీయ, చట్టపరంగా సహాయాన్ని తీసుకోవలసివచ్చినా ఫర్వాలేదు. హాని, కీడు నుండి చిన్న పిల్లలను కాపాడుట మన బాధ్యత, అది స్వంత తల్లిదండ్రుల వలన కలిగినా సరే – (మత్త 18:6;లూకా 17:2).

కౌన్సిలింగ్ చేసేటప్పుడు, చిన్న పిల్లలైన, పెద్దవారైన, స్త్రీయైన, పురుషుడైన, వారు చెప్పేది వినాలి. జరిగిన సంఘటనను కొట్టి పారేయకూడదు. సమర్ధించకూడదు. అది మరింత వారిని బాధిస్తుంది. అందుకు బదులుగా వారి బాధను వ్యక్తం చేయనియ్యండి. వారు చెప్పే దానికి మద్దతు తెలపండి. వారి బాధను, వేదనను తక్కువ చేయకూడదు. నీకు అనుమానం వుంటే దాని ప్రయోజనం వారికే ఇవ్వండి, తరువాత సత్యాలు బయటపడుతాయి.

ఇది వారి లోపంకాదని వారికి భరోసా ఇవ్వండి వారి స్వేచ్ఛను వాడి స్వతహాగా బయటపడతారు. తనలో వున్న బాధను వేదనను దేవుని ఎదుట తెలియజేయనీయ్యండి ఆయనే సమస్తం సమకూడి మేలు జరిగేలా చూస్తాడు (రోమా 12:19). చిన్న పిల్లల దుర్వినియోగాన్ని నిరోధించే లేఖన భాగాలు : కీర్తనలు 34:17–19;37:2–39;మత్త 18:6; రోమా 8:28; 15:13.

ఇతరులపై దౌర్జన్యం చేసేవాడు – వివాహ భాగస్వామి మీద దౌర్జన్యం చేస్తే, వివాహ కౌన్సిలింగ్ సరిపోదు, వివాహ బంధాన్ని వెక్కిరించినట్లుగా ఉంటుంది.

భార్యభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకొనుట ఎలాగో నేర్చుకోవాలి. దౌర్జన్యంగా ప్రవర్తించడం ఎదుటి వ్యక్తిని లోతుగా గాయపరుస్తుంది. సంబంధం పునరుద్ధరించబడాలంటే ముందు దౌర్జన్యకారుడు దూరంగా ఉండాలి. కొద్ది రోజులు భార్య భర్తలు విడివిడిగా ఉండాలి (1కొరింథీ 7:15). అదే స్థితిలో బాధాతురాలు, బాధితుడు ఉండడం శ్రేయస్కరం కాదు. సమాధానం కోసం కొద్ది రోజులు దూరంగా ఉండాలి.

బాధించువారు మారుమనస్సు పొంది తప్పును ఒప్పుకుంటే, కౌన్సిలింగ్ తీసుకోవాలి. ఉద్వేగపరంగా, ఆధ్యాత్మికంగా స్థిరపడాలి. చిన్నతనంలో అతడు ఎదుర్కొన్న పరిస్థితులు పెంపకం తల్లిదండ్రులతో అతనికున్న సంబంధం ఇవన్నియు పరిగణలోకి వస్తాయి. వాటన్నిటిని అధిగమించాలి. ఈ మూల కారణాలను వెలికి తీసి వాటినుండి బయటపడుటకు ఆధ్యాత్మిక గురువు ఎంతో అవసరము.

వినాశనం, దాడి దయ్యముల ప్రభావం క్రింద జరిగితే ఆధ్యాతిక పోరాటం అవసరముంటుంది. 'ఆధ్యాత్మిక పోరాటం' అనే గ్రంథాన్ని చదువుము.

బాధించువాడు తమ పాపం నుండి బయటపడుటకు అవసరమైన లేఖన భాగాలు:

కీర్తనలు 34:14; రోమా12:10; 1కొరింథీ10:31; ఎఫెసీ 5:25-33; 6:4; ఫిలి 2:3-4; 1 థెస్స 5:15,22.

ఇంకా చూడుము. లైంగిక వ్యసనం, దుర్వినియోగం, రేప్, క్షమాపణ, లైంగిక దౌర్జన్యం.

డి. పరిస్థితుల వలన కలిగే సమస్యలను అర్థం చేసికొనుట

నీ పరిస్థితులను అధిగమించుట

మనలో ఏ లోపం, ఎలాంటి ప్రమేయం లేకున్నా, ఇతరులతో మన సంబంధాలకు కొన్ని సార్లు పరిస్థితుల ప్రతికూలత వలన ఇబ్బందులను ఎదుర్కొంటాము.

డి. పరిస్థితుల వలన కలిగే సమస్యలను అర్థం చేసికొనుట

నీ పరిస్థితులను అధిగమించుట

కొన్ని సార్లు పరిస్థితుల ప్రతికూలత వలన ఇబ్బందులను ఎదుర్కోంటాము. మనలో ఏ లోపం లేకున్నా, ఇతరులతో మన సంబంధాలకు ఎలాంటి ప్రమేయం లేకున్నా, ఇబ్బందులను ఎదుర్కొంటాము

1. శ్రమలు, శోధనలు :

మూలం : లోకంలో వున్న పాపం

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : దేవుని యందు విశ్వాసం

శ్రమల కాలంలో దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేలా ప్రజలను ప్రేరేపించడం ఎందకు మీకే శ్రమలు? ఒక వేళ దేవుడు ఉంటే లోకంలో ఈ చెడు ఎందుకుంది?

ఎందుకు కొందరు ఎక్కువ శ్రమలపాలౌతారు అనే ప్రశ్నకు జవాబివ్వలేదు. దేవుడు తన్నుతాను సమర్థించుకోడు మనకు వివరణ ఇవ్వడు. మనకు ఆయన స్వేచ్ఛా చిత్తాన్ని ఇచ్చాడు, పాపము, తద్వారా వచ్చిన కీడు సహజ పర్యవసానాలే, ఆయన నుండి దూరమైనందుకే. అయినా నిర్ధోషులు శ్రమలపాలౌదురు. అందుకే కొందరు దేవున్ని ప్రశ్నిస్తున్నారు. దేవుడు సార్వభౌముడు కాదు లేదా ఆయన మంచివాడు కాదు అని అనుకుంటున్నారు. ఏ విధంగా చూసిన ఆయన ఓడిపోతాడు, ఇందులో ఆశ్చర్యమేమి లేదు. అందుకే ఇది వారికి అనుకూల అస్త్రం. దీనికి మన మేలాగు జవాబివ్వగలం?

దేవుడు ప్రేమ లేనివాడు కాదు అయినా నిర్ధోషులు శ్రమల పాలౌతున్నారు ఇది వాస్తవమే. ఈ విషయాల మీద ఆధారపడి దేవుని వ్యక్తిత్వాన్ని, గుణశీలాన్ని అంచనావేయలేము. ఎందుకంటే ఆయన పరలోకాన్ని వీడి భూమీమ్మిదికి రావడంలో ఆయన తన ప్రేమను నిరూపించుకున్నాడు. మానవునిగా మారి, భూమ్మిద జీవించాడు సిలువ మీద ప్రతి పాపానికి శిక్షను భరించాడు. ఎలాంటి సందేహానికి తావు లేకుండా అది దేవుని ప్రేమను నిరూపిస్తుంది. అలాగే ఆయన పాప ప్రాయశ్చిత్తం చేయకపోతే సమస్త మానవాళి నరకాగ్ని పాలైయ్యేది. ఇప్పుడు నరకం నుండి తప్పింప బడే అవకాశం అందరికి ఉంది. అది కేవలం ఆయన కృప, దయ వలననే. ఆయన ఎందుకు కొంత మంది పట్ల ఎక్కువ కృపను, మరొకరిపట్ల తక్కువ కృనను చూపిస్తున్నాడని తీర్పు తీర్చకూడదు. దేవుడు మనకు జవాదుదారి కాదు. ఆయన చూసినట్లు మనం చూడలేము గనుక వాస్తవాలన్నింటిని మనం గ్రహించలేము గనుక ఆయనకు మనం తీర్పు తీర్చ జాలము. మన జీవితంలో ఆయన క్రియలు బయలుపరచి ఆయన గుణాతిశయమును మనం నమ్ముతాము, తెలిసిన వాటి మీదే దృష్టిని నిలుపుతారు, తెలియని వాటి మీద కాదు.

చిన్న బిడ్డలకు అనేక విషయాలు న్యాయబద్ధంగా అనిపించవు అయితే వారు తల్లి దండ్రులను నమ్మాలి. డాక్టర్‌చే ఇంజక్షన్ ఇప్పించడం, ఆపరేషన్ చేయించడం పిల్లలకు ఇష్టం ఉండదు, అందుకు సహకరించిన తల్లి దండ్రులపై బిడ్డలు కోపపడతారు.

ప్రేమలేదని వారికనిపిస్తుంది మనకు నమ్మి అవకాశాన్నిస్తుంది. మన విన్యాసం విస్తరిస్తుంది, మనం ఎదుగుతాము ఆయన ఇతరులను విడిపిస్తున్నప్పుడు చూసి దేవుని మహిమపరుస్తాము. అప్పుడు మనం ఆయనను నమ్ముతాము. ఆయన సార్వభౌముడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకొని ఉన్నాడు ఆయన ప్రేమతోనే సమస్తాన్ని జరిగిస్తాడు అంతకు మించి మనకు ఏమి తెలియదు.

దేవుడు సాతాను మన మీద దాడి చేయుటకు ఎందుకు అనుమతినిస్తాడు? ఎందుకు ఆయన నివారించడు, ఆయన ప్రేమగల దేవుడైతే సాతాను, దయ్యాలకు దాఢి చేసే అనుమతినెందుకిస్తాడు? అప్పుడు నిరోధించాల్సిన, పోరాడాల్సిన అవసరముండదు కదా! అయితే అది దేవుని ఉద్దేశము కాదు లేదా అలా జరుగదు. దేవుడు ఎందుకు కనానీయులనందరిని చంపలేదు, యూదులు వారిని జయించుకుంటూ పోవలసిన అవసరమేముంది? యూదులకు స్వేచ్ఛ చిత్తము ఉంది వారి దానిని దేవునికి లోబడుటకు వాడతారా లేదా తిరుగుబాటు చేయుటకు వాడతారా? అన్నది ప్రశ్న. నిలుకడగా కొనసాగడం, విశ్వాసం, కలిసికట్టుగా పని చేయుట,సహనం, విధేయులు మరియు ఇంకా అనేక విషయాలు ఈ అంశాలతో ముడిపడి ఉన్నవి. వారి విశ్వాసాన్ని విస్తరించుటకు, ఎదుగుటకు అవకాశం ఇచ్చుటకు, వారి ద్వార ఆయన పనిచేయుట, తన ప్రజల ద్వారా ఆయన ఏమి చేయగలడో చూపించి మహిమ పొందుటకు నేటికి మన విషయంలో కూడా జరుగును.

శ్రమల గుండా వెళ్లుటకు ఉపకరించే లేఖన భాగాలు – కీర్తలు 55:22; 91:3–5; 119:75–76; యెష 26:3;38:15–17;41:10; రోమా 5:3–4, 8:28;31–39; యాకోబు 1:2–4;12, విలాపవాక్యం 3:22–24; లూకా 21:15–19;2 తిమో 4:18; 1పేతురు 3:15; 4:12–16,19; ప్రకటన 2:10; యాకోబు 1:2–4,12.

2. విచారం, దు:ఖము, నష్టం:
మూలం : నొప్పి బాధ, నష్టం
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22–23) : ఆనందం.

మనమందరము విచారాన్ని ఎదుర్కొంటాము. కాపరిగా నా వ్యక్తిగత మరియు ఇతరుల విచారంలో పాలుపంచుకుంటాం. ఎవరు కూడా అతీతులు కారు. యేసు తాను కూడా విచారంలో మునిగిపోయాడు. వ్యసనక్రాంతుడైయ్యాడు (యెష 53:3). యేసు విచారాన్ని ఏ విధంగా ఎదుర్కోన్నాడో మనం గమనిస్తే, మనం ఏ విధంగా ఎదుర్కోవాలో అవగాహన కల్గుతుంది. బాప్తిస్మమిచ్చు యోహాను క్రూరంగా శిరశ్ఛేదనం చేయబడి నప్పుడు యేసు ఏ విధంగా స్పందించాడు?

మొదట, **యేసు కొన్ని నిముషాలు ఒంటరిగా గడిపాడు** (మత్త 14:12–13) కొన్ని వ్యక్తిగత ఆలోచనలు భావాలు స్వేచ్ఛగా వ్యక్తపరచబడాలి. ప్రార్థన అవసరత కూడా ఉంది. దేవుని ఎదుట మన హృదయాలను కుమ్మరించాల్సిన అవసరం ఉంది. ఒంటరిగా ఉండడం మంచిదికాదు గాని కొన్ని నిముషాలు ఏకాంతంగా గడపడం అవసరం.

బాధ, నష్టం ఉన్నా దినచర్యలకు ఆటంకం కల్గించకూడదు. వెంటనే యేసు ఐదువేల మందికి ఆహారం పెట్టాడు, నీళ్ల మీద నడిచాడు. విచారంలో వున్న వారికి సహాయపడాలి గాని వారు అదే పనిగా దు:ఖిస్తూ ఉండకూడదు. రోజు వారి విధులలో చేరిపోతే మంచిది నష్టం జరిగాక కొంత మార్పులు చేర్పులు చేసుకోవాలి అయితే జీవితం ఆగిపోకూడదు కొనసాగించాలి.

విచారం నూతనత్వానికి నాందిగా యేసు ఎరిగెను (మత్త 9:14, యోహా 16:20–21) ఏడ్చుటకు, సంతోషించుటకు సమయాలు కలవు (ప్రసంగి 3:4). విచారం కల్గితే అది శాశ్వతంగా ఉంటుందనిపిస్తుంది, అయితే అది ఎంతో కాలం ఉండదని గ్రహించాలి. కాలం గొప్ప స్వస్థపరిచే సాధనం.

కొంత కాలం ఏకాంతంగా ఉండి తరువాత **దు:ఖాన్ని ఇతరులతో పంచుకోవాలి.** గెత్సెమనే తోటలో యేసు ఈ విధంగా చేసెను (మత్త 26:37–38) మంచిగా వినే వానితో దు:ఖాన్ని పంచుకోవాలి. నీవు మాట్లాడకున్న నీతో ఉండుట చాలా ముఖ్యం.

యేసు చూసినట్లుగానే ఉపద్రవం దేవుని చిత్తంలో భాగం అని అంగీకరించుట చాలా ముఖ్యం (మత్త 26:24). ఎందుకు; అని ప్రశ్నించకూడదు. ఇలాగైతే ఎలాగు? అని ఆశ్చర్యపడకూడదు. దోష భారంతో కృంగిపోకూడదు, అన్నింటికి బాధ్యుడను అనుకోవద్దు. దేవుడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకున్నాడు, మనకు అర్థం కాక పోయినా ఆయనకు తెలుసు (రోమా 8:28).

యేసు ఎలాంటి కోపాన్ని ప్రదర్శించలేదు. ఎవరిని నిందించకూడదు, క్షమించడం నేర్చుకోవాలి యేసు చేసినట్లు (లూకా 23:34).

ఆఖరుగా గుర్తుంచుకొనుము, **విచారం తాత్కాలికం.** వారు విచారం నుండి బయట పడుటకు వారి దృష్టిని భవిష్యత్‌లో వారు తనతో ఉండబోయే సంగతిని వారికి బోధించాడు (యోహా 14:1). మనం మన దృష్టిని పరలోకం మీద పెట్టాలి అక్కడ దు:ఖం ఉండదు, ఆయన మన దు:ఖాన్ని ఆనందంగా మార్చును (మత్త 5:4).

శ్రమలో ఆదరణ ఇచ్చే లేఖన భాగాలు : 1థెస్స 4:13; 2 కొరింథీ

1:3-4;6:10; ప్రసంగి 7:2-3;హెబ్రీ 4:15 12:2; విలాప 3:10, 53:3-4; యోహా4:1-3; 16:20, 22; విలాప 3:32-33; మత్త 5:4; 11:28-29; సామె 10:22; కీర్త 30:5; 34:18; 126:5-6; ప్రక 21:4.

3. ఆర్థిక సమస్యలు :
మూలం : అజ్ఞానం, లాభం, భయం
అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : సమాధానం, ఆత్మనిగ్రహం

జీవితంలో డబ్బు పాత్ర చాలా ముఖ్యం. నాగరికతకు కూడా అత్యవసరం. డబ్బు లేకపోతే మనం వ్యాపార లావాదేవీలు చేయలేము. అయితే డబ్బు మనకు సేవ చేయాలి గాని మనం డబ్బుకు సేవచేయ కూడదు. డబ్బు గొప్ప సేవకుడు, గాని భయంకరమైన యజమాని, డబ్బును బైబిలు చెప్పినట్లు వాడుకుంటే ఏ ఇబ్బంది ఉండదు. అలాకా కుండా డబ్బును వాడుకుంటే పర్యవసానాలు, భిన్నంగా ఉంటాయి. డబ్బు మీద విశ్వాసముంచడం, డబ్బు మీద ఆధారపడడం పాపం (1తిమో 6:10). డబ్బు దానికదే కీడుకాదు, గాని దానికి దేవుని కంటె అధిక ప్రాధాన్యత నివ్వడం తప్పు (లూకా 16:14).

మన దగ్గర ఎంత డబ్బు ఉంది అనేది ముఖ్యం కాదు. డబ్బుపట్ల మన వైఖరీ ముఖ్యం. మన జీవితంలో డబ్బు దేవుని స్థానాన్ని ఆక్రమించే ప్రమాదం ఉంది (లూకా 16:13). చాలా మంది తమ అవసరతల తీర్చే వనరులుగా నమ్ముతారు, అయితే సంపద చివరికి వీగిపోతుంది (1తిమో 6:9). డబ్బు మనలను మోసం చేయగలదు. డబ్బు భద్రతను, సుఖ విలాసాలను ఇవ్వగలదు గాని అది భంగ పరుస్తుంది (మార్కు 4:19) దేవుడు మాత్రమే పూడ్చగల స్థలాన్ని మన హృదయంలో డబ్బు పూర్తిచేయలేదు. మన జీవితాలు సాఫీగా నడిపించుటలో డబ్బు సహాయపడగలదు. అయితే డబ్బు మానవహృదయాభిలాషను సంతృప్తిపరచ లేదు.

డబ్బును ప్రేమించడం అంటే మరింతగా కోరుకోవడం ఇక చాలు అనిపించదు. దీనినే లాభం అంటాం లేదా ఆశించడం (ప్రసంగి 5:10; నిర్గమ 20:17; కీర్తన 119:30; ద్వితీ. 5:21; సామె 11:24-26; మత్త16:26; సామె 22:16; హెబ్రీ13:5) మనకు ఎంత ఉన్నా సంతృప్తి చెందక ఇంకా కావాలని కోరుకుంటాం. దేవునియందు నమ్మకానికి ప్రత్యామ్నాయం కాదు, డబ్బాశ, అది అపాయకరం. చాలా మంది తమ ఆస్తిపాస్తులను బట్టి తమ విలువను అంచనా వేసుకుంటారు. డబ్బుకు భద్రత లేదు. ఎంత ఎక్కువ డబ్బు ఉంటే అంత ఎక్కువగా వారు జవాబుదారులౌతారు అని ప్రాముఖ్యమైన వనరులకు వారు గృహనిర్వాహకులు డబ్బు మనకు సేవ చేస్తే అనేక సమస్యలనుండి బయట పడగలదు అదే మనం డబ్బును సేవిస్తే గుంటలో పడిపోతాము.

డబ్బు సంపాదించాలంటే పని చేయాలని ఆజ్ఞ గలదు (సామె 14:23;ఎఫె 4:28). దేవుడు మన మన కోరికలను కాక అవసరాలను సమకూర్చుతాడు అని మన విశ్వాసం చెబుతుంది. కాబట్టి మనకున్న దానిని బట్టి మన సంతృప్తి చెందాలి (హెబ్రీ 13:5; ఫిలి 4:11-13); సంతృప్తి నమ్మకం వలన కలుగును. దేవా నా అవసరం ఏమిటో నీకు కచ్చితంగా తెలుసు పరిస్థితులు ఏవైనా నేను నీ యందు నమ్మకముంచుతాను అని చెబుతుంది (ఫిలి 4:11-17; 1తిమో 3:3-8; 6:8; తీతు 1:7; హెబ్రీ 13:5-6; యెష 56:11).

డబ్బును గురించి సామెతలు గ్రంథం ఎన్నో విషయాలు చెబుతుంది. డబ్బు మనకు భద్రతను, సంరక్షణను కలుగజేస్తుంది (సామె 10:15). అయితే, అనేక దురుపయోగాలు కూడా డబ్బు వలన కలుగుతాయి. అది సంపన్నులను దేవుని అవసరత లేదని మోసపరుచును (సామె 18:11), ఆతరులపట్ల నిర్దయలుగా చేయగలదు (సామె 18:23) దేవుని అవసరం లేకుండా జీవించుటకు ప్రేరేపిస్తుంది (సామె 30:8-9).

దేవుడు మన అవసరానికి మించిన ఎక్కువ డబ్బును మనకిచ్చి దాని లేని వారితో పంచుకోనుమని ఆశిస్తాడు. దీనినే గృహనిర్వహకత్వం అంటాం (1కొరింథీ 4:2;మత్త 6:19-21,24,33;లూకా 6:38;19:11-27;21:1-4;గలతీ 6:7). లోకంలో దేవుని పని కోసం కూడా మనం డబ్బును ఇవ్వాలి (1తిమోతి 5:17-18;ఫిలి 4:15-17; 2 కొరింథీ 9:13) అదనంగా, పన్నులు కూడా కట్టవలెను (రోమా 13:1-7; మత్త 17:24-27; మార్కు 12:17).

మనం ఇతరులకిస్తే దేవుడు మనలను దీవిస్తాడు (సామె 11:25;2 కొరింథీ 9:6-7) పాత నిబంధనలో తమ ఆదాయంలో దశమ భాగాన్ని దేవునికివ్వాలి అని ఆజ్ఞా గలదు (లేవీ 27:30;సామె 3:9) ఈ ఆజ్ఞ క్రొత్త నిబంధనలో పునరుచ్ఛరించ బడలేదు గాని, దేవుడు మనలను దీవించిన కొలది ఇవ్వాలని చెప్ప బడింది (2కొరిథీ 9:7; ద్వితి 16:17) మనం ఇచ్చేది ఎంతని దేవుడు చూడడు, మనం మన కోసం ఎంత దాచుకున్నా మో అది చూస్తాడు అని ఒక వ్యక్తి అన్నాడు (లూకా 21:1-4). దశమ భాగము దేవుని ప్రజలు మొదలు పెట్టుట మంచిది, అయితే అది కచ్చితంగా చేయాలని లేదు, ప్రతి ఒక్కరు దేవుడు ప్రేరేపించిన కొద్ది ఇవ్వవలెను.

నేను నా భార్య ఇచ్చే విషయాలలో కొన్ని సూత్రాలను ఏర్పాటు చేసుకొని వాటిని మా పిల్లలకు కూడా నేర్పించాము. మొదటి సూత్రం నీ దగ్గర లేని దానిని నీవు ఖర్చు చేయకూడదు. దేవుడు ప్రతి ఒక్కరికి 24గంటలు సమయాన్నిచ్చాడు. ఇది పరిమితి గల వనరు దానిని సద్వినియోగపరచు కోవాలి. కొన్నిసార్లు మన కియ్యబడిన

సమయానికిమించి ఎక్కువగా చేయుటకు ప్రయత్నించినప్పటికీ. డబ్బు కూడా పరిమితి గల వనరే. నేడు దురదృష్టకరమైన విషయమేమంటే మన యొద్ద లేకున్నా అప్పుచేసి ఖర్చు పెట్ట గలము, ఈ శోధన ఎంతో ఎక్కువగా ఉంది. దీని వలన అనేక సమస్యల్లో ఇరుక్కు పోతాము. కాబట్టి నీ యొద్ద లేని దానిని నీవు ఖర్చు చేయకూడదు. అప్పులపాలవ్వడం తప్పని బైబిలు చెబుతుంది (సామె 3:9-10;10:4;13:4; 21:5; 22:7,26-27 రోమా 6:12; 8:5; 13:7-8; 13-14; కీర్తన 37:21; మత్త 6:27; గలతీ 5:17; 1తిమో 6: 6-10; లూకా 12:15; హెబ్రీ 13:5-6; ద్వితి 15:6;28:17) ఎవరికైనా అప్పుబడిన, సాధ్యమైనంత తీర్చి వేయాలి (సామె 3:27-28; 22:7; 26-27, లూకా 16:11-12).

రెండవ సూత్రమేమంటే మన యొద్దనున్న డబ్బును ఒక్క సారి మాత్రమే ఖర్చు చేయగలము. దాని అర్థం, అనవసరంగా ఖర్చు చేస్తే, అవసరానికి దానిని తిరిగి వాడలేము. దేవుడు దీని కోసము వాడాలని మన కిచ్చాడో దేని కోసం వాడలేము. తక్కువ వనరులు గల దేశాలలో, మనకోసం ఆయన రాజ్యం కోసం వాడుటకు మనకు అదనంగా ఇస్తాడు, ఎలాగు వాడాలో కూడా మనకు చెబుతాడు. అందుకే దేవుని చిత్తాన్ని తెలుసుకొనుటకు బడ్జెట్ వేసుకోవడం మంచిది. నీ పరిమితిలోనే వాడుకొనుటకు జాగ్రత్త పడుము. నా యొద్ద నున్న డబ్బును నేను వాడుకోగలను. గాని దేవుని నిర్ణయం ప్రకారం ఖర్చు పెట్టాలి (అది 2వ సూత్రం) అలాకాకపోతే ఆయన పనికోసం ఖర్చు పెట్టుటకు డబ్బు ఉండదు. అందుకే మన డబ్బును ఒక్కసారి మాత్రమే ఖర్చు చేయగలము. కాబట్టి వివేకంతో డబ్బును వాడాలి.

డబ్బుపట్ల ఏ విధంగా వ్యవహరించాలో చెప్పే లేఖన భాగాలు: ద్వితి 8:17-18; కీర్తనలు 34:10; 37:16; 62:10, సామె 11:15; 13:7;15:16; ప్రసంగి 5:10). డబ్బును గురించి దేవుని వాగ్దానాలు; సామె 10:22; మలాకీ 3:10; ఫిలి 4:19

4. ముసలితనం, వృద్ధాప్యం

మూలం : సహజం, పతన ఫలితం

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) : సమాధానం, ఆనందం, ఆత్మ నిగ్రహం.

గతంలో కంటే ఎక్కువ కాలం నేడు జీవించగల్గుతున్నారు. ఎందుకంటే వైద్య సదుపాయలు మెరుగైనందున వయస్సు మీద బడినప్పుడు మనుగడ కష్టతరమౌతుంది. నిత్యం మనం ఈ భూమ్మీద నివాసము చేయలేము. రాబోయే జీవితానికి సిద్ధపడుమని దేవుడు హెచ్చరిక చేసే విధానమిది. మన యుక్తవయస్సులో తోడుగా ఉన్నట్లే మన వృద్ధాప్యంలో కూడా తోడుగా ఉంటానని దేవుడు వాగ్దానం చేశాడు (యెష 46:4).

ముసలితనంతో పాటు పరిపక్వత కూడా వస్తుంది. చాలా మంది వయస్సు మీద పడినా పరపక్వత రాదు. మనం ఎదుగుతున్నకొద్దీ వివేకవంతులమౌతాము (యోబు 12:12; 1రాజులు 12:6). ఏది ముఖ్యమో ఏది ముఖ్యం కాదో కచ్చితంగా అంచనా వేయగలం, దృష్టి కోణంలో మార్పు వస్తుంది. మన బలాలను బలహీనతలను స్పష్టంగా చూడాలి. యేసులా మారుతామనే నమ్మకంతో దేవుడు నిరంతరం మనలో పని చేస్తుంటాడు (ఫిలి 1:6), వృద్ధులను ప్రత్యేకంగా గౌరవించాలి (లేవీ 19:32;1 పేతురు 5:5; సామెతలు 16:31).

ముసలితనంలో వచ్చే సమస్య ఏమిటంటే శరీరం బలహీనంగా మారడం, నొప్పులు బాధలు కలగడం, ఇలాంటి సమయంలో దేవుని మీద ఆధారపడి ఇవన్నియు తాత్కాలికమే ఎందుకంటే పరలోకంలో మనం సంపూర్ణమైన ఆరోగ్యాన్ని బలాన్ని కలిగి ఉంటాము (యెష40:3; 2 కొరింథీ 4:16-17). పరలోకంలో దేవుడు మన కోసం గొప్ప ప్రణాళికను కల్గి ఉన్నాడు. అది ఎంత మహిమాన్వితమో ఇప్పుడు మనం ఓపిక కల్గి ఉండి, దేవుని సేవిస్తూ ఇతరులకు సహాయపడాలి.

వృద్ధులు యవనస్తులలో నేర్పించి వారు ఎదిగేలా తోడ్పడాలి, సాధ్యమైతే (కీర్త 7:18). సరైన మార్గాన్ని ఎంచుకోవడంలో యౌవనస్తులు తడబడతారు, అనుభవజ్ఞులు సలహాలిచ్చి సరైన మార్గాన్ని ఎంచుకోవడంలో సహకరించగలరు. యౌవనస్తులకు సహాయపడుటకు అందుబాటులో ఉండాలి, వారికి శిక్షణ ఇవ్వాలి (సామె 23:22; ప్రసంగి 9:10; తీతు 2:2-5). మనిషి బ్రతికి వున్నంత కాలం, దేవుడు ఏదో ఒక ఉద్దేశాన్ని కల్గి ఉంటాడు. దేవుని యందు నమ్మిక ముంచు వారికి మరణ భయం ఉండదు.

ముసలితనంలో ఉండాల్సిన వైఖరీ: ఈ మధ్య కాలం మాక్స్ లాకాడో వ్రాసిన వ్యాసాన్ని చదివాను అది నా దృక్పధాన్ని మార్చి వేసింది. ఆయన వృద్ధాప్యాన్ని శాపంగా కాక దీవెనగా వర్ణించాడు. మానవుడు పాపం చేసినప్పుడు పాపం ప్రవేశించింది అయితే అది దేవుని కృపను మనకు చూపించింది, ఆయనకు దూరంగా భూమి మీద నిత్యం జీవించే దానికంటే పరలోకంలో నిత్యం జీవించే కృపను ఇచ్చింది.

మాక్స్ లాకాడో మన శరీరాలను ఒక తోటలో నాట బడిన విత్తనంగా అభివర్ణించాడు. నేల దానిని బలహీనపరిచి విచ్ఛిన్నం చేస్తుంది. అయితే అలాంటి చనిపోయిన విత్తనంలో నుండే అందమైన ఆశ్చర్యమైన మొలక మొలుస్తుంది. అది ఆ విధంగా చనిపోకపోతే, అది ఉత్పత్తి చేయలేని విత్తనంగానే మిగిలిపోయేది. నూతన జీవం దానిలో నుండి పుట్టేలా అది చనిపోవుటకే సృష్టింపబడినది. మన శరీరాల విషయాలలో కూడా అంతే.

పరలోకంలో వున్నవారు మన శరీరాలను భూమిలో నాటబడిన విత్తనాల వలె చూస్తే ఏమౌతుంది. మన మరణం సమీపమైనదని తెలుస్తుంది. త్వరలోనే నూతన జీవితం మొలక మొలుస్తుంది అని ఎరిగి వారు సంతోషిస్తారు. కాబట్టి వృద్ధాప్యంలో మన ముఖంలో కలిగే ముడతలు, మనం శరీరంలోకలిగే బలహీనతలు, నొప్పులు, ఇవ్వన్నియు మంచి లక్షణాలు – మనం మొలకెత్తుబోతున్నాము అని తెలుపుతాయి. ఈ శరీంం బలహీనపడిపోతుంది, నూతన జీవంతో వికసింప బోవుచున్నది. వాస్తవానికి మనం పుట్టినప్పటి నుండే విచ్ఛిన్నత ప్రారంభమగుతుంది.

ఇదంతయు దేవుని ప్రణాళికలో భాగమే. అందుకే దేవుడు ముసలితనాన్ని సృష్టించాడు. అందమైప స్థితిలో మనలను నిత్యత్వానికి పనికొచ్చే శరీరాలతో ఇంటికి కొని పోవాలను కున్నాడు. అయితే మనం ఇంకా భూమ్మిద ఉండగానే ఆ మార్గంలో మనం వెళ్తున్నామనే నిర్ధారణకు రావాలి. ప్రతి ముడత, నొప్పి ఆ దిశలో ముందుకు కొనసాగుతున్నామని అర్థం. నేను ఈ బలహీనమైన శరీరాలను నిత్యమైన శరీరాలుగా మార్చబోవు చున్నాను. కన్నీళ్లుండవు, దు:ఖముండదు, బాధ వుండదు. దానికి అంతం ఉండదు (ఫిలి 3:21, 1కొరింథీ 15:36–54).

ముసలితనం గుండా వెళ్తున్నవారికి దేవుని వాగ్దానాలు: –1రాజులు 3:14; కీర్తనలు 91:16; 92:13–14; సామె 17:6; యెష 46:4;

వృద్ధాప్యానికి బైబిలులో ఉదా:– ద్వితి 34:7;యెహోషువ 14: 7–12;1 దిన 29:28; ఆది 24:1;49:7; ద్వితి 32:7; 34:7; యోబు 5:26; 11:17; 2:12–13; 32:7; కీర్తనలు 71:9–18; 90:10; 143:5; 148:12–13; సామె 16:31; మత్త 6:10:2; సమూ 19:34–32; 1 తిమో 5:1–2.

5. వ్యాధి, రోగము

మూలం : పతన ఫలితం

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22–23) : సమాధానం, ఆనందం, ఆత్మ నిగ్రహం.

మన మందరము రోగంతోను, అనారోగ్యంతోను అప్పుడప్పుడు బాధపడుతూనే ఉంటాం. కొంత మంది ఎక్కువ మరి కొంత మంది తక్కువ స్థాయిలో అనారోగ్యానికి గురౌతు ఉంటారు. మనం పతనమైన లోకం, శాపం క్రింద జీవిస్తూ ఉన్నాం. ఆది 3. అనారోగ్యం మనకొక విషయాన్ని గుర్తు చేస్తుంది. ఒక రోజున మనం ఈ భూమిని విడిచి, నిత్యత్వంలోనికి ప్రవేశిస్తాం. దేవునితో ఉండుటకు లేదా దేవునికి దూరంగా. జీవితం తాత్కాలికం అని వ్యాధి మనకు గుర్తు చేస్తుంది. మనం రోగాల

పాలైనప్పుడు మనం ఆయనయందు నమ్మకం ఉంచి ఆయన మీద ఆధారపడే అవకాశం ఉంటుంది. ఆయన చిత్తానికి, మన జీవితాలలో ఆయన ప్రణాళికకు లొంగి పోవాలి.

రోగిని దర్శించుట: రోగులను దర్శించుట కాపరులకు, నాయకులకు లేదా కౌన్సిలర్లకు మంచిది. యేసుని ప్రేమను చూపించుటకు ఇది గొప్ప మార్గం. ఆ సమయాలలోనే విశ్వాసం గురించి మనసు విప్పి మాట్లాడుటకు వీలౌతుంది. అనుకూల సమయాలు రోగిని దర్శించుటకు సిద్ధపడాలి, ముందస్తుగా మీ రాకడను గురించి కబురు పంపాలి. ఎక్కువ సమయం రోగితో గడపకూడదు, విశ్రాంతి అవసరం, నవ్వుతూ, ప్రోత్సాహిస్తూ మాట్లాడాలి. కుశల ప్రశ్నలను వేసి వారికి జవాబు ఇచ్చేందుకు తగిన సమయాన్ని ఇవ్వాలి. వారి కోసమే నీవు వచ్చావు నీ కోసం కాదని మరచిపోవద్దు. భుజముతట్టి పరామర్శించాలి వారి చేతులను నీ చేతిలోనికి తీసుకొని ప్రార్థించుము. నీవు విడిచి వెళ్లక ముందు దేవుని వాక్యాన్ని చదివి వినిపించుము. 23 కీర్తన అన్ని వేళలకు సరిపోతుంది. గట్టిగా ప్రార్థించుము. తరువాత ఫోన్ చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకోవాలి. వారి పట్ల మీకు శ్రద్ధ ఉన్నట్లు కనబరుచుకొనుము. యేసు ప్రతి నిధివి మాత్రమే నీవు నీ ద్వారా ఆయన వారిని ప్రోత్సాహిస్తాడు, ప్రేమిస్తాడు.

రోగులను బలపరచుటకు ఉపకరించే లేఖన భాగాలు : కీర్తన 107:20; మత్త 8:8; మార్కు 6:13; 2కొరిథీ 12:7–10 ; సామె 4:20–22; 1 పేతురు 4:19; మరిన్నీ లేఖన భాగాలు– కీర్తనలు 23, 41:3; 103:3; మత్త 4:23; యాకోబు 1:6; 5:13–16; 11:4; యిర్మీయా 30:17; 1పేతురు 2:24.

మరణ ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నా వారికి దేవుని వాగ్దానాలు: రోమా 8:28–29;యెష 26:19; దానియేలు 12:2; ... 13:14; యోహా 5:28–29; 14:13; 1.కా 24:15; రోమా 5:3–51; 8:38–39; 14:7–8; 1కొరింథీ 15:20–22;51–54; కొలస్సీ 3:4;1 థెస్స 4:13–14;5:10; హెబ్రీ 2:14–15;ప్రకటన 14:13.

రోగులకు దేవుని వాగ్దానాలు, ఆయన తోడుగా ఉంటానని చెప్పినవి. నిర్గమ 23:25; ద్వితి 7:15; యెష 35:6; 57:18–19; మాలకీ 4:2; 2 కొరిథీ 4:17; యాకోబు 5:14–16. అందరినీ స్వస్థపరుస్తానని వాగ్దానం చేయడు గాని భరించుటకు, ఆయనతో నిత్యత్వంలో గడుపుటకు కృపనిస్తానని వాగ్దానం చేస్తాడు.

దయ్యాల వలన కలుగు రోగాలు : ఆధ్యాత్మిక విడుదలకు, శారీరక స్వస్థతకు ఎల్లప్పుడు బలమైన సంబంధం ఉంది. తరచుగా అపవిత్రాత్మలు వెళ్లిపోయిన వెంటనే రోగాలు నయమవడం జరుగు తుంది. అనగా దయ్యాలు రోగాలను కలుగ జేస్తాయని

అర్థం. బైబిలులో దీనికి ఉదాహ:- ఊచ చేయి గలవాడు (లూకా 13:11-17) పౌలు శరీరంలో ముల్లు (కంటి రోగం - 2 కొరింథీ 12:7) మూగ చెవిటి రోగం (మత్త 9:32-33; 12:22; మార్కు 9:17-18, 24-25; గ్రుడ్డితనం (మత్త 12:22) మూర్ఛ (మార్కు 1:26; 9:12; 18,20,25; మత్త 17:15,18; లూకా 9:39), చెవిటితనం (మార్కు 9:17-18, 20,25), చర్మవ్యాధి (రాచపుండు) (యోబు 2:7). చీము కురుపులు (కీర్తనలు 78:19), ఐగుప్తు తెగుళ్ళు, శారీరక శ్రమలు (ప్రక 9:5,10), సాతాను రోగాలను పుట్టించగలడు (యోబు 2: 7-8), మరణాన్ని కూడా (యోబు 1:19).

శారీరక స్వస్థత విడుదల ఫలితం: అపవిత్రాత్మల వలన కల్గిన అనారోగ్యాలు అపవిత్రాత్మను వెళ్లగొట్టిన వెంటనే రోగాలు నమమౌతాయి. తరతరాలుగా సంక్రమిస్తున్న రోగాలను సహితం అధిగమించ గలం. శారీరక సమస్యలు దేవుని లెక్కించదగ్గవి కావు, ఆయన హృదయం యొక్క ఆధ్యాత్మక స్థితిని గురించి ఎక్కువగా పట్టించుకుంటాడు. మనం చాలా సార్లు శారీరక రుగ్మతలు తొలిగిపోతే చాలును అనుకుంటాము అంతే దేవుడు ఆత్మీయంగా స్వస్థపరచాలను కుంటాడు. పౌలు శరీరంలో ముల్లు అందుకు మంచి ఉదాహరణ. ఆ దయ్యాన్ని వెళ్లగొట్టటం దేవుని చిత్తం కాదు, గాని ఈ అనుభవం ద్వారా పౌలు ఆధ్యాత్మికంగా బలపడాలని దేవుని చిత్తము.

శారీరక సమస్య ఉంటే, ఎప్పుడు మొదలైంది, ఇప్పుడు నీ పరిస్థితి ఏమిటో కనుక్కోవాలి. కేవలం శరీర రోగ లక్షణాలను తొలగించాలని చూడకుండా దానికి మూలమేమిటో కనుగొనాలి- అపవిత్రాత్మ వలననా? లేదా ఆధ్యాత్మికమా?

గుర్తుంచుకోవలసిందేమిటంటే, **అన్ని రోగాలు అపవిత్రాత్మ వలన కలిగినవి కావు.** యేసు అపవిత్రాత్మ వలన పుట్టిన శారీరక రుగ్మతలను కూడా బాగు చేశాడు (మత్తయి 4:23-24; 8:16-17; యెష 53:4; మార్కు 1:34; అ కా 4:34- నెరవేరినవి). దయ్యాల వలన కలిగిన రుగ్మతలను గురించి బైబిలు స్పష్టంగా చెబుతుంది. నొప్పులు (మత్తయి 4:29), మూర్ఛ (మత్త 25:29), పక్షవాతం మత్త 4:24; అ.కా 8:7) కుష్ఠి వ్యాధి (మత్త 10:8), గ్రుడ్డి తనం (లూకా 7:21), కుంటితనం (అ.కా 8:7) మిగతా వివిధ రోగాలు గలవారు (మత్త 4:24). వాస్తవమేమంటే కొన్ని శారీరక రుగ్మతలు సహజ కారణాలు మరియు అపవిత్రాత్మ ప్రభావం వలన కూడా సంభవింపవచ్చును (మూర్ఛ).

యేసు ఒకే సారి అపవిత్రాత్మలను వెళ్లగొట్టి రోగులను స్వస్థపరిచెను (లూకా 13:32). ఆయన తన పరిచర్య ఆరంభంలో ఇలాగు చేసెను (మత్తయి 4:23-24;

8:16; మార్కు 1:34; లూకా 4:41) తూరు సీదోను ప్రాంతంలో (మార్కు 3:10-12; లూకా 6:18-19), ఆయన పరిచర్య మధ్యలో (లూకా 7:21). అనేక మంది యేసును అనుసరించిన స్త్రీలు కూడా బాగుపడ్డారు ఈ విధంగా (లూకా 8:2).

ఒకే వ్యక్తిలో దయ్యాలను వెళ్లిగొట్టి వ్యాధులను బాగు చేసిన కచ్చితమైన సందర్భం (మార్కు 6:13, అ.పొ 5:16), సమరయలో ఫిలిప్ప్ చేశాడు (అ.కా 8:7) మరియు ఎఫెసీలో పౌలు చేశాడు (అ.కా 19:12).

ఆ విధంగా తేట తెల్లమైనదేమనగా **కొన్ని వ్యాధులు అపవిత్రాత్మల వలన కలుగు తాయి అన్ని కావు.** కేవలం అపవిత్రాత్మల వలననే కలిగినవని చెప్పలేము. లేదా అన్ని రోగాలు సహజ కారణాల వలన కలిగినవని చెప్పలేము. ఏ శారీరక వ్యాధియైన అపవిత్రాత్మల వలన పుట్ట వచ్చును గాని ఏ వ్యాధి కేవలం అపవిత్రాత్మల వలన కల్గినది అని చెప్పలేము. మన కాలంలో, అపవిత్రాత్మల ప్రభావం వలన కలిగిన వ్యాధి ఇది అని చెప్ప జాలకున్నాం. ఆ విధంగా స్వస్థత పొంద లేక పోవుచున్నాము. ఏ విధంగా చెప్పగలం ఒక వ్యాధి సహజ సమస్య అని లేదా అపవిత్రాత్మల వలన కలిగినదని. కొన్ని సూచనలు వైద్యులు ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వాలనుకున్నప్పుడు కుటుంబంలో ఆ వ్యాధి వంశపారంపర్యంగా కొనసాగు చున్నప్పుడు, రోగ లక్షణాలు భిన్నంగా ఉన్నప్పుడు (వచ్చిపోతూ ఉంటాయి. ఎలాంటి కారణాలు లేకుండా) అది అపవిత్రాత్మ వలననే కల్గిందని మనకు అనిపించవచ్చును

మరోసారి, అవిత్రాత్మలను వెళ్లగొట్టడం ద్వారా, శారీరక వ్యాధి నుండి విడుదల తీసుకొని వచ్చుటకు వాడే విధానం యేసు మాదిరి ప్రకారం జరగాలి. ఆయన జ్వరాన్ని గద్దించగానే తగ్గిపోయింది వెంటనే బలము చేకూరింది (లూకా 4:39) యేసు నుండి శక్తి వచ్చి వ్యక్తిని స్వస్థపరచింది (లూకా 6:19), ఆయన తరచుగా వ్యక్తుల మీద చేతులుంచగానే విడుదల, స్వస్థత ఒకే సారి జరిగాయి (లూకా 4:40; 13:13; మత్త 8:15; లూకా 13:11-13).

ఈ రోజుల్లో ఈ విధంగా చేయాలంటే **దేవుని శక్తితోను, బలంతోనే చేయాలి.** ఆయన విడుదల ద్వారా స్వస్థత చేకూర్చితే అది ఆయన చిత్తము. దానిని మనం కోరుకోకూడదు లేదా సరైనంత మాత్రలో విశ్వాసం ఉన్నదనుటకు ఋజువు కాదు. ఎవరినైనా, అందరినీ స్వస్థ పరిచే శక్తి ఒక్కరికి కూడా లేదు. ప్రార్థించే హక్కు మనకుంది. ఫలితాన్ని దేవునికి వదిలివేయాలి. ఆ వ్యాధి అపవిత్రాత్మవలన కలిగితే విడిచివెళ్ల యేసు నామంలో ఆజ్ఞాపించాలి. తరుచుగా దయ్యాలు పరోక్షంగా మన ఆరోగ్యం మీద దాడి చేస్తాయి ఎలాగంటే అనారోగ్యాన్ని కల్గించే ఆహారాన్ని, పానీయాలను

త్రాగేలా శోధించి దుర్వసనాలకు గురిచేయడం ద్వారా, వీటిన్నింటిని యేసు నామంలోనే వెళ్లగొట్టాలి (మత్త 10:1). స్వస్థ పరిచే పరిశుద్ధాత్మకు గుర్తుగా నూనెతో అభిషేకం చేయమని దేవుడు నిన్ను నడిపించ వచ్చును. నూనెను రాయడంలో, ఆచార కర్మకాండలో గాని ఏదో మహాత్మ్యముందని భావించకూడదు. కేవలం దృశ్య శ్రవణ విధానం మాత్రమే.

కాబట్టి, కొన్ని సార్లు వ్యాధులు అపవిత్రాత్మల వలన కలుగుతాయని గ్రహించాలి. విశేషంగా డాక్టర్లు ఎలాంటి ఉపశమనాన్ని తీసుకొని రానప్పుడు, వారు బాగు చేసే రోగాలు కూడా అపవిత్రాత్మల వలన కల్గివచ్చును, ఇతర గుర్తులు ఉన్నప్పుడు ప్రార్థించే టప్పుడు ఈ విషయాన్ని మనసులో పెట్టుకొనండి. ఏ వ్యాధి నయం కానిది కాదు. అది అపవిత్రాత్మల వలన కాదని నిర్ధారించుకొనుడి (దేవుని జ్ఞానాన్ని అడిగి, యేసు నామంలో ఆజ్ఞాపించుము) గుర్తుంచుకొనుము, పోరాట ప్రార్థనలు ఆధ్యాత్మిక రోగాల, ఉద్వేగాలతో వ్యవహారించేటపుడు శారీరక రుగ్మతలను నిర్లక్ష్యం చేయకూడదు. భయపడవద్దు, దయ్యాలు దేవుని అనుమతి ఉంటేనే రోగాలను తేగలవు (యోబు 1:6–12).

ఒక మాట హెచ్చరిక: దయ్యాలు రోగాలను తేగలవు గనుక నకిలి స్వస్థతలను కూడా చేయగలవు అది కలుగ చేసిన వ్యాధులను చూపుతూ (మత్తయి 12:24; 24:24;2 థెస్స 2:9, ప్రకటన 16:14). దేవుని వాక్యం, చిత్తంలో జరుగని అద్భుత స్వస్థతలను వివరిస్తుంది.

మరింత సమాచారం కోసం **"ఆధ్యాత్మిక పోరాటం"** అనే గ్రంథాన్ని చదువుము.

నేడు ప్రతి ఒక్కరు స్వస్థపడాలి అనేది దేవుని చిత్తమా?

యేసు సిలువ మీద ప్రతి పాపము కోసం కాదు మన వ్యాధుల కోసం కూడా చెల్లించాడు అని నమ్మేవారున్నారు. స్వస్థతను ప్రతి ఒక్కరు విశ్వాసము ద్వారా పొందవచ్చును. తగిన విశ్వాసం ఉంటే నీవు స్వస్థపడగలవు, విశ్వాసంలో కొరత ఉంది గనుకనే స్వస్థత పొందడం లేదని భావిస్తున్నారు. కొందరు స్వస్థ పరచే వరాన్ని కల్గి ఉన్నారు, వారి యొద్దకు వచ్చు వారిని వారు స్వస్థపరచ గలరు అని చెబుతారు.

ఇది నిజమా? ఇది కేవలం పైపై అంశమేమి కాదు గాని ఇది మన రక్షణ మరియు క్రైస్తవ జీవితంలో కేంద్రం. దేవుని సార్వభౌమత్వమా? లేదా మానవుని స్వేచ్ఛ చిత్తమా? ఏదీ ఆఖరుకు నిర్ణయం చేస్తుంది? అది దేవుని సార్వభౌమత్వమే. యేసు కోసం జీవించుటకు ప్రేరణ రక్షణ పోతుందనే భయంతో కాకూడదు అలాగే

సమస్యలు లేకుండా దేవుడు చూసుకుంటాడనుకోవద్దు, బాధలు శ్రమలు మనం ఎదుర్కోజాలమని భయపడకూడదు, వీటి గుండా ఒక వేళ వెళ్లాల్సి వస్తే, మనకు విశ్వాసం లేదని భావించకూడదు. స్వస్థపరచు వారి విషయంలో మనం ఏ విధంగా వ్యవహారించాలి? బైబిలు ఏమి చెబుతుంది?

నేడు స్వస్థత వరం పని చేస్తుందా? యేసు, అపొస్తులులు స్వస్థపరచిన మాట నిజమే అయినా, అవి దేవుని నుండి కల్గినవని దృవీకరించుటకు జరిగినవి (మత్త 12:39). వారు చుట్టూ జరుగు చున్నా నకిలీలను నమ్మక వీటినే నమ్మండి చెప్పే దేవుని విధానము. నూతన నిబంధన పూర్తి అయ్యినప్పుడు, నిజమైన దైవజనుని లక్షణాలేమిటో చూచినప్పుడు సూచనల అవసరం లేకుండెను. క్రీ.శ.35 లో అందరూ స్వస్థపరచబడ్డారు గాని క్రీ.శ 60 వచ్చే వరకు (కొందరు మాత్రమే ఎపప్రోదీదు, పౌలు ముల్లు) క్రీ.శ 67 లో కొద్ది మంది మాత్రమే (త్రోఫమస్, మెలేటస్‌లో) తిమోతి ఉదర సంబంధిత వ్యాధి, అనేక అద్భుతాలకు యెరూషలేము స్తెఫెనును రాళ్లతో కొట్టి చంపాక ఒక్క అద్భుతము కూడా జరగలేదు. ప్రజలకు ఋజువులు ఉండెను గాని తిరస్కరించారు. యాకోబు గ్రంథంలో రోగుల కొరకు ప్రార్థన చేయమని మాత్రమే చెప్పబడింది (యాకోబు 5:14).

బైబిలు కాలంలో వలె నేడు మనం అద్భుతాలను చూడగలమా? బైబిలులోని అద్భుతాలన్నింటిని ఒక పట్టికగా వ్రాసి చూస్తే, మూడు కాలాలకు చెందినవని తెలుస్తుంది. చరిత్ర అంతటిలో సమానంగా అద్భుతాలు విస్తరించ లేదు గాని మోషే యెహోషువ కాలంలో కొన్ని, ఏలీయా మరియు ఎలీషా కాలంలో కొన్ని, మరి కొన్ని యేసు/అపొస్తలుల కాలాలకు చెందినవి. ఈ సమయాలలో నూతన సవాళ్లు వెలుగు చూశాయి. కాబట్టి దేవుడు నూతన సందేశకుని ద్వారా నూతన సందేశాన్ని పంపించాడు ఆ సందేశకుని అద్భుతాల ద్వారా అధికారికంగా బయలు పరచాడు (సూచనలు). మహా శ్రమల కాలంలో అద్భుతాల కాలం రాబోవుచున్నది. నకిలీ అద్భుత కాపరులను గుర్తించుటకు దేవుడు తన సేవకుల ద్వారా నిజమైన అద్భుతాలను సూచనలుగా, గుర్తులుగా ఇస్తాడు.

స్వస్థత కొరకు విశ్వాసం అవసరమా? బాగుపడాలంటే విశ్వాసం అవసరం అని యేసు చెప్పలేదు. ఆయన బాగు చేసిన వారిలో అనేకులకు విశ్వాసం లేకుండెను. కోనేరు దగ్గరవున్న వ్యక్తికి యేసు అంటె ఎవరో కూడా తెలియదు. ఊచచేయగలవాడు, ఉదరవాపుతో బాధపడేవాడు మత నాయకులకు చూపించేందుకు స్వస్థపరచబడ్డారు. వారు బాగు చేయమని అడుగక పోయినప్పటికి పేతురు, పౌలు దేవాలయం వెలుపల బాగు చేసిన కుంటివాడు ఎలాంటి విశ్వాసాన్ని కనబరచలేదు. దయ్యాలు పట్టిన

వారు విడుదల పొందినప్పుడు, మరణించిన వారు తిరిగి లేపబడినప్పుడు వారు కూడా ఎలాంటి విశ్వాసాన్ని కనబరచలేదు. బలమైన విశ్వాసం కలిగి కూడా బాగుపడని వారు అనేకులుగలరు. సైఫను, పౌలు, తిమోతి, యోబు, దావీదు, ఎలీషా మున్నగువారు.

బైబిలు కాలంలో జరిగినట్లే నేడు స్వస్థతలు జరుగుచున్నావా? నేడు స్వస్థపరచేవారు యేసు మరియు అపొస్తలులు గుణ లక్షణాలను కలిగి ఉండిన వారైతే అప్పుడు చేసినట్లే ఇప్పుడు స్వస్థపరచుచున్నామని చెప్పుకోవచ్చును. యేసు మరియు అపొస్తలులు మాట లేదా స్పర్శ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా స్వస్థపరిచారు. ఒక ప్రత్యేకమైన స్థలము, సమయం అంటూ లేదు, సంగీతం, మంత్ర ఉచ్ఛారణ లేదు, గిమ్మిక్కులు లేవు. ఈనాడు విశ్వాసి స్వస్థపరచే వారు ఒక ఆసుపత్రిలోకి వెళ్లి అందరిని బాగుచేసి ఇంటికి పంపగలరా? యేసు మరియు పేతురు అలాగు చేశారు. అంతేగాదు బైబిలు అద్భుతాలు తక్షణమే జరిగాయి, క్రమ క్రమంగా, నెమ్మదిగా కాదు. పొందుటకు, పోగొట్టుకొనుటకు ఎలాంటి స్వస్థతలు జరగలేదు. స్వస్థత సంపూర్ణంగా జరిగింది. పాక్షికంగా కాదు, అది ఎన్నడు తిరుగ బెట్టేది కాదు. ప్రతి ఒక్కరు స్వస్థత నొందారు. నూటికి నూరు శాతం, ఏ అవసరమున్న స్వస్థపరచ బడ్డారు. అవయవాలకు చెందిన ప్రతి రోగం బాగైయ్యింది, కాళ్ళ చేతులు బాగయ్యాయి, వారంతట వారు నడవసాగారు, కండ్లు తెరవబడ్డాయి, కుష్ఠు వెంటనే బాగైపోయింది, ఆరోగ్యకరమైన చర్మం పుట్టుకొచ్చింది. అంతే గాక చనిపోయిన వారు తిరిగి లేచారు, నేటి స్వస్థతలు ఈ లక్షణాలను కలిగి ఉండడం లేదు.

దేవుడు స్వస్థ పరచడా? సార్వభౌముడైన దేవుడు ఎల్లప్పుడు స్వస్థపరచగలడు. ఆయన ఎల్లప్పుడు బాగు చేయగలడు గాని బాగు చేయుటకు ఎల్లప్పుడు ఇష్టపడడు. స్వస్థత గ్యారంటి కాదు. మన విశ్వాసం మీద ఆధారపడి స్వస్థతలు జరగవు. యేసు మరియు ఆయన అపొస్తలులద్వారా జరిగిన అద్భుతాలు చూడలేని ఆత్మను స్వస్థపరచే వానిని గుర్తించుటకు ఋజువులుగా చూపబడ్డాయి. దేవుడు స్వస్థపరచగలడు, స్వస్థపరుస్తాడు గాని స్వస్థపరచే వరాన్ని వేరే వారికివ్వడు, యేసు. అపొస్తలులు చేయగల్గినట్లు, అంతేగాక తన ప్రజలకు ఆ విధంగానే చేయాలని ఆయన సూచించలేదు.

రోగాల పాలైనప్పుడు ఏమి చేయాలి? మనకైతే వ్యాధి సోకితే మొదట అది పాపం వలన సంక్రమించలేదని నిర్ధారణ చేసుకోవాలి. ఏదైనా పాపం, అవిధేయత వలన కలిగినదైతే, ఒప్పుకోవాలి, అప్పుడు దేవుడు క్షమిస్తాడు, ఆ వ్యాధిని నీ మేలు కొరకు స్వస్థపరచుమని ప్రార్థించుట మంచిదే. మన మందరము ఆయన చిత్తానికి

లోబడాలి. డిమాండ్ చేయకూడదు, ఆయన కోరితే బాగు చేస్తాడు. బాధను శ్రమను ఆయన మహిమార్థం వాడమని అడుగుము (ఆయన సమకూర్పు, సమాధానం ద్వారా ఆయన గొప్పతనాన్ని మనం, మన చుట్టువున్నవారు చూడగల్గునట్లు) మరియు మన ఎదుగుదల (యేసువలె మరింతగా ఆయన మీద నమ్మకం పెట్టుకునేలా). అందుబాటులో వున్న శ్రేష్ఠమైన వనరులను వాడాలి. మంచి ఆహారం, విశ్రాంతి. వ్యాయామం, వైద్యసహాయం. గుర్తుంచుకొనుము. ఏ స్వస్థత అయినా దేవుని యొద్ద నుండే వస్తుంది. అయితే ఆయన చిత్తానికే ఫలితాన్ని వదిలివేయాలి.

ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము, మన విశ్వాసం యేసు నందే వుంచాలి. ఆయనే మన విశ్వాసానికి మూలం, ఏ మానవుడు, ఏ గ్రూపు కాకూడదు. యేసునందు విశ్వాస ముంచుము, నీ నమ్మకం మీద నమ్మకముంచడం కాదు. మనం చూడ వలసింది ఆయననే, ఆయననే మనం మహిమ పరచాలి. ఆయన మీదే దృష్టిని నిలుపుతూ, ఏది ఏమైనా ఆయన మీదే నమ్మకం ఉంచాలి, ఆయననే సేవించాలి.

6. చనిపోయే వ్యక్తి

మూలం : ఏదేనులో పాపం, మానవాళి

అవసరమైన ఆత్మఫలం (గలతీ 5:22-23) :సమాధానం, ఆనందం, నిత్య జీవపు నిరీక్షణ.

చనిపోవుచున్న వ్యక్తికి పరిచర్య చేయడం చాలా కష్టం, అయితే ప్రతిఫలం పొందే బాధ్యత - కాపరులకు, నాయకులకు, కౌన్సిలర్లకు. మరణాన్ని ఎవరు తప్పించుకోలేరు, అందరు ఎదుర్కొ వలసిందే. మరణం అనుకోని విధంగా, అనుకొని సమయంలో సంభవిస్తుంది.

చనిపోవుచున్న వ్యక్తిని దర్శించుట: చనిపోవుచున్న వ్యక్తిని దర్శించునప్పుడు, నీవు యేసు ప్రతినిధిగా వెళ్లుచున్నావని గుర్తుంచుకొనుము, ఆయన ప్రేమను, సహనాన్ని వారికి చూపించాలి. వారిని ప్రశ్నలు అడిగి బదులు చెప్పనీయవలెను. వారు కోప్పడ్డా. దేవుని ప్రశ్నించినా ఆశ్చర్యపోవద్దు. వారి భావాలను వ్యక్తపరచనీయుము ఏలీయా దేవుని ప్రశ్నించినట్లు (1రాజు 19 అధ్యా.) వారిని విమర్శింప వద్దు, బోధచేయవద్దు, కేవలం వారిని ప్రేమించుము లేఖన పఠనం ద్వారా వారిని ప్రోత్సాహించుము.

మరణించబోవుచున్నానని తెలిసిన వ్యక్తి వివిధ దశల గుండా వెళ్తాడు, కోపగించుకుంటాడు, ఏడ్చుతాడు, రోదిస్తాడు, విశ్వాసం బలంగా లేక పోతే, కృంగి పోయే ప్రమాదం కూడా వుంది. నాకేం కాదని, నేను చావనే చావనని ధీమా వ్యక్తం చేయ వచ్చును, ఓపికతో వారి మాటలను విని, వారిని ప్రేమించాలి, తరుచుగా

వారిని దర్శించండి, లేఖన భాగాలను చదివి వినిపించండి, వారితో కలిసి ప్రార్థించండి. ఎలాగైనా వారు వాస్తవాన్ని అంగీకరించాల్సిందే, దేవుని కృపకు గొప్ప సాక్షిగా మారాల్సిందే.

మరణం గురించి మాట్లాడకుండా దాటి వేయవద్దు. రక్షణ కోసం యేసునందు వారు విశ్వాసం ఉంచారనే నిశ్చయతను కల్గించుటకు ఇది గొప్ప మార్గం. వారు విశ్వాసం కలిగి ఉంటే దేవుడు మరణం ద్వారా కూడా వారికి తెలియజేసి ప్రోత్సహించును. పరలోకంలో వారికొరకు ఎదురు చూస్తున్న ఆశీర్వాదాలను గురించి గుర్తు చేయుము. వారు ఇంకా యేసునందు విశ్వాసముంచకపోతే, విశ్వాసముం చేలా వారిని నడిపించుటలో ఇది గొప్ప అవకాశం.

చనిపోవుచున్న వ్యక్తిని చేతిని తాకితే కూడా ఎంతో ఆదరణ ఇస్తుంది. భుజము తట్టాలి, వారి చేతులను నీ చేతిలోకి తీసుకొని ప్రార్థించాలి. దేవుని నమ్మకత్వం, వాగ్దానాలను గురించి లేఖన భాగాలను చదివి వినిపించుట మరచిపోవద్దు. పరలోకం ఎలాగుంటది? కీర్తన 23 అన్ని సమయాల్లో గుర్తించవలసిన లేఖనం. శ్రమలలో, పరీక్షలలో, శోధనలలో, విచారంలో, నష్టంలో, కష్ట కాలంలో పరలోకాన్ని గురించిన లేఖన భాగాలు క్రింద ఇవ్వ బడినవి. గట్టిగా ప్రార్థించుము. క్రమంగా దర్శించుము, వారిపట్ల నిజంగా శ్రద్ధ కలిగి దర్శించుము. వారి పట్ల నిజంగా శ్రద్ధ కలిగి ఉన్నావని, ఆసక్తి కల్గి ఉన్నావని వారు గుర్తించేలా చేయుము. నీవు యేసు ప్రతినిధివి. నీ ద్వారా యేసు వారిని ప్రోత్సహిస్తాడు, ప్రేమిస్తాడు.

మరణ భయంతో వ్యవహరించడం: దేవుడు మరణాన్ని వాడి ఈ లోకంలో జీవితం తాత్కాలికము నిత్యత్వంలో నిరంతరం ఆయనతో జీవించబోవుచున్ననని గుర్తు చేస్తుంటాడు. ఒక వ్యక్తి రక్షింపబడకపోతే వారు మరణాన్ని గురించి భయపడాలి. రక్షణ గురించి వారితో మాట్లాడుము. ఆధ్యాత్మికంగా వారెక్కడ వున్నారో వివరించుము. పరలోకం ఎలా వెళ్లాలో చెప్పే లేఖన భాగాలను క్రింద ఇస్తున్నాము. వాటిని చదివి వాటి గురించి మాట్లాడుము. వారితో నీ స్వంత సాక్ష్యాన్ని పంచుకొనుము.

మరణం గురించి భయపడుటకు మరో కారణం మరణ ప్రక్రియను బట్టి, తరువాత ఏం జరుగుతుందో అనే దానిని బట్టికాదు. మరణపు లోయలో గుండా మనం నడిచినను ఆయన మనలో ఉంటాడని వాగ్దానం చేశాడు (కీర్తన 23:4). యేసు మనలను ఈ జీవితం నుండి మరో జీవితానికి నడిపిస్తాడు (యోహా 14:3). ఆయనతో మనం నిత్యం ఉంటాము (లూకా 23:43).

మనకు అవసరమైన కృపను ప్రతి రోజు ఇస్తానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు.

అందులో మనం చనిపోయే రోజు కూడా ఉంది. మరణించే కృపను కూడా ఆయన వాగ్దానం చేస్తున్నాడు. ముందే కృపను పొందముగాని తగిన సమయంలో అందుబాటులో ఉంటుంది. దేవుడే వాగ్దానం చేస్తున్నాడు, ఆయన ఎల్లప్పుడు తన వాగ్దానాలను నెరవేర్చుకుంటాడు (కీర్తన 23:4).

క్రైస్తవులకు మరణాన్ని గురించి మరో విషయం వారు వదలిపెట్టి వెళ్లాల్సిన వ్యక్తులు, నేను చనిపోతే, నాకయితే ఫర్వాలేదు అని నాకు తెలుసుగాని నా గురించి దుఃఖించే వారున్నారు. ఎవరి జీవితంలో దుఃఖాన్ని కల్గించాలని నేననుకోను. అయితే ఈ విషయాన్ని యేసుకే వదలి వేయాలి. ఆయన మన కంటే ఎక్కువగా మన ప్రియులను ప్రేమించుచున్నాడు. మరణ దుఃఖము ఎలాగుంటాదో ఆయనకు అనుభవమే. లాజరు సమాధి యొద్ద ఆయన ఏడ్చాడు (యోహా 11:35). ఆయన విరిగి నలిగిన హృదయం గల వారికి సమీపంగా ఉండి ఆత్మలో నలిగిన వారిని రక్షిస్తానని వాగ్దానం చేస్తున్నాడు (కీర్త 34:18). ఆయన వాగ్దానాల యందు నమ్మిక ఉంచడమే మన పని. మనం వెళ్లిపోయాక మన ప్రియులను ఆయన కాపుదలకు అప్పగిస్తాము, మనం బ్రతికి వున్నప్పుడు చేస్తున్నట్లుగానే.

మనం ప్రభువు కోసం జీవిస్తున్నప్పుడు, ఆయన జీవించుటకు వెళ్లినప్పుడు, మన పనిని ముగించే వరకు ఈ లోకాన్ని విడిచి పెట్టుటకు ఇష్టపడము. ఇంకా నెరవేర్చాల్సిన పనులు కొన్ని ఉండవచ్చును. గతంలో జరిగిన పనులు కొన్ని మరింత బాగా చేయాల్సి ఉండేవి, మనం పరలోకం వెళ్లాలి, అవును నిజమే, గాని ఇప్పుడే కాదు, ఈ లోకంలో మనం జీవించుచున్నంత కాలం అర్థవంతంగా క్షణ క్షణం జీవించడం మంచిది. అయితే మన మరణ సమయాన్ని దేవుడు మాత్రమే నిర్ణయించగలడు.

కచ్చితంగా మనం చేయాల్సినది ఒకటి ఏమనగా, మరణించిన క్షణమే మనం ఏ విధంగా ఉండబోతున్నామో తెలుసుకుంటే సంతోషిస్తాము. దేవుని యందు నమ్మకం ఉంచితే అన్ని మేలు కొరకే జరుగును. మనకున్న శుభప్రదమైన నిరీక్షణను బట్టి దేవుని యందు నమ్మిక యుంచుము. అనుకున్నంత అది అంత మంచిది కాదు, దేవుని బిడ్డలకు మరింత కీడును కల్గిస్తుంది. సజీవుల దేశమును విడిచి మృతులలోకానికి వెళ్లడం లేదు, గాని మృతుల లోకాన్ని విడిచి, నిత్యం జీవించుటకు సజీవుల లోకానికి వెళ్లుచున్నాము.

కాబట్టి మరణాన్ని గురించి భయాన్ని, ఆందోళనను దేవుని యొద్దకు తీసుకొని వెళ్లుము, నేటి దినము యొక్క సమాధానాన్ని, సంతోషాన్ని ఆ భయము

దొంగిలించనీయకుము. యేసు మరణాన్ని జయించాడు, భయపడాల్సిం దేమి లేదు. జీవితానికి అంతం కల్గించే వ్యాధులతో బాధపడిన వారు: - 2రాజు 13:14;యోబు 19:27; యోహా 11:21-26.

మరణాన్ని ఎదుర్కొంటున్న వారికి దేవుని వాగ్దానాలు: రోమా 8:38-39; యెష 26:19;దా 12:2;హోషే 13:14;యోహా 5:3-5;8:38-39;14:7-8;1కొరింథీ 15:20-22,51-54; కొల్సొ3:4; 1థెస్స 4:13-14;5:10;హెబ్రీ 2:14-15;ప్రకటన 14:13;కీర్త 23:4; 116:15;లూకా 23:43;2కొరింథీ 5:1-8;ఫిలి1:21; 3:20-21;హెబ్రీ 2:14-15;9:27-28; ప్రక 2:7

పరలోకం గురించిన దేవుని వాగ్దానాలు - యోహాను 14:2;1 కొరింథీ 2:9; ప్రకటన 21:4;ఎఫె 2:6; కొల్సొ 3:1-2

పరలోకం గురించి చెప్పే వచనాలు: లూకా 12:32; 16:19-31; 20:34-38; 24:43; ప్రకటన4:1-11;7:9; 8:1; 22:43; 1కొరింథీ 13:12; 15:42; ఫిలి 1:23; 1 యోహా 3:2; 2దిన 2:6;4:17-18; 5:1,8; 12:4; మార్కు16:19;ద్వితి 26:15; యోబు 3:17; కీర్తన 11:4; 14:2;17:15; 33:13-15;73;24;103:19;23:6:9,20: యోహా 14:1-3; 1థెస్స 4:17; నిర్గమ 25:8-9; యిర్మీయా 23:23-24; యెహె 1:22-28;10:1-14; హెబ్రీ 8:1-2;9:23-24; దానియేలు 12:3; యెష 66:1; 33:17; 2పేతురు 3:13; మలాకీ 3:17.

పరలోకం ఎలా వెళ్లాలో చెప్పే వచనాలు : మత్త 7:2; 10:32-33; లూకా 12:8-9; 13:23-28; 23:42-43; యోహా 3:3; 6:27, 29; 14:6; అ.కా 4:12; ప్రక 21:3-7;రోమా 10:6-9; ఫిలి3:20; 1పేతురు 1:3-4.

నిత్య జీవమును గురించి చెప్పే బైబిలు వచనాలు: లూకా16:9-31; 18-30; యోహాను 3:1-21; 6:60-71;11:25-26; 17:1-26; 1యోహాను 5:1-13; మార్కు12:25; లూకా16:19-31; 1థెస్స4:16-18; యాకోబు 2:26.

ముగింపు - ఈ గ్రంథాన్ని చదివి మేలుపొందావని నేను ఆశిస్తున్నాను. దీనిని వ్రాసి నేనెంతో మేలు పొందాను. ఈ గ్రంథాన్ని వ్రాయడం అంత తేలికైన పనికాదు. వాస్తవానికి, నేను వ్రాసిన గ్రంథాలన్నింటిలో ఇదే కఠినమైనది. అనేక అంశాలు చెప్పాల్సి వచ్చింది. ప్రతిది కూడా సమూలంగా కచ్చితంగా, అనేక పదాలను వాడుతూ వివరించాల్సి వచ్చింది. నా శాయశక్తుల కృషి చేశాను, మిగతాది ప్రభువు యొక్క సహాయంతో లబ్ధిపొందగలం.

కౌన్సిలింగ్ ప్రక్రియను గురించి ఎంతో ఉంది దానిని ఒక గ్రంథంలో చెప్పలేము. ఒక్కో అంశాన్ని గురించి డజన్ల కొద్ది గ్రంథాలు వ్రాయబడినవి, నేను పేర్కొనిన అంశాల మీద ప్రతి మాసం క్రొత్త ఎడిషన్లు ప్రచురమౌతూ వస్తున్నాయి. సంతోషకరమైన విషయం ఏమిటంటే దేవుడు సమృద్ధి జ్ఞానాన్ని వాగ్దానం చేశాడు (యాకోబు 1:5). జ్ఞానం కోసం దేవునియందు నమ్మికయుంచుము, ఆయన సత్యాన్ని ఇతరులతో పంచుకొనుము, ఆయన ఆశ్చర్యకరుడు (యెష 9:6), పరిశుద్ధాత్ముడు ఆదరణకర్తగా పిలువబడుచున్నాడు (యోహా 14:16-18;26-28;16:13). నమ్మకంతో ఆయన సత్యాన్ని ఇతరులతో పంచుకొనునప్పుడు, ఏమి చెప్పాలో ఆయనే నడిపిస్తాడని నమ్మిక యుంచుము

నా వలన ఎలాంటి సహాయం కావాలన్న నన్ను సంప్రదించ వచ్చును.

Jerry@christiantrainingorganization.org